

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 238


SUNDAY Special | ఆదివారం 19-11-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



క్రికెట్ 'ప్రపంచాన్ని' గెలిచేందుకు..

కోట్లాది మంది క్రికెట్ అభిమానుల ఆశలు, అంచనాలను మోస్తూ ప్రపంచకప్‌లో జైత్రయాత్ర కొనసాగించిన భారత జట్టు.. ఇప్పుడు చివరి మెట్టుపై తమ అద్భుత ఆటను మళ్లీ ప్రదర్శించేందుకు సై అంటోంది. నేడు అహ్మదాబాద్‌లో జరిగే వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో మరో మాజీ విజేత ఆస్ట్రేలియాతో టీమిండియా తలపడనుంది. 1983, 2011లో చాంపియన్‌గా నిలిచిన భారత్ మళ్లీ గెలిస్తే మన ఖాతాలో మూడో వరల్డ్ కప్ చేరుతుంది. - వివరాలు 12లో



అల్లర్లు, అవినీతిలో రాజస్తాన్ టాప్

నేరాలు, అవినీతి, అల్లర్లలో రాజస్తాన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే అగ్రస్థానంలోకి తీసుకెళ్లిందని ప్రధాని మోదీ విమర్శించారు.

వివరాలు 6లో ▸



కొండ పైనుంచి టన్నెల్‌లోకి..

ఉత్తరాఖండ్‌లో కూలిన సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు కొండపై నుంచి టన్నెల్లోకి డ్రిల్లింగ్ చేస్తున్నారు.

వివరాలు 6లో ▸



ఆ బిల్లులకు మళ్లీ ఆమోదం

తమిళనాడులో గవర్నర్, ప్రభుత్వం మధ్య వివాదం ముదురుతోంది. గవర్నర్ తిప్పి పంపిన బిల్లులను అసెంబ్లీ మళ్లీ ఆమోదించింది.

వివరాలు 6లో ▸



మెరుగైన ఢిల్లీ వాయు నాణ్యత

వాయు నాణ్యత కాస్తంత మెరుగవడంతో ఢిల్లీ, చుట్టుపక్కల ప్రాంతాల్లో నిర్మాణ పనులపై నిషేధాన్ని కేంద్రం తొలగించింది.

వివరాలు 6లో ▸

భూ చరిత్రలో కొత్తశకం

అమల్లోకి ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైట్లింగ్ చట్టం

మారనున్న భూమి హక్కుల చరిత్ర

- 33 ఏళ్లుగా దేశంలో టైట్లింగ్ వ్యవస్థ కోసం ప్రయత్నాలు.. దీన్ని సాకారం చేసిన తొలి రాష్ట్రంగా ఏపీ ప్రభుత్వం రికార్డు
- వివిధ రకాల భూ రికార్డుల స్థానంలో ఇక ఒకే ఒక టైటిల్ రిజిస్టర్
- ఒకసారి యజమానికి టైటిల్ ఇస్తే దానికి ప్రభుత్వానిదే బాధ్యత.. ఇప్పటి వరకు భూమి హక్కులపై యజమానులకు గ్యారంటీ లేదు
- కొత్త చట్టంతో ప్రిజెంటివ్ రికార్డు స్థానంలో కన్‌క్లూజివ్ టైటిల్ రికార్డు.. ప్రభుత్వం ఇచ్చిన భూమి హక్కుకు ఇబ్బంది వస్తే ఇన్సూరెన్స్
- వివాదాల పరిష్కారానికి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ట్రిబ్యునళ్ల వ్యవస్థ.. రాష్ట్ర స్థాయి ట్రిబ్యునల్ తీర్పుపైనే హైకోర్టుకు వెళ్లే అవకాశం
- కింది స్థాయిలో రెవెన్యూ, సివిల్ కోర్టుల్లో అప్పీల్‌కు అవకాశం ఉండదు
- ఇందుకు అనుగుణంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల పునర్వ్యవస్థీకరణ.. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ల్యాండ్ టైట్లింగ్ అథారిటీలు
- భూముల చిట్టాలను తిరగరాసేలా వైఎస్ జగన్ ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలు

2 లో



ఈ చట్టం అమలైతే అన్ని రకాల భూముల రికార్డుల స్థానంలో ఒకే ఒక టైటిల్ రిజిస్టర్ వస్తుంది. వ్యవసాయ భూమి, వ్యవసాయేతర భూమి, ఆ భూమి ఏ శాఖదైనా, ఏ వ్యక్తిదైనా, ఏ భూమైనా సరే దాని హక్కుదారు ఎవరనేది ఒకే రిజిస్టర్‌లో ఉంటుంది. వేర్వేరు రికార్డుల్లో ఉన్న పేర్లలో పలు వ్యత్యాసాలు, తేడాలు, తప్పులు, ఇతర సమస్యలన్నీ కొత్త చట్టం వస్తే పరిష్కారమవుతాయి. ఈ టైటిల్ రిజిస్టర్‌నే చట్ట పరంగా కన్‌క్లూజివ్ రికార్డు అని పిలుస్తారు. అదే తుది రికార్డు కింద లెక్క. ప్రస్తుతం ఉన్నవన్నీ ప్రిజెంటివ్ రికార్డులు మాత్రమే. వాటిని ఎవరైనా తమదని చెప్పి కోర్టుకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఒకసారి కన్‌క్లూజివ్ రికార్డు తయారైతే దానిపై ఎవరూ అభ్యంతరం చెప్పడానికి ఆస్కారం ఉండదు.

తణుకులో నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం



'సామాజిక' హోరు

తణుకు, పత్తికొండ, విశాఖ తూర్పులో విజయవంతంగా సామాజిక సాధికార యాత్ర

యాత్రలకు భారీగా తరలివచ్చిన జనం.. బైక్ ర్యాలీలు చేసిన యువత

- వివరాలు 2లో ▸

తుదిదశకు 'వెలిగొండ'!

- రెండో సొరంగంలో ఇప్పటికే 18.465 కి.మీ.ల తవ్వకం
- ఇక మిగిలింది 335 మీటర్లు మాత్రమే..
- డిసెంబర్‌లోగా ఆ పనులూ పూర్తి
- శ్రీశైలం నుంచి సొరంగాల ద్వారా నల్లమలసాగర్‌కు నీటి తరలింపునకు ఫీడర్ చానల్ ఇప్పటికే పూర్తి
- వైఎస్సార్ హయాంలో పూర్తయిన నల్లమలసాగర్.. మొదటి సొరంగం పనులు 2021 జనవరి 13నే పూర్తి

14 లో



చురుగ్గా జరుగుతున్న రెండో సొరంగం పనులు

ఫ్యాక్ట్‌చెక్

అవసరం లేకపోయినా ఎత్తిపోయాలా!?

- పులిచింతల, పట్టిసీమలతో కృష్ణా డెల్టాకు ఐదేళ్లుగా ఏటా సకాలంలో నీళ్లు
- డెల్టాలో వర్షాలు కురిసినప్పుడు, కృష్ణాలో వరద ఉన్నప్పుడు పట్టిసీమ పంపులతో పనిలేదు
- వర్షాలు లేనప్పుడు, కృష్ణాలో వరద తగ్గినప్పుడే వాటికి పని
- ఇలా డెల్టాకు సమర్థవంతంగా నీళ్లందిస్తున్న జగన్ సర్కార్.. అయినా 'ఈనాడు' దుష్ప్రచారం
- టీడీపీ హయాంలో టైం ప్రకారం ఏనాడూ నీళ్లివ్వని బాబు
- అయినా అప్పటి ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపని రామోజీ

3 లో

కరువు నిర్ధారణ ప్రమాణాలు తెలియవా రామోజీ?

- దుర్భిక్షాన్ని దాచేస్తున్నారంటూ వక్రరాతలా.. ఎన్‌డీఎంఏ ప్రమాణాల ప్రకారమే కరువు మండలాల ప్రకటన
- నాలుగు సూచికల ఆధారంగా కరువు ప్రాంతాల గుర్తింపు
- ఈ నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వం పెట్టినవి కాదు
- వాటిని మార్చడం కూడా సాధ్యం కాదు
- అయినా రాష్ట్ర ప్రభుత్వంపై ఈనాడు దుష్ప్రచారం
- చంద్రబాబు మేలు కోసం దిగజారుడు రాతలు

5 లో



మళ్లీ జగనే కావాలి..

విజయవాడలో వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన 'జగనన్న ప్రగతి పథం' ర్యాలీలో పాల్గొన్న ఐటీ ఉద్యోగులు, వైఎస్సార్‌సీపీ అభిమానులు

13 లో

పింఛన్ల పంపిణీకి జాతీయ అవార్డు

- ప్లాటినం అవార్డు ఇచ్చిన స్కోచ్ సంస్థ
- గోల్డ్ అవార్డు అందుకున్న మహిళా మార్టులు
- పొదుపు సంఘాల కార్యక్రమాలకు సిల్వర్ అవార్డు
- ఢిల్లీలో అవార్డులను అందుకున్న సెర్ప్ సీఈవో

14 లో





స్కూళ్లపై బాంబుల వర్షం

- గాజాలో ఇజ్రాయెల్ దాడులు
- వందల్లో మృతులు.. ఒకే కుటుంబంలో 32 మంది బలి
- నివాస భవనంపై దాడిలో 26 మంది మృతి.. ఖాళీ అవుతున్న అల్ షిఫా ఆస్పత్రి

- వివరాలు 6లో

ఫ్యాక్ట్‌చెక్

పెత్తందార్ల పెద్దా.. ఇదేనా మీ బాధ!

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాధికార యాత్రల పైనా విషం చిమ్ముతున్న రామోజీ

- సాధికార సభల ప్రారంభానికి ముందో, ముగిశాకో 4 ఖాళీ కుర్చీల ఫొటోలు వేసి వార్తలు
- వెలవెలబోతున్నాయంటూ అసత్య కథనాలు.. సభలకు జనం వెల్లువలా వస్తున్నా ఇదేమి పైశాచికత్వం రామోజీ
- బలహీనవర్గాలకు జరుగుతున్న మేలును స్వీకరించలేరా?
- పెత్తందారీ పోకడలకు ఫుల్‌స్టాప్ పెట్టలేరా? పచ్చ మెదళ్లు బాగుపడవా?
- బడుగు, బలహీనవర్గాలకు స్థలాలు, ఇళ్లు ఇస్తుంటే మనసొప్పదు
- పిల్లలకు ఇంగ్లిష్ మీడియం చదువులు చెప్పిస్తుంటే జీర్ణించుకోలేరు
- అవ్వాతాతలు, దివ్యాంగులకు వారున్న చోటుకే వెళ్లి పింఛన్లు ఇస్తుంటే చూడలేరు
- బలహీనవర్గాలకు అందాల్సిన ప్రయోజనాలూ పెత్తందార్ల జేబుల్లోకే వెళ్లాలన్నదే మీ ఉద్దేశమా?
- ఇప్పటికే 43 నియోజకవర్గాల్లో సాధికార యాత్ర.. సుమారు 13 లక్షల మంది హాజరు
- అన్ని సభలూ ప్రత్యక్ష ప్రసారం.. జనసంద్రాలను చూస్తున్న ప్రజలు

3 లో



2-11-2023: అనకాపల్లి జిల్లా మాడుగులలో సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే


మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తాం



'తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తాం. వాటిని బీసీ, ఎస్టీ, ఎస్సీలకు పంచుతాం. తెలంగాణలోని బీఆర్ఎస్ సర్కార్ దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం. బీఆర్ఎస్ సర్కార్‌కు వీఆర్ఎస్ ఇచ్చే సమయం వచ్చింది. కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపి జైలుకు పంపిస్తాం' అని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఆయన శనివారం తెలంగాణలోని గద్వాల, నల్లగొండ, వరంగల్ సభల్లో పాల్గొన్నారు.

- వివరాలు 10లో

మధ్యప్రదేశ్ చరిత్రలోనే అత్యధిక పోలింగ్




మధ్యప్రదేశ్ శాసనసభకు ఈసారి జరిగిన ఎన్నికల్లో రికార్డుస్థాయిలో పోలింగ్ నమోదైంది. శుక్రవారం మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగ్గా 76.22 శాతం ఓటింగ్ నమోదైంది. మధ్యప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఇంతటి భారీ స్థాయిలో పోలింగ్ జరగడం ఇదే తొలిసారి. ఇప్పటివరకు 2018లో నమోదైన 75.63 శాతమే అధికంగా ఉండేది. కాగా, ఛత్తీస్‌గఢ్ ఎన్నికల్లో 76.31% పోలింగ్ నమోదైంది. 2018ల్లో నమోదైన 76.88% కంటే ఈసారి కాస్త తగ్గింది.

- వివరాలు 6లో





మరీ ఇన్ని హామీలా? గెలవకపోవడమే బెటరనిపిస్తుంది!



పడమటి 'కొండ'లో 'సామాజిక' హోరు





కర్నూలు జిల్లా పత్తికొండ సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం.. సభలో ఐక్యత చాటుతున్న ఉపముఖ్యమంత్రి అంజద్‌బాషా, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు

- కర్నూలు జిల్లా పత్తికొండలో విజయవంతంగా సామాజిక సాధికార యాత్ర
- యాత్రకు భారీగా తరలివచ్చిన జనం
- రోడ్డుకు ఇరువైపులా మేడల పైనుంచి అభివాదం చేసిన ప్రజలు
- యాత్రలో యువత బైక్ ర్యాలీ
- మండుటెండనూ లెక్క చేయకుండా సభకు వేలాదిగా ప్రజలు

సాక్షి ప్రతినిధి, కర్నూలు: పడమటి ప్రాంతం పత్తికొండలో సామాజిక సాధికార నినాదం హోరెత్తింది. శనివారం కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలో జరిగిన సామాజిక సాధికార యాత్రకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు వెల్లువలా వచ్చాయి. తరతరాలుగా మారని తమ తల రాతను సీఎం జగన్ నాలుగేళ్లలో మార్చారన్న కృతజ్ఞత ప్రతి ఒక్కరిలో కనిపించింది. ఉదయం 11 గంటలకు భారీ ర్యాలీ ప్రారంభమైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలకు ప్రజలు దారికి ఇరువైపులా మేడలు ఎక్కి అభివాదం చేశారు. సీఎం జగన్ చేసిన మంచిని వివరిస్తూ కళాకారులు పాటలు పాడారు. యువత మోటర్ సైకిల్ ర్యాలీ చేశారు. జై జగన్.. జైజై జగన్ నినాదాలు మిన్నుముట్టాయి. కర్నూలు మేయర్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సీఎం జగన్ చేసిన మేలును వివరించినప్పుడు ప్రజలు పెద్దపెట్టున చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు.

సాధికారత ఒక్క సీఎం జగన్‌కే సాధ్యమైంది

దేశానికి స్వాతంత్య్రం వచ్చి 76 ఏళ్లయినా సామాజిక సాధికారత కోసం ఏ పార్టీ, ఏ నేతా కృషి చేయలేదని, సాధికారత చేసి చూపించింది ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా చెప్పారు. సీఎం వైఎస్ జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను చేయిపట్టుకుని రాజ్యాధికారం వైపు నడిపిస్తున్నారన్నారు. 25 మంది మంత్రుల్లో 17 మంది ఈ వర్గాలవారేనని తెలిపారు. ఐదుగురు ఉప ముఖ్యమంత్రుల్లో నలుగురు అణగారిన వర్గాల వారేనని, ఇది గతంలో ఎప్పుడైనా చూశామా అని ప్రశ్నించారు. బీసీలను బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ కాదని, బ్యాక్ బోన్ క్యాస్ట్ అని చెప్పిన నాయకుడు జగన్ అని అన్నారు.

అణగారినవర్గాలకు అందలం: మంత్రి ఆదిమూలపు సురేష్

సీఎం వైఎస్ జగన్ ఈ నాలుగున్నరేళ్లలో అణగారిన వర్గాలను అందలమెక్కించారని పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ తెలిపారు. 'బీసీలలో కొన్ని కులాలకు అధికారం ఎలా ఉంటుందో తెలీదు! సర్పంచ్, వార్డు మెంబర్‌గా కూడా గెలవలేదు. అలాంటి కులాల వారిని కూడా ఈ రోజు చట్టసభలకు పంపుతున్నారు. మంత్రి పదవులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎంపీ, మార్కెట్‌కమిటీ చైర్మన్ ఇలా ఎన్నో పదవులను అణగారిన వర్గాలకు ఇస్తున్నారు. నిజమైన రాజకీయ సాధికారత ఏంటో చూపిస్తున్నారు' అని చెప్పారు. సినిమాల్లో డైరెక్టర్ చెప్పిన రెండు ఇంగ్లిష్ మాటలు పలికే పవన్ కళ్యాణ్ ప్రభుత్వ పాఠశాలల్లోని బలహీన వర్గాల పిల్లలతో ఇంగ్లిష్‌లో మాట్లాడగలరా అని ప్రశ్నించారు. సీఎం జగన్ పత్తికొండలో ఎత్తిపోతల పథకం ద్వారా 77 చెరువులకు నీరందించారన్నారు. రెవెన్యూ, పోలీసు సబ్ డివిజన్లు ఏర్పాటు చేశారని, నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు.

14 అసెంబ్లీ స్థానాలు గెలిపించి కానుకగా ఇవ్వాలి: మంత్రి జయరాం

'టీడీపీ, కాంగ్రెస్ లాంటి పార్టీలు మర్రిచెట్లు లాంటివి. వాటి కింద తులసి మొక్కలు మెలవవు. జగన్ వచ్చిన తర్వాత మర్రిచెట్లు కొట్టుకుపోయి, తులసి మొక్కలు మొలుస్తున్నాయి. వాల్మీకులు, కురుబ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ.. ఇలా అన్ని వర్గాల వారు మంత్రులుగా ఉన్నారు' అని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం చెప్పారు. జగనే లేకపోతే ఈ రోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు మీసం మెలేసేవాళ్లమా అని అన్నారు. 2024 ఎన్నికల్లో అణగారిన వర్గాల ప్రజలందరూ సీఎం జగన్‌కి తోడుగా ఉండి, మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. మన తలరాత మార్చినందుకు ఆయనకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలు గెలిచి కానుకగా ఇవ్వాలని చెప్పారు.

దేశంలో ఏ రాష్ట్రం ఇలాంటి యాత్ర చేపట్టలేదు: మంత్రి ఉషశ్రీ చరణ్

నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ సీఎం జగన్ మనందరినీ అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని మంత్రి ఉషశ్రీ చరణ్ చెప్పారు. అందుకే అందరమూ ఈరోజు ఎంతో ధీమాగా సాధికార యాత్ర నిర్వహిస్తున్నామని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి యాత్ర చేపట్టలేదని అన్నారు. ఒక వల, కత్తెర, ఐరన్ బాక్స్ ఇచ్చి బీసీలకు న్యాయం చేశాననే భ్రమలో చంద్రబాబు ఉన్నారన్నారు. సీఎం జగన్ మాత్రం 139 కులాలకు వెతికి వెతికి కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని, అన్ని విధాలుగా అండదండలు అందిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసి కులగణన చేస్తున్నారని అన్నారు.

విశాఖ తూర్పులో సామాజిక న్యాయ నినాదం





విశాఖ తూర్పు నియోజకవర్గంలోని సభకు భారీగా హాజరైన జనసందోహంలో ఓ భాగం.. బస్సు యాత్రలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నేతలు

- వేలాది జనం మధ్య సామాజిక సాధికార యాత్ర
- సీఎం జగన్ చేసిన మేలును వివరిస్తూ యాత్రలో పాల్గొన్న ప్రజలు
- అశేష జనవాహిని మధ్య బహిరంగ సభ
- జై జగన్ నినాదాలతో హోరెత్తిన సభా ప్రాంగణం

సాక్షి, విశాఖపట్నం/ఆరిలోవ: విశాఖ తూర్పు నియోజకవర్గంలో సామాజిక సాధికారత వెల్లివిరిసింది. ఆ నియోజకవర్గానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తమను అభివృద్ధి పథంలో నడిపించిన వైనాన్ని వివరిస్తూ శనివారం సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన బస్ యాత్రను పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరిలోవ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. వేలాది బడుగు, బలహీన వర్గాల ప్రజలతో ప్రారంభమైన యాత్ర.. పులి వేషాలు, డప్పు వాయిద్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ పెదగదిలిలో బీఆర్‌టీఎస్ మీదుగా జాతీయ రహదారికి చేరుకుంది. అక్కడకు వందల సంఖ్యలో పార్టీ శ్రేణులు జతకూడాయి. వెంకోజీపాలెం, ఇసుకతోట మీదుగా ఎంవీపీ కాలనీలోని సభా ప్రాంగణానికి యాత్ర చేరుకుంది. ఇక్కడ సభలో అశేష జనవాహిని పాల్గొన్నారు. అడుగడుగునా సీఎం జగన్‌కు జేజేలు పలికారు.

ఈ సాధికారత నభూతో నభవిష్యతి: మంత్రి విశ్వరూప్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన చేయూతతో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సాధించిన సాధికారత నభూతో నభవిష్యతి అని మంత్రి పినిపె విశ్వరూప్ చెప్పారు. రాష్ట్ర కేబినేట్ సహా అన్ని రకాల పదవుల్లో, పథకాల్లో పెద్దపీట వేసి సీఎం వైఎస్ జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్ పాలన పొరుగు రాష్ట్రాలకూ దిక్సూచీ అయిందని కొనియాడారు. నిరంతరం పేదోడి బాగోగుల కోసం పరితపించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అందరమూ అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనకు, నాలుగున్నరేళ్లగా ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న సుపరిపాలనను ప్రతి ఒక్కరూ బేరీజు వేసుకోవాలని సూచించారు. సామాజిక న్యాయానికి ఛాంపియన్ సీఎం వైఎస్ జగన్ అయితే.. బడుగు బలహీనవర్గాల వారిని హీనంగా చూస్తూ దాడులు చేయించిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాలుగున్నరేళ్లలో 2.70 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను అందించారన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ కూడా ఏపీలో అమలు చేసే పింఛను విధానాన్ని అమలు చేస్తామని బహిరంగంగా ప్రశంసించారన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థను తెలంగాణలో అమలు చేస్తామని అక్కడి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందన్నారు. ఇలా ఒకటీ రెండూ కాదు.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన అనేక సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు.

రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధికి కేరాఫ్‌గా మారుస్తున్నారని తెలిపారు. సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న ఏపీలో పది హార్బర్‌లు, నాలుగు పోర్టులు నిర్మిస్తున్నారని చెప్పారు. విశాఖలో హార్బర్ ఆధునీకరణకు రూ.150 కోట్లు మంజూరు చేశారన్నారు. గత పాలకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కూరలో కరివేపాకులా చూసేవారే తప్ప వారి బాగోగులు చూసిన సందర్భాలు లేవన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇవే వర్గాలను అందలం ఎక్కించి, సాధికారతకు తోడ్పడుతున్నారని చెప్పారు. కేబినెట్ సహా అన్ని పదవుల్లో అధిక భాగం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే కట్టబెట్టిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ చెప్పారు. ఒక ఊరులో ఒక జాతి మాత్రమే బాగుండాలంటే చంద్రబాబు కావాలని, అదే ఊరులో అందరూ బాగుండాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని తెలిపారు. ఉత్తరాంధ్రలో బడుగు బలహీన వర్గాల వారికి కీలక పదవులు కల్పించి సామాజిక న్యాయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. యువతకు ఉద్యోగాలు కావాలన్నా, పేదోడు ఆర్థికంగా ఎదగాలన్నా సీఎంగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కల్యాణి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, మేయర్ హరివెంకటకుమారి తదితరులు పాల్గొన్నారు.



పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం

తణుకులో కదం తొక్కిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు

- ఘనంగా సామాజిక సాధికార యాత్ర
- వేలాదిగా పాల్గొన్న బడుగు, బలహీనవర్గాలు

సాక్షి ప్రతినిధి, ఏలూరు/సాక్షి, భీమవరం/తణుకు: పశ్చిమగోదావరి జిల్లా తణుకులో శనివారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కదం తొక్కారు. సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో తాము సాధించిన సాధికారతను ఎలుగెత్తి చాటారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు నేతృత్వంలో వేల్పూరు రోడ్డులో యాత్ర ప్రారంభమై నరేంద్ర సెంటర్ వరకు సాగింది. బస్సు యాత్రకు నియోజకవర్గం, పరిసర ప్రాంతాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. దారిపొడవునా రోడ్డుకు ఇరువైపులా జనం బారులు తీరి బాణసంచా, పూలవర్షంతో బ్రహ్మరథం పట్టారు. తణుకు సెంటర్‌లో వేలాది జనం సమక్షంలో జరిగిన సభలో మంత్రులు, నేతలు ప్రసంగించారు.

రామోజీకి ఎందుకింత కడుపుమంట? : మంత్రి జోగి రమేష్

బడుగు, బలహీన వర్గాలు సాధించిన సామాజిక సాధికారతను ఓ వేడుకలా నిర్వహిస్తూ చేపట్టిన సాధికార బస్సు యాత్రలపై రామోజీరావుకు ఎందుకింత కడుపు మంట అని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక సాధికార సభలో ఆయన మాట్లాడుతూ.. సభ మొదలవ్వడానికి కొన్ని గంటల ముందు ఖాళీ కుర్చీల ఫొటోలు తీసి, సభ అయిపోయి జనాలు వెళ్లాక ఖాళీ కుర్చీ ఫొటోలు తీసి జనాలు రాలేదంటూ రామోజీరావు, రాధాకృష్ణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై అక్కసుతో విషపు రాతలు రాస్తున్నారని ధ్వజమెత్తారు. వెనుకబడిన వర్గాల వారిని చట్ట సభలకు పంపించి వారిని ధైర్యంగా నిలబడేలా చేసింది సీఎంజగన్ మాత్రమేనన్నారు. పేదవాడికి చదువు, వైద్యం అందించిన ఘనత జగన్‌కు దక్కుతుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ చెప్పారు. సీఎం జగన్ అందించిన సంక్షేమంలో 80 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే దకిందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున చెప్పారు. రూపాయి అవినీతికి తావు లేకుండా లక్షల కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి వేశారన్నారు. గత ప్రభుత్వాలు అన్నీ కలిపి 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తే, ఒక్క జగన్ హయాంలోనే 2.70 లక్షల ఉద్యోగాలు ఇచ్చారని, వీటిలో 76 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వచ్చాయని తెలిపారు.

హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక న్యాయం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే సాధ్యమైందన్నారు. ఈ సమవేశంలో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంపీలు మార్గాని భరత్, నందిగం సురేష్, ఎమ్మెల్సీ పోతుల సునీత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అలీ

సీఎం జగన్‌పై దేశవ్యాప్తంగా నమ్మకం: అలీ

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీఎం జగన్ చేసిన మేలుకు సూచనగా ఇప్పుడు చేస్తున్నవి యాత్రలు మాత్రమేనని, 2024లో జాతర జరగబోతోందని, ఇందుకు అందరూ సిద్ధంగా ఉండాలని ప్రముఖ సినీ నటుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఎలక్ట్రానిక్ మీడియా) అలీ చెప్పారు. 2019 ఎన్నికల్లో 151 స్థానాలతో మోత మోగించిన సీఎం జగన్.. ఈ సారి 175కి 175 నియోజకవర్గా లనూ కైవసం చేసుకుంటారని తెలిపారు. సీఎం జగన్‌పై అందరికీ అపార నమ్మకం ఉందన్నారు. ఆ నమ్మకంతోనే వైజాగ్ సమ్మిట్‌కు అదాని, అంబానీలతో సహా దిగ్గజ పారిశ్రామికవేత్తలు వచ్చి ఏపీలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. దీనివల్ల ప్రతి కుటుంబంలో ఒక్క ఉద్యోగం వచ్చినా ఆర్థికంగా ఆ కుటుంబం నిలదొక్కుకుంటుందని, ఇదంతా సీఎం సుపరిపాలనతోనే సాధ్యమైందన్నారు.

భూ చరిత్రలో కొత్త శకం

అమల్లోకి ఏపీ ల్యాండ్ టైట్లింగ్ చట్టం

సాక్షి, అమరావతి: దేశంలోనే మొట్ట మొదటిసారిగా వైఎస్ జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టంతో రాష్ట్రంలో భూముల చరిత్రలో కొత్త శకం నమోదు కానుంది. భూ యజమానులకు భరోసా ఇచ్చే ఈ చట్టాన్ని తేవడానికి దేశంలోని పలు రాష్ట్రాలు చాలా ఏళ్లుగా చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు. వైఎస్ జగన్ ప్రభుత్వం మాత్రం రాష్ట్రంలో దీన్ని సాధ్యం చేసి చూపించింది. అత్యంత సంక్లిష్టమైన భూ హక్కుల చట్టం తెచ్చిన మొట్టమొదటి రాష్ట్రంగా చరిత్ర సృష్టించింది. వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 2019 జూలైలో ల్యాండ్ టైట్లింగ్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపింది. పలు మార్పుల తర్వాత ఇటీవలే దానికి కేంద్రం ఆమోద ముద్ర వేసింది. వాస్తవానికి అన్ని రాష్ట్రాల్లో ల్యాండ్ టైట్లింగ్ చట్టం తేవాలని కేంద్ర ప్రభుత్వం చాలా సంవత్సరాలుగా చెబుతోంది. ఈ ఆలోచనలను అందిపుచ్చుకుని దాన్ని ఆచరణలోకి తీసుకు రావడంలో ఆంధ్రప్రదేశ్ సఫలీకృతమైంది. గత నెల అక్టోబర్ 31వ తేదీ నుంచి ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్–2023 అమల్లోకి వచ్చింది. ప్రస్తుత వ్యవస్థలో భూమి హక్కులకు సంబంధించి రాష్ట్రంలో 30కిపైగా రికార్డులున్నాయి. గ్రామ స్థాయిలో 1బీ, అసైన్‌మెంట్, ఈనాం వంటి 11 రిజిష్టర్లు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొన్ని, సర్వే కార్యాలయంలో మరి కొన్ని, సబ్ రిజిస్ట్రార్, పంచాయతీ, మున్సిపాల్టీ కార్యాలయాల్లో భూములకు సంబంధించి వివిధ రికార్డులను నిర్వహిస్తున్నారు. అటవీ, దేవాదాయ, వక్ఫ్ వంటి పలు శాఖల్లోనూ భూముల రికార్డులు ఉన్నాయి. ఇన్ని రికార్డులు ఉన్నా, చట్టపరంగా ఏదీ కూడా తుది రికార్డు కాదు. ఈ రికార్డుల్లో పేరున్నా వేరే వాళ్లు అది తనదని అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. భూ యజమానికి తన భూమి తనదనే పూర్తి భరోసా లేదు. టైట్లింగ్ చట్టంలో భూ యజమానులకు తమ భూములపై భరోసా వస్తుంది.

భూ యజమాని హక్కులకు పూచీ ప్రభుత్వానిదే

- టైటిల్ రిజిష్టర్‌లో నమోదైన వివరాలకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తుంది. ప్రస్తుతం రికార్డులో ఉన్న వివరాలకు ప్రభుత్వ గ్యారంటీ లేదు. 1బిలో ఉన్నా, అడంగల్‌లో ఉన్నా, ఆర్ఎస్ఆర్‌లో ఉన్నా ప్రభుత్వ గ్యారంటీ ఉండదు. ఈ గ్యారంటీ లేకపోవడాన్నే ప్రిజెంటివ్ రైట్స్ అనేవారు. 1బిలో ఉన్న పేరుపైన ఎవరైనా కోర్టుకు వెళ్లి అది తప్పని నిరూపించే వరకు అది కరెక్ట్ అని భావించేవారు.
- ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పుల్లో రెవెన్యూ రికార్డుల్లో పేరున్నంత మాత్రాన అతను భూ యజమాని కాదని, రెవెన్యూ రికార్డులు యాజమాన్య హక్కులకు సాక్ష్యంగా పనికి రావని స్పష్టం చేసింది. ఎందుకంటే అవన్నీ శిస్తు వసూలు చేయడానికి బ్రిటీష్ హయాం నుంచి రాసిన లెక్కల పుస్తకాలు. అందులో పన్ను ఎంత కట్టాలో ఉంటుంది తప్ప ఆ భూమి ఎవరిదో ఉండదు.
- టైటిలింగ్ చట్టం కింద రూపొందిన రిజిస్టర్ ప్రకారం ప్రిజెంటివ్ రికార్డు వ్యవస్థ స్థానంలో టైటిల్ గ్యారంటీ వ్యవస్థ వస్తుంది. పాత రికార్డులేవీ చెల్లవు. భూమి హక్కుల చరిత్ర కొత్తగా మొదలవుతుంది. ఒకసారి టైటిల్ రిజిస్టర్‌లో పేరు వచ్చిన తర్వాత ఏదైనా నష్టం జరిగిందని భూ యజమాని నిరూపించుకోగలిగితే బీమా సైతం ఇస్తారు. భూమి హక్కులకు ఇబ్బంది కలిగితే టైటిల్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని చట్టంలో పేర్కొన్నారు.

వివాదాల పరిష్కారానికి ట్రిబ్యునళ్ల వ్యవస్థ

- భూములకు సంబంధించి ఏవైనా వివాదాలు ఉంటే వాటిని ప్రత్యేకంగా వివాదాల రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఎటువంటి అభ్యంతరాలు లేని పేర్లే టైటిల్ రిజిస్టర్‌లో ఉంటాయి. వివాదం ఉన్న భూముల వివరాలను వివాదాల రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఈ చట్టం ప్రకారం టైటిల్ నిర్ధారించే క్రమంలో భూ సమస్యలు ఏర్పడితే పరిష్కారం కోసం ట్రిబ్యునళ్ల వ్యవస్థ ఏర్పాటవుతుంది.
- ప్రస్తుత వ్యవస్థ మాదిరిగా రెవెన్యూ, సివిల్ కోర్టులకు వెళ్లే అవకాశం ఉండదు. జిల్లా స్థాయిలో ఒక ట్రిబ్యునల్, రాష్ట్ర స్థాయిలో ఒక ట్రిబ్యునల్ ఏర్పాటవుతుంది. రాష్ట్ర స్థాయి ట్రిబ్యునల్ తీర్పు మీద అభ్యంతరం వస్తే అప్పుడు హైకోర్టుకు వెళ్లే అవకాశం ఉంటుంది. అంతేతప్ప కింది స్థాయిలో ఏ రెవెన్యూ అధికారికి, ఏ సివిల్ కోర్టుకీ వివాదాన్ని పరిష్కరించే అధికారాలు ఉండవు.
- ఈ చట్టం ప్రకారం భూమి యజమానిగా ఒకసారి నిర్ధారణ అయితే అదే ఫైనల్. ఆ భూమి వివాదంలో పడి భూములు కోల్పోయే పరిస్థితులు ఉండవు. టైటిల్ రిజిస్టర్‌లో పేరు నమోదయ్యాక ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే రెండు సంవత్సరాల లోపే చెప్పాలి. రెండేళ్ల లోపు ఎటువంటి అభ్యంతరం రాకపోతే ఆ తర్వాత కోర్టుకు వెళ్లే అవకాశం కూడా ఉండదు. టైటిల్ నిర్ధారణ అయిన రెండేళ్లలోపే దాన్ని ఛాలెంజ్ చేయాలి. అలా చేయని పక్షంలో టైటిల్ రిజిస్టర్‌లో ఉన్న పేరే ఖరారవుతుంది.

టైటిల్ రిజిస్టర్‌గా మారనున్న ఆర్ఓఆర్ రికార్డు

- ఈ చట్టం అమలు కోసం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల్లో భారీ మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఆ శాఖలను పునర్వ్యవస్థీకరించాల్సి ఉంటుందని భావిస్తున్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో టైటిల్ గ్యారంటీ అథారిటీలు ఏర్పాటవుతాయి. టైటిల్ రిజిస్టర్‌లను నిర్దిష్ట విధానంలో ఈ అథారిటీలే ఖరారు చేస్తాయి. వారి ఆధ్వర్యంలోనే రిజిస్టర్‌లు నిర్వహిస్తారు. భూముల రిజిస్ట్రేషన్ ఎక్కడైనా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఇప్పటి వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దస్తావేజుల రిజిస్ట్రేషన్ మాత్రమే జరుగుతోంది. హక్కుల రిజిస్ట్రేషన్ జరగడం లేదు.
- పాత వ్యవస్థ స్థానంలో టైటిల్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ వస్తుంది. భూముల రిజిస్ట్రేషన్ జరుగుతున్నప్పుడే టైటిల్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. అమ్మేవాడికి టైటిల్ ఉంటేనే కొనేవాడికి వస్తుంది. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో టైట్లింగ్ అథారిటీలు, గ్రామ స్థాయి నుంచి పై వరకు రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, భూ వివాదాల పరిష్కారానికి ట్రిబ్యునల్ వ్యవస్థలు ఏర్పాటవుతాయి.
- రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూముల రీ సర్వేలో తయారవుతున్న కొత్త రికార్డులను ల్యాండ్ టైట్లింగ్ చట్టం కింద నోటిఫై చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం రీ సర్వేలో రూపొందించిన డిజిటల్ రికార్డులను ఆర్ఓఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్) చట్టం కింద నోటిఫై చేస్తున్నారు. టైటిల్ గ్యారంటీ చట్టం ప్రకారం ఆర్ఓఆర్ రికార్డు టైటిల్ రిజిస్టర్‌గా మారుతుందని చెబుతున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ చట్టం ఇప్పటికే అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం త్వరలో విధివిధానాలు రూపొందించనుంది.

గొప్ప ముందడుగు

ల్యాండ్ టైట్లింగ్ చట్టం తేవడం చాలా గొప్ప ముందడుగు. రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. టైటిల్‌కు భద్రత ఉంది కాబట్టి వేరే ప్రాంతంలో ఉన్న వాళ్లు కూడా ఆంధ్రాలో భూమి కొనుక్కునే ప్రయత్నం చేస్తారు. వివాదాలు తగ్గిపోయి ఆర్థిక ప్రగతి బాగా పుంజుకుంటుంది. భూ యజమానికి భరోసా ఉంటుంది. ఈ ఫలితాలు అందరికీ దక్కాలంటే ప్రభుత్వం పలు జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. దీనిపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలి. ఇది ఒక ల్యాండ్ మార్క్ చట్టం కాబట్టి ఇందులో కొన్ని ఇబ్బందులు కూడా ఉంటాయి. చట్టం అమలులో పేదల కోసం పారా లీగల్ వ్యవస్థ వంటిది ఏర్పాటు చేసుకోవాలి. ఈ చట్టాన్ని అమలు చేసే యంత్రాంగానికి పూర్తి స్థాయిలో రీఓరియెంటేషన్ అవసరం. ఇది ఆర్ఓఆర్ చట్టం లాంటిది కాదు. దీనిపై అధికారులకు పూర్తి అవగాహన కల్పించాలి. ఇవన్నీ చేస్తే ఐదేళ్లలో ఆర్థిక ప్రగతిలో ఏపీ అద్భుతంగా దూసుకుపోయే అవకాశం ఉంటుంది.

– ఎం సునీల్‌కుమార్, భూ చట్టాల నిపుణుడు, నల్సార్ లా వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్





28-10-2023: వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో జరిగిన సామాజిక సాధికార యాత్రకు హాజరైన జనసందోహంలో ఓ భాగం ● విశాఖ జిల్లా తగరపువలస సభలో పాల్గొన్న అశేష జనవాహినిలో ఓ భాగం ● బాపట్లలో జరిగిన సామాజిక సాధికార యాత్ర సభకు భారీగా హాజరైన ప్రజలలో ఓ భాగం



30-10-2023: అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం



3-11-2023: పల్నాడు జిల్లా మాచర్లలో జరిగిన సామాజిక సాధికార యాత్రకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం



4-11-2023: శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో సామాజిక సాధికార యాత్రకు హాజరైన జనవాహినిలో ఓ భాగం



4-11-2023: విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో జరిగిన సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం

పెత్తందార్ల పెద్దా.. ఇదేనా మీ బాధ!

విజయవంతంగా సాగుతున్న సామాజిక సాధికార యాత్రలపైనా విషం చిమ్ముతున్న రామోజీ

సాక్షి, అమరావతి

రాష్ట్రంలో బలహీన వర్గాలు నిర్వహిస్తున్న సామాజిక సాధికార యాత్రలపైనా పెత్తందార్ల పెద్ద రామోజీరావు విషం చిమ్మారు. సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలో సాధించిన అభివృద్ధికి సూచికగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ యాత్రలు విఫలమవుతున్నాయంటూ అసత్యాలను అచ్చేస్తున్నారు. సామాజిక సాధికార సభలకు ఊరూ వాడా జనం వెల్లువలా వస్తున్నా, సభలు జనసంద్రాన్ని తలపిస్తున్నా ఆ వాస్తవాన్ని దాచిపెట్టి, సభ ప్రారంభానికి ముందో, ముగిసిన తర్వాతో ఖాళీగా ఉన్న నాలుగు కుర్చీల ఫొటోలు తీసి, వాటినే అచ్చేసి, అదే నిజమనేలా పాఠకులను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. అణగారిన వర్గాల కార్యక్రమాల మీదా ఇలా విషం చిమ్మడం ఇదేమి పైశాచికత్వం? బడుగు, బలహీనవర్గాలకు జరుగుతున్న మేలును హుందాగా స్వీకరించలేరా? పెత్తందారీ పోకడలకు ఫుల్‌స్టాప్ పెట్టలేరా? పచ్చ మెదళ్లు ఇక బాగుపడవా? సీఎం వైఎస్ జగన్ బడుగు, బలహీనవర్గాలకు ఉచితంగా స్థలాలు, ఇళ్లు ఇస్తుంటే మనసొప్పదు. బడుగు వర్గాల పిల్లలకు ఇంగ్లిష్ మీడియం చదువులు చెప్పిస్తుంటే జీర్ణించుకోలేరు. అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులు పింఛను కోసం ఆఫీసుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా వారున్న చోటుకే వెళ్లి ఇస్తుంటే చూడలేరు.. బడుగు, బలహీన వర్గాలు, అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలు, పిల్లలు, విద్యార్థులు.. ఎవరికి ఏ మేలు జరిగినా కోర్టులో కేసులు వేసో, మరో మార్గంలోనో అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారు. పది తలలతో విషం చిమ్ముతున్నారు. బడుగు, బలహీనవర్గాలకు అందాల్సిన ప్రయోజనాలు కూడా పెత్తందార్ల జేబుల్లోకే వెళ్లాలన్న తీరులో వ్యవహరిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా సాధికారత సాధిస్తే తమ పప్పులు ఉడకవని వణుకుతున్నారు. అందుకే నిత్యం తప్పుడు కథనాలు అచ్చేస్తున్నారు. అయినా సీఎం వైఎస్ జగన్ సంకల్పం ముందు వారి ప్రయత్నాలన్నీ విఫలమవుతూనే ఉన్నాయి. బడుగు, బలహీనవర్గాలకు పథకాలు, ప్రయోజనాలు ఆగడంలేదు. పెత్తందార్లపై పేదల విజయానికి సూచికగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సామాజిక సాధికార యాత్రలు నిర్వహిస్తున్నారు. తమ అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు.

ప్రత్యక్షంగా జరుగుతున్నదీ కనిపించదా?

రాష్ట్రంలో అక్టోబర్ 26న ప్రారంభమైన సామాజిక సాధికార యాత్రలు అన్ని నియోజకవర్గాల్లో జరుగుతాయి. నియోజకవర్గమే వాటి పరిధి. శనివారం వరకూ మూడు ప్రాంతాల్లో 43 నియోజకవర్గాల్లో జరిగాయి. ఈ యాత్రలో భాగంగా నిర్వహించే సభకు ఆ నియోజకవర్గం ప్రజలే హాజరవుతారు. సభల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల నేతలే ప్రసంగిస్తారు. పేదల విజయాన్ని ప్రతిఫలిస్తూ ప్రతి సభకూ వేలాదిగా ప్రజలు తరలివస్తున్నారు. ఇప్పటి దాకా పూర్తయిన 43 నియోజక వర్గాల్లో సుమారు 13 లక్షల మంది పేదలు పాల్గొన్నారు. సీఎం వైఎస్ జగన్ సాధించిన సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించారు. తమ కుటుంబం, గ్రామం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రం సమగ్రాభివృద్ధి కోసం జగనే రావాలి.. జగనే కావాలి అంటూ నినదించారు. ఇవన్నీ బహిరంగ సభలే. ప్రతి సభకూ ప్రత్యక్ష ప్రసారం లింక్‌ను కూడా వైఎస్సార్‌సీపీ అందుబాటులో ఉంచింది. పలు ఛానెళ్లు ప్రత్యక్ష ప్రసారమూ చేశాయి. ఈ యాత్రల్లో బడుగు, బలహీన వర్గాలన్నీ ఒక్కటై.. జగన్నినాదమై సామాజిక సాధికారతను ప్రతిధ్వనిస్తున్నాయని సామాజిక మాధ్యమాలూ చాటిచెబుతున్నాయి. ఈ వాస్తవాన్ని మరుగున పరిచి అసత్యాలతో వార్తలు రాస్తే జనం నమ్ముతారనుకోవడం రామోజీ భ్రమే.

అన్నింటా అగ్రభాగం బలహీనవర్గాలకే

సీఎం వైఎస్ జగన్ నాలుగున్నరేళ్లుగా సంక్షేమ పథకాల ద్వారా పేదలకు డీబీటీ రూపంలో రూ.2.40 లక్షల కోట్లు, నాన్ డీబీటీ రూపంలో రూ.1.70 లక్షల కోట్లు.. వెరసి రూ.4.10 లక్షల కోట్ల ప్రయోజనాన్ని చేకూర్చారు. ఈ లబ్ధిదారుల్లో 80% ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే. ఇది ఆ వర్గాల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేసింది. అమ్మ ఒడి, విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల ద్వారా, నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి సీఎం జగన్ అభివృద్ధి చేశారు. పేద పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్న సమున్నత లక్ష్యంతో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా 2.07 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తే.. అందులో 80% ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే దక్కాయి. కేబినెట్ నుంచి నామినేటెడ్ వరకూ పదవుల్లోనూ సింహభాగం ఆ వర్గాలకు ఇచ్చి పరిపాలనలో భాగస్వామ్యం కల్పించారు. వాటి ద్వారా ఆ వర్గాలు రాజకీయ సాధికారత సాధించాయి. ఆసరా, చేయూత వంటి పథకాలతో పాటు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా మహిళా సాధికారతకూ మార్గం సుగమం చేశారు. ఇలా అన్ని వర్గాలూ అభివృద్ధి సాధించడాన్ని పెత్తందార్లు జీర్ణించుకోలేకపోతున్నారు.

టీడీపీ-జనసేన పొత్తును చిత్తు చేస్తున్న జనం

ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి తెలుగు దేశం పార్టీని చంద్రబాబు లాక్కున్నప్పుడే ఆ పార్టీ పెత్తందార్ల పార్టీగా మారిపోయింది. పెత్తందార్ల నాయకుడు చంద్రబాబుకు దత్తపుత్రుడిగా పవన్ జనసేన పార్టీ ఏర్పాటు చేశారు. వీరిద్దరూ కలిసి పదేళ్లుగా అనేక నాటకాలు ఆడుతున్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు విజయం కోసం జనసేన పోటీ నుంచి తప్పుకొంది. చంద్రబాబు వారిస్తే పోటీ చేయకుండా టీడీపీకి మద్దతు ఇచ్చామని జనసేన అధ్యక్షుడు పవనే పలుమార్లు చెప్పారు. అప్పట్లో 650 హామీలతో టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో అమలు పూచీ నాది అంటూ పవన్ నమ్మబలికారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆ హామీలను తుంగలో తొక్కారు. వాటిపై జనం నిలదీస్తారన్న భయంతో మేనిఫెస్టోను టీడీపీ వెబ్‌సైట్ నుంచి మాయం చేయించారు. చంద్రబాబు చేసిన మోసాలను పవన్ ఎన్నడూ నిలదీయలేదు. 2019 ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడం ద్వారా చంద్రబాబును అధికారంలోకి తెచ్చేందుకు వామపక్షాలు, బీఎస్పీలతో కలిసి పవన్ పోటీకి దిగారు. ఇక రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూడటం ద్వారా చంద్రబాబును అధికారంలోకి తేవడానికి టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తాయని పవనే ప్రకటించారు. ఆ తర్వాత ఉమ్మడి మేనిఫెస్టో అంటూ వారిద్దరూ మరో నాటకానికి తెరతీశారు. అయితే, ప్రజలు వారిని నమ్మడంలేదు. వారి నాటకాలు రక్తికట్టడంలేదు. ఇది టీడీపీ శ్రేణుల్లో నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసింది. వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార యాత్రలకు బడుగు, బలహీన వర్గాలు బ్రహ్మరథం పడుతున్నాయి. ఇది టీడీపీ ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చుతోందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ శ్రేణుల్లో నైతిక స్థైర్యం నింపడానికే సామాజిక సాధికార యాత్రలు వెలవెలబోతున్నాయంటూ రామోజీరావు తప్పుడు కథనాలు అచ్చేస్తున్నారని మండిపడుతున్నారు.



7-11-2023: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం



5-11-2023: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం



6-11-2023: గాజువాకలో సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం



8-11-2023: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం



9-11-2023: కృష్ణా జిల్లా పామర్రులో జరిగిన సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం



10-11-2023: పార్వతీపురం పట్టణంలో సామాజిక సాధికార యాత్రకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం

అవసరం లేకపోయినా ఎత్తిపోయాలా?

డెల్టాలో వర్షాలు కురిసినప్పుడు, కృష్ణాలో వరద ఉన్నప్పుడు పట్టిసీమ నుంచి నీటి తరలింపు ఎందుకు?



సాక్షి, అమరావతి: పట్టువదలని విక్రమార్కుడు (రామోజీ) ఎప్పటిలాగే మళ్లీ తన అభూత కల్పనలతో ఓ సత్యదూరమైన కథనాన్ని అల్లారు. ఈసారి ఆయన రాతల గాలి పట్టిసీమ గోదావరి జలాలపై మళ్లింది. 'పట్టిసీమ నీరూ తేలేరా' అంటూ శనివారం 'ఈనాడు'లో పాఠకుల మీద తన పైత్యాన్ని రుద్దిన తీరుచూస్తే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై నిత్యం బురదజల్లడానికే ఈ తప్పుడు రాతలు అని మరోసారి తన మనస్సులో మాటను చెప్పకనే చెప్పుకున్నారు. నిజానికి.. పులిచింతల, పట్టిసీమ ఎత్తిపోతల జలాలను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుంటూ కృష్ణా డెల్టా చివరి ఆయకట్టుకూ రాష్ట్ర ప్రభుత్వం నీళ్లందిస్తుంటే.. పది లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేసిన రైతుల కళ్లలో ఆనందాన్ని చూసి ఓర్చుకోలేని రామోజీ.. తన కథనంలోని ప్రతి అక్షరంలో జగన్‌పై అక్కసు వెళ్లగక్కారు తప్ప అందులో వీసమెత్తు నిజంలేదు.

అప్పట్లో ఏనాడైనా సకాలంలో నీళ్లిచ్చారా?

అసలు టీడీపీ సర్కార్ అధికారంలో ఉన్న ఆ ఐదేళ్లలో ఏనాడూ కృష్ణా డెల్టాకు సకాలంలో నీళ్లందించిన దాఖలాల్లేవు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక 2019 నుంచి ఏటా జూన్ మొదటి వారంలోనే నీళ్లందిస్తున్నారు. ఈ ఏడాది జూన్ 7న కృష్ణా డెల్టాకు నీళ్లందిస్తే సకాలంలో నీళ్లందించలేదంటూ రామోజీ గగ్గోలు పెట్టారు. ప్రస్తుత సీజన్ ప్రారంభంలో పులిచింతలలో 38 టీఎంసీలు నిల్వ ఉండేవి. గోదావరిలో వరద ప్రవాహం ప్రారంభం కానంత వరకూ కృష్ణా డెల్టాకు పులిచింతల నుంచి 18 టీఎంసీలను విడుదల చేశారు. బేసిన్‌లో వర్షాలు కురవడం.. గోదావరిలో వరద ప్రారంభమవడంతో జూలై 21న పట్టిసీమ ఎత్తిపోతల పంపులు ఆన్‌చేసి.. పోలవరం కుడి కాలువ ద్వారా ప్రకాశం బ్యారేజీకి జలాలను తరలించి డెల్టాకు విడుదల చేశారు. జూలై ఆఖరు, ఆగస్టు ప్రథమార్ధంలో తెలంగాణలో కురిసిన వర్షాలవల్ల మూసీ నుంచి పులిచింతలలోకి 19 టీఎంసీలు చేరాయి. సీజన్ ప్రారంభంలో పులిచింతల నుంచి కృష్ణా డెల్టాకు 18 టీఎంసీలను విడుదల చేయకపోతే.. మూసీ వరద నుంచి వచ్చిన 19 టీఎంసీలు కడలి పాలయ్యేవి. ఇది ప్రస్తుత ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం.

ప్రజాధనాన్ని వృథా చేయమంటారా?

గోదావరి నుంచి ప్రకాశం బ్యారేజీకి పట్టిసీమ ద్వారా ఒక టీఎంసీని ఎత్తిపోయాలంటే రూ.2.65 కోట్లు వ్యయమవుతుంది. అయినా.. పులిచింతల, పట్టిసీమ జలాలతో కృష్ణా డెల్టాలో ప్రతి ఎకరాకూ నీళ్లందించాలని విద్యుత్ ఛార్జీలు ఎంతైనా భరిస్తామని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ ఎత్తిపోతల నిర్వహణకు రూ.15.80 కోట్లను విడుదల చేశారు. మరోవైపు.. తెలంగాణలో, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వర్షాలు కురవడంవల్ల ఉప నదులు, వాగులు, వంకల ద్వారా ప్రకాశం బ్యారేజ్‌కు వరద నీరు చేరింది. కృష్ణా డెల్టాలో మూడు దఫాలుగా భారీ వర్షాలు కురిసిన సందర్భాలలోనూ నీటి అవసరం తక్కువగా ఉంది. అలాంటి సందర్భాల్లోనూ పట్టిసీమ నుంచి నీటిని ఎత్తిపోసి ప్రకాశం బ్యారేజి గేట్లు ఎత్తేసి సముద్రంలోకి వదిలేయడం ద్వారా ప్రజాధనాన్ని వృథా చేయాలా రామోజీ? పట్టిసీమ ద్వారా ఇప్పటిదాకా ఎత్తిపోసిన 54.35 టీఎంసీలను పులిచింతల నీటికి జతచేసి డెల్టాలో ఆయకట్టు చివరి భూములకు ప్రభుత్వం నీళ్లందించింది. డెల్టా ఎగువ ప్రాంతాల్లో పంట కోత దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో.. కాలువల ద్వారా నీటి సరఫరా మీద ఒత్తిడి తగ్గుతుంది. ప్రస్తుతం పులిచింతలలో నిల్వ ఉన్న 13.61 టీఎంసీలను తాగునీరు, అత్యవసర సాగునీటి అవసరాలకే ఉపయోగిస్తారు. అదే చంద్రబాబు హయాంలో పట్టిసీమ ద్వారా పూర్తిస్థాయిలో నీటిని ఎత్తిపోసినా కృష్ణా డెల్టాలో ఏటా లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి, రైతులు నష్టపోయారు. అయినా రామోజీ పెన్ను ఏనాడూ పెగల్లేదు.

దోపిడీని కప్పిపుచ్చుకునేందుకే రోతరాతలు

అంతకుముందు.. జలయజ్ఞం ప్రాజెక్టుల్లో మిగిలిన పనులను కేవలం రూ.17,368 కోట్లతో పూర్తిచేస్తానంటూ 2014, జూలై 28న శ్వేత పత్రం ప్రకటించిన చంద్రబాబు.. ఐదేళ్లలో రూ.68,293.94 కోట్లు ఖర్చుచేసినా ఒక్క ప్రాజెక్టునూ పూర్తిచేయలేకపోయారు. ధరల సర్దుబాటు (జీఓ–22), పరిమాణం ఆధారంగా బిల్లుల చెల్లింపు (జీఓ–63)ల ద్వారా కాంట్రాక్టర్లకు ప్రజాధనాన్ని దోచిపెట్టి.. రాబట్టుకున్న కమీషన్లను చంద్రబాబు ముఠా పప్పుబెల్లాల్లా పంచుకుంది. అందులో రామోజీకి వాటా దక్కింది. నిజానికి.. నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తే పులిచింతలలో 45.77 టీఎంసీలు నిల్వచేసుకోవచ్చునని.. కృష్ణా డెల్టాకు అది వరమని అప్పట్లో సీఎం వైఎస్ జగన్ అనేకసార్లు చెప్పినా చంద్రబాబు పట్టించుకోలేదు. కమీషన్ల కోసం పట్టిసీమను చేపట్టారు. కృష్ణా, గోదావరి నదుల్లో దాదాపుగా ఒకేసారి వరద వస్తుంది. ప్రకాశం బ్యారేజ్ నిల్వ సామర్థ్యం 2.93 టీఎంసీలే. అలాంటప్పుడు గోదావరి నుంచి పట్టిసీమ ద్వారా నీటిని తరలిస్తే.. ప్రకాశం బ్యారేజి గేట్లు ఎత్తి సముద్రంలోకి వదిలేయాల్సిందే. పట్టిసీమకు పెట్టే వ్యయాన్ని పోలవరంపై పెట్టి పూర్తిచేస్తే.. గ్రావిటీపై కృష్ణా డెల్టాకు నీళ్లందించవచ్చునని కూడా ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వైఎస్ జగన్ చెప్పారు. దీన్ని సాగునీటిరంగ నిపుణులు, అధికారులు అప్పుడూ, ఇప్పుడూ బలపరుస్తున్నారు. మరోవైపు.. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల సమస్యను పరిష్కరించి 2019 నుంచి పులిచింతలలో 45.77 టీఎంసీలను నిల్వచేస్తున్నారు కాబట్టే.. ఏటా కృష్ణా డెల్టాకు సకాలంలో సమృద్ధిగా నీళ్లందించగలుగుతున్నారు.

భూసర్వేతో పేదలకు ఎంతో మేలు

- సీఎం వైఎస్ జగన్ భూహక్కులపై వందేళ్ల చరిత్ర గతిని మార్చారు
- లక్షలాది ఎకరాల భూములపై బడుగు, బలహీన వర్గాలకు హక్కులు దక్కాయి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విలువైన ఆస్తి లభించింది
- పేదల పక్షాన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు
- మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ
- మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్



సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన భూ సర్వేతో బడుగు, బలహీనవర్గాలకు ఎంతో మేలు జరిగిందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ తెలిపారు. భూహక్కులపై వందేళ్ల చరిత్ర గతిని ఆయన మార్చారని కొనియాడారు. ఏకంగా 22.42 లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై పేదలకు హక్కులు కల్పించారని తెలిపారు. దీనివల్ల 15.21 లక్షల మంది పేద రైతులకు మంచి జరిగిందని హర్షం వ్యక్తంచేశారు. అసైన్డ్ భూములపై పేదలకు హక్కులు కల్పించడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విలువైన ఆస్తిని ఇచ్చారని వెల్లడించారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో డొక్కా మాణిక్యవరప్రసాద్ శనివారం మీడియాతో మాట్లాడారు. గ్రామ సచివాలయాల్లోనే భూ రిజిస్ట్రేషన్ల సదుపాయం కూడా కల్పించారని ప్రశంసించారు. 22 (ఏ) నుంచి తొలగించి చుక్కల భూములకు కూడా పరిష్కారం చూపారని తెలిపారు.

అదేవిధంగా 3,26,980 ఎకరాల గిరిజన భూములపై సైతం హక్కులు కల్పించారని తెలిపారు. లంక భూముల రైతులనూ కూడా సీఎం వైఎస్ జగన్ ఆదుకున్నారన్నారు. పేదలపక్షాన ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. మూడంచెల సర్వేతో భూముల వివరాలను లబ్ధిదారులతో సహా కొలిక్కితెచ్చారని ప్రశంసించారు. తద్వారా లక్షలాది ఎకరాల భూములపై బడుగు, బలహీనవర్గాలకు హక్కులు లభించాయన్నారు. గత వందేళ్లుగా సక్రమంగా భూసర్వే జరగకపోవడంతో లక్షలాది ఎకరాలు అసైన్డ్ భూములుగానే ఉండిపోయాయని గుర్తుచేశారు. దీంతో లబ్ధిదారులకు వాటిపై హక్కుల్లేని దుస్థితి తలెత్తిందన్నారు. గతంలో సర్వే వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా ఉండటంతో రైతులు, రైతు కూలీలు సైతం చాలా నష్టపోయారని చెప్పారు. గ్రామాల్లో అనేక వివాదాలకూ భూసమస్యలే ప్రధాన కారణంగా నిలిచాయన్నారు. సీఎం జగన్ గత 53 నెలల పరిపాలన చరిత్రాత్మకమన్నారు. ఇంతటి అభివృద్ధి, సంక్షేమం గత ప్రభుత్వాల్లో ఎన్నడూ జరగలేదని స్పష్టం చేశారు.

దేశ చరిత్రలో ఇదొక రికార్డు

రాష్ట్రంలోని 17,460 రెవెన్యూ గ్రామాలకు గాను మొదటి రెండు దశల్లో 4,000 రెవెన్యూ గ్రామాల్లో భూ సర్వే విజయవంతమైందని తెలిపారు. మొదటి దశలో 18 లక్షల ఎకరాలు, రెండో దశలో 24 లక్షల ఎకరాలతో మొత్తం 42,60,000 ఎకరాల్లో భూసర్వేను పూర్తిచేశారన్నారు. వీటిలో మొదటి దశలో 7.8 లక్షల ఎకరాలకు, రెండో దశలో 9.73 లక్షల ఎకరాలకు సంబంధించి భూహక్కు పత్రాలను రైతులకు అందజేశారని చెప్పారు. దేశ చరిత్రలో ఇదొక రికార్డన్నారు. ప్రస్తుతం మూడో విడత భూసర్వే మొదలుపెట్టబోతున్నారని చెప్పారు. ప్రభుత్వం చేసిన మంచితో కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వేలాది భూసమస్యల కేసులు కూడా తగ్గిపోతాయన్నారు. తద్వారా పేద ప్రజలు భూవివాదాల నుంచి బయటపడతారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రయోజనాలే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ సంస్కరణలు చేపడుతున్నారని కొనియాడారు. 30.65 లక్షల మంది పేదలకు ఇళ్లస్థలాలు అందజేశారన్నారు. 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఎందుకింత మేలు చేయలేదని ప్రశ్నించారు. ఇంత పెద్ద ఎత్తున పేదలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రిని ప్రతిపక్షాలు ఎందుకు ప్రశంసించడం లేదని నిలదీశారు.

డిసెంబర్ 28 నుంచి విజయవాడ పుస్తక మహోత్సవం



వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 28 నుంచి జనవరి 7 వరకు 34వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు టి.మనోహర్‌నాయుడు, కె.లక్ష్మయ్య చెప్పారు. ఈ ఏడాది కూడా పుస్తక మహోత్సవాన్ని విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పబ్లిషర్స్, డిస్ట్రిబ్యూటర్స్ పాల్గొంటారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన అన్ని రకాల పుస్తకాలు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ADMISSION - 2023-24
Guide for Vacant Seats through KEA
II reduction of NEET Percentile by Govt.
B.H.M.S
B.A.M.S
BPT MPT D.PHARMA
GNM P.B.B.Sc(N) M.SC(N)
CONTACT
K.T.G AMC & ANURADHA
HOMEOPATHY COLLEGES, BENGALURU
9845051023
9880453539



ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము.

– క్రైస్తవ ధర్మం

అద్భుత యుగం... అధ్వాన్న శకం!

ఒక అబద్ధం... ఒక అద్భుతం. ఒక ప్రాంత ప్రజాజీవనంలో ఈ రెండూ శత్రుసేనల్లా మోహరించి ఎదురెదురుగా నిలబడితే ఎలా ఉంటుంది? ఫ్రెంచి విప్లవ నేపథ్యకాలంలా ఉండవచ్చు. ఆ సందర్భం మీద చార్లెస్ డికెన్స్ రాసిన అద్భుతమైన నవలను చదువుతున్న అనుభూతి కలగవచ్చు. 'ఎ టేల్ ఆఫ్ టూ సిటీస్'ను తెలుగులోకి అనువదించిన తెన్నేటి సూరి విసిరిన ఈటెల్లాంటి మాటల్లో చెబితే... 'అదొక వైభవోజ్జ్వల మహా యుగం, వల్లకాటి అధ్వాన్న శకం' (ఇట్ వాస్ ది బెస్ట్ ఆఫ్ టైమ్స్, ఇట్ వాస్ ది వరస్ట్ ఆఫ్ టైమ్స్) అనిపించవచ్చు.

ఆంధ్రప్రదేశ్ రాజకీయ–సామాజిక వ్యవస్థలో ఈ రెండు పార్శ్వాలను ఇప్పుడు మనం స్పష్టంగా చూడవచ్చు. ఒక రివల్యూషన్ రెక్క విప్పుతున్న దృశ్యాన్ని చూడవచ్చు. ఒక రాజకీయ రెనిగేడ్‌కు ఇది చివరి యుద్ధకాలం. వాటర్‌లూ! ఆఖరి యుద్ధపు ఆర్తనాదాన్ని కూడా వినవచ్చు. ఈ వారం రోజుల్లో జరిగిన పరిణామాల్లోనూ ఈ విరోధ ఘటనల కొనసాగింపే కళ్లముందు సాక్షాత్కారమైంది. ఓటమి ఖాయమని తెలిసినా మన సీనియర్ మోస్ట్ రాజకీయవేత్త వంచనను వదల్లేదు. అబద్ధాలను ఆపలేదు. మోసాన్ని మీసంలా తిప్పడం మానలేదు. కుట్రలు ఆగలేదు.

అబద్ధ రాజకీయ శక్తి విశ్వరూపం దాల్చి రాళ్లవాన కురిపిస్తున్నా పాలక పార్టీ కూడా వెనక్కు తగ్గడం లేదు. అబద్ధ రాజకీయాల అనుబంధ మీడియా కూడా పాలక పార్టీపై విషపు రాతల విచ్చుకత్తుల్ని విసురుతూనే ఉన్నది. రహదారి గుంతల కోసం దుర్భిణీలేసుకొని వెతుకుతూనే ఉన్నది. అసత్య కథనాల అతుకులబొంతల్ని అచ్చేసి పంచుతూనే ఉన్నది. అయినా అద్భుతం ముందడుగే వేసింది. ఈ వారం మరో మహాద్భుతం. ఫ్రెంచి విప్లవ నినాదాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను సమష్టిగా సంధించి విసిరిన సాధికారతా బాణం మరో ఘనవిజయాన్ని సాధించింది.

అబద్ధ రాజకీయశక్తి ఈ వారం రోజులుగా ఏం చేస్తున్నది? రోడ్ నంబర్ 65, జూబ్లీహిల్స్‌లో విశ్రాంతి మాత్రం తీసుకోవడం లేదు. నిద్రలేని రాత్రులు గడుపుతున్నది. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా అపవిత్ర రాజకీయ రహస్య భేటీల్లో మునిగితేలుతున్నది. గత ఆదివారం నాడు నగరం నిద్రపోయే సమయంలో ఏపీ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో తెలంగాణ కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డితో సమావేశమైనట్టు భోగట్టా. ఓటుకు కోట్లు గుమ్మరిస్తూ వీడియో సాక్షిగా ఒకరు, ఆడియో సాక్షిగా ఒకరూ అడ్డంగా దొరికిపోయిన ఇద్దరు సహ నిందితులు లోకకల్యాణం కోసమే కలుసుకున్నారంటే నమ్మగలమా?

కంటికి ఆపరేషన్ కావాలంటూ కోర్టు వారిని నమ్మించి ఆయన మెడికల్ బెయిల్‌పై బయటికొచ్చారు. ఆపరేషన్ విజయవంతంగా ముగిసింది. అందుకు సాక్ష్యంగా ఓ కన్నుకు బ్యాండేజీతో ఒంటికన్ను చూపుతో ఆయన ఫొటోలను కూడా విడుదల చేశారు. కోర్టు వారి అనుమతి ఈనెల 28 దాకా ఉన్నందున అప్పటిదాకా విశ్రాంతి తీసుకోవాలి. ఇతర వైద్య సమస్యలేమైనా ఉంటే పరీక్షలు చేయించుకోవాలి. ఈ క్లాజు ప్రకారం ఆయన ఏఐజీ అనే ఓ ప్రసిద్ధ కార్పొరేట్ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకున్నారు. మెజీషియన్ టోపీలోంచి ఓ కుందేలు పిల్ల చెంగున దూకినట్టుగా ఆస్పత్రి నుంచి ఓ రిపోర్టు కూడా వెలువడింది.



చంద్రబాబుకు గుండెజబ్బు, చర్మవ్యాధి ఉన్నాయనీ, ఇవి పెరగకుండా మూడు నెలలపాటు నిరంతర వైద్య పర్యవేక్షణలో ఉండాలని ఆ రిపోర్టు సూచించింది. ఈ రిపోర్టును రెగ్యులర్ బెయిల్ కోసం కూడా వాడుకున్నారు. మూడు నెలలపాటు జైలుకెళ్లకుండా ఉండటం ఓకే. మరి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రచారం చేసుకోకుండా ఇంట్లో పడుకుంటే ఎలా? ఈ రిపోర్టు శాపంగా మారదా? అందుకే ఆస్పత్రివారు అదే రిపోర్టులో శాపవిమోచన మార్గాన్ని కూడా ఉపదేశించారు. ఆయన ప్రజా జీవితంలో నిక్షేపంగా తిరగొచ్చు. కాకపోతే ఆయన కాన్వాయ్‌లో ఒక అంబులెన్స్, అందులో వైద్యులు ఉండాలంట! అదెంత భాగ్యం? ఓ అంబులెన్స్‌ను ఏర్పాటు చేసుకుంటారు. కావాలంటే అదే ఆస్పత్రివారు సమకూర్చవచ్చు. బారా ఖూన్ మాఫ్. హాయిగా ఎన్నికల ప్రచారం చేసుకోవచ్చు. జైలుకు మాత్రమే వెళ్లకూడదు!

ఈ మెడికల్ రిపోర్టు మీద వైద్యరంగంలోని ప్రముఖులు చాలామంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉండవలసినంత అవసరం ఆ రిపోర్టు ప్రకారమే లేదని వారు చెబుతున్నారు. సీటీ క్యాల్షియమ్ స్కోర్ అన్నది గుండె జబ్బు పెరుగుదల సూచిక కాదని, కేవలం క్యాల్షియమ్ పెరుగుదలకు మాత్రమే సూచిక అని వారి అభిప్రాయం. సీటీ క్యాల్షియం స్కోర్‌లో బాగా పెరుగుదల ఉన్నట్లయితే సీటీ యాంజియో, లేదా స్ట్రెస్ థాలియమ్ వంటి పరీక్షలతో గుండె జబ్బు తీవ్రత ఏ మేరకు ఉందో తెలుసుకుంటారు. ఫిబ్రవరి 23న చేసిన యాంజియో పరీక్షలో గుండెజబ్బు ఉన్నట్టు గుర్తించినట్టు ఉన్నది. ఒకవేళ అది ప్రమాదకరమైన స్థాయిలో ఉన్నట్లయితే అప్పుడే స్టెంట్‌ను అమర్చడం గానీ, బైపాస్ సర్జరీ చేయడం గానీ చేసేవారు. అటువంటిదేమీ చేయలేదు. 2019తో పోల్చితే ఇప్పుడు క్యాల్షియమ్ పెరిగిందని రిపోర్టులో పేర్కొన్నారు. మరి ఫిబ్రవరి 23 నాడు యాంజియో చేసినప్పుడు క్యాల్షియం స్కోరు ఎంత ఉన్నది? రిపోర్టులో దాన్ని ఎందుకు ప్రస్తావించలేదు? ఆ రోజున కూడా ఇప్పుడున్న స్కోరే ఉన్నదా? అటువంటప్పుడు నాడు అవసరం లేని నిరంతర వైద్య పర్యవేక్షణ ఇప్పుడెందుకు అవసరమవుతున్నది?... ఇత్యాది ప్రశ్నలపై ఇప్పుడు హైదరాబాద్ మెడికల్ సర్కిల్స్‌లో విస్తృతమైన చర్చ జరుగుతున్నది.

అబద్ధాలను వండి వార్చడం యెల్లో మీడియాకూ, వారి పార్టీ అధినేతకూ సహజ లక్షణమనే సంగతి కొత్తగా చెప్పనవసరం లేదు. సాక్షాత్తూ న్యాయస్థానాల్లోనే తప్పుడు సమాచారమివ్వడంలో వారు రికార్డులు సృష్టించారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కోర్టు మెట్లెక్కినప్పటి నుంచి యెల్లో కూటమి ఎన్ని వంకర్లు తిరిగిందో చూస్తూనే ఉన్నాము. తాము తప్పు చేయలేదనే అంశాన్ని వాదించకుండా టెక్నికల్ గ్రౌండ్స్‌పై కేసు కొట్టేయమని దబాయించడాన్ని కూడా చూశాము. న్యాయస్థానాల్లో అబద్ధాలను గెలిపించడం కోసం కోట్ల రూపాయలను వెచ్చించి, ఖరీదైన లాయర్లను పెట్టుకోవడం చూశాము. ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని మెడికల్ బెయిల్ సంపాదించి 14 గంటలపాటు ఒక ఆర్గనైజ్‌డ్ రోడ్ షోలో పాల్గొన్న వైనాన్ని కూడా ప్రజలంతా గమనించారు.

బెయిల్‌పై 'విశ్రాంతి'లో ఉన్న బాబు నిశిరాత్రి వేళల్లో కూడా రహస్య రాజకీయాలు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. తెలంగాణ రాజకీయాల్లో కూడా ఆయన వేలుపెట్టిన సంగతి కనిపిస్తూనే ఉన్నది. తన శిష్యుడు పీసీసీ అధ్యక్షుడుగా ఉన్నందువల్ల కాంగ్రెస్‌ను గెలిపించాలనే ఉబలాటంలో ఆయన పెద్ద ఎత్తున నిధులను సమకూరుస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ గనక తెలంగాణలో గెలిస్తే అన్ని రకాలుగా తనకు వెసులుబాటుగా ఉంటుందని తనను కలిసిన వారందరితోనూ చెబుతున్నారట!

అదే ఊపుతో ఏపీ పార్టీ వ్యవహారాలను సైతం రహస్య ఎజెండాతో ఆయన నడిపిస్తున్నారు. జనసేనతో పొత్తు కుదిరి ఒక మినీ మేనిఫెస్టోను జాయింటుగా విడుదల చేసిన సంగతి తెలిసిందే.



జనతంత్రం

వర్ధెల్లి మురళి

కానీ ఈ పొత్తు ధర్మానికి విరుద్ధంగా జనసేనకు అంతో ఇంతో కేడర్ వున్న నియోజక వర్గాల్లో గొడవలకు దిగేలా పార్టీ కేడర్‌ను ఆయనే రెచ్చగొడుతున్నట్టు సమాచారం. జనసేన టిక్కెట్ ఆశిస్తున్న వారి ఆశలపై ఇప్పటి నుంచే నీళ్లు చల్లాలనేది ఆయన వ్యూహం. తెలంగాణలో జనసేనను బీజేపీ వాళ్లు 8 సీట్లకే పరిమితం చేశారు. ఆంధ్రాలో మహా అయితే ఇంకో నాలుగైదు సీట్లు అదనంగా ఇద్దామని ఆయన భావిస్తున్నట్టు వినికిడి. తెలంగాణలో పోటీ చేస్తున్న ఎనిమిది నియోజక వర్గాల్లో సైతం పవన్ కల్యాణ్ ఇంతవరకు ప్రచారంలో పాల్గొనలేదు. దీన్నిబట్టే ఏపీలో కూడా ఏ డజన్ సీట్లకో పవన్ ఒప్పేసుకోవచ్చునంటూ జనసేన శ్రేణులు కలవరపడుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు, మహిళల సాధికారత కోసం గత నాలుగేళ్లుగా అడుగులు వేస్తున్న వైఎస్ జగన్ ప్రభుత్వం శుక్రవారం నాడు మరో గొప్ప ముందడుగు వేసింది. 35 లక్షల ఎకరాలకు పైగా వ్యవసాయ భూములపై పేదసాదలకు ప్రభుత్వం ఆ రోజున యాజమాన్య హక్కులను ప్రకటించింది. ఈ దేశంలో సాగుభూముల కోసం జరిగిన పోరాటాలెన్ని? ఆ పోరాటాల్లో అసువులు బాసిన అమర వీరులు ఎన్ని వేలమంది? తెలంగాణా సాయుధ పోరాటం ఫలితంగా పోలీస్ యాక్షన్ జరిగేలోగా పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారు. పోలీస్ యాక్షన్ తర్వాత అందులో సింహభాగం మళ్లీ భూస్వాముల పరమైంది. భూదానోద్యమం పేరుతో ఆచార్య వినోబా భావే కొంత భూమిని తిరిగి రైతులకు ఇప్పించగలిగారు.

1973లో భూ సంస్కరణల చట్టాన్ని అప్పటి ముఖ్యమంత్రి పీవీ నర్సింహారావు కొంత చిత్తశుద్ధితో అమలు చేయడానికి ప్రయత్నించినందువల్ల పేదలకు మేలు జరిగింది. అంతా కలిపి నాటి ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన భూపంపిణీ ఇరవై లక్షల ఎకరాలను దాటలేదు. దేశంలో భూపంపిణీ అత్యంత సమర్థంగా జరిగిన రాష్ట్రంగా పశ్చిమ బెంగాల్ మొదటి స్థానంలో ఉన్నది. జ్యోతిబసు ప్రభుత్వం 35 లక్షల ఎకరాలను పంపిణీ చేసింది. దీని ఫలితంగా ఆ రాష్ట్రంలో 35 సంవత్సరాల పాటు సీపీఎం ప్రభుత్వం రాజ్యం చేసింది. ఈ భూపంపిణీ వెనుక దశాబ్దాల పాటు సాగిన రైతు ఉద్యమాల నేపథ్యం ఉన్నది. బ్రిటీష్ కాలంలో జరిగిన తేభాగా రైతు పోరాటం ఉన్నది. ఇప్పుడు ఏ పోరాటం లేకుండా ఒక రక్తరహిత విప్లవాన్ని వైఎస్ జగన్ ప్రభుత్వం విజయవంతం చేసి, 35 లక్షల ఎకరాలపై పేదసాదలకు యాజమాన్య హక్కులు కట్టబెట్టింది. ఇటువంటి చర్యలు పెత్తందార్లు అస్సలు సహించలేరని నూజివీడు సభలో జగన్ ముందుగానే ఊహించారు. ఆయన ఊహించినట్టే యెల్లో మీడియా నోళ్లు 'వెవ్వెవ్వే' అనడం మొదలుపెట్టాయి. అసైన్డ్ భూములకు హక్కులు కల్పించడం ఏం గొప్ప అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాయి. భూమి దున్నడం వేరు. దున్నేవాడిదే భూమి కావడం వేరు. ఈ భూప్రపంచం మీద జరిగిన రైతాంగ పోరాటాలన్నింటినీ నడిపించిన రణన్నినాదం – దున్నేవాడిదే భూమి! ఆ నినా దాన్ని సార్థకం చేస్తూ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజా సాధికారత దిశలో సాధించిన ఒక గొప్ప విజయం. పెత్తందారీ కుతంత్ర రాజకీయం ఉడికి పోతున్నది. ఏప్రిల్‌లో జరిగే ఆఖరి యుద్ధానికి కుట్రలు రచిస్తున్నది. తొలి గెలుపులతో ఉత్సాహం నింపుకున్న సాధికార శక్తులు అంతిమ విజయం కోసం సర్వసన్నద్ధంగా ఉన్నాయి. ✧

ఆశల పల్లకిలో కాంగ్రెస్, అడ్వాంటేజ్ బీఆర్ఎస్!

తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల మీద కాంగ్రెస్ పార్టీ చాలా ఆశలు పెట్టుకున్నది. ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్న రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లతోపాటు తెలంగాణాలో కూడా విజయం సాధిస్తే 'ఇండియా' కూటమిలో తన నాయకత్వానికి గౌరవం పెరుగుతుందనీ, ఆత్మవిశ్వాసంతో పార్లమెంట్ ఎన్నికలను ఎదుర్కోవచ్చనీ ఆ పార్టీ వ్యూహం. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ గెలుపుపై ఎవరికీ పెద్దగా అనుమానాల్లేవు. మధ్యప్రదేశ్‌లో కూడా సులభంగానే గెలుస్తామనే ధీమా ఆ పార్టీలో కనబడింది. నిన్నటి పోలింగ్ సరళిని పరిశీలించిన తర్వాత కాంగ్రెస్ భారీ విజయాన్ని నమోదు చేయవచ్చని పరిశీలకులు కూడా అభిప్రాయపడుతున్నారు. మధ్యప్రదేశ్ పరిస్థితి ఇట్లా ఉంటే ఐదేళ్లకోసారి ప్రభుత్వాన్ని మార్చేసే సంప్రదాయమున్న రాజస్థాన్‌లో కాంగ్రెస్ గెలవడం మాత్రం అనుమానమే!

రాజస్థాన్‌ను కోల్పోతే ఆ లోటును తెలంగాణతో భర్తీ చేసుకోవాలని కాంగ్రెస్ ఆరాటపడుతున్నది. కర్ణాటక ఎన్నికలు, బండి సంజయ్‌ను నాయకత్వం నుంచి తప్పించడం జరిగిన తర్వాత బీజేపీ బలహీనపడినట్టు కనిపించడం కూడా కాంగ్రెస్ ఆశలకు ఊపిరిపోసింది. ఇప్పటికే పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌పై సహజంగానే వ్యతిరేకత ఉంటుందనీ, అది తమకు కలిసివస్తుందనీ కూడా కాంగ్రెస్ అంచనా వేసుకున్నది. ఈ ప్రభుత్వ వ్యతిరేకత మీదనే ఆధారపడకుండా ఒక భారీ ఎన్నికల మేనిఫెస్టోను కూడా ప్రకటించింది. గెలుపే లక్ష్యంగా పెట్టుకున్నందువల్ల చేతి గుర్తు మీద వైకుంఠాన్ని చూపడానికి కూడా అది వెనకాడలేదు.

కర్ణాటకలో ఐదు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఆరు గ్యారెంటీలను, ఐదు డిక్లరేషన్‌లను, రెండు లక్షల ఉద్యోగాలను, ఇంకా అనేక హామీలను ప్రకటించింది. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలు, తెలంగాణలో ఆరు గ్యారెంటీలు, ఏపీలో చంద్రబాబు ఇచ్చిన భవిష్యత్తు గ్యారెంటీ... ఈ గ్యారెంటీ మాటలు మేనిఫెస్టోల్లో కొత్తగా చేరినట్టు కనిపిస్తున్నవి. కాంగ్రెస్ – తెలుగుదేశం మధ్యన ఈ 'గ్యారెంటీ' లింకేదో ఉన్నట్టుగా కూడా కనిపిస్తున్నది. కాంగ్రెస్ లెక్కల ప్రకారం గడిచిన రెండు సంవత్సరాల్లో రాష్ట్ర ఆదాయ – వ్యయాలు దాదాపు సమానంగా ఉన్నాయి.

రైతుబంధు, రైతు బంధు పెంపు కూలీలకు వర్తింపజేయడం, ఆసరా పెన్షన్ల రెట్టింపు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ బీమా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్... ఇంత వరకు లెక్కేసినా అదనంగా ఏటా 60 నుంచి 70 వేల కోట్లు అవసరమవుతాయి. రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తే అదే 38 వేల కోట్లు. ఒక్కో ఇంటికి 5 లక్షల చొప్పున పది లక్షల ఇళ్లు కేటాయిస్తే 50 వేల కోట్లవుతుంది. ఇలా ఒకసారి పెట్టే ఖర్చు ఈ రెండు పద్దులకే 88 వేల కోట్లు. ఈ డబ్బంతా ఎక్కడి నుంచి తెస్తారన్న ప్రశ్నకు కాంగ్రెస్ వాళ్లు కూడా చంద్రబాబు భాషలోనే సంపద సృష్టిస్తామని చెబుతున్నారు. ఇంతకు ముందు ఐదేళ్లలో చంద్ర బాబు ఏపీలో అధికారంలో ఉన్నప్పుడు మాయం చేసిన ప్రజాధనం 5 లక్షల కోట్లుగా లెక్క తేలింది. కానీ సృష్టించిన సంపద మాత్రం కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఈ విషయాన్ని గమనంలో ఉంచుకోవలసింది.

కర్ణాటకకు ఒక తటస్థ బృందాన్ని పంపించి ఐదు గ్యారెంటీల అమలుపై అధ్యయనం చేసి ఇక్కడ ఆ నివేదికను విడుదల చేసి ఉన్నట్లయితే కాంగ్రెస్ పార్టీకి విశ్వసనీయత పెరిగేది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కర్ణాటక ఐదు గ్యారెంటీల్లో పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చిన పథకం 'శక్తి' మాత్రమే! ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం పేరే 'శక్తి'. 'అన్న భాగ్య' ఇంకో పథకం. రేషన్ కార్డులున్న కుటుంబాల్లోని వారికి నెలకు 10 కిలోల బియ్యం ఇస్తామన్నది ఎన్నికల గ్యారెంటీ హామీ. ఐతే ఐదు కేజీలను మాత్రం ఇవ్వగలుగుతున్నారు. మరో ఐదు కేజీలకు డీబీటీ ద్వారా నగదు బదిలీ చేయాలని నిర్ణయించారు. ఈ నగదు బదిలీలో జాప్యం జరుగుతున్నదనీ, కొందరికి అందడం లేదనీ ఆరోపణలు వస్తున్నాయి.

ప్రతి మహిళకు నెలకు రెండు వేలు అందజేసే పథకం పేరు 'గృహ లక్ష్మి'. రెండు నెలలు ఆలస్యంగా ప్రారంభించారు. కోటీ ఆరు లక్షల మంది లబ్ధిదారుల్లో 85 నుంచి 90 శాతం మందికి వరసగా మూడు నెలలపాటు నగదు బదిలీ జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందజేసే 'గృహజ్యోతి' పథకం మాత్రం కర్ణాటకలో కల్లోలం సృష్టించింది. ఈ పథకం ప్రారంభానికి ముందు రైతుల పంపుసెట్లకు ఏడు గంటల విద్యుత్‌ను ఇచ్చేవారు. ఇప్పుడది నాలుగు నుంచి ఐదు గంటలకు పడిపోయింది. బెంగళూరు నగరంతో సహా పగటిపూట కరెంట్ కట్‌లు పెరిగిపోయాయి. 'గృహజ్యోతి' రాష్ట్రంలో చీకట్లు నింపిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. 'యువ నిధి' పేరుతో నిరుద్యోగ యువతకు నెలకు మూడు వేలు ఇస్తామని మేనిఫెస్టోలో గ్యారంటీ ఇచ్చారు. ఇంకా అది ప్రారంభానికి నోచుకోలేదు.

విద్యుత్ సరఫరా అంశంపై అధికార బీఆర్ఎస్ పార్టీ సవాళ్లను కాంగ్రెస్ పార్టీ సమర్థంగా ఎదుర్కోలేకపోతున్నది. అధికార పార్టీ విసిరిన

> అధికార పార్టీ బీఆర్ఎస్‌కు ఉన్న మరో సౌలభ్యం దానికి మజ్లిస్ మిత్రపక్షంగా ఉండటం! ఊరు మీద ఊరు పడ్డా మజ్లిస్ పార్టీ ఏడు సీట్లకు మాత్రం ఎటువంటి ఢోకా ఉండదు. బీఆర్ఎస్‌కు ఓ ఏడు సీట్లు తగ్గినా కూడా మజ్లిస్ తోడ్పాటుతో భర్తీ చేసుకోగలదు. యాభై శాతం స్ట్రయిక్ రేటుతో కూడా ఆ మాత్రం సీట్లను బీఆర్ఎస్ గెలుచుకోగలుగుతుంది. ఇంకో ఆశ్చర్యకరమైన సారూప్యతను కూడా మనం గమనించవచ్చు. రాష్ట్రంలో నలభయ్యేళ్ల లోపు ఓటర్లు ఎంతమంది ఉన్నారో దాదాపుగా అంతే సంఖ్యలో 40 ఏళ్లు దాటిన ఓటర్లు కూడా ఉన్నారు. వివిధ సర్వేల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయాల ప్రకారం 40 ఏళ్ల లోపు సమూహంలో ప్రభుత్వ వ్యతిరేకత కనిపిస్తున్నది. మార్పు కావాలన్న అభిప్రాయం ఈ సమూహంలో వినబడుతున్నది. నలభయ్యేళ్లు దాటిన వారిలో ప్రభుత్వ అనుకూలత బలంగా కనిపిస్తున్నది.
>
> ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్‌తో పాటు ఈసారి బీజేపీ కూడా పంచుకోవలసి ఉంటుంది. బీజేపీ ఓటర్లలో యువతరం ఓటర్లే గణనీయంగా ఉన్నారు. ఇది కూడా కాంగ్రెస్‌కు ప్రతికూలమైన అంశం. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 3 శాతం ఓట్లనే పొందిన కాషాయ పార్టీ ఇప్పుడు డబుల్ డిజిట్ ఓటింగ్ శాతాన్ని నమోదు చేసుకోబోతున్నదని శాస్త్రీయమైన సర్వేల్లో వెల్లడవుతున్నది. వ్యూహాత్మకంగా 25 స్థానాలపై కేంద్రీకరించి పరివార్ శక్తులు చాపకింద నీరు లాగా పనిచేసుకుంటున్నాయి.



'పవర్' ట్రాప్‌లో కాంగ్రెస్ పార్టీ అనవసరంగా చిక్కుకొని నష్టపోయిందనే అభిప్రాయం బలపడుతున్నది. రాష్ట్ర విభజనకు ముందు నుంచే ఉత్తర తెలంగాణ ప్రాంతంలో బలహీనపడిన పార్టీ పెద్దగా పుంజుకున్నట్టు ఇప్పటికీ కనిపించడం లేదు. బీజేపీ ప్రభ తగ్గిన తర్వాత దాని విస్తృతి కొంచెం పెరిగినట్టు కనిపిస్తున్నా... 90 నియోజకవర్గాల్లో మాత్రమే ఆ పార్టీ ప్రధాన పోటీదారుగా ఉన్నది. సాధారణ మెజారిటీకి అవసరమైన యాభై శాతం స్ట్రయిక్ రేటును సాధించినప్పటికీ ఆ పార్టీ అవసరమైన సీట్లకు చాలా దూరంలోనే ఉండిపోతుంది. తాను గట్టిగా పోటీలో ఉన్న నియోజకవర్గాల్లో మూడింట రెండు వంతుల స్ట్రయిక్ రేటు సాధించగలగాలి. ఆ స్థాయి స్ట్రయిక్ రేటును 'వేవ్'గా పరిగణిస్తారు. అటువంటి ప్రభంజనం ఏదీ ఉన్నట్టుగా ఇప్పటి వరకూ ఏ ప్రతిష్ఠాత్మక సర్వే సంస్థ కూడా గుర్తించలేకపోయింది.

అధికార పార్టీకి ఉన్న మరో సౌలభ్యం దానికి మజ్లిస్ మిత్రపక్షంగా ఉండటం! ఊరు మీద ఊరు పడ్డా మజ్లిస్ పార్టీ ఏడు సీట్లకు మాత్రం ఎటువంటి ఢోకా ఉండదు. బీఆర్ఎస్‌కు ఓ ఏడు సీట్లు తగ్గినా కూడా మజ్లిస్ తోడ్పాటుతో భర్తీ చేసుకోగలదు. యాభై శాతం స్ట్రయిక్ రేటుతో కూడా ఆ మాత్రం సీట్లను బీఆర్ఎస్ గెలుచుకోగలుగుతుంది. ఇంకో ఆశ్చర్యకరమైన సారూప్యతను కూడా మనం గమనించవచ్చు. రాష్ట్రంలో నలభయ్యేళ్ల లోపు ఓటర్లు ఎంతమంది ఉన్నారో దాదాపుగా అంతే సంఖ్యలో 40 ఏళ్లు దాటిన ఓటర్లు కూడా ఉన్నారు. వివిధ సర్వేల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయాల ప్రకారం 40 ఏళ్ల లోపు సమూహంలో ప్రభుత్వ వ్యతిరేకత కనిపిస్తున్నది. మార్పు కావాలన్న అభిప్రాయం ఈ సమూహంలో వినబడుతున్నది. నలభయ్యేళ్లు దాటిన వారిలో ప్రభుత్వ అనుకూలత బలంగా కనిపిస్తున్నది.

ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్‌తో పాటు ఈసారి బీజేపీ కూడా పంచుకోవలసి ఉంటుంది. బీజేపీ ఓటర్లలో యువతరం ఓటర్లే గణనీయంగా ఉన్నారు. ఇది కూడా కాంగ్రెస్‌కు ప్రతికూలమైన అంశం. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 3 శాతం ఓట్లనే పొందిన కాషాయ పార్టీ ఇప్పుడు డబుల్ డిజిట్ ఓటింగ్ శాతాన్ని నమోదు చేసుకోబోతున్నదని శాస్త్రీయమైన సర్వేల్లో వెల్లడవుతున్నది. వ్యూహాత్మకంగా 25 స్థానాలపై కేంద్రీకరించి పరివార్ శక్తులు చాపకింద నీరులాగా పనిచేసుకుంటున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ పది సీట్లకు తగ్గకుండా గెలవాలనీ, మిగిలిన పదిహేను చోట్ల రెండో స్థానంలోనైనా నిలవాలనీ బీజేపీ గట్టి పట్టుదలతో పనిచేస్తున్నది. ఈ ప్రయత్నాలు ఫలించినంత మేరకు కాంగ్రెస్ బలంలో కోత పడుతుంది. బీసీ వర్గాలకు ఇచ్చిన 34 సీట్ల హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోలేక పోవడం కూడా ఒక మైనస్ పాయింట్. బీసీల్లో ఈ పరిణామం ఎటువంటి మార్పును తీసుకొస్తుందో చూడాలి.

కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆశాభావంతో ఉన్న వాళ్లు కూడా అది గెలిచే నియోజకవర్గాల పేర్లను 45కు మించి చెప్పలేక పోతున్నారు. విద్యావంతులైన నిరుద్యోగ యువత, ప్రభుత్వ ఉద్యోగుల్లో కొంతమేర ప్రభుత్వ వ్యతిరేకత కన్పిస్తున్నది. సోషల్ మీడియాలో వీరు క్రియాశీలకంగా ఉన్నందువల్ల కాంగ్రెస్ టాక్ కొంత గట్టిగా వినిపిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో నియోజకవర్గాల వారీగా పరిస్థితులను బేరీజు వేసుకున్నప్పుడు అధికార పార్టీ విజయానికి ఢోకా ఉన్నట్టు కనిపించడం లేదు. కాకపోతే బలమైన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఆవిర్భవించవచ్చు. ఈరోజు వరకున్న పరిస్థితి – అడ్వాంటేజ్ బీఆర్ఎస్!

vardhelli1959@gmail.com

శివరాజ్ సింగ్ చౌహాన్ (ఎంపీ సీఎం)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

అక్టోబర్ 13 తర్వాత తొలిసారిగా నేను, నా భార్య సాధన, పెద్దవాడు కార్తికేయ, చిన్నవాడు కునాల్ నలుగురం కలిసి ఎక్కడికైనా వెళ్లామూ అంటే నవంబర్ 17 ఉదయం జైత్ గ్రామంలో ఉన్న మా ఓటు వెయ్యడానికే!

జైత్ బుద్నీ పరిధిలో ఉంటుంది. పద్దెనిమిదేళ్ల పాటు నేను ఎమ్మెల్యేగా ఉన్న, ఉంటూ వస్తున్న నియోజకవర్గం బుద్నీ.

ఓటు వేయడానికి వెళుతున్నప్పుడు.. పిల్లలిద్దరూ నవ్వుతూ... "నెల రోజులైంది డాడీ మిమ్మల్ని ఇంత దగ్గరగా చూసి..." అన్నారు!

"అవును శివ్! రాజకీయాలు మనల్నెప్పుడూ ఇంతగా దూరం చేయలేదు..." అంది సాధన! ఆమెలో నవ్వు లేదు. ప్రేమ ఉంది.

మనల్ని మనవాళ్లు మిస్సవుతున్న సంగతిని వాళ్లు చెప్పేవరకు తెలుసుకోలేక పోయామంటే... మనలో ఏదో మిస్సవుతున్నట్లు! ఏమిటది? ప్రేమా? బాధ్యతా? అంత ఆలోచించే టైమ్ లేదు. అసలు అంత టైమ్‌ని మోదీజీ నాకు ఇవ్వలేదు కూడా! నా తలపైకి కైలాశ్ విజయ్ వర్గీయను తెచ్చిపెట్టారు! పార్టీ జనరల్ సెక్రెటరీ ఆయన.

మధ్యప్రదేశ్‌లో బీజేపీ గెలిస్తే ఈసారి సీఎం అయేది నేను కాకపోవచ్చని నాకు గట్టిగా అనిపిస్తోంది. కైలాశ్ విజయ్ వర్గీయ సీఎం అవొచ్చు. అతడు కాకపోతే... ఎనభై ఏళ్ల నాగోడ్. అతడూ కాకపోతే డెబ్బైతొమ్మిదేళ్ల నాగేంద్ర సింగ్. వాళ్లిద్దరూ కాకపోతే... 70 నుంచి 78 ఏళ్ల మధ్య వయసులో ఉన్న 14 మంది ఎంపీలు, కేంద్రమంత్రులలో ఎవరైనా ఒకరు ముఖ్యమంత్రి కావచ్చు. వాళ్లందరినీ మధ్యప్రదేశ్‌కు పంపించి నామినేషన్ వేయించారు మోదీజీ! కర్ణాటకలో యూత్‌ని కంటెస్ట్ చేయిస్తే ఓడిపోయామని ఈసారి సూపర్ సీనియర్స్‌ని దింపారు!

"మోదీజీ ఇలా చేశారేమిటి ఆదిత్యా..." అని అడిగాను జ్యోతిరాదిత్య సింధియాను.

కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేలను చీల్చి బీజేపీలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టిన మనిషి కనుక అతడికి ఇలాంటివి తెలియకుండా పోవు.

ఆదిత్య నవ్వారు. "మధ్యప్రదేశ్ ప్రజలు పద్దెనిమిదేళ్లుగా శివరాజ్‌ని చూస్తున్నారు.. ఇప్పుడు కైలాశ్‌ను చూపిద్దాం.. కాస్త గాలి మారినట్లు ఉంటుంది..." అని మోదీజీ అనుకుని ఉంటారు చౌహాన్‌జీ..." అన్నారు!



అక్టోబర్ 13 అంటే నోటిఫికేషన్ వచ్చిన రోజు. ఆ ముందు రోజు వరకు సాధన, నేను, కార్తికేయ, కునాల్.. నలుగురం కలిసే డైనింగ్ హాల్లో కూర్చునేవాళ్లం. నలుగురం కలిసే టీవీ చూస్తుండేవాళ్లం. నలుగురం కలిసే పెళ్లిళ్లకు, పిలుపులకు వెళ్తొస్తుండేవాళ్లం. నోటిఫికేషన్ వచ్చాక నేను వాళ్లతో వేరైపోయాను. సాధనకు, పిల్లలకు ఎప్పుడైనా నన్ను చూడాలనిపిస్తే నేనున్న ర్యాలీలకు వచ్చి కలవాల్సిందే. నాకు ఎప్పుడైనా వాళ్లను కలవాలనిపిస్తే ర్యాలీ వేదిక పైనుంచి వాళ్లను చూసుకోవలసిందే!

పోలింగ్ అయ్యాక ఇప్పుడు ఆలోచిస్తే అనిపిస్తోంది... కైలాశ్ విజయ్‌వర్గీయను సీఎంను చేయడానికే నేనీ ర్యాలీలన్నీ తీయలేదు కదా అని!

"ఎక్కువగా ఆలోచించకండి.." అంది సాధన హఠాత్తుగా తన నడకను ఆపి!

"అబ్బే నేనేం ఆలోచించడం లేదు..." అన్నాను... ఆమెతో పాటు నేనూ ఆగిపోయి.

జైత్ గ్రామ మహిళలు కొందరు మా చుట్టూ చేరారు. "మళ్లీ మీరే వస్తారు మామాజీ..." అంటూ వారు నా తలపై చెయ్యి ఉంచి దీవించారు. మధ్యప్రదేశ్ అందరికీ తల్లి అయితే ఆ తల్లికి ఇరవై ఏళ్లకు పైగా నేను సోదరుడిని.

నవ్వుతూ సాధన వైపు చూశాను.

"మళ్లీ మీరే వస్తారు మామాజీ..." అంటే... బుద్నీకి ఎమ్మెల్యేగా వస్తాననా? మధ్యప్రదేశ్‌కి సీఎంగా వస్తాననా? ఏమని దీవిస్తున్నారు వారు?" అని అడిగాను.

సాధన నవ్వింది.

"ఆలోచించడం లేదన్నారూ... మరి ఇదేమిటి!" అంది... నా చేతిని మృదువుగా తాకుతూ.

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయణం, శరదృతువు, కార్తీక మాసం, తిథి: శు.షష్ఠి ఉ.7.47 వరకు, తదుపరి సప్తమి తె.5.34 (తెల్లవారితే సోమవారం), నక్షత్రం: శ్రవణం రా.11.52 వరకు, తదుపరి ధనిష్ఠ, వర్జ్యం: రా.3.37 నుండి 5.05 వరకు, దుర్ముహూర్తం: ప.3.54 నుండి 4.42 వరకు, అమృతఘడియలు: ప.2.03 నుండి 3.34 వరకు; రాహుకాలం: సా.4.30 నుంచి 6.00 వరకు, యమగండం: ప.12.00 నుంచి 1.30 వరకు, సూర్యోదయం: 6.09, సూర్యాస్తమయం: 5.21.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 425 9899

క్లుప్తంగా...

శ్రీశైలం నుంచి 5,662 క్యూసెక్కుల నీరు విడుదల

శ్రీశైలం ప్రాజెక్ట్: శ్రీశైలం జలాశయం నుంచి శుక్రవారం నుంచి శనివారం వరకు దిగువ ప్రాంతాలకు 5,662 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. బ్యాక్ వాటర్ నుంచి కల్వకుర్తి ఎత్తిపోతలకు 2,400 క్యూసెక్కులు, హంద్రీ నీవా సుజలస్రవంతికి 1,350, ముచ్చుమర్రి ఎత్తిపోతలకు 490 క్యూసెక్కుల నీరు విడుదలైంది. ఎడమగట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో 0.767 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి నాగార్జున సాగర్‌కు 1,306 క్యూసెక్కుల నీటిని వదిలారు. శనివారం సాయంత్రానికి జలాశయంలో 63.4432 టీఎంసీల నీరు ఉంది. డ్యాం నీటిమట్టం 841 అడుగులకు చేరుకుంది.

ఏపీ స్పోర్ట్స్ అథారిటీస్ చట్ట సవరణకు సూచనలు ఇవ్వండి

సాక్షి, అమరావతి: ఏపీ స్పోర్ట్స్ అథారిటీస్ చట్టాన్ని సవరించేందుకు ప్రజలు, సభ్యులు తమ అభిప్రాయాలు తెలపాలని శాప్ ఎండీ ధ్యానచంద్ర శనివారం ఓ ప్రకటనలో కోరారు. ఈ చట్ట సవరణ కోసం అవసరమైన చర్యలు చేపట్టేందుకు శాప్ ఎండీ చైర్మన్‌గా ఆరుగురు సభ్యులతో ఓ కమిటీని నియమించినట్లు పేర్కొన్నారు. ప్రజలు, క్రీడాభిమానులు తమ అభిప్రాయాలను ఈ నెల 30వ తేదీ లోగా suggestions.saap@gmail.com ఈ–మెయిల్‌కు పంపించాలని కోరారు.

ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్‌గా ప్రసాద్ బాబు



పటమట (విజయవాడ పశ్చిమ): ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్‌గా పనిచేస్తోన్న డాక్టర్ బి.ప్రసాద్‌బాబుకు డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఇగ్నో కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ మనస్తత్వ విశ్లేషకుడు, రచయిత, ఉపన్యాసకుడిగా ప్రసిద్ధి పొందిన ప్రసాద్‌బాబు మానవ మనస్తత్వంపై 53 పుస్తకాలు రచించారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో 50కి పైగా పరిశోధన పత్రాలు సమర్పించారు. సైకాలజీ, ఎడ్యుకేషన్ రంగాల్లో ఆయన రాసిన 200కు పైగా వ్యాసాలు జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ప్రసాద్‌బాబు పరిశోధన మార్గదర్శకత్వంలో ఇప్పటికి ఆరుగురు ఎం.ఫిల్, ఒకరు పీహెచ్‌డీ పట్టాలు అందుకున్నారు. ఇంటర్, డిగ్రీ, బీఈడీ కోర్సులకు సంబంధించి పలు వర్సిటీల్లో కరికులం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా, ఏఎన్‌యూ బోర్డ్ ఆఫ్ స్టడీస్ అధ్యక్షుడిగా సేవలు అందిస్తున్నారు.

ఉపకార వేతనాల పంపిణీలో ఏపీ ఆదర్శం

ఎన్‌సీఏఈఆర్ సంస్థ కో–ఆర్డినేటర్ హబీబుద్దీన్



ఒంగోలు: పారదర్శకంగా ఉపకారవేతనాల పంపిణీలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా ఉందని నేషనల్ కౌన్సిల్ ఫర్ అప్లయిడ్ ఎకనామిక్స్ రిసోర్స్(ఎన్‌సీఏఈఆర్) సంస్థ కో–ఆర్డినేటర్ మొహమ్మద్ హబీబుద్దీన్ చెప్పారు. ఆయన ఒంగోలులో శనివారం జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఎన్.లక్ష్మానాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా హబీబుద్దీన్ ‘సాక్షి’తో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా షెడ్యూల్డు కులాల విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉపకారవేతనాల పంపిణీ తీరుపై తమ సంస్థ సర్వే నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 9వ తేదీ నుంచి ప్రకాశం జిల్లాలోని పలు విద్యాసంస్థల యాజమాన్యాలు, ఎస్సీ విద్యార్థులతో సమావేశం అవుతున్నట్లు చెప్పారు. ఉపకార వేతనాలకు ఎంపిక విధానం మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ నంబర్–1 స్థానంలో ఉందన్నారు. ఆరు దశల్లో పరిశీలన చేయడం ద్వారా అత్యంత పారదర్శకంగా నిజమైన అర్హులను ఎంపిక చేస్తున్నారని ప్రశంసించారు. ఇటువంటి విధానం ఇతర రాష్ట్రాల్లో లేదన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వపరంగా ఏ సమస్య అయినా స్థానికంగానే పరిష్కారమవుతోందని తెలిపారు. ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు తమ పనులు మానుకుని కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసు రూములు నిర్వహించడం చాలా గొప్ప విషయమని చెప్పారు.

‘సూపరింటెండెంట్ పోస్టులు మంజూరు చేయండి’

సాక్షి, అమరావతి: పట్టణాల్లోని వార్డు సచివాలయాల పనితీరును మెరుగు పరిచేందుకు, ప్రజలకు మరింత సమర్థంగా సేవలు అందించేందుకు సూపరింటెండెంట్ పోస్టులు మంజూరు చేయాలని ఏపీ మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు యూనియన్ నాయకులు పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో వేగవంతమైన పట్టణీకరణతో సేవలను విస్తృతం చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అట్టడుగు స్థాయిలో సమర్థవంతమైన, పారదర్శక పాలన అందించడంలో వార్డు సచివాలయాలు కృషి చేస్తున్నాయన్నారు. ఇవి సజావుగా పనిచేసేందుకు అదనంగా సూపరింటెండెంట్ పోస్టులు అవసరం ఉందని చెప్పారు.

కరువు నిర్ధారణ ప్రమాణాలు తెలియవా రామోజీ?

దుర్భిక్షాన్ని దాచేస్తున్నారంటూ వక్రరాతలా?



సాక్షి, అమరావతి: నిత్యం ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం. దీనికోసం ఎంతకైనా దిగజారుడు తనం. చంద్రబాబు మేలు కోసం తాపత్రయం. ఇదే రామోజీరావుకు నిత్యకృత్యం. ఇదే కోవలో కరువుపైనా విషంకక్కారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేకపోయినా గుడ్డకాల్చి మీద పడేద్దాం అనే చందాన ఈనాడులో కథనం అచ్చేశారు. ఒక ప్రాంతంలో కరువు ఉందా? లేదా అని చెప్పడానికి దేశ వ్యాప్తంగా ఒకే రకమైన ప్రమాణాలు ఉంటాయి. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఎంఏ) విధివిధానాల ప్రకారం కరువు మండలాలను ప్రకటిస్తుంటారు. రాష్ట్రంలో ఉన్న గత ప్రభుత్వానికైనా.. ఇప్పటి ప్రభుత్వానికైనా, దేశంలో మరే ఇతర ప్రభుత్వాలకైనా ఈ ప్రమాణాలు, విధివిధానాలు ఒకేలా ఉంటాయి. అలాంటప్పుడు కరువును దాచేసే అవకాశమే ఉండదు. కేవలం ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్న ఈనాడు.. కరువును ఈ ప్రభుత్వం ఏదో దాచేస్తున్నట్టుగా ఓ కథను అల్లేసింది. కొన్ని విపక్షాలు సైతం వాస్తవాలు తెలుసుకోకుండా విమర్శలు చేస్తున్నాయి.

కరువు మండలాలు గుర్తిస్తారిలా..

కేంద్ర మార్గదర్శకాల ప్రకారం కరువు నిర్వహణ మాన్యువల్ ఆధారంగా మండలాన్ని యూనిట్‌గా తీసుకొని విపత్తుల నిర్వహణా సంస్థ, జిల్లా కలెక్టర్ల ద్వారా మూడు దశల్లో పరిశీలిస్తారు. ఈ నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వం పెట్టినవి కాదు. వాటిని మార్చడం కూడా సాధ్యం కాదు. కరువు మండలాల గుర్తింపులో మూడు దశల్లో 4 సూచికలు ఆధారంగా తీసుకుంటారు. ఈ సూచికలను మార్చడం కూడా సాధ్యం కాదు. అవి ఆయా వెబ్‌సైట్లలో అందరికీ అందుబాటులో ఉంటాయి.

మొదటి దశ

లోటు వర్షపాతం, వర్షంపడిన రోజులు ఆధారంగా మదింపు చేస్తారు. ఆ ప్రాంతంలో కురవాల్సిన వర్షపాతం కురిసిందా? లేదా, వర్షాలు కురవాల్సిన సమయంలో పొడి వాతావరణం ఉందా అన్న అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. సాధారణ వర్షపాతం కన్నా 50 శాతం తక్కువ వర్షపాతం నమోదై, డ్రై స్పెల్స్‌ను బట్టి భూమిలో తేమ శాతం కూడా తక్కువగా ఉండే మండలాలను మొదటి దశలో పరిగణనలోకి తీసుకుంటారు.

రెండో దశ

ప్రధానంగా నాలుగు సూచికల ఆధారంగా అంచనా వేస్తారు. లోటు వర్షపాతం, డ్రైస్పెల్, నీటి వనరుల లభ్యత, సాగువిస్తీర్ణం పడిపోవడం పరిశీలిస్తారు. ఎంత విస్తీర్ణంలో విత్తనాలు వేశారు (సోన్ ఏరియా ఇండెక్స్), ఉపగ్రహం నుంచి లభించిన ఛాయా చిత్రాల ద్వారా అక్కడి పచ్చదనం ఎలా ఉన్నది (రిమోట్ సెన్సింగ్ ఇండెక్స్ వెజిటేషన్ కండీషన్ సూచిక), సాధారణంగా ఉండాల్సిన బాష్పీభవనం, వర్షాభావ పరిస్థితుల వల్ల ఏర్పడిన బాష్పీభవనం (మాయిశ్చర్ ఎడెక్వసీ ఇండెక్స్), నీటి నిల్వలు, ఆ ప్రాంతంలో ఉన్న వాగులు, వంకలు, నదుల్లో ప్రవాహ స్థితిగతులు (హైడ్రాలజీ ఇండెక్స్) పరిశీలిస్తారు. మూడు సూచికలు కరువు పరిస్థితులకనుగుణంగా ఉంటే ఆ మండలాలను ఎక్కువ కరువు ప్రభావం ఉన్న మండలాలుగా, రెండు సూచికలకు అనుకూలంగా ఉంటే ఓ మోస్తరు కరువు ప్రభావిత మండలాలుగా పరిగణనలోకి తీసుకుంటారు.

మూడో దశ

క్షేత్రస్థాయి నిజ నిర్ధారణ కోసం శాంపిల్ సర్వే చేస్తారు. గుర్తించిన మండలాల్లోని పలు గ్రామాలను ర్యాండమ్‌గా ఎంపికచేసి సర్వే చేస్తారు. ఆ ప్రాంతాల్లో పలు యూనిట్లలో పంటల దిగుబడిని ఇందుకు ప్రాతిపదికగా తీసుకుంటారు. కనీసం 50 శాతం పంట దిగుబడి(ఆయా మండలాల్లో సాగయ్యే ఐదు ప్రధాన పంటలు) తగ్గితే అక్కడ కరువు పరిస్థితులు ఉన్నట్టుగా నిర్ధారిస్తారు.

క్షేత్ర స్థాయి పరిశీలన తర్వాతే..

శాస్త్రీయంగా, పక్కాగా నిర్వహించిన ఈ సర్వేలపై కలెక్టర్లు పంపిన నివేదికల్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతాధికారుల కమిటి పరిశీలించి ఆమోదం తెలుపుతుంది. ఆ తర్వాత కరువు ప్రభావిత మండలాలపై నోటిఫికేషన్ జారీ చేస్తుంది. ఇలా ఎన్‌డీఎంఏ రూపొందించిన విధివిధానాలను తు.చ. తప్పకుండా పాటిస్తూ అత్యంత పారదర్శకంగా కరువు మండలాలను ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర మార్గదర్శకాల ప్రకారం పక్కాగా కరువు తీవ్రతను అంచనా వేసి, ప్రతీ సూచికను ఒకటికి రెండుసార్లు శాస్త్రీయంగా పరిశీలించిన తర్వాతే 679 మండలాలకు గానూ 103 మండలాల్లో ఈ ఖరీఫ్ సీజన్‌లో కరువు పరిస్థితులున్నట్టుగా నిర్ధారించింది. 80 మండలాల్లో కరువు ప్రభావం ఎక్కువగా ఉందని, 23 మండలాల్లో స్వల్పంగా ఉందని తేల్చింది. కర్నూలు జిల్లాలలో 24, నంద్యాల జిల్లాలో 6, అనంతపురం జిల్లాలో 28, శ్రీ సత్యసాయి జిల్లాలో 21, అన్నమయ్య జిల్లాలో 18, చిత్తూరు జిల్లాలో 4, ఎన్టీఆర్ జిల్లాలో 2 మండలాలు కరువు బారిన పడినట్టుగా తేల్చారు. కరువు కారణంగా అందించాల్సిన ఆర్థిక సాయం కోసం నవంబర్ 14న కేంద్రానికి నివేదిక పంపించారు. కరువు బాధిత ప్రాంతాల్లో సత్వర సహాయ చర్యల కోసం రూ. 688 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

అదనపు ప్రయోజనం లేదు

కరువు మండలాల్లో రైతులకు కలిగే ప్రయోజనాలు స్వల్పంగానే ఉంటాయి. ఆ సీజన్‌లో వారు తీసుకున్న పంట రుణాలను ఆరు నెలల పాటు రీషెడ్యూల్ చేస్తారు. వైపరీత్యాల మాదిరిగానే కరువు ప్రభావిత ప్రాంతాల్లో పంటలు కోల్పోయిన వారికి ఇన్‌పుట్‌సబ్సిడీ (పంట నష్టపరిహారం) అందిస్తారు. ఈ రెండు తప్ప అదనంగా రైతులకు ప్రయోజనం ఉండదు. పాడికి మాత్రం అదనంగా పశుగ్రాసం పంపిణీ, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తారు. అయితే ఇవన్నీ కరువు నష్టం అంచనా వేసేందుకు కేంద్ర బృందం ఆయా ప్రాంతాల్లో పర్యటించి ఇచ్చే నివేదిక ఆధారంగా కేంద్రం ఇచ్చే కరువు సాయాన్ని బట్టి ఉంటుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వైపరీత్యాల బారిన పడి పంట నష్టం జరిగిన రైతులకు ఆ సీజన్ చివర్లో ఇన్‌పుట్ సబ్సిడీ (పంట నష్ట పరిహారం) చెల్లిస్తోంది. ఇప్పటి వరకు వైఎస్ జగన్ ప్రభుత్వం హయాంలో రూ. 1,977 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించింది.

ఉచిత పంటల బీమా ద్వారా ఆదుకునే చర్యలు

మరోవైపు రైతులపై పైసా భారం పడకుండా డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేస్తోంది. ఈ క్రాప్ నమోదు ప్రామాణికంగా నోటిఫై చేసిన పంటలకు యూనివర్సల్ కవరేజ్ కల్పిస్తూ పంటల బీమా వర్తింప చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో 30.85 లక్షల మందికి రూ. 3,411.20 కోట్ల బీమా పరిహారం ఇస్తే, ఈ ప్రభుత్వం వచ్చాక ఈ నాలుగున్నరేళ్లలో 54.48 లక్షల మంది రైతులకు రూ. 7,802.05 కోట్ల బీమా పరిహారం చెల్లించింది. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం, వైఎస్సార్ రైతు భరోసా, సున్నా వడ్డీ రాయితీ వంటి సంక్షేమ పథకాలు గతంలో లేవు. రైతులను ఆదుకునే విషయంలో ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే బురద జల్లడమే ఈనాడు పనిగా పెట్టుకోవడం విస్మయానికి గురిచేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేకపోయినా కరువును దాచేస్తునారంటూ ఈనాడుతో పాటు ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వంపైనా, ప్రభుత్వ యంత్రాంగం పైనా అర్థరహిత ఆరోపణలు చేస్తున్నాయి.

అప్పట్లో నోరు మెదపని ఈనాడు

వాస్తవంగా చూస్తే గత ప్రభుత్వ హయాంలో ఏటా కరువు కాటకాలు, తుపాన్‌లు రాష్ట్ర రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. సకాలంలో కరువు మండలాలను ప్రకటించకపోయినా, కరువు పరిహారం ఇవ్వకపోయినా, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా ఎగ్గొట్టినా ఏ ఒక్క రోజు రామోజీ ప్రశ్నించిన పాపాన పోలేదు. పంట కోత ప్రయోగాలు పారదర్శకంగా చేయాలని, నష్టపోయిన ప్రాంతాల్లో రైతుల్ని ఆదుకునేలా ఉండాలని ఇప్పటికే సీఎం వైఎస్ జగన్ ఆదేశాలు జారీచేశారు. నివేదికలు రాగానే బెట్ట పరిస్థితుల వలన దిగుబడి నష్టం జరిగిన నోటిఫైడ్ పంటలకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా పరిహారం, దెబ్బతిన్న పంటలకు పెట్టుబడి రాయితీ ఇచ్చేందుకు చర్యలు చేపట్టారు.

పుష్ప యాగానికి అంకురార్పణ



శ్రీవారి సేనాపతి విష్వక్సేనుల వారి ఊరేగింపు

తిరుమల: తిరుమల శ్రీవారి క్షేత్రంలో ఆదివారం జరిగే పుష్ప యాగానికి శనివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఉదయం శ్రీవారి మూలవిరాట్ ఎదురుగా ఆచార్య ఋత్విక్‌వరణం నిర్వహించారు. సాయంత్రం విష్వక్సేనులను ఆలయం నుండి వసంత మండపానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అక్కడ మృత్సంగ్రహణం, ఆస్థానం నిర్వహించి తిరిగి శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయంలోని యాగశాలలో అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. అంకురార్పణం కారణంగా సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. పుష్ప యాగం సందర్భంగా ఆదివారం రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్ర దీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో మలయప్ప స్వామి భక్తులకు దర్శనమిస్తారు. ఈ కారణంగా ఆర్జిత సేవలైన కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవాన్ని టీటీడీ రద్దు చేసింది.

సకల పాపహరణం.. చక్రస్నానం

- వైభవంగా పుష్కరిణిలో చక్రత్తాళ్వార్లకు చక్రస్నానం
- ముగిసిన శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు
- నేడు పుష్పయాగం



పుష్కరిణిలో పవిత్ర స్నానం చేసేందుకు వచ్చిన భక్తులు



పుష్కరిణిలో చక్ర స్నానం నిర్వహిస్తున్న వేదపండితులు, పక్కన టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి

చంద్రగిరి(తిరుపతి జిల్లా): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలు శనివారం చక్రస్నానం (పంచమి తీర్థం)తో ముగిశాయి. బ్రహ్మోత్సవాల్లో ఆఖరి, ముఖ్య ఘట్టమైన చక్రస్నానం పద్మసరోవరం(పుష్కరిణి)లో లక్షలాది మంది భక్తుల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారిని వేకువజామున మూడు గంటలకు సుప్రభాతంతో మేల్కొల్పి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు అమ్మవారి పల్లకి ఉత్సవం జరిపారు. ఉదయం ఎనిమిది గంటలకు సన్నిధి మండపంలో అమ్మవారు, చక్రత్తాళ్వార్లకు చూర్ణాభిషేకం, ఆస్థానం నిర్వహించి వేంచేపుగా పుష్కరిణిలోని పంచమీతీర్థం మండపానికి తీసుకొచ్చి కొలువుదీర్చారు. ఉదయం 11 గంటలకు తిరుమల నుంచి తన దేవేరికి శ్రీవారు పంపించిన ముత్తయిదువు సారెతో అమ్మవారు, చక్రత్తాళ్వార్లకు జియ్యర్ స్వాముల నేతృత్వంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం 12.10 గంటలకు ధనులగ్నంలో చక్రత్తాళ్వార్లకు పుష్కరిణిలో చక్రస్నానం జరిపారు. ఈ నెల 10వ తేదీన ధ్వజారోహణంతో ప్రారంభమై రాత్రి 9.30 నుంచి 10.30 గంటల మధ్య ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు అమ్మవారికి వేడుకగా పుష్పయాగం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వారణాసిలో కాణిపాకం వినాయకుడి కల్యాణోత్సవం



వారణాసిలో కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

యాదమరి(చిత్తూరు జిల్లా): వారణాసిలో కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి కల్యాణోత్సవం శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. కాణిపాక శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం, ధర్మ ప్రచార పరిషత్, కాశీ విశ్వనాథ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వారణాసిలో కాశీ విశ్వనాథ మహా సామ్రాజ్యం పట్టాభిషేకం మహోత్సవం సందర్భంగా స్వామివారి కల్యాణోత్సవం జరిపారు. విశ్వనాథుని ఆలయ కల్యాణ మండపంలో సిద్ధి, బుద్ధి, సమేత వినాయక స్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పూజలు జరిపి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈవో వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తిలో సత్యసాయి బాబా జయంత్యుత్సవాలు ప్రారంభం

కోలాహలంగా వేణుగోపాలస్వామి రథోత్సవం

సాక్షి, పుట్టపర్తి (శ్రీసత్యసాయి జిల్లా): భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 98వ జయంత్యుత్సవాలు పుట్టపర్తిలో శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉదయం వేణుగోపాలస్వామి రథోత్సవం పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. శ్రీసత్యసాయి బాబా సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌రాజు ఆధ్వర్యంలో అన్నదానం, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వారం రోజుల పాటు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. ఈనెల 23న శ్రీసత్యసాయి బాబా జయంతి. ఆ మరుసటి రోజుతో ఉత్సవాలు ముగుస్తాయి.



పుట్టపర్తిలో వేణుగోపాలస్వామి రథోత్సవం

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

మెడికల్ డిపార్ట్‌మెంట్

ఒక సంవత్సర కాల వ్యవధి కోసం TTD హాస్పిటల్స్, తిరుమల/తిరుపతిలో పని చేసేందుకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ నియామకం కోసం వాక్–ఇన్–ఇంటర్వ్యూ

ఫైల్ Roc.No.CM1/1047/CMO2017

ఒక సంవత్సర కాలవ్యవధి కోసం TTD హాస్పిటల్, తిరుమల/తిరుపతిలో పని చేసేందుకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన సివిల్ అసిస్టెంట్ సర్జన్లను నియమించేందుకు SVETA బిల్డింగ్, తిరుపతిలో 29-11-2023న ఉ.11.00 గం.కు వాక్–ఇన్–ఇంటర్వ్యూ నిర్వహించబడును. ... వివరాల కోసం TTD వెబ్‌సైట్ http://www.tirumala.org సందర్శించండి. సంప్రదించు ఫోన్ నం:0877-2264371

Roc No.PR4/13960/Adv.No.261/PRO/2023, Dt:18.11.2023

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

KURNOOL MUNICIPAL CORPORATION

e-Procurement Notice

Tender Notice No. 55-1 to 55-3/General Funds/ EE&SE/Knl/23-24, dt. 17-11-2023 (3 days Short Tender) & Tender Notice No. 55-4/General Funds/ EE&SE/Knl/23-24, dt. 17-11-2023 (7 days Short Tender) & Tender Notice No. 10-1 to 10-13/GGMP Funds/ EE&SE/Knl/23-24, dt. 17-11-2023 (7 days Short Tender) & Tender Notice No. 11-1 to 11-6/15th Finance Grant/ EE&SE/Knl/23-24, dt. 17-11-2023 (7 days Short Tender) & Tender Notice No. 3-1 to 3-2/Smart City Funds/EE&SE/Knl/23-24, dt. 17-11-2023 (7 days Short Tender)

Name of the Scheme	General Funds (3days Short Tender)	General Funds/GGMP Funds/ 15th Finance Grant/Smart City Funds (7 days Short Tender)
No. of Works	03	01/13/06/02
Bid document download starting date	18/11/2023 at 5:30 PM	22/11/2023 at 5:30 P.M
Bid document download end date	22/11/2023 at 4:00 PM	30/11/2023 at 4:00 P.M
Last Date & Time for receipt of Bids	22/11/2023 at 5:00 PM	30/11/2023 at 5:00 P.M
Commercial Bid Opening Date	22/11/2023 at 5:30 PM	30/11/2023 at 5:30 P.M

Further details and Corrigendum can be seen @ e-procurement market place at www.tender.apeprocurement.gov.in. For Contact: 9849908497, 9849908470

Sd/- A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool.

MUNICIPAL CORPORATION KADAPA

"ap'e-procurement Short Tender Notice.

"ap'e-procurement Tender Notice.

718/ATO/MCK dt: 18.11.2023

S. No.	Name of the Work	No. of Works	Ecv. Rs. in lakhs
01	Construction of 02 No's of Bridges	01	1435.72
02	Renovation of Outdoor Stadium	01	156.33
03	Construction of Dr.YSR Urban Health Center	01	95.44
04	15th Finance	02	4.63
05	Gadapa Gadapa Ku Mana Prabhutvam (GGMP)	31	477.49
06	Chief Minister Development Fund (CMDF)	04	40.32
07	Members of Parliament Local Area Development Scheme (MPLADS)	15	47.49
08	Solid Waste Management (SWM)	02	10.43
09	General Funds	97	632.70
	TOTAL: -	154	2900.55

154	Bid Document Download Start Date	Bid Document Download End Date	Bid Submission Closing Date & Time
76	15.11.2023 @ 07.00 PM	22.11.2023 @ 03.30 PM	22.11.2023 @ 04.00PM
28	16.11.2023 @ 07.00 PM	22.11.2023 @ 03.30 PM	22.11.2023 @ 04.00PM
50	18.11.2023 @ 07.00 PM	25.11.2023 @ 03.30 PM	25.11.2023 @ 04.00PM

Further details can be seen at 'e' Procurement market place in www.apeprocurement.gov.inofficer inviting bid, Commissioner, Municipal Corporation of Kadapa.A.P

Commissioner, Municipal Corporation, Kadapa.

నలుగురు అధికారుల నివాసాల్లో ఏసీబీ సోదాలు

- భారీ ఎత్తున అక్రమ ఆస్తుల గుర్తింపు
- ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న ఫిర్యాదులు రావడంతో తనిఖీలు



గొల్లపూడిలోని సింగ్ నివాసంలో కొనసాగుతున్న సోదాలు

సాక్షి, అమరావతి/భవానీపురం(విజయవాడపశ్చిమ) : ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న ఫిర్యాదులతో ఐదుగురు అధికారుల నివాసాల్లో ఏసీబీ అధికారులు శుక్ర, శనివారాలు తనిఖీలు నిర్వహించి భారీ ఎత్తున అక్రమ ఆస్తులను గుర్తించారు.

■ కాకినాడ జిల్లా బెండపూడి ఆర్‌టీఏ చెక్‌పోస్ట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ) పెసరమెల్లి రమేశ్‌బాబు నివాసంతో పాటు ఏపీ, తెలంగాణలోని ఆయన బంధువుల నివాసాల్లో తనిఖీలు చేశారు. హైదరాబాద్, మెదక్, కంచికచర్ల, విజయవాడ, గుడివాడ, కనుమోలులలో కలిపి మొత్తం ఎకరా భూమి, మూడు ఫ్లాట్లు, 11 ఇంటి స్థలాలు, రెండు నివాస గృహాలు, రెండు వాణిజ్య దుకాణాలతో పాటు ఇన్నోవా కారు, రూ.8.94 లక్షల నగదు, రూ.33.83 లక్షల బంగారు ఆభరణాలు, ఇతర గృహోపకరణాలను గుర్తించారు.

■ నంద్యాల రవాణా కార్యాలయంలో పరిపాలన అధికారి కుంపటి సువర్ణ కుమారి నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆమె నివాసంతో పాటు హైదరాబాద్, కర్నూలు, నంద్యాల, బనగానపల్లి, మార్కాపురంలలోని బంధువుల నివాసాల్లో తనిఖీలు చేస్తున్నారు. సువర్ణ కుమారికి కర్నూలు, కడపలలో ఇళ్లు, నంద్యాల, ఓర్వకల్, డోన్‌లలో ఇంటి స్థలంతో పాటు పెద్ద ఎత్తున చరాస్తులున్నట్టు గుర్తించారు.

■ నంద్యాల గనుల శాఖ అసిస్టెంట్ జియాలజిస్ట్ గండికోట వెంకటేశ్వరరావుకు గుంటూరు, నంద్యాల తదితర ప్రాంతాల్లో ఉన్న నివాసాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వెంకటేశ్వరరావు, ఆయన భార్య పేరిట గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్‌ను ఆనుకుని జీ+3 నివాసం, గుంటూరు రూరల్ మండలం, తాడికొండ, పెదకాకాని మండలాల్లో వ్యవసాయ భూములు, గుంటూరు నగరం, గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్డును ఆనుకుని ఇళ్ల స్థలాలతో పాటు గుంటూరు నగరం, నరసరావుపేట, పెదకాకాని, గోరంట్లలో ఇళ్ల స్థలాలతో పాటు పెద్ద ఎత్తున చరాస్తులను గుర్తించారు.

■ ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ లాలా బాలనాగధర్మసింగ్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ధర్మసింగ్, ఆయన కుటుంబ సభ్యులపేరిట విజయవాడలోని గొల్లపూడి, బాపట్ల జిల్లా కొల్లూరులలో జీ+1 నివాసాలతో పాటు విజయవాడలో ఇంటి స్థలం, 4 ఫ్లాట్లు, హైదరాబాద్‌లో రెండు ఫ్లాట్లు, ఇబ్రహీంపట్నంలో ఓ షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణాలతో పాటు రూ.69 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రూ.10 లక్షల బ్యాంకు బ్యాలన్స్, రూ.18 లక్షల ఎల్‌ఐసీ పాలసీలు, పెద్ద ఎత్తున బంగారు, వెండి ఆభరణాలు, వాహనాలను గుర్తించారు. బినామీలపేరిట కూడా విజయవాడ, నల్లజర్లలో రెండు భవనాలు, మూడు ఇంటి స్థలాలు, వ్యవసాయ భూమి ఉన్నట్టు కూడా వెలుగు చూసింది. మరి కొన్ని స్థిర, చరాస్తులు సింగ్ బంధువులు, స్నేహితుల పేరిట ఉన్నట్లు గుర్తించామని, తాము సోదాలకు వచ్చే సమయానికి సింగ్ పారిపోయారని ఏసీబీ అధికారులు చెప్పారు.

నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ సభ్యుల నియామకం

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 410 క్రింద స్థాపించబడిన క్వాసి–జ్యుడీషియల్ సంస్థ అయిన నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (NCLAT) లో 02 జ్యుడీషియల్ సభ్యుల ఉద్యోగాల కోసం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ భారత జాతీయుల నుండి https://apptrbmembermca.gov.in పోర్టల్‌లో ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది. ఖాళీల సంఖ్య తాత్కాలికం మరియు ముందస్తు నోటీసు లేకుండా పెరగవచ్చును లేదా తగ్గవచ్చును. సభ్యునికి నెలకు రెండు లక్షల ఇరవైఐదు వేల రూపాయల వేతనం ప్లస్ వర్తించు ఇతర అలవెన్సులు చెల్లించబడును.

అర్హత మరియు అభీష్టం గల అభ్యర్థులు వారి దరఖాస్తును ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలని సూచించడమైనది. దరఖాస్తులను **21.11.2023 ఉ.10:00 గం.** నుండి ఆన్‌లైన్‌లో దాఖలు చేయవచ్చును. ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలుకు చివరి తేది **19.12.2023 సా.05:30 గం.** సవివరమైన ప్రకటనను https://apptrbmembermca.gov.in పోర్టల్‌లో, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ (www.mca.gov.in), DoP&T వెబ్‌సైట్ (https://dopt.gov.in) మరియు నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ వెబ్‌సైట్ (www.nclat.gov.in) లో చూడవచ్చును. దరఖాస్తు పూరించడానికి సూచనలు https://apptrbmembermca.gov.in పోర్టల్‌లో లభిస్తాయి.

అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్ల కాపీలతో పాటు తగువిధంగా పూర్తిచేసి, సంతకం చేసి, ఆన్‌లైన్ పోర్టల్‌లో మరియు ప్రాపర్ చానల్ ద్వారా వర్తించు విధంగా తుదిగా దాఖలు చేసిన తరువాత దరఖాస్తు ఫారాల ప్రింట్‌అవుట్ Shri Riazul Haque, Under Secretary, Ministry of Corporate Affairs, Room No.526, A 'Wing', 5th floor, shastri Bhawan, Dr. Rajendra Prasad Road, New Delhi - 110001 వారికి తప్పనిసరిగా **29.12.2023 సా.05:30 గం.**లోగా చేరవలెను.

cbc 07119/12/0005/2324

క్లుప్తంగా...

చీఫ్ సెక్రటరీని తొలగించండి

ఢిల్లీ ఎల్జీని కోరిన సీఎం కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేశ్ కుమార్‌ను బాధ్యతల నుంచి తప్పించాలని ఢిల్లీ లెఫ్టినెంట్ జనరల్(ఎల్జీ)ని సీఎం కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. నరేశ్ కుమార్ తన కుమారుడికి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీకి, ఐఎల్‌బీ అనే సంస్థతో ఎంవోయూ కుదిరేందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు విజిలెన్స్ మంత్రి అతీషి ఆరోపించారు. ఈ మేరకు నివేదికను ఇటీవల సీఎం కేజ్రీవాల్‌కు అందజేశారు. ఆ నివేదికను కేజ్రీవాల్ శనివారం లెఫ్టినెంట్ జనరల్ వీకే శుక్లాకు పంపారు. అతీషి సిఫారసుల మేరకు ప్రధాన కార్యదర్శి నరేశ్ కుమార్‌ను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలను చీఫ్ సెక్రటరీ నరేశ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. తనకుమారుడికి ఎటువంటి కంపెనీతోను, ఎలాంటి సంబంధంలేదని స్పష్టం చేశారు. ఐఎల్‌బీఎస్ సంస్థ కూడా అతీషి చేసిన ఆరోపణలు నిరాధారాలంటూ ఖండించింది.

కాస్త మెరుగైన ఢిల్లీ వాయు నాణ్యత

కొన్ని ఆంక్షలను సడలించిన కేంద్రం

న్యూఢిల్లీ: ఢిల్లీలో వాయు నాణ్యత కాస్తంత మెరుగవడంతో కేంద్రం కీలక చర్యలు తీసుకుంది. వాయు కాలుష్యం అత్యంత తీవ్రం (సివియర్) నుంచి అతి తీవ్రం (వెరీ పూర్)కు చేరుకుందని వివరించింది. దేశ రాజధాని, చుట్టుపక్కల ప్రాంతాల్లో నిర్మాణ సంబంధ పనులపై నిషేధాన్ని తొలగించింది. కాలుష్యాన్ని వెదజల్లే ట్రక్కుల ప్రవేశానికి అనుమతించింది. గాలి దిశ మారడం, గాలి వేగం పెరగడంతో కాలుష్య తీవ్రత తగ్గినట్లు వివరించింది. ప్రస్తుతం చివరిదైన నాలుగో దశకు సంబంధించి ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ ప్లాన్, గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్(జీఆర్‌ఏపీ)ని అనుసరించి ఢిల్లీలో ఆంక్షలు అమలవుతున్నాయని తెలిపింది. నగరంలోని 24 గంటల సగటు వాయు నాణ్యత సూచీ(ఏక్యూఐ) శుక్రవారం 405 కాగా శనివారానికి అది 319కి తగ్గిపోయిందని పేర్కొంది.

నేరగాళ్ల చేతుల్లోకి కృత్రిమ మేధ

ఆందోళన వ్యక్తం చేసిన రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ: నేరగాళ్లు కృత్రిమ మేధను ఉపయోగించుకుని డీప్‌ఫేక్ వీడియోలు, చిత్రాలను సృష్టిస్తుండటంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిని దీటుగా ఎదుర్కొనేందుకు సాంకేతికపరమైన నైపుణ్యాన్ని పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలన్నారు. శనివారం రాష్ట్రపతి భవన్‌లో తనను కలుసుకున్న ఐపీఎస్–2022 బ్యాచ్ అధికారులనుద్దేశించి ఆమె మాట్లాడారు. సైబర్ నేరాలు, నేరాలు, డ్రగ్స్ మాఫియా, వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాదం వంటి పలు సవాళ్లను పోలీసు బలగాలు ఎదుర్కొంటున్నాయని చెప్పారు. 'నూతన సాంకేతిక, సోషల్ మీడియా ప్రభావంతో పరిస్థితుల్లో వేగంగా మార్పులు సంభవిస్తున్నాయి. నేరగాళ్లు కృత్రిమ మేధను ఉపయోగించుకున్నారు. దీంతో, డీప్–ఫేక్ వంటి సమస్యలు నేడు మన ముందున్నాయి'అని ముర్ము చెప్పారు. నేరగాళ్లపై పైచేయి సాధించాలంటే పోలీసు అధికారులు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు.

ఆస్పత్రి లాబీలో కాల్పులు.. ఇద్దరు మృతి

న్యూహాంప్‌షైర్: అమెరికాలోని న్యూహాంప్‌షైర్ రాష్ట్ర రాజధాని కాంకార్డ్‌లోని సైకియాట్రిక్ ఆసుపత్రిలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి జరిపిన కాల్పుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. పోలీసు బలగాల కాల్పుల్లో నిందితుడు హతమయ్యాడు. కాల్పుల ఘటన ఆసుపత్రి లాబీ వరకే పరిమితం అయిందని, రోగులందరూ సురక్షితంగా ఉన్నారని పోలీసులు తెలిపారు. కాల్పుల సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నామన్నారు. తమ ట్రూపర్ జరిపిన కాల్పుల్లో అనుమానితుడు చనిపోయాడన్నారు. ఘటనకు దారి తీసిన కారణాలపై దర్యాప్తు జరుపుతున్నామన్నారు. సుమారు 185 పడకలున్న న్యూహాంప్‌షైర్ సైకియాట్రిక్ ఆసుపత్రి రాష్ట్రంలోనే ఏకైక ఆస్పత్రి.

ఓపెన్ ఏఐ సహ వ్యవస్థాపకుడికి ఉద్వాసన

శాన్ ఫ్రాన్సిస్కో: చాట్ జీపీటీకి రూపకల్పన చేసిన ఓపెన్ ఏఐ కంపెనీ సహవ్యవస్థాపకుడు, సీఈవో శామ్ ఆల్ట్‌మన్‌కు ఆ సంస్థ ఉద్వాసన పలికింది. కంపెనీ బోర్డుకు విశ్వాసం కలిగేలా ఆయన వ్యవహరించడం లేదని ఓపెన్ ఏఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఓపెన్ ఏఐకి సారథిగా ఆయన సామర్థ్యంపై కంపెనీ బోర్డుకు విశ్వాసం పోయిందని పేర్కొంది. ఆయన స్థానంలో ఓపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ అధికారిణి మిరా మురాటికి తాత్కాలిక సీఈవో బాధ్యతలను అప్పగిస్తున్నట్లు తెలిపింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటించింది.

చెట్టును ఢీకొట్టిన ఎస్‌యూవీ.. ఆరుగురు మృతి

గిరిధ్(జార్ఖండ్): జార్ఖండ్ రాష్ట్రం గిరిధ్ జిల్లాలో ఓ ఎస్‌యూవీ చెట్టును ఢీకొట్టడంతో ఆరుగురు చనిపోగా మరో ముగ్గురు గాయపడ్డారు. ముఫస్సిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బఖ్మారా సమీపంలో శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో చోటుచేసుకుంది. వీరంతా పెళ్లికి వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు.

స్కూళ్లపై బాంబుల వర్షం



ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో నేలమట్టమైన జబాలియా శరణార్థి శిబిరంలోని భవనాలు.. శిథిలాల కింద బాధితుల కోసం అన్వేషణ

ఇజ్రాయెల్ దాడులు, వందల్లో మృతులు

- ఒకే కుటుంబంలో 32 మంది బలి
- నివాస భవనంపై దాడిలో 26 మంది
- ఖాళీ అవుతున్న అల్ షిఫా ఆస్పత్రి
- దక్షిణ గాజాపైనా ముమ్మర దాడులు
- అక్కణ్నుంచి పశ్చిమానికి వలసలు!
- నెట్, ఫోన్ సేవల పునరుద్ధరణ

ఖాన్ యూనిస్ (గాజా): గాజాలో యుద్ధ తీవ్రత ఏ మాత్రమూ తగ్గుముఖం పట్టడం లేదు. ఇటు వసతుల లేమి, అటు ఇజ్రాయెల్ బాంబింగ్‌తో అక్కడి పాలస్తీనియన్ల పరిస్థితి దుర్భరంగా మారుతోంది. కొద్ది రోజులుగా ఆస్పత్రులను దిగ్బంధిస్తున్న ఇజ్రాయెల్ సైన్యం శనివారం స్కూళ్లపై విరుచుకుపడింది. పాలస్తీనా శరణార్థుల కోసం ఐరాస సంస్థ (యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ) నడుపుతున్న అల్ ఫలా స్కూల్‌పై జరిగిన దాడుల్లో 130 మందికి పైగా మరణించారు. గంటల వ్యవధిలోనే జబాలియా శరణార్థి శిబిరంలో వేలాది మంది తలదాచుకుంటున్న అల్ ఫకూరా స్కూల్‌పై యుద్ధ విమానాలు బాంబుల వర్షం కురిపించడంతో 100 మందికి పైగా మరణించినట్టు సమాచారం. అనంతరం బెయిట్ లాహియాలోని తల్ అల్ జాతర్ స్కూలు భవనం కూడా బాంబు దాడులతో దద్దరిల్లిపోయింది. మూడు ఘటనల్లో వందలాది మంది పౌరులు దుర్మరణం పాలైనట్టు చెబుతున్నారు. ఉత్తర గాజాలో ఓ భవనంపై జరిగిన దాడులకు ఒకే కుటుంబానికి చెందిన 32 మంది బలైనట్టు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. వీరిలో 19 మంది చిన్నారులున్నారని పేర్కొంది. దక్షిణ గాజాలో పెద్ద నగరమైన ఖాన్ యూనిస్ శివార్లలో నివాస భవనంపై జరిగిన దాడిలో కనీసం 26 మంది పౌరులు మరణించగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. నగరంలో పశ్చిమ వైపున జరిగిన మరో దాడిలో కనీసం 15 దాకా మరణించారు. మరోవైపు బాంబు, క్షిపణి దాడుల్లో పాలస్తీనా లెజిస్లేటివ్ కౌన్సిల్ భవనం కూడా పాక్షికంగా నేలమట్టమైనట్టు చెబుతున్నారు. ఇజ్రాయెల్ దాడులకు బలైన పాలస్తీనియన్ల సంఖ్య 12 వేలు దాటినట్టు హమాస్ ఆరోగ్య శాఖ తాజాగా వెల్లడించింది. ఇప్పటిదాకా 104 మంది ఐరాస సంస్థల సిబ్బంది కూడా యుద్ధానికి బలవడం తెలిసిందే.

ఇంధన సరఫరా

తాజాగా గాజాలోని అతి పెద్ద ఆస్పత్రి అల్ షిఫాను ఖాళీ చేయిస్తోంది. దాంతో రోగులు, సిబ్బంది, శరణార్థులు వందలాదిగా ఆస్పత్రిని వీడుతున్నారు. ఏ మాత్రమూ కదల్లేని పరిస్థితిలో ఉన్న 120 మందికి పైగా రోగులు, వారిని కనిపెట్టుకునేందుకు ఆరుగురు వైద్యులు, కొంతమంది సిబ్బంది మాత్రమే ప్రస్తుతం ఆస్పత్రిలో మిగిలినట్టు సమాచారం. తిండికి, నీటికి కూడా దిక్కు లేక గాజావాసుల ఆక్రందనలు మిన్నంటుతున్నాయి. ఎక్కడ చూసినా ఆహారం కోసం ఘర్షణలు పరిపాటిగా మారాయి. వారిలో డీహైడ్రేషన్, ఆహార లేమి సంబంధిత సమస్యలు నానాటికీ పెరిగిపోతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వెలిబుచ్చింది. గాజాకు నిత్యావసరాలతో పాటు ఇతర అవ్యవసర సరఫరాలన్నీ నెల రోజులుగా పూర్తిగా నిలిచిపోవడం తెలిసిందే. చలి తీవ్రత పరిస్థితిని మరింత విషమంగా మారుస్తోంది. కాకపోతే గాజాలో రెండు వారాలకు పైగా నిలిచిపోయిన ఇంటర్నెట్, ఫోన్ సేవలు శనివారం తిరిగి మొదలయ్యాయి. దాంతో అక్కడి పాలస్తీనియన్లకు అత్యవసర సేవలను పునరుద్ధరించేందుకు ఐరాస సంస్థలు సమాయత్తమవుతున్నాయి. గాజాకు తాజాగా ఖారీ పరిమాణంలో ఇంధన నిల్వలు కూడా అందినట్టు అవి వెల్లడించాయి.

నోవా ఫెస్ట్ మృతులు 364 మంది

ప్రస్తుత యుద్ధానికి కారణమైన అక్టోబర్ 7 నాటి హమాస్ మెరుపు దాడిలో ఇజ్రాయెల్‌లో 1,200 మంది దాకా దుర్మరణం పాలవడం తెలిసిందే. ఆ సందర్భంగా దేశ దక్షిణ సరిహద్దు ప్రాంతంలో జరుగుతున్న నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌ను హమాస్ మూకలు దిగ్బంధించి విచక్షణారహితంగా కాల్పులకు దిగాయి. ఆ మారణకాండకు 270 మంది బలైనట్టు ఇజ్రాయెల్ అప్పట్లో ప్రకటించింది. కానీ అందులో ఏకంగా 364 మంది మరణించారని ఆ దేశ మీడియా తాజాగా వెల్లడించింది. ఫెస్ట్‌లో పాల్గొన్న ఇజ్రాయెలీల్లో 40 మందికి పైగా మిలిటెంట్లకు బందీలుగా చిక్కినట్టు పేర్కొంది.

పులి మీద పుట్రలా...

ఉత్తర గాజాను ఇప్పటికే దాదాపుగా ఖాళీ చేయించిన ఇజ్రాయెల్ ఇప్పుడిక దక్షిణాదిపై దృష్టి పెట్టింది. దక్షిణ గాజాను కూడా తక్షణం ఖాళీ చేసి పశ్చిమానికి వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. అక్కడ దాడులను ఉధృతం చేస్తోంది. దాంతో దక్షిణ గాజాలోని లక్షలాది మంది పాలస్తీనియన్ల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడింది. ఇజ్రాయెల్ ఆదేశాల నేపథ్యంలో 10 లక్షలకు పైగా ఉత్తర గాజా వాసులు సర్వం కోల్పోయి చచ్చీ చెడీ దక్షిణానికి వెళ్లడం తెలిసిందే. దాంతో ఆ ప్రాంతమంతా ఒకవిధంగా అతి పెద్ద శరణార్థి శిబిరంగా మారి నానా సమస్యలకు నిలయమై విలవిల్లాడుతోంది. ఇప్పుడు మళ్లీ పశ్చిమానికి వలస వెళ్లాలన్న ఆదేశాలు వారి పాలిట పులిమీద పుట్రలా మారుతున్నాయి.

రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం

మధ్యప్రదేశ్‌లో ఏకంగా 76.22 శాతం పోలింగ్

భోపాల్: మధ్యప్రదేశ్ శాసనసభకు ఈసారి జరిగిన ఎన్నికల్లో రికార్డుస్థాయిలో పోలింగ్ నమోదైంది. శుక్రవారం మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగ్గా 76.22 శాతం ఓటింగ్ నమోదైంది. 1956లో మధ్యప్రదేశ్ రాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచి చూస్తే ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతటి భారీ స్థాయిలో పోలింగ్ జరగడం ఇదే తొలిసారికావడం విశేషం. ఇంతకాలం 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 75.63 శాతమే అధికంగా ఉండేది. శుక్రవారం నాటి పోలింగ్ ఆనాటి రికార్డును తుడిచేసింది. మిగతా జిల్లాలతో పోలిస్తే సివానీ జిల్లాలో అత్యధికంగా 85.68 శాతం పోలింగ్ నమోదైంది. గిరిజనులు ఎక్కువగా ఉండే అలీరాజ్‌పూర్ జిల్లాలో అత్యల్పంగా 60.10 శాతం ఓటింగ్ నమోదైంది. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలతో సరిహద్దు పంచుకుంటున్న నక్సల్స్ ప్రభావిత బాలాఘాట్ జిల్లాలో 85.23 శాతం పోలింగ్ నమోదైంది.

ఛత్తీస్‌గఢ్‌లో 76.31 శాతం

ఈ నెల ఏడున, 17న రెండు విడతల్లో జరిగిన ఛత్తీస్‌గఢ్ ఎన్నికల్లో 76.31 శాతం పోలింగ్ నమోదైందని శనివారం ఎన్నికల ఉన్నతాధికారి వెల్లడించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 76.88 శాతం కంటే ఈసారి కాస్తంత తక్కువ పోలింగ్ నమోదైంది. కురుద్ నియోజకవర్గంలో ఏకంగా 90.17 శాతం పోలింగ్ నమోదైంది. బీజాపూర్ నియోజకవర్గంలో అత్యల్పంగా 48.37 శాతం పోలింగ్ నమోదైంది.

పేలిపోయిన స్టార్‌షిప్ రాకెట్

టెక్సాస్: స్పేస్ ఎక్స్ సంస్థ ప్రయోగించిన స్టార్‌షిప్ రాకెట్ ప్రయోగం విఫలమైంది. ప్రయోగించిన కొద్దిసేపటికే అంతరిక్షంలో పేలిపోయింది. అమెరికాకు చెందిన అపరకుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ శనివారం టెక్సాస్ నుంచి ఈ ప్రయోగం చేపట్టింది. ఎనిమిది నిమిషాల పాటు ప్రయాణించిన అనంతరం రాకెట్ పైభాగం బూస్టర్ నుంచి విజయవంతంగా వేరుపడింది. అనంతరం భూమితో సంబంధాలు తెగిపోయాయి. ప్రత్యక్ష ప్రసారం నిలిచిపోయింది. కొద్దిక్షణాల్లోనే అది పేలిపోయింది. ఇంధనంతో కలిపి ఈ భారీ స్టార్ షిప్ మొత్తం బరువు 5 వేల టన్నులు కాగా వ్యాసం 9 మీటర్లు, ఎత్తు 121 మీటర్లు. ఇదే సంస్థ ఏప్రిల్‌లో మొదటి ప్రయోగం చేపట్టింది. నాలుగు నిమిషాల పాటు ప్రయాణించిన అనంతరం రాకెట్ పేలిపోయింది.

కొండ పైనుంచి టన్నెల్‌లోకి రంధ్రం

- నేటి మధ్యాహ్నానికి సిద్ధమవుతుందని అంచనా
- అమెరికన్ ఆగర్ యంత్రం డ్రిల్లింగ్ మళ్లీ మొదలు

ఉత్తరకాశీ: ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో సిల్క్యారా సొరంగం కూలి అప్పుడే ఏడు రోజులైంది. లోపల చిక్కుకున్న 40 మంది కార్మికుల భద్రతపై ఆందోళనలు తీవ్రమవుతుండగా, అధికారులు మరో ప్రత్యామ్నాయాన్ని ముందుకు తెచ్చారు. శుక్రవారం నిలిపివేసిన అమెరికన్ ఆగర్ యంత్రం డ్రిల్లింగ్ పనులను మళ్లీ ప్రారంభించారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్(బీఆర్‌వో) రూపొందించిన తాజా ప్రణాళిక ప్రకారం..సొరంగం నిర్మాణ పనులు సాగుతున్న కొండ పైనుంచి సొరంగంలోకి సమాంతరంగా రంధ్రం చేయాల్సి ఉంది. కొండ పైనుంచి 1,000 నుంచి 11,00 మీటర్ల పొడవైన రంధ్రం చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే పనులు ప్రారంభించాం. రేపు మధ్యాహ్నం కల్లా ఇది సిద్ధమవుతుంది'అని బీఆర్‌వోకు చెందిన మేజర్ నమన్ నరులా చెప్పారు. 'ముందుగా 4–6 అంగుళాల రంధ్రాన్ని తొలిచి లోపల చిక్కుబడిపోయిన వారికి అత్యవసరాలను అందిస్తాం. పరిస్థితులు అనుకూలిస్తే మూడడుగుల వెడల్పుండే రంధ్రాన్ని 900 మీటర్ల పొడవున తొలుస్తాం. దీని గుండా లోపలున్న వారు కూడా బయటకు చేరుకోవచ్చు'అని బోర్డర్ రోడ్స్ డీజీ ఆర్‌ఎస్ రావు చెప్పారు. ప్రధానమంత్రి కార్యాలయం అధికారుల బృందం కూడా ఘటనాస్థలానికి చేరుకుంది. కార్మికులను కాపాడేందుకు నిపుణులు వివిధ రకాలైన అయిదు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు ప్రధాని మాజీ సలహాదారు, ప్రస్తుతం ఉత్తరాఖండ్ ప్రభుత్వ ఓఎస్‌డీ భాస్కర్ ఖుల్బే చెప్పారు. ఇలా ఉండగా, శిథిలాల నుంచి డ్రిల్లింగ్‌ను మరింత సమర్థంగా కొనసాగించేందుకు శనివారం ఇండోర్ నుంచి ఒక యంత్రాన్ని తీసుకువచ్చారు. దీనిని కూడా బిగించి, డ్రిల్లింగ్ కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

డ్రిల్లింగ్ పనులు మళ్లీ మొదలు: శుక్రవారం మధ్యాహ్నం 2.45 గంటల సమయంలో అయిదో పైపును లోపలికి పంపేందుకు డ్రిల్లింగ్ పనులు సాగుతుండగా సొరంగంలో ఒక్కసారిగా పెళ్లుమనే శబ్దం వినిపించింది. దీంతో, వెంటనే పనులను నిలిపివేశామని అధికారులు తెలిపారు. ఈ శబ్దం సహాయక చర్యల్లో నిమగ్నమైన సిబ్బందిలో వణుకు పుట్టించింది. డ్రిల్లింగ్‌ను కొనసాగిస్తే టన్నెల్ మరింతగా కూలే ప్రమాదముందని నిపుణుడొకరు చెప్పారు. మొత్తం 60 మీటర్లకుగాను 24 మీటర్లలో శిథిలాల గుండా డ్రిల్లింగ్ పూర్తయిందన్నారు. ఇలా ఉండగా, సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికుల సంఖ్య 41గా తేలినట్లు అధికారులు వివరించారు. బిహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాకు చెందిన దీపక్ కుమార్ కూడా లోపలే ఉండిపోయారని అన్నారు.

అల్లర్లు, అవినీతిలో రాజస్తాన్ టాప్

కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శ



జైపూర్: నేరాలు, అవినీతి, అల్లర్లలో రాజస్తాన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే అగ్రస్థానంలోకి తీసుకెళ్లిందని ప్రధాని మోదీ ఎద్దేవాచేశారు. శనివారం రాజస్తాన్‌లోని భరత్‌పూర్, నాగౌర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో మోదీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి గెహ్లాట్‌పై విమర్శలు ఎక్కుపెట్టారు. ' ఓవైపు విశ్వవిజేతగా భారత్ ప్రభవిస్తోంది. మరోవైపు రాజస్తాన్‌లో ఏం జరుగుతోందో మీకందరికీ తెల్సిందే. అల్లర్లు, నేరాల నమోదులో రాజస్తాన్ అగ్రపథంలో దూసుకుపోతోంది. బుజ్జగింపు రాజకీయాల కారణంగా సంఘ విద్రోహ శక్తులు స్వైరవిహారం చేస్తున్నాయి. అందుకే ఈసారి మీకు ఓట్లు వేయబోము అని మెజీషియన్‌కు ఓటర్లు చెప్పేశారు. ఈసారి ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ అదృశ్యమవుతుంది. డిసెంబర్ మూడున కాంగ్రెస్ మాయమవడం ఖాయం'' అని గెహ్లాత్‌నుద్దేశిస్తూ మోదీ విమర్శించారు. చిన్నతనంలో తండ్రికి సాయపడుతూ గెహ్లాత్ మెజీషియన్‌గా దేశపర్యటన చేసిన సంగతి తెల్సిందే. ఈనెల 25వ తేదీన రాష్ట్రంలో పోలింగ్ జరగనుంది. డిసెంబర్ మూడో తేదీన ఫలితాలు ప్రకటిస్తారు.

వారెక్కడుంటే నేరాలు అక్కడ

' ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాలు కొలువుతీరాయో అక్కడ నేరగాళ్లు, ఉగ్రవాదులు, అల్లర్లు పెరిగిపోతున్నాయి. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు పెట్టిందిపేరు. ప్రజల జీవితాలను పణంగా పెట్టేందుకు ఎంతగా దిగజారేందుకైనా కాంగ్రెస్ సిద్ధం. అవినీతి పరాకాష్టకు చేరింది. ఈ ఐదేళ్ల కాంగ్రెస్ హయాంలో మహిళలు, దళితులపై నేరాలు ఎక్కువయ్యాయి. హోలీ, శ్రీ రామనవమి, హనుమాన్ జయంతి.. ఏ పర్వదినమైనా సరే రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా పండుగ జరుపుకున్నదే లేదు. ఎప్పుడూ అల్లరిమూకల దాడులు, ఘర్షణలు, వివాదాలు, కర్ఫ్యూ.. ఇవే రాజస్తాన్‌లో దర్శనమిచ్చాయి. మహిళలు అబద్ధపు రేప్ కేసులు పెడుతున్నారని స్వయంగా సీఎం వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యక్తి మహిళలను రక్షిస్తారా?. ఈయనకు ఒక్క నిమిషమైనా సీఎం కుర్చీలో కూర్చొనే హక్కు ఉందా?'' అని మోదీ మండిపడ్డారు. 'మగాళ్లు ఉన్న రాష్ట్రం కాబట్టే రాజస్తాన్‌లో రేప్‌లు ఎక్కువ అంటూ మంత్రి శాంతికుమార్ ధరివాల్ మాట్లాడతారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే నేతలు ఉన్నందుకు కాంగ్రెస్ పార్టీ సిగ్గుపడాలి. అసెంబ్లీలో ఇంత దారుణంగా మాట్లాడినా ఈ మంత్రిపై ఎలాంటి శిక్షలు లేవు. ఎందుకంటే సీఎం రహస్యాలు ఈయనకు తెలుసు మరి. పైగా ఈయనకు రివార్డ్‌గా టికెట్ దక్కింది'' అంటూ మోదీ వ్యాఖ్యానించారు.

దళితుడు ఉన్నతాధికారి కావడం ఇష్టం లేదు

'' దళితులపై కాంగ్రెస్ వివక్ష చూపుతోంది. డీగ్ జిల్లాకు చెందిన హీరాలాల్ సమరియా ప్రధాన సమాచార కమిషనర్(సీఐసీ)గా బాధ్యతలు చేపట్టారు. ఆ పదవి స్వీకరించిన తొలి దళితుడు ఆయన. ఈయన ఎంపిక సమావేశాన్ని కాంగ్రెస్ బాయ్‌కాట్ చేసింది. దళిత అధికారి అంతటి ఉన్నతస్థాయికి చేరుకోవడం కాంగ్రెస్‌కు ఇష్టంలేదు. రాష్ట్రంలో నిత్యావసర సరకులు, ఇంధన ధరల పెరుగుదలకు గెహ్లాత్ సర్కారే కారణం. పొరుగు ఉన్న రాష్ట్రాల్లో కంటే రాజస్తాన్‌లో లీటర్ పెట్రోల్ రూ.12 ఎక్కువ ధర. మేం అధికారంలోకి రాగానే ధరలను సమీక్షించి, సవరిస్తాం'' అని మోదీ హామీ ఇచ్చారు.

మీడియాతో మాట్లాడుతున్న ఖర్గే, గెహ్లాత్



దళిత అధికారిని కొట్టిన వ్యక్తికి టికెట్టా?

సిగ్గు చేటంటూ బీజేపీపై ఖర్గే, గెహ్లాత్ ధ్వజం

జైపూర్/జోధ్‌పూర్: దళితుల కోసం పనిచేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రధాని మోదీ, దళిత ఇంజినీరింగ్ అధికారిపై దాడికి పాల్పడిన వ్యక్తికి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశమెలా ఇస్తారని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. మలింగకు టిక్కెట్ ఇవ్వడం ద్వారా రాజస్తాన్ రాజకీయ చరిత్రలో బీజేపీ చీకటి అధ్యాయం లిఖించినట్లయిందని సీఎం అశోక్ గెహ్లాత్ విమర్శించారు. బారి అసెంబ్లీ నియోజకవర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌కు చెందిన గిరిరాజ్ సింగ్ మలింగ విద్యుత్ శాఖ ఇంజినీరింగ్ అధికారిపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలొచ్చాయి. దీంతో పార్టీ ఆయనకు టిక్కెట్ నిరాకరించింది. ఆ తర్వాత మలింగ బీజేపీలో చేరడం, ఆ పార్టీ తరఫున ఎన్నికల బరిలోకి దిగడం జరిగిపోయాయి. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే, సీఎం గెహ్లాత్ శనివారం జైపూర్‌లోని ఎస్‌ఎంఎస్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాధిత అధికారి హర్షాధిపతి వాల్మీకిని పరామర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. 'మలింగ చేసిన పనిని చూసి అతడిని మేం దూరంగా పెట్టాం. అతడికి టిక్కెట్టివ్వకుంటే ఏమవుతుంది? ఏ పార్టీ కూడా అలాంటి వారికి చోటివ్వరాదు. మరోవైపు, పేదల కోసం ఎంతో చేశామని బీజేపీ చెప్పుకుంటోంది. తనది పేదల పక్షమని ప్రధాని మోదీ స్వయంగా అంటున్నారు. వాస్తవం మాత్రం వేరుగా ఉంది. ఇతరులపై దాడులకు పాల్పడే వారికి మోదీ, అమిత్ షా అవకాశమిస్తున్నారు. మలింగకు బీజేపీ టిక్కెటివ్వడం సిగ్గుచేటు. దీనిని ఖండిస్తున్నాను'అని పేర్కొన్నారు. అనంతరం గెహ్లాత్ మాట్లాడుతూ..'దళిత అధికారిపై దాడిని బీజేపీ ఖండించింది. కానీ, అందుకు కారకుడైన వ్యక్తిని అక్కున చేర్చుకుని, టిక్కెట్టిచ్చింది. అధికారం కోసం బీజేపీ ఎంతకైనా దిగజారుతుందని ఈ ఘటన రుజువు చేసింది. బీజేపీ వైఖరేంటో అర్థమవుతుంది. అది దళిత వ్యతిరేకి. దీనితో రాజస్తాన్ రాజకీయ చరిత్రలో బీజేపీ చీకటి అధ్యాయం లిఖించింది'అని పేర్కొన్నారు. అంతకు సుమారు రెండు గంటలకు ముందు ప్రధాని మోదీ భరత్‌పూర్‌లో జరిగిన ర్యాలీలో రాజస్తాన్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలు, దళితులపై దాడులు పెరిగిపోయాయంటూ చేసిన ఆరోపణలపై వారు పైవిధంగా స్పందించారు. గత ఏడాది మార్చిలో ధోల్‌పూర్ విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎమ్మెల్యే మలింగ, అతడి మద్దతుదారులు చేసిన దాడిలో వాల్మీకి, మరో అధికారి తీవ్రంగా గాయపడ్డారు. అప్పటి నుంచి వాల్మీకి ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. ఘటన అనంతరం ఎమ్మెల్యే మలింగ పోలీసులకు లొంగిపోయారు. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు.

స్క్రీన్‌కు అతుక్కుంటే ప్రమాదమే!

- 12 ఏళ్ల చిన్నారుల మెదడు భౌతిక, పనితీరుపై దుష్ప్రభావాలు
- హాంకాంగ్, చైనా, ఆస్ట్రేలియా శాస్త్రవేత్తల అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ: పన్నెండేళ్లలోపు చిన్నారులు ఎక్కువ సేపు స్క్రీన్‌లకు అతుక్కుపోతే మెదడు పనితీరులో మార్పులు చోటుచేసుకుంటున్నాయని శాస్త్రవేత్తల తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. గత 23 సంవత్సరాలపాటు 30,000 మంది చిన్నారుల మెదడు ఇమేజ్‌లను విశ్లేషించి సంబంధించిన సమగ్ర అధ్యయనాన్ని హాంకాంగ్, చైనా, ఆస్ట్రేలియా శాస్త్రవేత్తల బృందం బహిర్గతంచేసింది. చిన్నారుల మెదడు సంక్లిష్ట అభివృద్ధి క్రమంపై 'డిజిటల్' ప్రభావం స్థాయిని లెక్కించేందుకు ఈ అధ్యయనం చేపట్టారు. మెదడు అభివృద్ధి చెందే క్రమంలో కొత్త రకం పనులు చేయాల్సి వచ్చినపుడు న్యూరాన్ల నెట్‌వర్క్ ఏ మేరకు మార్పులకు లోనవుతుందనే అంశాలనూ శాస్త్రవేత్తలు పరిశీలించారు. రీసెర్చ్ కోసం చిన్నారి మెదడు 33 విభిన్న ఇమేజ్‌లను విశ్లేషించారు...

- ఎక్కువ సేపు టీవీ చూడటం, కంప్యూటర్ గేమ్స్ ఆడటంతో 12 ఏళ్లలోపు చిన్నా రుల మెదడు పనితీరు ప్రభావితమవుతోంది
- దీంతో మెదడు పైపొర కార్టెక్స్‌లో నిర్మాణాత్మక మార్పులు జరుగుతున్నాయి
- జ్ఞాపకశక్తి, ప్లానింగ్ సామర్థ్యం, స్పందించే గుణంలో మార్పులు వస్తున్నాయి
- దీంతో స్పర్శ, ఒత్తిడి, వేడి, చల్లదనం, నొప్పి వంటి ఇంద్రియ సంబంధ అంశాలను మెదడు ప్రాసెస్ చేసే విధానంలోనూ మార్పులు కనిపించాయి
- జ్ఞాపకశక్తి, వినడం, భాష వంటి వాటిని గుర్తుంచుకునే మెదడు భాగంలో నిర్మాణాత్మక మార్పులు వచ్చాయి
- దృశ్య సమాచారాన్ని సరిపోల్చే మెద డు భాగంలో భౌతిక మార్పులు కనిపించాయి
- ముఖ్యంగా 'ట్యాబ్'ను వినియోగించే వారి మెదడు పనితీరు, సమస్యల పరిష్కార సామర్థ్యం బాగా తగ్గిపోయాయి.
- మేధస్సు, మెదడు పరిమాణం తగ్గిపోవడానికి వీడియో గేమ్స్, అత్యధిక ఇంటర్నెట్ వినియోగమే కారణమని రీసెర్చ్ వెల్లడించింది.
- డిజిటల్ అనుభవాలు చిన్నారుల మెదడులో మార్పులు తెస్తున్నాయని అధ్యయనం కరస్పాండింగ్ రచయిత, హాంకాంగ్ యూనివర్సిటీకి చెందిన హూయిలీ చెప్పారు.

జ్ఞానవాపి నివేదికకు మరో 10 రోజుల గడువు

వారణాసి(యూపీ): జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో భారత పురావస్తు శాఖ(ఏఎస్ఐ) శాస్త్రీయ సర్వే నిర్వహించి నివేదిక సమర్పించేందుకు మరో 10 రోజుల గడువును వారణాసి జిల్లా కోర్టు మంజూరుచేసింది. నవంబర్ 17(శుక్రవారం)లోగా సర్వే వివరాలను నివేదించాలని గతంలో ఆదేశించగా మరో 15 రోజుల గడువుకావాలంటూ శుక్రవారం కోర్టును ఏఎస్ఐ తరఫు లాయర్లు అభ్యర్థించారు. టెక్నికల్ రిపోర్ట్ ఇంకా అందుబాటులో లేని కారణంగా గడువును పెంచాలని ఏఎస్ఐ కోరడంతో జిల్లా జడ్జి ఏకే విశ్వేశ్ నవంబర్ 28 వరకు గడువు ఇచ్చారని హిందువుల తరఫు న్యాయవాది మదన్ మోహన్ యాదవ్ వెల్లడించారు. ఆలయ పురాతన పునాదులపైనే 17వ శతాబ్దంలో మసీదు నిర్మించారంటూ దాఖలైన పిటిషన్ విచారణలో భాగంగా కోర్టు ఆదేశాల మేరకు ఏఎస్ఐ సర్వే చేపట్టిన విషయం తెల్సిందే. ఆగస్టు నాలుగో తేదీన నివేదిక సమర్పించాలని మొట్టమొదటిసారిగా కోర్టు ఆదేశించింది. ఆ తర్వాత కేసు విచారణల సందర్భంగా గడువు పొడిగిస్తూ వచ్చారు. తాజాగా గడువును జిల్లా కోర్టు నవంబర్ 28గా నిర్దేశించింది. 'న్యాయం జరగాలంటే సర్వే జరగాల్సిందే' అంటూ వారణాసి కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను అలహాబాద్ హైకోర్టు సమర్థించడంతో ఈ సర్వే ప్రక్రియకు తొలి అడుగు పడింది.

ఆ బిల్లుల్ని మళ్లీ ఆమోదించిన తమిళనాడు అసెంబ్లీ

చెన్నై: తమిళనాడులో సీఎం స్టాలిన్ ప్రభుత్వం, గవర్నర్ ఆర్ ఎన్ రవికి మధ్య వివాదం ముదిరి పాకాన పడుతోంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదంతో పంపిన 10 బిల్లుల్ని ఇటీవల గవర్నర్ తిప్పిపంపారు. ఈ పది బిల్లులకు తమిళనాడు అసెంబ్లీ శనివారం మరోసారి ఆమోదం తెలిపింది. న్యాయ, వ్యవసాయం, ఉన్నతవిద్య వంటి వివిధ శాఖలకు సంబంధించిన బిల్లుల్ని ఈ నెల 13న గవర్నర్ వెనక్కి పంపారు. శనివారం ప్రత్యేకంగా సమావేశమైన అసెంబ్లీ వీటన్నిటికీ మరోసారి ఆమోదం తెలిపింది. ఈ సమావేశం నుంచి ఏఐఏడీఎంకే, బీజేపీలు వాకౌట్ చేశాయి. బిల్లులను ప్రవేశపెడుతూ సీఎం స్టాలిన్ మాట్లాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను అనుసరించి, అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపిన బిల్లులపై గవర్నర్ తప్పనిసరిగా ఆమోద ముద్ర వేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను అడ్డుకునేందుకే గవర్నర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలను గవర్నర్ల సాయంతో కేంద్రం లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర చేటు కలిగిస్తాయని పేర్కొన్నారు. తాజాగా అసెంబ్లీ మరోసారి ఆమోదించిన బిల్లుల్లో 2020లో ఆమోదించినవి 2, 2022లో ఆమోదించినవి 6, 2023లో పంపిన 2 బిల్లులు ఉన్నాయి.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం । 19 । నవంబర్ । 2023



నిత్యాన్నదానానికి విరాళం

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదానానికి విజయవాడ కృష్ణలంకకు చెందిన కూనపరెడ్డి సత్య నారాయణ కుటుంబం శనివారం రూ.1,00,116 విరాళం సమర్పించింది.



ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

పెనమలూరు మండలం, కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం జేఎన్‌టీయూ (కాకినాడ) అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. -8లో▸



దేశ పటిష్టతకు క్రీడలు దోహదం

గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ రజతోత్సవం సందర్భంగా శనివారం క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. ఏలూరు రేంజి డీఐజీ అశోక్‌కుమార్, టీటీ క్రీడాకారిణి సైనా జైస్వాల్ పాల్గొన్నారు. -8లో▸

భళా.. మెగా ఆరోగ్య మేళా

విజయవంతంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

- ఎన్టీఆర్ జిల్లాలో 3.15 లక్షల మందికి వైద్య పరీక్షలు
- కంటి వెలుగు ద్వారా ఉచితంగా శుక్లాల ఆపరేషన్లు
- ఇతర రోగులకు ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో చికిత్స



కంటి శస్త్ర చికిత్సల కోసం రోగులను తీసుకెళ్తున్న ఆరోగ్య కార్యకర్తలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష మెగా హెల్త్ మేళాలు ఎన్టీఆర్ జిల్లాలో విజయవంతంగా కొనసాగాయి. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే వైద్య శిబిరాలు పూర్త య్యాయి. పట్టణాల్లో సోమవారంతో ముగియను న్నాయి. ఏదైనా ఆరోగ్య సమస్యతో మెగా ఆరోగ్య మేళాకు వచ్చిన వారికి డాక్టర్లు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించారు. స్పెషాలిటీ వైద్యులు ఈ శిబిరాల్లో పాల్గొనడంతో వ్యాధి నిర్ధారణతో పాటు, మందులు కూడా ఉచితంగానే అందించారు. ఆస్పత్రిలో చేరి చికిత్స పొందాల్సిన అవసరం ఉన్న వారిని ఆరోగ్య సిబ్బందే ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు తీసుకెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు. సెప్టెంబరు 30వ తేదీన ప్రారంభమైన మెగా ఆరోగ్య మేళాలు 45 రోజుల పాటు జిల్లాలో అద్భుతంగా కొనసాగాయి.

ప్రతి రోగిపైనా ప్రత్యేక శ్రద్ధ

జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్య మేళాకు వచ్చిన ప్రతి రోగికీ ప్రత్యేక ఐడీ (గుర్తింపు సంఖ్య) కేటాయించడంతో పాటు, వారి ఆరోగ్య సమస్యలను నమోదు చేశారు. అంతేకాదు, వారికి ఉన్న వ్యాధులను నమోదు చేసి, రెగ్యులర్‌గా చికిత్స పొందేలా వైద్య సిబ్బంది పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ విధానం జీవనశైలి వ్యాధులైన మధుమేహం, రక్తపోటు, హైపో థైరాయిడ్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ఒక వరంలా మారింది. ఆయా వ్యాధులున్న వారిని సమీపంలోని పీహెచ్‌సీలో మ్యాపింగ్ చేసి, వారు నివశించే ప్రాంతాల్లో కుటుంబ వైద్యుడు శిబిరం నిర్వహించే సమయంలో వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుని మందులు వాడేలా వైద్య సిబ్బంది వారిని అప్రమత్తం చేయనున్నారు.

రిఫరల్ కేసులకు వైద్యం

జగనన్న ఆరోగ్య సురక్ష మెగా ఆరోగ్య మేళాల్లో వైద్య పరీక్షల అనంతరం ఆస్పత్రుల్లో చికిత్స పొందేందుకు రిఫర్ చేసిన వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అందులో భాగంగా కంటి శుక్లాలు ఉన్న వారికి పలు ఆస్పత్రుల్లో కంటి ఆపరేషన్లు చేయిస్తున్నారు. ఆయా పీహెచ్‌సీల నుంచి బ్యాచ్‌ల వారీగా రోగులను ప్రత్యేక బస్సుల్లో ఆస్పత్రులకు తరలిస్తున్నారు. అలా వెళ్తున్న వారు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల నుంచి వచ్చినట్లు సులువుగా గుర్తించేలా చేతికి ట్యాగ్‌లను వేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా కంటి ఆపరేషన్‌లు అవసరమైన వారిలో 90 శాతం మందికి ఇప్పటికే ఆపరేషన్‌లు పూర్తి చేశారు. ఇతర రిఫరల్ కేసులను సైతం ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులు, ప్రభుత్వాస్పత్రికి రిఫర్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు రిఫరల్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.



మేళాలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్

విజయవంతంగా ఆరోగ్య మేళాలు నిర్వహించాం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న ఆరోగ్య సురక్ష మెగా ఆరోగ్య మేళాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాం. ఈ మేళాకు వచ్చిన ప్రతిరోగిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. జిల్లాలో శనివారం నాటికి 524 ఆరోగ్య మేళాలు నిర్వహించి, 3.15 లక్షల మందికి వైద్య పరీక్షలు చేయించాం. స్పెషాలిటీ వైద్యులే గ్రామాలకు, ప్రజల చెంతకు వెళ్లి నాణ్యమైన వైద్యం అందించారు. రిఫరల్ కేసులపై సైతం ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాం.

– ఎస్.ఢిల్లీరావు, కలెక్టర్ ఎన్టీఆర్ జిల్లా

రిఫరల్ కేసులపై దృష్టి



జగనన్న ఆరోగ్య సురక్ష మెగా ఆరోగ్య మేళాలు ముగియడంతో రిఫరల్ కేసులపై దృష్టి సారించాం. కంటి వెలుగు ద్వారా 3610 మందికి శుక్లాల ఆపరేషన్లు చేయాలని నిర్ణయించాం. ఇప్పటికే 708 మందిని ఆస్పత్రులకు తరలించగా, 501 మందికి శస్త్ర చికిత్సలు పూర్తయ్యాయి. ప్రతిరోగి చేతికి జగనన్న ఆరోగ్య సురక్ష రోగిగా గుర్తించేందుకు ప్రత్యేక ట్యాగ్ వేస్తున్నాం. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రులకు వెళ్లిన రోగుల పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించాం.

– డాక్టర్ మాచర్ల సుహాసిని, డీఎంహెచ్‌ఓ, ఎన్టీఆర్‌జిల్లా

3,15,940 మందికి వైద్య పరీక్షలు

జిల్లాలో ఇప్పటి వరకూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా 524 మెగా వైద్య మేళాలు నిర్వహించారు. సోమవారం మరో ఆరు శిబిరాలు నిర్వహిస్తే జిల్లాలో సంపూర్ణంగా శిబిరాలు పూర్తవుతాయి. ఆయా మేళాల్లో 3,15,940 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో పురుషులు 1,54,553 మంది, మహిళలు 1,61,387 మంది ఉన్నారు. వారిలో 2,145 మందిని ఆస్పత్రిలో వైద్యం అవసరమని రిఫర్ చేశారు. ఈ శిబిరాల్లో పోషకాహార లోపం ఉన్న వారు 970 మంది, గర్భిణులు, బాలింతలు 7,067 మంది, గర్భకోశ వ్యాధులున్న వారు 21,332 మంది, ఎనీమియా ఉన్న వారు 8,159 మంది, వృద్ధులు 49,405 మందికి పరీక్షలు చేశారు. రక్తపోటు రోగులు 81,517, మధుమేహం ఉన్న వారు 73,851, హైపో థైరాయిడ్ ఉన్న వారు 8,174, దీర్ఘకాలిక వ్యాధులున్న 11,632 మందిని పరీక్షించారు.

● శ్రీలీల.. అభిమాన హేల



హీరోయిన్ శ్రీలీల బెజవాడ నగరంలో శనివారం సందడి చేసింది. ఓ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమెను చూసేందుకు అభిమానులు భారీగా తరలి వచ్చారు. శ్రీలీల అభివాదం చేస్తూ, సెల్ఫీలతో వారిలో ఉత్సాహం నింపింది.

-సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

నేడు బిగ్ స్క్రీన్‌పై వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): అహ్మదాబాద్ వేదికగా ఆదివారం భారత్ – ఆస్ట్రేలియా క్రికెట్ జట్ల మధ్య జరుగనున్న ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌ను అభిమానులు వీక్షించేందుకు నగరంలోని ఇందిగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో పెద్ద స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. ఈ నెల 15వ తేదీ భారత్–న్యూజిల్యాండ్ జట్ల మధ్య జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించడానికి భారీ సంఖ్యలో క్రికెట్ అభిమానులు స్టేడియానికి తరలివచ్చారు. ఆ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఫైనల్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారాలకు మరింతగా పటిష్టంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం మొదలవుతుంది. మ్యాచ్‌ను వీక్షించడానికి వచ్చిన వారి కోసం ఫుడ్ స్టాళ్లతో పాటుగా క్రికెట్ అభిమానులను మరింతగా ఉత్సాహ పరచడానికి డీజే సౌండ్స్‌ను సైతం ఏర్పాటు చేశారు.

న్యూస్‌రీల్

పక్కా ఇళ్లను పరిశీలించిన కేంద్ర బృందం



పెనమలూరు: ఏపీ గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో వణుకూరు గ్రామంలో పేదలు నిర్మించుకున్న గృహాలను కేంద్ర బృందం అధికారులు శనివారం పరిశీలించారు. గ్రామంలోని అర్బన్ లేఅవుట్లలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించిన గృహాలను పీఎంవై అర్బన్ హౌసింగ్ ఫర్ ఆల్ డైరెక్టర్ ఆర్.కె. గౌతమ్, లీడ్ ఇంజినీర్లు సునీల్ పరేక్, మనీష్, స్పెషల్ సెక్రెటరీ హౌసింగ్ మైదీన్‌దివాన్, హౌసింగ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శివప్రసాద్, హౌసింగ్ చీఫ్ ఇంజినీర్ జీ.వి. ప్రసాద్ సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. గృహాలు లేని సమయంలో ఎలా జీవించారని లబ్ధిదారులను కేంద్ర అధికారులు ప్రశ్నించారు. గతంలో ప్రతి నెలా రూ.4 వేల ఇంటి అద్దె చెల్లించామని లబ్ధిదారులు బదులిచ్చారు. ఇళ్ల నిర్మాణంపై కేంద్ర అధికార బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డీ విజేత శ్రీదుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల



ఉయ్యూరు(పెనమలూరు): కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల కబడ్డీ విజేతగా విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల నిలిచింది. స్థానిక ఏజీ అండ్ ఎస్‌జీ సిద్ధార్థ క్రీడామైదానంలో రెండు రోజులు జరిగిన అంతర్ కళాశాలల మహిళల కబడ్డీ పోటీలు శనివారం ఉత్కంఠ భరితంగా ముగిశాయి. ఏజీ అండ్ ఎస్‌జీ డిగ్రీ కళాశాల జట్టు ద్వితీయ స్థానం, పీవీ సిద్ధార్థ కళాశాల జట్టు తృతీయ స్థానం కైవసం చేసుకున్నాయి. విజేతలకు సిద్ధార్థ అకాడమీ ప్రధాన సలహాదారు ప్రొఫెసర్ ఎల్.కె.మోహన్‌రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎండీ ఇస్మాయిల్, లయన్స్ జిల్లా క్యాబినెట్ కోశాధికారి నూకల వెంకట సాంబ శివరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీరామ్, జూనియర్ కళాశాల డైరెక్టర్ జి.జె. పి.వినయ్‌కుమార్ పాల్గొన్నారు. వ్యాయామ అధ్యాపకులు పోటీలను పర్యవేక్షించారు.

ప్రకృతితో కలిసి జీవించాలి



ఉంగుటూరు: ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలసి జీవించడం యువత తమ జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరులోని విజయవాడ చాప్టర్ స్వర్ణభారత్ ట్రస్ట్‌లో శిక్షణలో ఉన్న అభ్యర్థులతో శనివారం ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు ట్రస్ట్‌లో పలు కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులతో ముచ్చటించారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొదువ లేదని వారికి నైపుణ్యం అందిస్తే చాలని అన్నారు. నైపుణ్యం పెంపొందించుకున్న యువత దేశ ఆర్థికాభివృద్ధికి చోదక శక్తిగా అవతరిస్తారని పేర్కొన్నారు. ప్రకృతిని విస్మరించడం వల్ల వైపరీత్యాలు సంభవిస్తున్నాయని చెప్పారు. ప్రకృతిని ప్రేమిస్తే మానవాళిని కాపాడుతుందన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ పరదేశి తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలకు రాయితీపై విత్తనాలు

ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల కలెక్టర్లు ఢిల్లీరావు, రాజాబాబు



మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, వేదికపై కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యేలు సింహాద్రి రమేష్‌బాబు, మల్లాది విష్ణు తదితరులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లా రైతులు రబీలో ఆరుతడి పంటలు సాగుచేయాలని ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల కలెక్టర్లు ఎస్.ఢిల్లీరావు, పి.రాజాబాబు సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలను రాయితీపై పంపిణీచేస్తామని తెలిపారు. నగరంలోని రైతు శిక్షణ కేంద్రంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నీటిపారుదల, వ్యవసాయ సలహా మండళ్ల సమావేశం శనివారం జరిగింది. కృష్ణానది పరీవాహక ప్రాంతంలో నీటి లభ్యత, రైతులకు అందించాల్సిన సహాయ సహకారాలపై పూర్తిస్థాయిలో చర్చించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కృష్ణా నదీ ఎగువనున్న ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగ్గాయన్నారు. దీంతో దిగువకు నీటిని విడుదల చేసే అవకాశం లేదన్నారు. ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో రైతులు రానున్న రబీలో ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఆరుతడి పంటలకు అవసరమైన విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రాయితీపై అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ప్రభుత్వం తిరువూరు, గంపలగూడెం మండలాలను కరవు మండలాలుగా ప్రకటించిందన్నారు. అక్టోబర్ ఒకటో తేదీ నుంచి వర్షపాతం, పంట పరిస్థితుల ఆధారంగా విస్సన్నపేట, ఎ.కొండూరు, నందిగామ, వీరులపాడు, రెడ్డిగూడెం, పెనుగంచిప్రోలు, జి.కొండూరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. రైతులకు పంట బీమా అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ ఢిల్లీరావు వివరించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ.. రబీ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం కృష్ణా వాటర్ బోర్డు ఆమోదించిన విధంగా డెల్టాకు 151.20 టీఎంసీలు కేటాయించారని తెలిపారు. అయితే నీటి లభ్యత లేనందున ఆమోదించిన నీరు విడుదల చేయలేకపోతున్నామని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కాలువల ద్వారా కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ.. బుడమేరుపై ప్రతిపాదించిన వంతెనల పనులకు కొత్త అంచనాలు తయారుచేసి టెండర్లు పిలిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎత్తిపోతల పథకాలకు కొత్త మోటార్ల ఏర్పాటు, పూడిక తీత పనులు, చెరువుల్లో నీటి నిల్వకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి బీమా మొత్తం అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ టి.జి.హెచ్. ప్రసాద్‌బాబు, ఈఈ కృష్ణారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.నాగమణెమ్మ, కృష్ణాజిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో...

గ్రూప్–1, 2 ఉద్యోగ పరీక్షలపై

ఉచిత అవగాహన సదస్సు

- నవంబర్ 26వ తేదీ విజయవాడలో సదస్సు
- గెస్ట్ స్పీకర్: సివిల్స్ విజేత బాలలత
- లక్ష్యం: గ్రామీణ, పట్టణ విద్యార్థులకు గ్రూప్–1, 2 పరీక్షలపై అవగాహన కల్పించడం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గ్రూప్–1, 2 ఉద్యోగాల భర్తీకి త్వరలోనే ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గ్రామీణ, పట్టణ విద్యార్థులను గ్రూప్–1,2 స్థాయి ఉద్యోగులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సాక్షి ఎడ్యుకేషన్.కామ్ (www.sakshieducation.com) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత అవగాహన సదస్సులు నిర్వహించనుంది. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు సాక్షి ఎడ్యుకేషన్.కామ్ తోడుగా ఉంటున్న విషయం మీ అందరికీ తెలిసిందే.

గెస్ట్ స్పీకర్‌గా బాలలత

ఎంతోమందిని పోటీ పరీక్షల్లో విజేతలుగా తీర్చిదిద్దుతున్న సివిల్స్ టాపర్ బాలలత గ్రూప్–1, 2 పరీక్షలపై అవగాహన సదస్సుకు గెస్ట్ స్పీకర్‌గా హాజరుకానున్నారు. ఆమె గ్రూప్ 1,2 పరీక్షలపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయనున్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 8977625795 ఫోన్ నంబరుకు తమ పేరు, ఫోన్ నంబర్, జిల్లా వివరాలను వాట్సాప్‌లో పంపగలరు.

అవగాహన సదస్సు తేదీ:
నవంబర్ 26, 2023 (ఆదివారం)
వేదిక :
పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియం, సిద్ధార్థ నగర్, మొగల్రాజపురం విజయవాడ
సమయం:
ఉదయం 9.30 నుంచి 12.30 వరకు

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ : 8977625795

అంగన్‌వాడీ భవనాల నిర్మాణం పూర్తిచేయాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): నాడు – నేడు కింద ఎన్టీఆర్ జిల్లాలో చేపట్టిన అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయా లని అధికారులను కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశించారు. తన క్యాంపు కార్యాలయం నుంచి అంగన్ వాడీ భవనాల నిర్మాణ ప్రగతిపై సంబంధిత అధికారులతో ఆయన శనివారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఢిల్లీరావు మాట్లాడుతూ.. నాడు–నేడులో చేపట్టిన అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రూ.17 కోట్ల అంచనాలతో 83 కొత్త భవనాల నిర్మాణం, 26 భవనాలకు మరమ్మతులు చేపట్టేందుకు రూ.17 కోట్లు మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు ఒక భవన నిర్మాణం పూర్తయిందని, మరో 20 భవన నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని వివరించారు. డిసెంబర్ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్, ఐరన్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డీఈఓ సి.వి.రేణుక, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు, ఇంజినీరింగ్ అధికారులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి.విద్యావతి శనివారం ఇంద్రకీలాద్రిపై కొలువైన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన విద్యావతి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్‌కు ఆలయ ఈఓ కె.ఎస్.రామారావు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఈఓ రామారావు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. సంగీత కళాకారుడు డాక్టర్ మల్లాది రవికుమార్ పాల్గొన్నారు.



విద్యావతికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈఓ, కలెక్టర్, సబ్ కలెక్టర్



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

యన్.టి.ఆర్. జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 93929 17733 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే..

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
విజయవాడ వెస్ట్	రూ. 645/-	జగ్గయ్యపేట	రూ. 755/-
విజయవాడ సెంట్రల్	రూ. 645/-	తిరువూరు	రూ. 835/-
విజయవాడ ఈస్ట్	రూ. 725/-	మైలవరం	రూ. 745/-
నందిగామ	రూ. 680/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

19-11-2023

క్లుప్తంగా

27 నుంచి వారం రోజుల పాటు కుల గణన

వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ డాక్టర్ సంపత్‌కుమార్



గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణనకు అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ అన్నారు. ఈనెల 27 నుంచి వారం రోజులపాటు జిల్లాలో కుల గణన జరుగుతుందన్నారు. కుల గణన, ఆడుదాం ఆంధ్ర, స్వమిత్వ తదితర కార్యక్రమాలపై శనివారం ఆయన తన కార్యాలయం నుంచి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులగణనకు సంబంధించి ఈనెల 22, 23 తేదీలలో మండల స్థాయిలో, 24, 25 తేదీలలో సచివాలయ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కులగణనలో ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులు నమోదు చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాలను మరింత సమర్థంగా అమలు చేసేందుకు ఈ గణన దోహదపడుతుందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో జరిగే ఈ సర్వేలో కుటుంబ సభ్యుల విద్య, ఆర్థిక, సామాజిక పరిస్థితి, కులం, ఉప కులం వంటి వివరాలు ప్రత్యేక యాప్‌లో పొందుపరచాలన్నారు. సర్వేలో కుటుంబ సభ్యులు తెలిపిన కులాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కుల నిర్ధారణ కోసం ఎటువంటి ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబంలోని సభ్యుల వివరాలు యాప్‌లో నమోదు చేసిన తరువాత 18 ఏళ్లు నిండిన సభ్యులు ఈ-కేవైసీతో నిర్ధారించాల్సి ఉంటుందన్నారు.

ఆడుదాం ఆంధ్రా విజయవంతం చేయాలి

డిసెంబర్ 15 నుంచి వచ్చే ఏడాది జనవరి 25వరకు జరిగే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం విజయవంతానికి అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని జేసీ సంపత్‌కుమార్ ఆదేశించారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో క్రీడల్లో పోటీలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. గ్రామ కంఠాల్లో నివసించే వారికి భూమిపై శాశ్వత హక్కును కల్పించేందుకు జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంలో స్వమిత్వ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రామ, వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె.అనురాధ, డిస్ట్రిక్ట్ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సరుకు రవాణా ద్వారా ఆదాయం పెంపుపై దృష్టి

ఎస్సీ రైల్వే పీసీసీఎం రవీన్‌కుమార్‌రెడ్డి



డీఆర్‌ఎం నరేంద్ర ఏ పాటిల్‌తో కలసి డివిజనల్ అధికారులతో సమావేశమైన పీసీసీఎం రవీన్‌కుమార్‌రెడ్డి

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (పీసీసీఎం) కె.రవీన్‌కుమార్‌రెడ్డి విజయవాడ డివిజనల్ కార్యాలయంలో డీఆర్‌ఎం నరేంద్ర ఏ పాటిల్‌తో కలసి శనివారం పోర్టు అధికారులతో వ్యాపారాభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023–24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పలు రెవెన్యూ ప్రాజెక్టులు, డివిజన్ ఆదాయ అంచనాలు, సాధించిన ఆదాయం తదితర వివరాలను డీఆర్‌ఎం నరేంద్ర ఏ పాటిల్ పీసీసీఎమ్‌కు వివరించారు. సరుకు రవాణాలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు గూడ్స్ ర్యాక్‌ల సంఖ్యను పెంచాల్సిందిగా పీసీసీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పీసీసీఎం రవీన్‌కుమార్ రెడ్డి డివిజన్‌లో సరుకు రవాణా లోడింగ్, లక్ష్యాలను సమీక్షించారు. రానున్న 2024–25 ఆర్థిక సంవత్సరంలో సరుకు లోడింగ్ వారీగా లోడింగ్ అంచనాలపై సరుకు రవాణా చేసే అన్ని ఓడ రేవుల అధికారులతో చర్చించారు. రోడ్డు రవాణా కంటే రైలు ద్వారా సరుకు రవాణా వలన కలిగే ఆర్థిక ప్రయోజనాలు, రాయితీలపై తరచు వినియోగదారులతో చర్చలు జరపాలని సూచించారు. గతిశక్తి కార్గొ టెర్మినల్, బిక్కవోలు, మచిలీపట్నం, రామయ్యపట్నం, కాకినాడ పోర్టుల ప్రాజెక్టులపై అధికారులతో చర్చించారు. సమావేశంలో మచిలీపట్నం, కాకినాడ, రామాయపట్నం పోర్టు బీడీయూ అధికారులు పాల్గొన్నారు.

పీసీసీఎమ్ ఆధ్వర్యంలో మెగా చెకింగ్ డ్రైవ్...

పీసీసీఎం రవీన్‌కుమార్ రెడ్డి పర్యవేక్షణలో 44 మంది టికెట్ చెకింగ్ సిబ్బంది, 10 మంది ఆర్‌పీఎఫ్ పోలీసులతో విజయవాడ రైల్వే స్టేషన్‌లో మెగా చెకింగ్ డ్రైవ్ నిర్వహించారు. అన్ని ప్లాట్‌ఫారాలు, ప్రవేశ ద్వారాల వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. టికెట్ లేని ప్రయాణికులను అరికట్టేందుకు తరచు ఇటువంటి తనిఖీలు నిర్వహించాల్సిందిగా సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సీనియర్ డీసీఎం వావిళ్లపల్లి రాంబాబు, సీనియర్ డీఓఎం నరేంద్ర వర్మ, డీసీఎం డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

13 చోరీ కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్ట్

రూ.20 లక్షల విలువైన సొత్తు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న నగలతో ఏసీపీ జనార్దన్ నాయుడు

నందిగామ: తరచూ పలు ప్రాంతాలలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను నందిగామ పోలీసులు వల పన్ని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.20 లక్షల విలువ చేసే సొత్తు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి శనివారం నందిగామ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ జనార్దన్ నాయుడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చీరాలకు చెందిన షేక్ అల్తాఫ్ ఏడవ తరగతి వరకు చదువుకున్నాడు. కూలి పనులు చేసుకుంటూ జీవించే అల్తాఫ్ కొంతకాలంగా జల్సాలకు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. చోరీ కేసులో జైలులో ఉన్న సమయంలో కంచికచర్లకు చెందిన మణికంఠ అనే యువకుడు అల్తాఫ్‌కు పరిచయమయ్యాడు. వారిద్దరూ కలిసి నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో 4, జగ్గయ్యపేట స్టేషన్ పరిధిలో 1, వత్సవాయి పోలీస్ స్టేషన్ పరిధిలో 1, కంచికచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 1, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 1, తెలంగాణ రాష్ట్రం కోదాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 2, నేలకొండపల్లిలో 1, ఖమ్మం 3 వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1, హస్తినాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం చొప్పున మొత్తం 13 చోట్ల తాళం వేసి ఉన్న ఇళ్లు, దుకాణాలలో చోరీకి పాల్పడినట్లు తెలిపారు. ఆయా చోరీలలో వారు దొంగిలించిన 156 గ్రాముల బంగారు ఆభరణాలు, 8.820 కేజీల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు చోరీలకు ఉపయోగించిన కారు, బైకులతో పాటు వారి వద్ద నుంచి రూ.40 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వాటి మొత్తం విలువ రూ.20 లక్షల వరకు ఉంటుందని ఏసీపీ తెలిపారు. కేసులను ఛేదించిన పట్టణ సీఐ హనీష్, ఎస్ఐ పండు దొర, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

దేశ పటిష్టతకు క్రీడలు దోహదం

ఏలూరు రేంజి డీఐజీ అశోక్‌కుమార్



ఉత్కంఠగా జరుగుతున్న కబడ్డీ పోటీలు

గుడ్లవల్లేరు: దేశ పటిష్టతకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఏలూరు రేంజి డీఐజీ జి.వి.జి. అశోక్‌కుమార్ అన్నారు. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ రజతోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకూ క్రీడా పోటీలను ఆయనతో పాటు ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి సైనా జైస్వాల్ ప్రారంభించారు. డీఐజీ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. సైనా జైస్వాల్ మాట్లాడుతూ ఓటమికి కుంగిపోకుండా గెలుపును లక్ష్యంగా చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఈ పోటీలకు 2,500 మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు. పురుషులు, మహిళల విభాగాల్లో వేర్వేరుగా బాస్కెట్ బాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. కాలేజీ సలహాదారు డాక్టర్ పి.రవీంద్రబాబు, మెంటార్ డాక్టర్ బి.కరుణకుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండ రామారావు, పీడీ మత్తి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు నాడే పరలోకాలకు...



మక్కపేట(వత్సవాయి): తెల్లారితే పుట్టినరోజు, పుట్టినరోజు వేడుకను సరదాగా జరుపుకొందాం అనే ఆలోచనతో ఉన్న ఆ యువకుడు దురదృష్టవశాత్తూ లారీ ప్రమాదంలో మృతి చెందాడు. పుట్టినరోజు నాడే పరలోకాలకు తరలిపోయిన కొడుకును చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మక్కపేట గ్రామానికి చెందిన గుడేటి గురుమూర్తికి ఇద్దరు కుమారులు వారిలో పెద్ద కుమారుడు గుడేటి జయప్రకాష్(19) స్వగ్రామానికి పక్కనే ఉన్న అమ్మమ్మ గారి ఊరైన చిట్టేల గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. చిల్లకల్లు వైపు నుంచి వెనుకగా వచ్చిన లారీ వేగంగా వచ్చి జయప్రకాష్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో జయప్రకాష్ ఎగిరిపడి అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదాన్ని గమనించిన లారీ డ్రైవర్ నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. ఎస్ఐ బి.అభిమన్యు ఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. జయప్రకాష్ మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు, బంధువులు విలపిస్తున్న తీరు చూపరులను సైతం కంటతడి పెట్టించింది.

అండర్-11 బాలికల డబుల్స్ టైటిల్ విజేతగా కావ్యశ్రీరామ్



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): కోల్‌కతాలో జరుగుతున్న యోనెక్స్-సన్‌రైజ్ మూడవ మినీ నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2023లో కృష్ణాజిల్లాకు చెందిన క్రీడాకారిణి కావ్య శ్రీరామ్ అండర్-11 బాలికల డబుల్స్ విభాగంలో టైటిల్ విజేతగా నిలిచిందని కృష్ణాజిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరసా శ్రీనివాస్ తెలిపారు. కృష్ణాజిల్లాకు చెందిన కావ్యశ్రీరామ్, కర్నూలుకు చెందిన ఆషా శ్రీదండుల జోడి వెస్ట్ బెంగాల్‌కు చెందిన రితికా, చెస్ పిపాస్ జోడిని ఓడించారని శ్రీనివాస్ తెలియజేశారు. టైటిల్ విజేతగా నిలిచిన కావ్య శ్రీరామ్‌ను అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

జేఎన్‌టీయూకే ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

పెనమలూరు: కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం జేఎన్‌టీయూ కాకినాడ అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు జ్యోతి ప్రజ్వలన చేసి పతాకాన్ని ఆవిష్కరించి టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ అకాడమీ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వి.రత్నప్రసాద్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో 16 కళాశాలల క్రీడాకారులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. కన్వీనర్ ఎం.రాజయ్య, టోర్నమెంట్ కార్యదర్శి డాక్టర్ జి.శ్యామ్‌కుమార్, పీడీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

SBI 8773 CLERKS VACANCIES
Notification Released
Qlf: Any Graduate, Age: 20-28 years
FINAL YEAR / SEMESTER OF THEIR GRADUATION MAY ALSO APPLY
Last Date : 7-12-2023
Batches on 23-11-2023 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

దరఖాస్తులు ఆహ్వానం

పెడన: సమగ్ర శిక్ష కృష్ణాజిల్లాలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ సెక్టోరల్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిక్ష ఏపీసీ కె.శ్రీరాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్-1, అసిస్టెంట్ గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి-1 పోస్టులకు అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్స్ ప్రభుత్వ లేదా జిల్లా పరిషత్ పాఠశాలలో కనీసం ఐదు సంవత్సరాలు పనిచేసినవారు అర్హులన్నారు. అభ్యర్థుల వయస్సు అక్టోబరు 31 2023కు 50 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. అర్హత కలిగిన వారు సంబంధిత ధ్రువపత్రాలతో ఈ నెల 20వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు మచిలీపట్నం సమగ్ర శిక్ష కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలన్నారు. అర్హతలు, తదితర వివరాలకు సమగ్ర శిక్ష కార్యాలయంలో సంప్రదించాలని తెలియజేశారు.

COMMERCIAL BUILDING FOR SALE
▸2 Side road, Main Road facing
▸North east corner bit
▸5 floors building
▸Suitable for electronics shop, hospital , etc
950 sq yard at Brodipet
Contact: 96525 67576

వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



కంకిపాడు: వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కంకిపాడు పోలీసుస్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు...మండలంలోని పునాదిపాడు గ్రామానికి చెందిన మంచాల జ్యోతి (23), వెంకటేష్ భార్యాభర్తలు. వీరికి ముగ్గురు సంతానం. కొద్దిరోజులుగా భార్యాభర్తల నడుమ మనస్పర్థలు నెలకొన్నాయి. శుక్రవారం రాత్రి వెంకటేష్ ఇంటికి వచ్చి అన్నం పెట్టమని అడిగాడు. ఈ సందర్భంగా భార్యాభర్తల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం వెంకటేష్ ఇంట్లో పడుకోగా, జ్యోతి వరండాలోకి వెళ్లిపోయింది. తెల్లవారుజామున లేచిచూసే సరికి జ్యోతి వరండాలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని ఉండటాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు విషయం చెప్పాడు. ఉరికి వేలాడుతున్న జ్యోతిని కిందకు దించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. భర్త, అత్త, ఆడపడుచు వేధింపుల కారణంగానే తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లి విజయకుమారి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేపట్టారు.

సాక్షి
బిస్మిల్లా టింబర్ డిపో & సామిల్
పామర్రురోడ్, తాడంకి (ఉయ్యూరు), ఫోన్: 08676-233569, సెల్: 98485 05669

...బాటలు మా వద్ద లభించును.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTO MOBILE

■మీ పెట్రోలు /డీజిల్ కారు మైలేజ్ తగ్గిందా? డీ - కార్బన్ సర్వీస్ చేసుకోండి. కారు మైలేజ్ పెంచుకోండి. వివరాలకు సంప్ర ✆ 79931 68859

EDUCATION

■శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc ✆ 99493 08940

HOME TUTOR

■ Wanted 11th Class CBSE Home Tutor for MATHS and PHYSICS in Vijayawada City. Cont: 9959716159.

REAL ESTATE

FLAT FOR SALE

■For sale, newly built 2 B/R, ready to occupy, Flat with cupboards in Kanuru near Vijaya engineering College. ✆ 94405 28023, 92950 04555

■2 & 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా వున్నవి. బందరురోడ్డు, అయ్యప్పనగర్ (శివాజీరోడ్డు) & తాడిగడపలలో ఫ్లాట్స్ ✆ 89856 50007

■వెటర్నరీ కాలనీ, మొగల్రాజపురం, NTR కాలనీ మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, NCB కాలనీ, పటమటలో 3 బెడ్ రూమ్ ఫ్లాట్స్ & ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకం. సింగ్ ✆ 94900 36239

■3 BHK Flats (Owners Share) Available in S & S Green Fields, Tadigadapa. Contact ✆ 8885440888.

■LIC కాలనీ, నెల్సన్ మండేలా పార్క్ ఎదురురోడ్‌లో సూపర్ లగ్జరీ 4 BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో విలాసవంతమైనది అమ్మకానికి కలవు. సంప్ర : ✆ 90305 06249

■VJA, మధురానగర్, BRTS రోడ్ దగ్గరలో లగ్జరీ 3 BHK ఫ్లాట్స్ అన్ని సకల సౌకర్యాలతో వెంటనే గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర :✆ 90305 06249

■పద్మజ రెసిడెన్సీ బుద్ధవరం రోడ్డు, వాసవి కళ్యాణ మండపం ఎదురుగా, గన్నవరం 2 BHK (1150 S.ft) ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. గృహప్రవేశమునకు సిద్ధంగా వున్నవి ✆ 98666 27277

■2 BHK, 3 BHK అపార్టుమెంట్లు అందుబాటు ధరకే అమ్మకం: విజయవాడ, మంగళగిరి NRI హాస్పిటల్ వెనుక గేటెడ్ క్రిస్టల్ గార్డెన్స్‌నందు కొనదలచిన వారు కాల్ చేయండి. ఫోన్: 98480 82879

■విజయవాడ, కానూరు బందర్ రోడ్డుకు అతి సమీపంలో, మన కళ్యాణ మండపం దగ్గర, ప్రీమియం 3 BHK (2400 Sft) ఫ్లాట్స్ అమ్మకం. ఫుల్లీ వెంటిలేషన్, 1 ఫ్లాట్ / ఫ్లోర్, బెడ్డింగ్ 80 ఫీట్ మహదేవపురం రోడ్డు. ఫోన్: 72072 60856

■2BHK, 2nd Floor, North Face, S.R.K. Residency, Tadigadapa, Ph: 9885610009

■Sales:-1) Vahini Enclave, Edupugallu Bandar Rd VZA. 960 Sq.Yrds. Gated Community Between 2BT Rds 4 Flats No.8,9,20 & 21. 2) Tripura Nenu Habitat Apartments. Nr City Busroot No.5. Sunnapu Batteelu Centre. VZA. 2C, 2nd Floor 3BHK 1750 Sft Car Parking. Ph: 9848052365, 8985692365

■కానూరు: కల్పనా నగర్, స్కాట్ స్ప్రెయిన్ ఇంటర్ నేషనల్ స్కూల్ దగ్గర, AP CRDA నార్మ్స్ ప్రకారం నిర్మించిన 10 Flats(2BHK) మొత్తంగా లేదా విడిగా అమ్మకం: 9866682470

■కానూరు: PVP సిద్ధార్థ కాలేజ్ దగ్గర, శ్యామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా, E/F, 2BHK (1300 S.Ft) ఫ్లాట్ అన్ని సౌ॥తో 46 లక్షలకే అమ్మకం: 9866149659

BUILDING FOR SALE

■విజయవాడ, గొల్లపూడిలో నెలకు 50,000/- అద్దె వచ్చు 250 చ.గ.లో గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ & 1st ఫ్లోర్ రెసిడెన్సీ గల బిల్డింగ్ అమ్మకం. ✆ 98487 63457

HOUSE FOR SALE

■విజయవాడ, పటమట, NTR సర్కిల్ వద్ద 233 చ. గజాల స్థలం మరియు MedPlus ప్రక్క రోడ్డులో 5 వ ఇల్లు 228 చదరపు గజాలు అమ్మబడును సంప్ర. 63000 65270

■విజయవాడ, పెదపులిపాక మెయిన్ రోడ్డులో 155 గ. ఇండిపెండెంట్ జి+1 హౌస్‌లు, East & West Face గృహప్రవేశానికి సిద్ధముగా అమ్మకమునకు కలవు. ✆ 83318 53086

■విజయవాడలో కోటి-కోటిన్నరలో కొత్త బిల్డింగ్స్ మరియు నున్నలో 5 ఫ్లోర్స్ బిల్డింగ్స్‌ను, డాక్టర్ల స్థలాలు మధ్య, మామిడి, జామ, నిమ్మ, టేకు మొక్కలతో 25 సెంట్లు ఫామ్ ల్యాండ్స్ గల బాహుబలి రిసార్ట్స్ అమ్మకం, ఇళ్ళ నిర్మాణాలకు పార్ట్‌నర్స్ కావలెను. ✆ 93462 07177

■వల్లూరుపాలెం, పెదఓగిరాల, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, 2880 చ.అ. విస్తీర్ణం, 66.62 చ.గ. అవిభాజ్య అవిభక్త వాటాతో-3 BHK ఫ్లాట్- ప్రభుత్వ రంగ బ్యాంక్ ద్వారా వేలం. సం॥ 7386623178, 9440201771

PLOT FOR SALE

■పోరంకి & నిడమానూరు రోడ్డు లో తక్షణం ఇంటి నిర్మాణానికి 172 గజాల ఉడా లేఅవుట్ ప్లాటు గజం 32000/- నాన్ లేఅవుట్ 200 గజాల ప్లాటు 35000/- ✆ 92907 63488

■దావులూరు టోల్గేట్ చెరువు ప్రక్కన మెరక తోలియున్న 4 సెంట్ల స్థలము అమ్మబడును. ✆ 93986 02913

■గొల్లపూడి 1 సెంటర్, హైవేకి దగ్గరలో 260 చ॥గ॥ ఖాళీస్థలము ఇండ్లు, అపార్ట్మెంట్స్ మధ్య అఫీషియల్ క్లాస్ ఏరియాలో క్లియర్ టైటిల్స్‌తో అమ్మకం ✆ 94924 33953

■జి.కొండూరు మెయిన్‌రోడ్ ఫేసింగ్ BSNL టవర్ ప్రక్కన 250 చ॥గ॥ తూర్పు ఫేస్ ఫ్లాట్ మరియు గూడవల్లి (మోడల్ డైరీ దగ్గర) N.H.దగ్గరలో తూర్పు ఫేసింగ్ 1000 చ॥గ॥ల ప్లాట్స్ ✆ 94944 03040

■నున్న ఇళ్ళమధ్యలో షణ్ముఖరెడ్డి కాలనీలో తారు రోడ్, కరెంట్, వాటర్‌లైన్‌తో ఇల్లు నిర్మించడానికి సిద్ధంగా ఈస్ట్, వెస్ట్ & కార్నర్ ప్లాట్లు Gh : రూ. 13,000/- కొండేటి రాంబాబు ✆ 98496 08527

WATER PROOFING

■శ్రీ లక్ష్మీ వాటర్ ప్రూఫింగ్ వర్క్స్: L&T టెక్నీషియన్స్‌చే శ్లాబ్స్, సెల్లార్స్, వాటర్ ట్యాంక్స్, బాత్‌రూమ్ లాక్స్, వాల్స్ చెమ్మలు నివారించబడును. సంప్ర: ✆ 99123 46478.

BUILDING & CONSTRUCTION

■బిల్డింగ్ కన్స్ట్రక్షన్ చేయబడును. SFT - 100 నుంచి 1800 వరకు కన్స్ట్రక్షన్‌కి సంబంధించిన ఏ పనులు అయినా చేయబడును. ✆ 7386283689

COMMERCIAL BUILDING FOR SALE

■క్లాంటిరోడ్, భవానీపురం యమహా షోరూమ్ ఎదురుగా 180 చ॥గ॥లలో పార్కింగ్ మరియు 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ అన్ని సౌకర్యములతో అమ్మకం. ఫోన్: 92464 74409, 92464 76079

LEASE / SALE

■కృష్ణలంక సబ్‌వే దగ్గర 5184 S.ft. G+3 ఫ్లోర్స్ న్యూ కమర్షియల్ బిల్డింగ్ (ఒక్కో ఫ్లోర్ 1296 S.ft.) కార్‌పార్కింగ్, లిఫ్ట్‌తో లీజు/ అమ్మకం ✆ 98856 92302

TO-LET

■2 BHK Goutham APT Rent / Sale. LIC Colony, Opp: ITI, Bharat Gas Street. Contact ✆ 9848282749.

■#29-8-22/4, దోర్నకల్ రోడ్, సూర్యారావుపేట, విజయవాడ-2, 3100 చ॥అ॥ల 3 ఫ్లోర్లు హాస్పిటల్స్‌కు, బ్యాంకులకు, ఆఫీసులకు, అద్దెకు ఇవ్వబడును. ✆ 94901 08999

■విజయవాడ, గాంధీనగర్, జింఖానా గ్రౌండ్ దగ్గరలో అన్ని వసతులు కలిగిన 3 B/R ఫ్లాట్ మరియు షాపు అద్దెకు కలవు. సంప్ర॥ ✆ 92909 43997

■VJA అరండల్‌పేట రామమందిరం వీధిలో 2000 S.ft. హాస్టల్ & స్టడీ సెంటర్స్‌కు అనువుగా ఉన్న కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు కలదు. సంప్ర : ✆ 98482 96268

■TOLET: 3 BEDROOM INDEPENDENT HOUSE GROUND FLOOR, OPP NELSON MONDEYLA PARK LIC COLONY VIJAYAWADA. 9440772381, 9440656508.

■Fully Furnished 2BHK, East Face, Nr Bandar Road in Y.Lakuala Road, Ph: 8885558188

SERVICES

HOME CARE SERVICES

■అన్నపూర్ణ హోమ్ కేర్ : వంట/ఇంటి పని, పిల్లలను వృద్ధులను, పేషెంట్ లను 24 గం. చూసుకోవడానికి నమ్మకమైన పని వారిని మీ ఇంటి వద్దకే పంపగలము ✆ 9948164398

■సిరి హోమ్ కేర్ సర్విస్ ఆంధ్ర/తెలంగాణ/ రాయలసీమ లలో 24 గం.ల వృద్ధులకు , పేషంట్ల సేవకు, ఇంటి/వంటపని,బేబీ కేర్ కొరకు M/F మీ ఇంటికి పంపగలము. ✆ 8019 445 464, 9014 166 828

PEST CONTROL

■Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ: ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

వరుడు కావలెను

■కాపు, 29 సం.లు, Pharma, Ph.D, 5.1, Work From Home, అందమైన వరునకు అదే కులానికి చెందిన తగిన వరుడు కావలెను. సంప్ర : 99495 36121

WANTED

■రామకృష్ణ గ్రూపు, (AP No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు కమీషన్ వృద్ధుల/పేషంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 63010 53690, 96032 03355

■రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో విద్యాబోధన నిర్వహించుటకు తోడ్పాటు అందించే ప్రముఖ విద్యా సంస్థ అయిన Mentors అకాడమీ తాడిగడప, విజయవాడకు అర్హులైన Customer Relationship Managers (CRM) కావలెను. సంప్ర. 77300 73333

■ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి. 9347098897

■ నున్నలో ప్రముఖ ఆయుర్వేద కంపెనీలో పనిచేయుటకు అనుభవం కలిగిన అకౌంటెంట్స్-2, అడ్మిన్స్-2 కావలెను. సంప్ర॥ ✆ 99891 82777.

■Wanted Male & Female Anchors for Youtube Channel. Timings: 11am to 8pm. Salary: 12,000/- PM ✆ 95159 79719.

■మా వి.ఐ. కంపెనీలో P/F టైం వర్క్ చేయుటకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఎం.బి.ఏ. అభ్యర్థులు 50 మంది కావలెను. గృహిణులు అర్హులే. P/T 12K, F/T 25K ఆదాయం. వర్క్ ఫ్రం హోమ్. ✆ 81063 46069

■మా సంస్థ నందు P/F టైం వర్క్ చేయుటకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఎం.బి.ఏ. అభ్యర్థులు 60 మంది కావలెను. గృహిణులు అర్హులే. P/T 13K, F/T 26K ఆదాయం. వర్క్ ఫ్రం హోమ్. ✆ 98667 59668

■Wanted Marketing / Sales Executives, Office Staff. Please Whatts App resume to ✆ 92464 75767

■VJA 1 టౌన్ ప్రముఖ వ్యాపార సంస్థ నందు 10th అర్హత 30 సం॥ జంట్స్ స్టాఫ్ మరియు ఇంటి పని చేయుటకు లేడీ స్టాఫ్ కావలెను. ✆ 93462 22241

■Wanted 6th to 10th Hindi Teacher, Primary Class Teachers, Male & Female P.E.T Experienced Teachers With Good English Communication. Gayatri Vidyalayam High School, Payakapuram, Vijayawada -15. ✆ 83091 22705, 91009 10026

■మేనేజర్స్ * ఫ్రంట్ ఆఫీసు స్టాఫ్ (F) * PRO's * అకౌంటెంట్స్ * ఫార్మాసిస్ట్స్ * నర్సులు * బయోడేటాతో కలవండి. మక్కెన హాస్పిటల్స్, నక్కలరోడ్, VJA-2 ✆ 94401 74463

■త్వరలో ప్రారంభం : ఆహా షాపింగ్ మాల్ రెడీమేడ్స్‌కు స్టాఫ్ కావలెను. సేల్స్‌గర్ల్స్, హెల్పర్స్, కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్, క్యాషియర్ & సెక్యూరిటీ గార్డ్. సంప్ర. ✆ 91103 15455

■వెంటనే కావలెను. అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్స్ -3, అర్హత : డిగ్రీ, జీతం : 10K to 12K + ఇన్సెంటివ్స్ +TA + DA. Note : Must Have Bike. ✆ 92467 60655 మచిలీపట్నం.

■విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ.18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244

■సెక్యూరిటీ అనుభవం గల Field officers, సెక్యూరిటీ గార్డ్స్, ఆయాలు pickers విజయవాడ సిటీ మరియు తాడిగడపలో అర్జెంటుగా కావలెను సంప్ర॥ ✆ 94903 80213,94902 48039

■Marketing Executive Needed to Work as a Full time Employee. Prefered Experience in CEMENT Sales Salary : 12-18k + TA. Cont Call: 7330717123, 9121702992

■భవానీపురం, స్వాతి థియేటర్ ప్రక్కన అన్ని కంపెనీల హోంఅప్లియన్సెస్ షోరూంలో అనుభవం గల వారు సేల్స్ కొరకు లేడీస్, మార్కెటింగ్‌కు జంట్స్ కావలెను. ✆ 98497 93469, 8179665659

■10 AM టూ 2 PM చేయుటకు అనుభవం ఉన్న టెలీకాలర్స్ M/F 2 రోజులు ఫీల్డ్ వర్క్,జీతం 10,000 డోర్ టూ డోర్ బిజినెస్ కార్డ్స్ పంచుటకు రోజుకి 500 ✆ 99666 34511

■అనుభవంగల క్వాలిఫైడ్ నర్సులు-2 & ఆయాలు-3 కావలెను. పున్నమ్మ ఫిజియోథెరపీ హాస్పిటల్, # 29-26-44, జగదం వారి వీధి, సూర్యా రావుపేట, VJA-2. ✆ 98852 22525

■ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత :ఇంటర్ & above Age: 27 సం.లోపు, జీ:10వేలు ఫిక్స్‌డ్ శాలరీ + ఇన్సెంటివ్స్, నో టార్గెట్. ✆ 8712608673

■ప్రముఖ సంస్థలో పని చేయడానికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను 8Hrs 10,000 ఆటోనగర్ గేట్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, విజయవాడ ✆ 98481 32160,62812 00849

■మ్యారేజ్ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి గల F ఇన్‌ఛార్జ్ కావలెను. జీ: 20,000/-, F రిసెప్షనిస్ట్, జీ : 15,000/- కావలెను. Q: డిగ్రీ, అశోక్‌నగర్, VJA-7 ✆ 8790 599 799

■Wanted Pastors/ Evangelists to work in a Christian organization Salary 25000/-. ✆ 8618178750 / 8639212257

■మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926

■ REQUIRED CIVIL CONTRACTORS IRP Infra Tech Pvt Ltd, a leading telecom infrastructure company, is looking for CIVIL CONTRACTORS to execute Civil Foundation works for Telecom Towers and Solar Structures in various parts of Andhra Pradesh. Interested contractors can apply by E-mail to: civilirp23@gmail.com or contact us at: 79812 72969 91604 42234

■కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట మండలంలో ప్రముఖ సిమెంట్ ఫ్యాక్టరీలో మా సంస్థ అయిన సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్, గుంటూరు తరుపున పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సంబంధిత ఫీల్డ్ వర్క్‌లో మంచి అనుభవం ఉన్న ఫీల్డ్ ఆఫీసర్ వెంటనే కావలెను. సెక్యూరిటీ గార్డ్ అర్హతలు: వయస్సు 28-45 సం॥లు, అర్హత: 10వ తరగతి, ఎత్తు 05'-06'' ఆపైన, రిటైర్డ్ ఆర్మీ, పారా మిలటరీ వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 8466996958, 7095125556, 0863-2951838

■Luminious కంపెనీ Inverters & UPS సర్వీసింగ్ కొరకు ఫీల్డ్ వర్క్ చేయుటకు ITI/Diploma, Electrical/ Electronics అభ్యర్థులు కావలెను ✆ 94403 17317

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు 18-30 సం॥లోపు. హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ మరియు సేల్స్ మెన్ కావలెను. Two wheeler తప్పనిసరిగా వుండవలెను. ✆ 7780 442 785

■బందరురోడ్డు రాఘవయ్య పార్క్ దగ్గర హాస్టల్‌లో & PVP దగ్గర ఆఫీస్‌లో (26D) పనిచేయుటకు సె॥ గార్డ్స్ వెంటనే కావలెను. 12 గం॥ డ్యూటీ, జీతం 14K ఆయాలు కూడా కావలెను. ✆ 93911 11702

■డైరెక్ట్ జాయినింగ్ ప్లాస్టిక్, స్టీల్, ఫార్మా, ట్రాన్స్‌ఫార్మర్, పాల డైరీ కంపెనీలలో సూపర్‌వైజర్స్, Store అసిస్టెంట్స్, Ex.ఆర్మీ , ITI డిప్లమా all కావలెను (రూం+భో) జీ. 18-32000/- ✆ 93921 36059.

■పటమటలోని డెంటల్ క్లినిక్‌కు ఫైర్ అసిస్టెంట్లు మరియు రిసెప్షనిస్ట్ కావలెను. ✆ 80744 30030

■కర్నాటక్స్ కాద, VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ.15000-40000/-, ఫ్రీ రూమ్ + భోజనం.Hyd Ph: 7995365999

■VJWలో ఆఫీస్ కొరకు ఖాళీ స్థలం/సైటు, రెంట్/లీజుకి కావలెను. ఫోన్: 9885955556

■Wanted Urgent-Civil-Auto cad Operator & Surveyor Exp Call: 9949072701 Mail: mgplanners1@gmail.com

■విశ్వతేజ హోమ్స్ & డెవలపర్స్ కంపెనీ (వినుకొండ ఏరియా)లో ఫామ్‌ల్యాండ్స్ అమ్మడానికి సేల్స్ టీం కావలెను. Ph: 9951549549

■గుడివాడ / విజయవాడ బ్యాంక్ వాల్యూవార్ ఆఫీస్‌లో పనిచేయుటకు డిప్లొమో సివిల్ / ఏదైన డిగ్రీ హోల్డర్స్ కావలెను. ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత ఇవ్వబడును. ఫోన్: 94912 98349

■Wanted Fresh Graduates Male Below 25Yrs Fluent in English for Medical Representative Post. Slary+ Allowances - 23000 Per Month.Con: 9849091550, 9246421550

■శ్రీగ్రావతి మ్యారేజ్‌బ్యూరోలో జాబ్‌చేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్‌తో, ఆసక్తి గల మ్యారేజ్ అయిన లేడీస్ అర్జంటుగా కావలెను. సంప్ర. బందరురోడ్, అశోక్‌నగర్, టైం హాస్పిటల్ దగ్గర 9392124545

■Wanted Male Accountant Any Degree Pass/ Fail MS Office Must 2 Wheeler preferable. 9490845879 mvvijay1967@gmail.com

■గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పని చేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు మరియు కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725, 9666114383

■ప్రముఖ ట్రైనింగ్ సంస్థలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన లేడీ టెలికాలర్స్ కావలెను. Any డిగ్రీ, fixed Salary + incentives. మొగల్రాజపురం, విజయవాడ. 6305774994, 9848527217



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు ఎటువంటి క్లెయిమ్ చేసినా వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

ఇంద్రకీలాద్రిపై సహస్ర లింగార్చన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి వారి సన్నిధిలో సహస్ర లింగార్చన వైభవంగా నిర్వహించారు. దుర్గమ్మ సన్నిధిలోని నటరాజ స్వామి వారి ఆలయం సమీపంలోని కుంకుమార్చన వేదిక వద్ద ఆలయ అర్చకులు శనివారం సహస్ర శివలింగాలను తీర్చిదిద్ది, పంచామృతాలతో అభిషేకాలు జరిపారు. అనంతరం విశేష అలంకరణ, పూజా కార్యక్రమాలను నిర్వహించగా, పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆది దంపతులకు ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవ జరిగాయి. సేవలో ఉభయ దాతలు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ

పాయకాపురం(విజయవాడరూరల్): ఇంటర్ ఉత్తీర్ణులైన వారికి, ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న వారికి హెచ్‌సీఎల్ టీటెక్ సంస్థ స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ ఇస్తుందని పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీఎస్ఎస్ఎన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని మేనేజ్‌మెంట్లకు చెందిన ఇంటర్మీడియెట్ కళాశాలలను హెచ్‌సీఎల్ టీటెక్ ప్రతినిధులు సందర్శించి, విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులకు సంబంధించి అవగాహన కల్పిస్తారని, ఆ సమయంలో వారికి సహకరించాలని కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. శిక్షణ పూర్తిచేసిన వారికి ఉపాధి అవకాశాలను కూడా అదే సంస్థ కల్పిస్తుందని, ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డాక్టర్ సరితకు ఆర్ఎస్ఎస్‌డీఐ అవార్డు



లబ్బీపేట(విజయవాడతూర్పు): మధుమేహంపై విస్తృత అవగాహన కలిగిస్తున్నందుకు గాను నగరానికి చెందిన డయాబెటాలజిస్ట్ డాక్టర్ కాకాని సరిత ఆర్ఎస్ఎస్‌ఐడీ ఉమెన్ డయాబెటాలజిస్ట్ అవార్డు 2023 అందుకున్నారు. ముంబాయిలో జరిగిన 51వ జాతీయ ఆర్ఎస్ఎస్‌డీఐ సదస్సులో అంతర్జాతీయ డయాబెటీస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ అక్తర్ హుసేన్, ఆర్ఎస్ఎస్‌డీఐ ప్రెసిడెంట్ డాక్టర్ బ్రిజ్ మక్కర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శశాంక్ జోషిల చేతుల మీదుగా డాక్టర్ సరిత ఈ అవార్డును అందుకున్నారు. జాతీయ స్థాయి అవార్డు అందుకోవడం పట్ల ఆమెకు పలువురు వైద్యులు అభినందనలు తెలిపారు.

చికిత్స పొందుతూ ఆటోడ్రైవర్ మృతి

కృష్ణలంక(విజయవాడతూర్పు): గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆటో డ్రైవర్ తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందిన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కనపర్తి విజయ్‌కుమార్(38) ఆటోడ్రైవర్‌గా పనిచేస్తూ రామలింగేశ్వరనగర్, పడవల రేవు వంతెన సమీపంలో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో 12వ తేదీ తెల్లవారుజామున ఆటో సర్వీస్ చేసుకుంటూ పడవల రేవు వంతెన నుంచి వారధి వైపు వెళ్తున్నాడు. 4.30 గంటల సమయానికి గీతానగర్ కట్ట వద్దకు వెళ్లేసరికి వెనుక నుంచి వారధి వైపు వేగంగా వెళ్తున్న గుర్తు తెలియని కారు ఆటోను బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటో బోల్తా పడడంతో డ్రైవర్ తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు గాయాలపాలైన ఆటోడ్రైవర్‌ను చికిత్స నిమిత్తం అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అప్పటి నుంచి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి 1 గంట సమయంలో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రేపు కుల గణనపై ప్రాంతీయ సదస్సు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): నగరంలోని స్టెల్లా కళాశాల సమీపంలో గల మెట్రోపాలిటన్ హోటల్ నందు ఈ నెల 20వ తేదీ ఉదయం కుల గణన – 2023పై ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. సదస్సును విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రాంతీయ సదస్సు ఏర్పాట్లపై కలెక్టర్ ఢిల్లీరావు శనివారం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సదస్సుకు ఎన్టీఆర్ జిల్లాతో పాటు కృష్ణా జిల్లా, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు, కుల సంఘాల ప్రతనిధులు తదితరులు హాజరవుతారన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కుల గణన సర్వే చేస్తారన్నారు. కులగణనపై అధికారులు, సచివాలయ సిబ్బంది విస్తృత ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రుక్మాంగదయ్య పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాల మంజూరు

వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్



కాలనీ వాసులతో మాట్లాడుతున్న దేవినేని అవినాష్

పటమట(విజయవాడతూర్పు): రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఓట్లతో సంబంధం లేకుండా రాజకీయాలకతీతంగా అందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందిస్తున్నామని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. 11వ డివిజన్ కొత్త పీ అండ్ టీ కాలనీలో శనివారం విస్తృతంగా పర్యటించిన అవినాష్ కాలనీ వాసులతో మాట్లాడి కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. 15 ఏళ్లుగా ఎవరూ చేయని విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన ఈ నాలుగేళ్లలో కోట్లాది రూపాయలు వెచ్చించి నియోజకవర్గంలో అభివృద్ధి చేశామన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ అభ్యర్థులు ఓడిపోయిన ప్రాంతాల్లో అసలు పట్టించుకొనేవారు కాదని, కానీ ప్రస్తుతం అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు.

అన్ని సమస్యలను పరిష్కరిస్తాం..

మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డివిజన్‌లో రహదారులు, సైడ్ డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి పనులు పూర్తిచేశామని, ఇది తమ చిత్తశుద్ధికి నిదర్శనమని అవినాష్ చెప్పారు. ఎమ్మెల్యే గద్దె నివసించే 12వ డివిజన్‌లో రోడ్లు అధ్వానంగా ఉంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత నూతన రోడ్లు వేశామని, సైడ్ కాలువలు వేసి డ్రెనేజీ సమస్య లేకుండా చేసామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం రోజు చెప్పిన మాట ప్రకారం పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. 11వ డివిజన్‌లో కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను మేయర్ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 11 డివిజన్ ఇన్‌చార్జి పి.పవన్, నాయకులు ఉదయ్, చందు, కాలనీ పెద్దలు సీతారామయ్య, రంగారావు, చంద్రశేఖర్, పరమేశ్వరమ్మ పాల్గొన్నారు.

పి.వి.రమేష్‌కు ఎక్స్‌లెన్స్ అవార్డు



రామవరప్పాడు: విద్యారంగాభివృద్ధికి విశేష కృషి చేసిన, ఎస్సార్కే ఇంజినీరింగ్ కళాశాల అకడమిక్ ఎడ్వైజర్ పి.వి.రమేష్‌కు అరుదైన గౌరవం లభించింది. పలు రాష్ట్రాల్లో ఫార్మసీ, మెడికల్, డెంటల్, నర్సింగ్, డిగ్రీ కళాశాలలను ఈ పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా విద్యా, వసతులపై వ్యక్తిగత శిక్షణ ఇచ్చినందుకుగానూ ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో టైమ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో విద్యారంగంలో రమేష్‌కు ఈ ఎక్సలెన్స్ అవార్డును బీజేపీ నేషనల్ సెక్రటరీ మంజిర్ సింగ్ షిరస చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఎస్సార్కే ఫౌండేషన్ సెక్రటరీ బోయపాటి శ్రీ కృష్ణ మాట్లాడుతూ మారుతున్న విద్యా ప్రపంచానికి అనుగుణంగా భవిష్యత్‌లో నూతన సాంకేతిక విద్యను విద్యార్థులకు చేరవేసే విధంగా ఎప్పటికప్పుడు పరిశోధించి పలు కళాశాలల్లో అధ్యాపకులకు, విద్యార్థులకు రమేష్ శిక్షణ అందించారన్నారు.

సహజ అభ్యుదయ కవి సోమసుందర్



మాట్లాడుతున్న డాక్టర్ గుమ్మా సాంబశివరావు, వేదికపై బుద్ధప్రసాద్, పూర్ణచందు తదితరులు

విజయవాడ కల్చరల్: సహజ అభ్యుదయ కవి అవంత్స సోమసుందర్ అని కవి, విమర్శకుడు డాక్టర్ గుమ్మా సాంబశివరావు అన్నారు. 56 వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం కవి, సాహితీ విమర్శకుడు అవంత్స సోమసుందర్ జీవన రేఖలు అంశంపై ప్రసంగ కార్యక్రమం నిర్వహించారు. గుమ్మా మట్లాడుతూ తెలుగు సాహిత్యంలో కవితా ప్రక్రియను మలుపు తిప్పిన మహనీయులలలో సోమసుందర్ ఒకరని అన్నారు. సాహితీ ప్రముఖుడు పన్నాల సుబ్రహ్మణ్య భట్టు మాట్లాడుతూ సోమసుందర్ కవితా రీతిని తెలుసుకోవడానికి వజ్రాయుధం చాలన్నారు. కార్యక్రమంలో హనుమంతరాయ గ్రంథాలయ నిర్వాహకులు బి.కృష్ణప్రియ, ఎం.అరుణ, గ్రంథాలయ అధ్యక్షుడు జోగిపర్తి శంకరరావు, కృష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచందు, గ్రంథాలయ పాలక మండలి సభ్యుడు నీలం దుర్గారావు, బెల్లపు బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

చిత్ర కళ విశిష్టతను చాటేందుకే ఆర్ట్ ప్యారడైజ్



ఆర్ట్ ప్యారడైజ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): చిత్ర కళ విశిష్టతను చాటేందుకే ఆర్ట్ ప్యారడైజ్ నిర్వహిస్తున్నామని కార్యక్రమ నిర్వాహకుడు స్ఫూర్తి శ్రీనివాస్ తెలిపారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్ట్ ప్యారడైజ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ నడిపల్లి రవికుమార్, రజనిచౌదరి దంపతుల ప్రోత్సాహంతో స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్, ఆర్ట్ మేట్, ది స్కూల్ ఆఫ్ ఆర్టిస్ట్స్, చిత్రం ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆర్ట్ ప్యారడైజ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. బాలోత్సవ భవన్‌లో ఆదివారం ఉదయం పది గంటలకు 40 మంది విద్యార్థులతో ఏర్పాటు చేసిన చిత్ర కళ ప్రదర్శనను ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి ఎం.వి.సాయిబాబు ప్రారంభిస్తారని తెలిపారు. మధ్యాహ్నం మూడు నుంచి ఐదు గంటల వరకు ఒకటో తరగతి నుంచి డిగ్రీ విద్యార్థులకు చిత్రకళా ప్రపూర్ణ నడిపల్లి సంజీవరావు స్మారక చిత్రలేఖనం పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఉదయం పది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పేర్లు నమోదు చేసుకోవచ్చని సూచించారు. సాయంత్రం బహుమతుల ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. జాషువా సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణరావు, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ కో కన్వీనర్ గిరిధర్ అరసవల్లి, మహిళా విభాగం కన్వీనర్ సంధ్యారాణి, ఈవెంట్ కన్వీనర్ ఎస్.పి.మల్లిక్, కళాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



బెంజిసర్కిల్ వద్ద ఆటోను తొలగిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ సురేష్‌కుమార్‌రెడ్డి

పటమట(విజయవాడతూర్పు): బెంజిసర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు రోడ్డు పక్కన వాహనాలు పార్కింగ్ చేసినా, ఆటోలు, ప్రైవేటు ట్రావెల్స్ వాహనాలు రోడ్డు వెంబడి ఆపి ప్రయాణికులను ఎక్కించుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ సురేష్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. బెంజిసర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ట్రాఫిక్ రద్దీపై శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. రోడ్డుపై ఆటోలు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, ఇతర వాహనాలు ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవటంపై కొన్ని వాహనాలకు జరిమానా విధించారు. ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ రామారావు, ఎస్ఐ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రీ టర్మ్ బేబీలకు అత్యున్నత వైద్యం అవసరం



వేడుకల్లో పిల్లలు, వారి తల్లిదండ్రులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): నెలలు నిండకుండా జన్మించిన (గర్భం దాల్చిన 37 వారాల కంటే ముందు) ప్రీ–టర్మ్ శిశువులకు అత్యున్నత వైద్య సేవల ద్వారా ఆరోగ్యవంతులుగా చేయవచ్చునని అంకుర హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి.వి.విజయ్‌కుమార్ అన్నారు. విజయవాడ పిన్నమనేని పాలిక్లినిక్‌రోడ్డులోని ఆస్పత్రిలో శనివారం ప్రీ మెచ్యూరిటీ డే సందర్భంగా లైట్ ఆఫ్ లైఫ్ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రీ టర్మ్ బేబీల ప్రాణాలను కాపాడటంలో వైద్యులు, నర్సులు, ఇతర సహాయక సిబ్బంది పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. ఇప్పటి వరకూ తమ ఆస్పత్రిలో 250 మందికిపైగా ప్రీ టర్మ్ శిశువుల ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. ప్రీ మెచ్యూరిటీ డే సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స అందించిన శిశువులతో పాటు, వారి తల్లిదండ్రులు హాజరై వేడుకలు నిర్వహించారు. శిశువులకు సేవలు అందించిన వైద్యులు, వైద్య సిబ్బందిని సత్కరించారు.

చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): నగరంలో జరిగిన నేషనల్ చిల్డ్రన్స్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి పోటీలకు వన్‌టౌన్‌లోని ఎంఎస్ఆర్ హైస్కూల్ విద్యార్థిని ఉజ్మా షేక్ ఎంపికైనట్లు ఆ విద్యాసంస్థ ప్రధానోపాధ్యాయిని పి.శ్యామల తెలిపారు. ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం నేషనల్ చిల్డ్రన్స్ కాంగ్రెస్ పోటీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. పిల్లల్లో యోగా, ఆటల అనుసంధానంతో మానసిక, శారీరక వికాసాన్ని ఎలా పెంపొందించవచ్చో వివరించి వివిధ స్థాయిల్లో ఎంపికై రాష్ట్ర స్థాయికి చేరుకున్నట్లు వివరించారు. డీఈవో రేణుక బహుమతి అందజేశారు. పాఠశాల అధ్యక్ష, కార్యదర్శులు మద్ది సుబ్బారావు, అమరసుధీర్‌లు అభినందించారు.

ఉత్సాహంగా జిల్లా స్థాయి సైన్స్ కాంగ్రెస్ పోటీలు



గుణదల(విజయవాడతూర్పు): ఎన్టీఆర్ జిల్లా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీలు శనివారం ఆంధ్ర లయోలా కళాశాలలో ఉత్సాహంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో 136 మంది విద్యార్థులు పోటీ పడగా 36 మంది విద్యార్థులు ఫైనల్స్‌కు చేరుకున్నారు. నిర్వాహకులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఏడు ప్రాజెక్టులను ఎంపిక చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి సీవీ రేణుక పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో ఎంపిక అయ్యే విధంగా విద్యార్థుల ప్రాజెక్టును రూపొందించాలని సూచించారు. నూతన ఆవిష్కరణలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా సైన్స్ అధికారి అస్కాస్టు తెలిపారు. ఈ నెల 29, 30వ తేదీల్లో కేఎల్ యూనివర్సిటీలో రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు విజయం సాధించి, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు డీఈవో రేణుక బహుమతులు, సర్టిఫికెట్‌లను అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా బాల కరుణాకర్, సాదిక్, కిరణ్‌కుమార్, సుమలత, బాలచందర్, ఆర్పీలు నాగేశ్వరరావు, శ్రీనివాస్, జయలక్ష్మి వ్యవహరించారు.

జీవనోపాధికి బడ్డీకొట్టు అందజేత




బడ్డీకొట్టును అందజేస్తున్న యలమంచిలి జయప్రకాష్, నాయకులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు):పేదలకు సంక్షేమ పథకాలు అందచేయడమే కాకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించడంలోనూ తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందంజలో ఉంటారని వైఎస్సార్ సీపీ 8వ డివిజన్ ఇన్‌చార్జి, వైఎస్ఆర్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్‌లో నివాసం ఉంటున్న బండి కమల్‌కుమార్ దంపతులకు వైఎస్ఆర్ చారిటీస్ ఆధ్వర్యంలో జీవనోపాధి నిమిత్తం రూ.25 వేలు విలువ చేసే బడ్డీకొట్టును యలమంచిలి జయప్రకాష్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో బొబ్బా శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమాలకు ప్రేరణ తెలుగు నాటకం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): అనేక సామాజిక ఉద్యమాలకు తెలుగు నాటకం ప్రేరణనిచ్చిందని ప్రముఖ నాటక రచయిత డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుక్ ఫెస్టివల్ లైబ్రరీ హాల్‌లో 'తెలుగు నాటక సాహిత్యం' అంశంపై సదస్సును శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు మాట్లాడుతూ తెలుగు నాటకం ఎందరినో ప్రభావితం చేసిందన్నారు. వీరేశలింగం, ధర్మవరపు కృష్ణమాచార్యులు, కోలాచలం శ్రీనివాసరావు, గురజాడ, కళ్లాకూరి, చిలకమర్తి, బలిజేపల్లి, పాకాల రాజమన్నార్, ఆత్రేయ, యండమూరి వంటి అనేక మంది సాహితీమూర్తులు తెలుగు నాటక సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని వివరించారు. సాహితీవేత్తలు డాక్టర్ పాలపర్తి శ్యామలానందప్రసాద్, డాక్టర్ వెన్నా వల్లభరావు తదితరులు తెలుగు నాటక సాహిత్యం విశిష్టతను వివరించారు. కార్యక్రమాన్ని సాహితీవేత్త డాక్టర్ జీవీ పూర్ణచంద్ నిర్వహించారు. బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రముఖులు మనోహర్‌నాయుడు, లక్ష్మయ్య, బెల్లపు బాబ్జీ, పల్లవి వెంకటరమణ పాల్గొన్నారు.

పటమటలో క్యాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్



సమావేశంలో మాట్లాడుతున్న పూల ఆంటోనీ

పటమట(విజయవాడతూర్పు): మానవత్వ సాధికారత, సామాజిక విముక్తి కోసం అందరూ కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ క్యాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్(టీసీబీసీ)అధ్యక్షుడు పూలా ఆంటోనీ అన్నారు. పటమట పంట కాల్వ రోడ్డులోని స్టెల్లా కళాశాల ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ క్యాథలిక్ బిషప్స్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. సమావేశానికి రాష్ట్రంలోని 102 క్యాథలిక్ మత పెద్దలు, క్యాథలిక్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంటోనీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యాభివృద్ధికి సంబంధించి ఆలోచనలు, వనరులు పరస్పరం సహకరించుకునేందుకు అన్ని పాఠశాలలు, కళాశాలలు ఒకే వేదికపైకి రావటమే టీసీబీసీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టీసీబీసీ ఎడ్యుకేషన్ కమిషన్ వైస్ ప్రెసిడెంట్ తెలగతోటి రాజారావు, సభ్యులు కొప్పుల స్టానీస్లస్, బోస్కో పాల్గొన్నారు.

శ్రీశ్రీ కవితా రీతులను అధ్యయనం చేయాలి

ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు



నాగలి కూడా ఆయుధమే కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న విజయబాబు, కలిమిశ్రీ

విజయవాడ కల్చరల్: శ్రీశ్రీ కవితా రీతులను యువకవులు అధ్యయనం చేయాలని, ఆయన కవిత్వంలో సమాజ చిత్రీకరణ కనిపిస్తుందని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు అన్నారు. మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ ఆధ్వర్యంలో 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం బందరురోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో కొమ్మవరపు విల్సన్‌రావు రచించిన నాగలి కూడా ఆయుధమే కవితా సంపుటిని విజయబాబు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ గుండె కింద తడిని స్పృశించేదే అసలైన కవిత్వమని, సమాజాన్ని కదిలించి చైతన్య పరిచే శక్తి కవిత్వానికి ఉందన్నారు. వేగం పెరిగిన నేటి కాలంలో అధ్యయనం కనమరుగైపోయిందన్నారు. నేటి తరాన్ని గ్రంథాలయాలవైపు నడిపించాలని సూచించారు. విప్లవ రచయితల సంఘం అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ మాట్లాడుతూ కవిత్వం కోసం కుటుంబాన్ని వదిలేసిన వారు ఎందరో ఉన్నారన్నారు. మల్లెతీగ సాహిత్యవేదిక నిర్వాహకుడు కలిమిశ్రీ మాట్లాడుతూ కవులను, కళాకారులను ప్రోత్సహించడానికి మల్లెతీగ సాహిత్యవేదిక కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్‌పర్సన్ జమలపూర్ణమ్మ , ఆంధ్రప్రదేశ్ మేధావుల ఫోరం అధ్యక్షుడు ఘంటా విజయకుమార్, కవి బంగారాజు, సాగర్ శ్రీరామ కవచం కవితా సంపుటిపై మాట్లాడారు. యువకవి అనిల్ డ్యానీ పుస్తక సమీక్ష చేశారు. రచయిత విల్సన్‌రావు తనకు ప్రేరణ కలిగించిన అంశాలను వివరించారు.

నగరంలో శ్రీలీల సందడి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శ్రీ లీల

ఆటోనగర్(విజయవాడతూర్పు): నగరంలో సినీ నటి శ్రీలీల శనివారం సందడి చేసింది. విజయవాడ అశోక్‌నగర్ పవర్ మాల్‌లో సోల్ ఆఫ్ సౌత్ ఇండియన్ క్యూసైన్ రెస్టారెంట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీలీలను చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు పోటీ పడ్డారు. అనంతరం శ్రీలీల విలేకరులతో మాట్లాడుతూ.. తాను వెజిటేరియన్‌ను మాత్రమే భుజిస్తానన్నారు. నాన్‌వేజ్ మిస్ అవుతున్నానని బాధపడుతున్నానని, ప్రస్తుతం ఆదికేశవ మూవీలో నటిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఐరన్ హిల్ గ్రూప్ కో ఫౌండర్ విధాత మాట్లాడుతూ నోరూరించే సౌత్ ఇండియా వంటకాలు రుచికరంగా ఉంటాయన్నారు. మొత్తం 5 రాష్ట్రాల్లో తమ రెస్టారెంట్లు విస్తరించాయని చెప్పారు. కార్యక్రమంలో కిశోర్‌బాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విజ్ఞాన జ్యోతులు వెలిగించాలి



చిల్లర భవానీదేవికి పురస్కారం అందజేస్తున్న శేషగిరిరావు, ప్రకాష్, సుభాని


విజయవాడకల్చరల్: సమాజంలో విజ్ఞాన జ్యోతులను వెలిగించాలని, అందుకు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బందరురోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో శనివారం హైదరాబాద్‌కు చెందిన కవయిత్రి, కాలమిస్ట్ చిల్లర భవానీదేవికి జ్ఞానజ్యోతి పురస్కారం అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. కవులు, రచయితలు జాతి సంపదగా అభివర్ణించారు. ప్రభుత్వం కవులు, కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. ఏపీ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కవులు, కళాకారులను సేవలను గుర్తిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రచయితల సంఘం ఉపాధ్యక్షుడు ఏ.జయప్రకాష్, సంఘ కార్యదర్శి సుభాని, సాహితీ ప్రముఖులు బోడి ఆంజనేయరాజు, సీహెచ్ శర్మ, పి.రాజశేఖర్ పాల్గొన్నారు.

కల్వర్ట్ నిర్మించాలని వినతి



మధుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దుర్గాప్రసాద్ తదితరులు

ఆటోనగర్(విజయవాడతూర్పు): ఆటోనగర్ 4వ క్రాస్‌రోడ్డు వద్ద కల్వర్ట్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ఐలా మాజీ చైర్మన్ ఎస్ దుర్గాప్రసాద్ ఐలా కమిషనర్‌ను కోరారు. ఐలా నూతన కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎం.మధును ఆయన శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఐలా మాజీ పాలక సభ్యులు డాక్టర్ అబ్దుల్ కలాం, అన్నె శివనాగేశ్వరరావు, ఎస్ సురేష్ తదితరులు ఉన్నారు.








నాపరాయి పరిశ్రమలకు అండగా ఉన్నాం

డెడ్ రెంట్‌ను తగ్గిస్తున్నాం: మంత్రి పెద్దిరెడ్డి



బనగానపల్లె(నంద్యాల): నాపరాయి పరిశ్రమలకు ప్రభుత్వం అండగా ఉంటోందని, మైనింగ్ యజమానుల కోరిక మేరకు డెడ్ రెంట్‌ను తగ్గిస్తున్నట్లు భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం బనగానపల్లెలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన నాపరాయి గనుల యజమానుల ఆత్మీయ సమావేశంలో మంత్రులు పెద్దిరెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, కలెక్టర్ మనజీర్‌జిలాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. బనగానపల్లె ప్రాంతంలో మైనింగ్‌కు సంబంధించి ఏ సమస్య వచ్చినా స్థానిక ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దాని పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పారు. సీఎఫ్‌వో విషయంలో మూడేళ్ల గడువును ఐదేళ్లకు పెంచామన్నారు. క్వారీ డెడ్‌రెంట్ కాల వ్యవధిపై కూడా సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సీఎం జగన్ పాదయాత్ర సందర్భంగా ఈ ప్రాంత మైనింగ్ పరిశ్రమకు విద్యుత్ చార్జీల తగ్గింపు విషయంలో ఇచ్చిన హామీ మేరకు యూనిట్‌కు రూ.2 తగ్గిస్తున్నట్లు మంత్రి వివరించారు. గ్రానైట్ పరిశ్రమలకు ఇచ్చే రాయితీలను నాపరాయి పరిశ్రమలకు కూడా వర్తింపజేస్తామన్నారు.

మహేంద్ర మృతిపై సమగ్ర విచారణ

మండలి చైర్మన్ మోషేన్ రాజు



మహేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మోషేన్‌రాజు

కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా దొమ్మేరులో ఆత్మహత్యకు పాల్పడిన బొంత మహేంద్ర మృతికి కారణాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేయిస్తుందని, శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు చెప్పారు. బాధ్యులందరిపైనా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. శనివారం దొమ్మేరులో మహేంద్ర కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి దళితులందరూ ఆత్మీయులని అన్నారు. మహేంద్ర కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందించడమే గాకుండా, ఒకరికి ఉద్యోగం కల్పిస్తారన్నారు. సీఎంగా వైఎస్ జగన్ వచ్చినప్పటి నుంచి ఈ ప్రభుత్వం అన్ని రకాలుగానూ దళితులకు అండగా ఉంటోందన్నారు. కొంతమంది అత్యుత్సాహం, అనాలోచిత చర్యల వల్ల కొన్ని ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ప్రభుత్వం తరఫున మహేంద్ర కుటుంబానికి అవసరమైన అండదండలు ఉంటాయన్నారు. ఆయన వెంట ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ తదితరులున్నారు.

ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..

వివరించే కార్యక్రమంలో భాగంగా..



పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం పెనుమంచిలిలో ప్రజలకు బ్రోచర్లు అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, గృహసారథులు, వలంటీర్లు



పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ పట్టణంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్



శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం బూర్జపాడులో ప్రభుత్వ పథకాల బ్రోచర్లు అందజేస్తున్న గృహసారథులు, పార్టీ నాయకులు



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంతర్వేదిపాలెం-2 సచివాలయ పరిధిలో స్థానికులకు బ్రోచర్లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సైదాపురం మండలం కొమ్మిపాడులో పథకాల వివరాలు తెలిపే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

మరింత పర్యావరణహితంగా అచ్యుతాపురం సెజ్

- రూ.540 కోట్లతో పారిశ్రామిక వ్యర్థాల శుద్ధికోసం సీఈటీపీ ఏర్పాటు
- ఫార్మా, కెమికల్స్ పెట్టుబడులకు అనుగుణంగా సెజ్‌లో మౌలిక వసతులు
- నీటిశుద్ధి, ఘనవ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు
- జ్యుడీషియల్ ప్రివ్యూకి టెండర్ బిడ్లను పంపిన ఏపీఐఐసీ



సాక్షి, అమరావతి: ఫార్మా, రసాయనాలు తదితర రెడ్ కేటగిరీ యూనిట్లకు ప్రధాన ఆకర్షణగా ఉన్న అచ్యుతాపురం సెజ్‌ను మరింత పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తున్నది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం వద్ద 5,595.47 ఎకరాల్లో విస్తరించిన ఉన్న ఏపీ సెజ్‌లో ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫార్మా, రసాయన యూనిట్లు ఏర్పాటు కావడమే కాకుండా.. మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తుండడంతో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రసాయన వ్యర్థాలను శుద్ధి చేసే మౌలికవసతులను భారీస్థాయిలో కల్పించాలని నిర్ణయించింది. ఇందుకోసం సుమారు రూ.540 కోట్లతో డిజైన్ బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ విధానంలో (డీబీఎఫ్‌వోటీ) కామన్ ఇఫ్లుయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌తో (సీఈటీపీ) పాటు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలను ఏపీఐఐసీ అభివృద్ధి చేస్తున్నది. ప్రస్తుతం అచ్యుతాపురం వద్ద 825కేఎల్‌డీ సామర్థ్యంతో సీఈటీపీని ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ ఉన్న పరిశ్రమలకు పూర్తిస్థాయిలో సరిపోవడం లేదు. ఇందుకోసం కొత్తగా 5 ఎంఎల్‌డీ సీఈటీపీని ఏర్పాటు చేయడంతో పాటు.. ప్రస్తుతం ఉన్న 850 కేఎల్‌డీని 2000 కేఎల్‌డీ సామర్థ్యానికి చేరేలా ఆధునీకరించాలని నిర్ణయించారు. సీఈటీపీ ద్వారా శుద్ధి చేసిన నీటిలో కనీసం 50 శాతం పరిశ్రమలు తిరిగి కొనుగోలు చేసి వినియోగించుకోవాలని కంపెనీలను కోరుతున్నది. దీంతోపాటు 10 ఎంఎల్‌డీ కెపాసిటీతో నీటి శుద్ధి యూనిట్‌ను, ఘన వ్యర్థాలను నిర్వహించే యాజమాన్య వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. డీబీఎఫ్‌వోటీ విధానంలో రూ.540 కోట్లతో అభివృద్ధి చేస్తున్న ఈ యూనిట్‌ను 33 ఏళ్లపాటు లీజు విధానంలో నిర్వహించడానికి ప్రవేటు సంస్థకు పారదర్శక విధానంలో అప్పగించాలని ఏపీఐఐసీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ బిడ్లను న్యాయ పరిశీలన కోసం జ్యుడీషియల్ ప్రివ్యూకు ఏపీఐఐసీ పంపించింది. అచ్యుతాపురం సెజ్‌తో పాటు రాష్ట్రంలోని మరో నాలుగు పారిశ్రామిక పార్కులు విశాఖ, విజయవాడ, గుంటూరు ఆటోనగర్‌లు, ఒంగోలు గ్రోత్ సెంటర్లలోమౌలికవసతుల అభివృద్ధికి ఏపీఐఐసీ ప్రాధాన్యత ఇస్తున్నది. విశాఖ–చెన్నై పారిశ్రామిక కారిడార్ ఆధునీకీకరణలో భాగంగా రెండో దశ పనుల కింద ఏపీసెజ్‌లో పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణ యూనిట్‌ను ఏపీఐఐసీ చేపట్టింది.

ఏపీ గృహ నిర్మాణంపై కేంద్రం సంతృప్తి

పలు లే అవుట్‌లను సందర్శించిన కేంద్ర బృందం

ఇళ్లు, నిర్మాణ సామగ్రి పరిశీలనతో పాటు లబ్ధిదారులతో ముచ్చటించిన అధికారులు



ఇళ్ల నిర్మాణాలలో వినియోగిస్తున్న ఇటుకలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణ పథకాల అమలుపై కేంద్ర గృహ నిర్మాణ శాఖ సంతృప్తి వ్యక్తం చేసింది. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం వణుకూరు హౌసింగ్ లేఅవుట్ వద్ద జరుగుతున్న పీఎంఏవై–అర్బన్ గృహ నిర్మాణాలను కేంద్ర అధికారుల బృందం శనివారం పరిశీలించింది. పీఎంఏవై–అర్బన్ హౌసింగ్ డైరెక్టర్ ఆర్కే గౌతమ్, ఇంజినీర్లు సునీల్ పరేఖ్, మనీష్‌తో కూడిన బృందం సభ్యులు స్థానిక లబ్ధిదారులతో మాట్లాడారు. వారి గత, ప్రస్తుత జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇళ్లతో పాటు నిర్మాణంలో వినియోగిస్తున్న ఇటుకలు, సిమెంట్ తదితర సామగ్రిని స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు కేంద్ర బృందం విజయవాడలోని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధికారులతో సమావేశమయ్యారు. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకం కింద రాష్ట్రంలో చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమాలపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 5 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించిందని, మిగిలిన ఇళ్లను నిర్దేశిత సమయంలో పూర్తి చేసేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తోందని రాష్ట్ర అధికారులు వివరించారు. అలాగే కేంద్ర బృందం మంగళగిరిలోని టిడ్కో ఇళ్లను పరిశీలించి అక్కడి లబ్ధిదారులతో కూడా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కేంద్ర బృందం వెంట గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివాన్ మైదీన్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ జేఎండీ కె.శివప్రసాద్, చీఫ్ ఇంజినీర్ జి.వి.ప్రసాద్, సీనియర్ కన్సల్టెంట్లు వెంకటరెడ్డి, ఎస్ఈలు జయరామాచారి, నాగభూషణం తదితరులున్నారు.

కరువు మండలాల్లో వలసలకు స్వస్తి

- రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ
- పని కావాలని వచ్చే వారందరికీ స్థానికంగానే 'ఉపాధి' కల్పన
- ప్రతి వారం చాటింపు ద్వారా అందరికీ తెలిసేలా ప్రచారం
- ప్రతి కుటుంబానికి అదనంగా 50 పని దినాల పెంపు

సాక్షి, అమరావతి: వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో ఈ ఏడాది ప్రకటించిన కరువు మండలాల పరిధిలోని గ్రామాల్లో కూలీలకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ఆయా గ్రామాల్లోని ప్రజలు పనుల కోసమని వేరే ప్రాంతాలకు వలస పోకుండా చూసేందుకు కీలక చర్య చేపట్టింది. ఆయా గ్రామాల్లో పనులు కావాలని వచ్చిన వారందరికీ ఆ ఊరి పరిధిలోనే ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తున్న విషయాన్ని తెలియజేస్తూ ప్రత్యేకంగా కరువు మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో వారం వారం చాటింపు (టాంటాం) ద్వారా ప్రచారం చేయాలని ఆదేశిస్తూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సూర్యకుమారి శనివారం ఆయా జిల్లాల కలెక్టర్లతో పాటు డ్వామా పీడీలకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా గ్రామాల పరిధిలోనే వారం వారం కొత్తగా పనులు మొదలు పెట్టే ఒక్కరోజు ముందు టాంటాం కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఆయా మండలాల ఎంపీడీవోలతో పాటు సంబంధిత గ్రామ కార్యదర్శులు పూర్తి సమన్వయంతో పనిచేసేలా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు.

50 పని దినాలు అదనం

కరువు మండలాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి కల్పించే పని దినాలకు అదనంగా మరో 50 పని దినాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.

సాక్షి, న్యూఢిల్లీ:



రాజస్తాన్‌లో హోరాహోరీ తలపడుతున్న అధికార కాంగ్రెస్, బీజేపీ గెలుపోటములను మాయావతి సారథ్యంలోని బీఎస్పీ మరోసారి ప్రభావితం చేసేలా కనిపిస్తోంది. దాంతో పోలింగ్ మరో పది రోజుల్లోకి వచ్చిన వేళ రాష్ట్రంలో రాజకీయం రసకందాయంలో పడింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 30 అసెంబ్లీ స్థానాల్లో గెలుపోటములను బీఎస్పీ ప్రభావితం చేసింది. ఏకంగా 6 స్థానాలను దక్కించుకుంది. ఈ ఎన్నికల్లో ఏకంగా 60 స్థానాలే లక్ష్యంగా పావులు కదుపుతోంది.

ఏం 'మాయ' చేయనుందో...!

కుల సమీకరణలతో...

- రాజస్తాన్ ఓటర్లలో 18 శాతం మంది ఎస్సీలు, 9 శాతం మంది ముస్లింలున్నారు. దాంతో ఉత్తర్‌ప్రదేశ్‌లో మాదిరిగానే ఇక్కడ కూడా దళిత–ముస్లిం ఫార్ములానే బీఎస్పీ నమ్ముకుంది.
- గత ఎన్నికల్లో ఇదే ఫార్ములాతో బీఎస్పీ 6 అసెంబ్లీ స్థానాలు నెగ్గడమే గాక 4 శాతం ఓట్లు రాబట్టింది.
- బీఎస్పీ ప్రభావం చూపిన మరో 30 స్థానాల్లో బీజేపీ ఏకంగా 17 స్థానాలను అతి తక్కువ మెజారిటీతో కాంగ్రెస్‌కు కోల్పోయింది.
- మరో మూడింట స్వతంత్రులు గెలిచారు. ఈ దెబ్బకు బీజేపీ అధికారాన్నే కోల్పోవాల్సి వచ్చింది.
- ఆ 17 స్థానాల్లో బీజేపీ గెలుచుంటే ఆ పార్టీ బలం 73 నుంచి 90 స్థానాలకు పెరిగేది.
- 100 సీట్లు నెగ్గిన కాంగ్రెస్ 83కు పరిమితమయ్యేది. బీజేపీకి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశాలు మెరుగ్గా ఉండేవి.

రాజస్థాన్‌లో కీలకంగా మారిన మాయావతి పార్టీ

2018లో 30 స్థానాల్లో బీఎస్పీ ప్రభావం, ఆరింట గెలుపు



ఈసారి కూడా...

- ఈసారి కూడా రాష్ట్రంలో 200 సీట్లకు గాను ఏకంగా 183 చోట్ల బీఎస్పీ బరిలో దిగింది. మిషన్–60 లక్ష్యంతో దూసుకెళ్తోంది.
- ఆ 60 స్థానాల్లో బలమైన సోషల్ ఇంజనీరింగ్ చేసింది. ఈ విషయంలో పార్టీ నిపుణుడైన రామ్‌జీ గౌతమ్ వ్యూహాలను అమలు చేస్తోంది.
- ధోల్‌పూర్, భరత్‌పూర్, కరౌలీ, సవాయి మధోపూర్, దౌసా, ఆళ్వార్, సికర్, ఝుంఝును, చురు, హనుమాన్‌గఢ్, గంగానగర్, బార్మేర్, జాలోర్, నగౌర్, జైపూర్ రూరల్ జిల్లాల్లోని 60 నియోజకవర్గాలపై ప్రధానంగా దృష్టి పెట్టి ప్రచారం చేస్తోంది.
- ఈ నెల 17 నుంచి 20 వరకు మాయావతి భరత్‌పూర్, అల్వార్, ఖేత్రి జిల్లాల్లో ఏకంగా 8 బహిరంగ సభల్లో పాల్గొననున్నారు.
- దాంతో గాలి తమకు మరింత అనుకూలంగా మారుతుందని బీఎస్పీ అభ్యర్థులు అంటున్నారు.

మియో వర్సెస్ 'రక్షక్'

రాజస్థాన్‌లోని ఆళ్వార్‌లో మతపరమైన చీలిక... కాంగ్రెస్, బీజేపీలపై ఓటర్లలో భిన్న స్పందన

రాజస్థాన్‌లోని ఆళ్వార్ జిల్లా ఆవుల స్మగ్లింగ్, సంబంధిత హింసాకాండతో గతంలో చాలాసార్లు వార్తల్లో నిలిచింది. మత ఘర్షణలు కూడా అక్కడ పరిపాటి. ఈ నేపథ్యంలో ఆవులను కాపాడేందుకు అక్కడ కొన్నేళ్లుగా గో రక్షకులు కూడా తెరపైకి రావడంతో పరిస్థితి కాస్తా ముదురు పాకాన పడింది. స్థానిక మియో ముస్లింలు ఆవులను లక్ష్యంగా చేసుకున్నారన్నది వారి ఆరోపణ. కానీ ఆవుల స్మగ్లింగ్, వధతో తమకు ఎలాంటి సంబంధమూ లేదని ముస్లింలు వాదిస్తున్నారు. నవంబర్ 25న రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీల పట్ల వారిలో భిన్న స్పందన వ్యక్తమవుతోంది. నిత్యం తమపై బురదజల్లడం బీజేపీ నైజమని మియో ముస్లింలు ఆవేదన వ్యక్తం చేస్తుండగా కమలం పార్టీయే రాష్ట్రానికి ఆశా కిరణమన్నది గో రక్షకుల అభిప్రాయంగా కన్పిస్తోంది.

బీజేపీ అలా.. కాంగ్రెస్ ఇలా...!

మియో ముస్లింలకు ప్రధానంగా పశు పోషణే జీవనాధారం. అభివృద్ధి, మెరుగైన ఉపాధి లభిస్తే తప్ప తమ జీవితాల్లో మార్పు రాబోదన్న నిశ్చితాభిప్రాయం వారి మాటల్లో ప్రతిఫలిస్తోంది. ఈ ముస్లిం ప్రాబల్య గ్రామాలు చాలావరకు వెనకబడే ఉన్నాయి. రోడ్ల వంటి మౌలిక వసతులు, స్కూళ్లు తదితర సదుపాయాలకు దూరంగా ఉండిపోయాయి. బీజేపీ నిత్యం తమను దోషుల్లా చిత్రిస్తుందన్నది వారి ప్రధాన ఆవేదన. ''అందుకే మా జీవితాలను ఎంతో కొంత మెరుగు పరుస్తుందని పోయిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేశాం. కానీ ఐదేళ్లయినా ఏ మార్పూ లేదు'' అంటూ మొహమ్మద్ రఫీక్ వాపోయాడు. ''ఓ 30 ఏళ్ల క్రితం దాకా మతపరమైన సమస్యలేవీ పెద్దగా ఉండేవి కాదు. హిందువులు, మేం కలసిమెలసి బతికేవాళ్లం. కానీ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం మొదలయ్యాక పరిస్థితులు బాగు చేయలేనంతగా పాడయ్యాయి'' అని అన్సారీ అనే వృద్ధుడు ఆవేదన వెలిబుచ్చాడు.

గూండాలన్నా పట్టించుకోం!

ఇక గో రక్షకుల వాదన మరోలా ఉంది. సనాతన ధర్మంలో గోవును మాతగా పూజించడం సంప్రదాయం. వాటికి అవమానం, ప్రాణాపాయం జరిగితే ఊరుకునేది లేదు'' అని ఒక గో రక్షక్ స్పష్టం చేశారు. ''నేను ఎనిమిదేళ్లుగా గో రక్షక్‌గా ఉంటున్నా. మాపై దొంగలు, బందిపోట్లు అని ముద్ర వేశారు. గూండాలని కూడా నిందిస్తున్నారు. అయినా దేనికీ భయపడేది లేదు'' అని చెప్పుకొచ్చారు. ''ఆవుల స్మగ్లర్లు పోలీసుల సమక్షంలోనే మాపై దాడులకు దిగుతున్నా అడ్డుకునే దిక్కు లేదు. ఎప్పుడు ఏ కారును ఆపినా ఆవుల కళేబరాలే కన్పిస్తున్నాయి. మేమెలా సహించేది?'' అని ప్రశ్నించారాయన. ముస్లిం సంతుష్టీకరణతో కూడిన పేరు గొప్ప సోదరభావం తమకు అక్కర్లేదని మరో గో రక్షక్ స్పష్టం చేశారు. మత రాజకీయాలు 'వారికి' అలవాటేనని ఆరోపించారు. పరిస్థితిని చక్కదిద్దాలంటే బీజేపీ రావాల్సిందేనని అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్‌పై అసంతృప్తి

కులమతాలతో నిమిత్తం లేకుండా ఆళ్వార్ ప్రజల్లో చాలామంది కాంగ్రెస్ పాలన పట్ల పెదవి విరుస్తున్నారు. ముఖ్యంగా తమ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలూ జరగలేదన్నది వారి ప్రధాన ఆరోపణ. కాంగ్రెస్ నేతల మాటలు చేతల్లో ఎక్కడా కన్పించలేదని వారు వాపోతున్నారు. ''అందుకే కాంగ్రెస్‌కు మరోసారి ఓటేయాలని లేదు. అలాగని చూస్తూ చూస్తూ మమ్మల్ని అడుగడుగునా అనుమానించి అవమానిస్తున్న బీజేపీకి ఓటేయలేం. మా పరిస్థితి అయోమయంగానే ఉంది'' అని స్థానిక ముస్లిం యువకుడొకరు చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఈసారి మియో ముస్లింలు ఎవరికి ఓటేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

– సాక్షి, నేషనల్ డెస్క్

తెలంగాణ

బీజేపీ వస్తే మతపరమైన రిజర్వేషన్లు రద్దు

- కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపి జైలుకు పంపుతాం
- గద్వాల, నల్లగొండ, వరంగల్ సభల్లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్/ సాక్షి ప్రతినిధి, నల్లగొండ/ సాక్షి, వరంగల్: తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తామని, వాటిని బీసీ, ఎస్టీ, ఎస్సీలకు పంచుతామని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. తెలంగాణలోని బీఆర్ఎస్ సర్కారు దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వమని ఆయన ఆరోపించారు. ఈ అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించేవని.. బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చే సమయం వచ్చిందని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపి జైలుకు పంపుతామన్నారు. శనివారం ఉమ్మడి పాలమూరులోని గద్వాల, నల్లగొండ జిల్లా కేంద్రం, వరంగల్‌లలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప సభల్లో అమిత్‌షా ప్రసంగించారు. ''బీఆర్ఎస్, మజ్లిస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే. అవి 2జీ, 3జీ, 4జీగా కుటుంబ పార్టీలుగా కొనసాగుతున్నాయి. కేసీఆర్, కేటీఆర్ పార్టీ రెండు తరాల 2జీ.. ఓవైసీ పార్టీ మూడు తరాల 3జీ. కాంగ్రెస్ పార్టీ 4జీ.. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, ఇప్పుడు రాహుల్ గాంధీ. ఈ 2జీ, 3జీ, 4జీ పార్టీల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించాలి. చందమామపైకి చంద్రయాన్‌ను తీసుకెళ్లిన మోదీకి అవకాశం ఇవ్వాలి'' అని ఆయన పేర్కొన్నారు. ''బీఆర్ఎస్ గుర్తు కారు అయినా.. దాని స్టీరింగ్ ఓవైసీ చేతుల్లో ఉంది. ముస్లింలను సంతోషపెట్టేందుకే కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతిస్తున్నారు. భద్రాచలంలో రాములవారికి సీఎం పట్టువస్త్రాలు సమర్పించే ఆనవాయితీని మరిచిపోయారు. రాజ్యాంగ విరుద్ధంగా ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్లు ఇచ్చారు. బీజేపీ వస్తే వాటిని రద్దు చేసి ఓబీసీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచుతాం'' అని అమిత్ షా అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిందేనని, కమలం గుర్తుపై బటన్ నొక్కి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో బీజేపీ గెలిస్తే బీసీనే సీఎం చేస్తామన్నారు. కాంగ్రెస్ 70 ఏళ్లుగా అయోధ్య రామమందిర నిర్మాణ విషయాన్ని వివాదాస్పదం చేసిందని, కానీ ప్రధాని మోదీ రామమందిర నిర్మాణాన్ని చేపట్టారని.. వచ్చే ఏడాది జనవరి 22న మందిరాన్ని ప్రారంభిస్తామని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే అందరికీ ఉచితంగా రామమందిర దర్శనం చేయిస్తామని ఆయన ప్రకటించారు.

షాదాబ్‌లో బిర్యానీ.. ఎంజే మార్కెట్‌లో ఐస్‌క్రీం

- రుచి చూసిన రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్
- ప్రోటోకాల్ సెక్యూరిటీ లేకుండానే పాతబస్తీలో పర్యటన

చార్మినార్: రాష్ట్ర ఐటీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారంరాత్రి ఉన్నట్టుండి పాతబస్తీలో సందడి చేశారు. ఎలాంటి ప్రోటోకాల్ సెక్యూరిటీ లేకుండా ఆ ప్రాంతంలో పర్యటించి స్థానికులను ఆశ్చర్యపరిచారు. మదీనాలోని షాదాబ్ హోటల్‌కు వచ్చిన ఆయన ముందుగా ఇరానీ ఛాయ్ ఆర్డర్ ఇచ్చారు. ఆర్డర్ తీసుకుంటున్న వెయిటర్ కేటీఆర్‌ను గుర్తుపట్టి సార్.. ఆప్ మినిస్టర్ సాబ్ హై.. నా (సార్.. మీరు మినిస్టర్ గారు కదా..) అంటూ ప్రశ్నించే లోపే అందరి దృష్టి ఇటువైపు పడింది. వెంటనే స్పందించిన హోటల్ యాజమాన్యం కేటీఆర్‌ను ఏసీ రూంకు తీసుకెళ్లి అక్కడ బిర్యానీ ఆర్డర్ ఇచ్చారు. బిర్యానీ రుచి చూసిన అనంతరం ఆయన ఇరానీ ఛాయ్ తాగారు. హోటల్ సిబ్బందితోపాటు పలువురు కస్టమర్లు కేటీఆర్‌తో సెల్ఫీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడున్నవారిని ఆయన ఆప్యాయంగా పలకరించారు. 'చికెన్ బిర్యానీ తిన్నారా.. ఇక్కడ భలే ఉంటుంది కదా, బిర్యానీ..'అంటూ ఇద్దరు చిన్నారులతో మంత్రి ముచ్చటించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకుని కేటీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు మొజంజాహీ మార్కెట్‌లోని ఐస్‌క్రీం రిఫ్రెష్‌మెంట్ ఏరియాలోకి వెళ్లి ఐస్‌క్రీం తిన్నారు. ఎన్నికల ప్రచారంలో క్షణం తీరిక లేకుండా తిరుగుతున్న కేటీఆర్ శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా పాతబస్తీలో కాసేపు కాలక్షేపం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలలో తమ పార్టీ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

టీపీసీసీ ప్రచార, ప్రణాళిక కమిటీ చీఫ్ కోఆర్డినేటర్‌గా విజయశాంతి

ఆదేశాలు జారీ చేసిన ఏఐసీసీ



సాక్షి, న్యూఢిల్లీ: బీజేపీలో తగిన ప్రాధాన్యం దక్కలేదని కాంగ్రెస్ పార్టీలో చేరిన విజయశాంతికి ఆ పార్టీ కీలక పదవి అప్పగించింది. హైదరాబాద్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో శుక్రవారం ఆమె హస్తంగూటికి చేరిన విషయం తెలిసిందే. పార్టీలో చేరిన మరుసటిరోజే కాంగ్రెస్ పార్టీ ఆమెను టీపీసీసీ ప్రచార, ప్రణాళిక కమిటీ చీఫ్ కోఆర్డినేటర్‌గా నియమించింది. మరో 15 మందిని కన్వీనర్లుగా ప్రకటించింది. ఈ మేరకు శనివారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు.

మొయినాబాద్‌లో రూ.7.40 కోట్లు పట్టివేత

- ఆరు కార్లు స్వాధీనం
- కార్లు పట్టుబడింది ఓ మంత్రి డెయిరీ ఫాం పక్కనే

మొయినాబాద్: ఎన్నికల వేళ హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో భారీగా నగదు పట్టుబడటం కలకలం రేపింది. శనివారం సాయంత్రం అజీజ్‌నగర్ రెవెన్యూలోని ఓ మట్టి రోడ్డులో ఏకంగా ఆరు కార్లలో తరలిస్తున్న రూ.7.40 కోట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కార్లలో ఉన్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. డబ్బులు తరలిస్తున్న కార్ల నంబర్లు టీఎస్ 36 కె 3030, టీఎస్ 07 జేకే 4688, టీఎస్ 09 ఈడబ్ల్యూ 3747, ఏపీ 39 ఏఎం 4442, టీఎస్ 02 ఎఫ్ఈ 8332, టీఎస్ 09 జీబీ 5841. రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి, చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి, ఐటీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. డబ్బులను ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు..? అనే విషయాలపై ఆరా తీస్తున్నామని.. విచారణ తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని డీసీపీ చెప్పారు. కార్లను మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఓ విద్యా సంస్థ చైర్మన్ ఇంట్లో నుంచి బయటకొచ్చిన కార్లు?

మొయినాబాద్‌లో నగదు తరలిస్తూ పట్టుబడిన కార్లు ఓ విద్యా సంస్థ చైర్మన్ ఇంట్లో నుంచి బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. అజీజ్‌నగర్ రెవెన్యూలో విద్యా సంస్థ నిర్వహిస్తున్న ఆ సంస్థ చైర్మన్ హిమాయత్‌సాగర్ జలాశయం ఒడ్డునే నివాసముంటున్నట్లు సమాచారం. ఆ ఇంట్లో నుంచి కార్లు బయటకు రాగానే విశ్వసనీయ సమాచారంతో ఎస్‌ఓటీ పోలీసులు కార్లను పట్టుకున్నట్లు తెలిసింది. కార్లలో డబ్బును ఎక్కడికి తరలిస్తున్నారనే విషయాలు మాత్రం తెలియలేదు. కార్లు పట్టుబడింది ఓ మంత్రి డెయిరీ ఫాం పక్కనే కావడం విశేషం.

ప్రచారంలో సొమ్మసిల్లిన ఎమ్మెల్సీ కవిత



రాయికల్(జగిత్యాల): జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం మధ్యాహ్నం స్పృహ తప్పి కింద పడిపోయారు. ఈ ఘటన రాయికల్ మండలం ఇటిక్యాలలో ప్రచారం చేస్తుండగా జరిగింది. వెంటనే అక్కడే ఉన్న డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, డాక్టర్ సంజయ్‌కుమార్ ఆమెకు ప్రథమ చికిత్స చేశారు. డీహైడ్రేషన్‌తోనే కవిత పడిపోయారని తెలిపారు. కొద్దిసేపటికి తేరుకున్న కవిత తిరిగి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అంతకుముందు రాయికల్ మండలంలోని మైతాపూర్, ఇటిక్యాల, తాట్లవాయి, కట్కాపూర్‌లో కవిత మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోదీ అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు.



కెప్టెన్ చాచా నెహ్రూ

మన దేశ తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూకు ఆటలు అంటే అందులోనూ క్రికెట్ అంటే చాలా ఇష్టం. ఇష్టమే కాదు బ్రహ్మాండంగా ఆడతాడని పేరు కూడా. ప్రధాని అయిన తరువాత కూడా క్రికెట్‌పై ఆయన అభిమానం తగ్గలేదు. 1953లో బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ వరద బాధితుల కోసం ఢిల్లీలో ఛారిటీ క్రికెట్ మ్యాచ్ జరిగింది. ప్రైమ్ మినిస్టర్ వర్సెస్ వైస్-ప్రెసిడెంట్ క్రికెట్ మ్యాచ్ ఇది. నెహ్రూజీ ప్రైమ్‌మినిస్టర్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. చాలా సంవత్సరాల తరువాత బ్యాట్ చేతుల్లోకి తీసుకోవడం ఒక విశేషం అయితే ప్రొఫెషనల్ ప్లేయర్‌లాగా ఆడడం మరో విశేషం.

వైరల్

పంచభూతాలు కూడా ఫైనల్ మ్యాచ్ కోసం ఊపిరి బిగపట్టి ఎదురుచూస్తున్నాయి. మరి సోషల్ మీడియా గమ్మున ఉంటుందా? అక్కడ సందడే సందడీ. అందులో నుంచి కొంచెం..

నయనానందకర క్రికెట్ చిత్రం

మన దేశంలో సినిమాలకు ఎంత క్రేజ్ ఉందో క్రికెట్‌కు అంతే క్రేజ్ ఉంది. ఈ రెండు క్రేజ్‌లను కలిపితే సూపర్ హిట్టే అనుకుంటూ క్రికెట్ ప్రధానంగా, క్రికెటర్ల జీవితకథల ఆధారంగా ఎన్నో సినిమాలు వచ్చాయి. అందులో కొన్ని...

22 యార్డ్స్, 83, 1983, ఆల్ రౌండర్, బియాండ్ ఆల్ బౌండ్రీస్, లగాన్, ఇక్బాల్, దిల్ బోలే హడిప్పా, పాటియాల హౌజ్, ఫెరారీ కీ సవారీ, కై పో చే, ఎంఎస్ ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరీ, అజార్, జెర్సీ, సచిన్: ఏ బిలియన్ డ్రీమ్స్ (డాక్యుమెంటరీ స్పోర్ట్స్ ఫిల్మ్), వరల్డ్ కప్ 2011, హాట్రిక్ (స్పోర్ట్స్ కామెడీ ఫిల్మ్), గాడ్ ఆఫ్ క్రికెట్ (బయోపిక్ స్పోర్ట్స్ ఫిల్మ్), గోల్కొండ హైస్కూల్.


- స్పోర్ట్స్ కామెడీ యాక్షన్ ఫిల్మ్ ఫ్రెండ్షిప్ (2021)లో హర్భజన్ సింగ్ 'భజ్జీ' అనే పాత్రలో నటించాడు.
- వెంకటేష్ నటించిన 'వసంతం' సినిమాలో వీవీఎస్ లక్ష్మణ్ గెస్ట్‌రోల్‌లో కనిపిస్తాడు.




'వసంతం' చిత్రంలో వివిఎస్ లక్ష్మణ్, వెంకటేశ్

యస్... ఏనుగే గెలిపించింది!

'మిత్రులారా ఈ పుస్తకం చదవండి. క్రికెట్‌కు సంబంధించి సకల వివరాలు, విశేషాలు, వినోదాలు, గణంకాలు... ఇలా ఎన్నో తెలుసుకోవచ్చు' అని అభిషేక్ ముఖర్జీ, జాయ్ భట్టాచార్య రాసిన 'గ్రేట్ ఇండియన్ క్రికెట్ సర్కస్' పుస్తకం గురించి గత నెలలో రాజకీయ నాయకుడు, రచయిత శశి థరూర్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టాడు. దీని ప్రభావమేమో తెలియదుగానీ చాలామంది ఈ పుస్తకంలోని విషయాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. అందులో కొన్ని...



- 1971లో భారత్, ఇంగ్లాండ్‌ల మధ్య టెస్ట్ మ్యాచ్ జరుగుతున్నప్పుడు వినాయక చవితి వచ్చింది. లండన్‌లోని స్థానిక భారతీయులు చెస్సింగ్టన్ జూ నుండి బెల్లా అనే మూడేళ్ళ ఏనుగును తీసుకువచ్చి స్టేడియం చుట్టూ తిప్పారు. మన జట్టు అద్భుత విజయాన్ని సాధించింది. ఈ ఏనుగు ఆశీస్సుల వల్లే మన జట్టు గెలిచింది అని చాలామంది బలంగా నమ్మారు.
- వన్స్ అపాన్ ఏ టైమ్ ఆస్ట్రేలియాలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో కపిల్‌దేవ్ షాట్‌కు ఒక సీగల్ చనిపోయింది. (మనస్తాపానికి గురైన కపిల్ ఈ బాధ నుంచి కోలుకోవడానికి గ్లాసు నీళ్లు కావాలని కోరాడని. ఆస్ట్రేలియా కెప్టెన్ ఎలన్ బోర్డర్ తిరస్కరించాడని రచయితలు రాశారు)
- చండీగఢ్‌లో జరిగిన లోకల్ మ్యాచ్‌లో ఒక బ్యాట్స్‌మెన్ (పేరు రాయలేదు) సిక్సర్‌కు ఒక గుర్రం చనిపోయింది.
- తన తోటలో పండించిన హైబ్రిడ్ మ్యాంగోకు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండుల్కర్ పేరు పెట్టాడు ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఖలీముల్లా ఖాన్. 'ప్రపంచంలో సచిన్‌లాంటి ప్లేయర్ మరొకరు లేరు. అందుకే హైబ్రిడ్ మ్యాంగోకు ఆయన పేరు పెట్టాను' అంటాడు ఖాన్.
- తీహార్ జైలులోని ఒక బ్లాక్‌కు మనోజ్ ప్రభాకర్ పేరు ఉండేది. మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణంలో మనోజ్ పేరు వినిపించిన తరువాత బ్లాక్‌కు ఆయన పేరును తొలగించారు అధికారులు.



అబ్బే... కవిత్వం కాదండీ!

దిలీప్ వెంగ్‌సర్కార్ నిక్‌నేమ్ కల్నల్. ఈ ఫొటోను చూస్తే కల్నల్ కవిత్వం రాసుకుంటున్నాడేమో అనిపిస్తుంది. అయితే అది నిజం కాదు. ప్లేయింగ్ డేస్‌లో వెంగ్‌సర్కార్ పత్రికలకు కాలమ్ రాసేవాడు. ముంబైలోని వాంఖడే స్టేడియంలో కాలమ్ రాస్తున్నప్పుడు తీసిన ఫోటో ఇది.



అట్లెట్లంటవయ్యా? ఇట్లెట్ల తింటవయ్యా!

1983 క్రికెట్ వరల్ కప్ సమయంలో 'ఇండియా జట్టు గ్రూప్ స్టేజీ దాటి ముందుకు వెళ్లదు' అని రాశాడు విజ్డన్ క్రికెట్ మంత్లీ ఎడిటర్ డేవిడ్ ఫ్రిత్. రాస్తే రాశాడుగానీ ఒక మంగయ్య శపథం కూడా చేస్తూ...'ఈట్ మై వర్డ్స్'లాంటి ఇంగ్లిష్ ఎక్స్‌ప్రెషన్ ఏదో వాడాడు. ఇండియా ప్రపంచ కప్ గెలిచిన తరువాత ఒక పాఠకుడు 'ఇప్పటికీ మీరు మాట మీదే నిలబడతారా?" అని కవ్వించాడు. 'ఏదో మాట వరుసకు అన్నాను లేవయ్యా' అనకుండా మాట మీద నిలబడ్డాడు ఫ్రిత్. మ్యాగజైన్‌లో ప్రచురితమైన వ్యాసం కాగితాన్ని కెమెరా ముందు తిన్నాడు.

అహ్మదాబాద్ పంట పండింది.
ఆదివారం జరగనున్న ఇండియా– ఆస్ట్రేలియా వరల్డ్‌కప్ వన్‌డే క్రికెట్ ఫైనల్స్ సందర్భంగా ఆ నగరంలోని నరేంద్ర మోడీ స్టేడియం జాతీయ, అంతర్జాతీయ విమానాలు అభిమానులతో దిగనున్నాయి. మరి హోటల్ రూమ్‌లు? టికెట్‌లు? ఏవీ దొరకట్లేదు. రేట్లు చూస్తే గుండె గుభేల్స్. ప్రతి విశేషమూ వైరలే.



ఒక రోజు హోటల్ అద్దె లక్షన్నర

'ఆల్ రోడ్స్ లీడ్ టు అహ్మదాబాద్'. క్రికెట్ జ్వరం, క్రికెట్ జలుబు, క్రికెట్ దగ్గు, క్రికెట్ కలవరింతలు, క్రికెట్ స్లీప్ వాక్... ఇవన్నీ ఉన్నవారు లేనివారు కూడా అహ్మదాబాద్‌కు చలో అంటున్నారు. అక్కడ లక్ష మంది పట్టే స్టేడియంలో వరల్డ్ కప్ ఫైనల్స్. ఇండియా వెర్సస్ ఆస్ట్రేలియా. ఎన్నాళ్లకెన్నాళ్లకు.. మనవాళ్లు ఫైనల్స్. ఇది నేరుగా చూడ దగ్గ మేచ్‌యే గాని... టీవీలలో చూడ మ్యాచ్ కాదే... కాదు కాకూడదు అనుకుంటే మరి అహ్మదాబాద్ వెళ్లుట ఎటుల? వెళ్లెను పో అక్కడ ఆశ్రయం పొందుట ఎటుల? పొందెను పో టికెట్ సాధించుట ఎటుల?.. అన్నట్టుగా అందరూ సతమతమవుతున్నారు. అందరి దగ్గరా డబ్బులు ఉన్నాయి. కాని ఫ్లయిట్ టికెట్లు లేవు. ఒకప్పుడు ఢిల్లీ అహ్మదాబాద్ ఫ్లయిట్ టికెట్ మహా అయితే 4000. ఇప్పుడు 25000. అహ్మదాబాద్‌లో అత్యంత ఖరీదైన హోటల్‌లో రూమ్ అరవై వేలు దాకా ఉంటుంది. కాని ఇప్పుడు మామూలు హోటల్‌లో కూడా లక్షన్నర అడుగుతున్నారు. ఇస్తామన్నా దొరకడం లేదు. స్టేడియంలో అడుగు పెట్టడానికి 2000 టికెట్ 34 వేలకు అమ్ముతున్నారు. 2500 టికెట్ 42 వేలు. పదివేల టికెట్ అయితే లక్షా అరవై రెండు వేలు. మన దేశం నుంచే కాదు విదేశాల నుంచి కూడా అభిమానులు నేరుగా అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అవుతుండటం వల్ల అక్కడ స్ట్రీట్ ఫుడ్డు, రెస్టరెంట్ బిజినెస్, క్యాబ్‌ల వాళ్లు ఆటోల వాళ్లు అందరూ రాత్రికి రాత్రి కుబేరులు అయ్యేలా ఉన్నారు. గుడ్. నగరాలకు ఇలాంటి జ్ఞాపకాలు ఉండాలి.

100 కోట్ల జాతకం ఎలా ఉందో!

చూడండి తమాషా. 'ఆస్ట్రోటాక్' యాప్ ప్రవేశపెట్టి, దేశ విదేశాలలో ఉన్న భారతీయులు ఓలా క్యాబ్ బుక్ చేసుకున్నట్టుగా జ్యోతిష్యుణ్ణి బుక్ చేసుకునేలా చేసి కోట్లు గడించిన ఆ యాప్ ఫౌండర్ పునీత్ గుప్తాకు ఫైనల్స్ జాతకం ఏమిటో కచ్చితంగా తెలియదు. 'రేపు ఇండియాదే గెలుపు. మా ఆస్ట్రోటాక్ జోస్యం నిజం అవుతుంది చూడండి' అనట్లేదు అతడు. 'ఇండియా కనుక కప్పు గెలిస్తే మా యాప్ యూజ్ చేసేవారికి 100 కోట్లు పంచుతా' అంటున్నాడు. 2011లో ఇండియా వరల్డ్ కప్‌లో గెలిచినప్పుడు తాను కాలేజీ చదువులు చదువుతున్నానని, ఇప్పుడు సంపాదించాను కనుక ఆ సంతోషాన్ని 100 కోట్లు పంచి పంచుకుంటానని అంటున్నాడు. ఏమో మన జాతకం ఎలా ఉందోనని ఆస్ట్రోటాక్ యూజర్లు ఆశగా చూస్తున్నారు. ఇతగాడు ఇలాంటి వాగ్దానాలు చేస్తుంటే మనవాళ్లు కప్పు కొడితే ఫలానా బీచ్‌లో బట్టలు విప్పుతానని ఒక హీరోయిన్ హల్‌చల్ చేసింది. ఇక మొక్కులు, పొట్టేళ్లు ఎంతమంది అనుకున్నారో తెలియదు. కమాన్ ఇండియా! జాతకం తిరగరాయి.



పునీత్ గుప్తా

సినిమా



ముత్తు మళ్లీ వస్తున్నాడు

పాతికేళ్ల క్రితం రజనీకాంత్ నటించిన సూపర్ హిట్ చిత్రాల్లో 'ముత్తు' (1995) ఒకటి. రజనీకాంత్ మాస్ యాక్షన్, కామెడీ, చిత్రకథానాయిక మీనాతో 'థిల్లానా.. థిల్లానా..' అంటూ చేసిన డ్యాన్స్ ఆయన అభిమానులతో పాటు ఇతర ప్రేక్షకులనూ ఆకట్టుకున్నాయి. కేఎస్ రవికుమార్ దర్శకత్వంలో రూపొందిన 'ముత్తు' మళ్లీ తెరపైకి రానున్నాడు. డిసెంబర్ 12న రజనీకాంత్ బర్త్ డే సందర్భంగా పది రోజుల ముందు (డిసెంబర్ 2) ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ, కర్ణాటక.. ఈ నాలుగు ప్రాంతాల్లోని థియేటర్లలో 'ముత్తు' మళ్లీ విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్.



● కంగనా రనౌత్, రజనీకాంత్

అనుకోని అతిథి

బాలీవుడ్ నటి కంగనా రనౌత్‌ను సర్‌ప్రైజ్ చేశారు సూపర్ స్టార్ రజనీకాంత్. మాధవన్, కంగనా రనౌత్ ప్రధాన పాత్రల్లో ఏఎల్ విజయ్ దర్శకత్వంలో ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ తెరకెక్కుతోంది. ఈ సినిమా చిత్రీకరణ చెన్నైలో ప్రారంభమైంది. ఈ సినిమా సెట్స్‌ని అతిథిలా సందర్శించారు రజనీకాంత్. ఆ ఫోటోను కంగనా రనౌత్ షేర్ చేశారు. ''మా సినిమా తొలి రోజే గాడ్ ఆఫ్ ఇండియన్ సినిమా తలైవర్ (రజనీకాంత్‌ను ఉద్దేశించి..) మా సినిమా సెట్స్‌కు వచ్చి సర్‌ప్రైజ్ ఇచ్చారు. మేం థ్రిల్ అయ్యాం. మాధవన్ త్వరలోనే సెట్స్‌లో జాయిన్ అవుతారు'' అని పేర్కొన్నారు కంగనా. ఈ సందర్భాన్ని ఉద్దేశిస్తూ..''అద్భుతమైన ప్రారంభం'' అని మాధవన్ ట్వీట్ చేశారు. ఇక హిందీ చిత్రం 'తను వెడ్స్ మను రిటర్న్స్' (2015) తర్వాత మాధవన్, కంగనా రనౌత్ కలిసి నటిస్తున్న చిత్రం ఇదే కావడం విశేషం.

జీబ్రాకి బైబై



● సత్యదేవ్, ధనుంజయ, ఈశ్వర్, ఎస్ఎన్ రెడ్డి

సత్యదేవ్, డాలీ ధనుంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జీబ్రా'. 'లక్ ఫేవర్స్ ది బ్రేవ్' అనేది ట్యాగ్‌లైన్. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిసినాటో హీరోయిన్లుగా నటించారు. ఎస్ఎన్ రెడ్డి, ఎస్. పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి, యూనిట్ సభ్యులు బై బై చెప్పుకున్నారు. ''వాస్తవ ఘటనల స్ఫూర్తితో ఈ సినిమాను తెరకెక్కించాం. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను విడుదల చేస్తాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: రవి బస్రూర్, సహ–నిర్మాత: శ్రీ లక్ష్మి.



నన్ను రీప్లేస్ చేస్తారేమో అనుకున్నా! - రాహుల్ విజయ్

రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్, శ్రీకాంత్ ప్రధాన పాత్రధారులుగా, వరలక్ష్మీ శరత్ కుమార్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. తేజా మార్ని దర్శకత్వంలో 'బన్నీ' వాసు, విద్యా కొప్పినీడు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో రాహుల్ విజయ్ మాట్లాడుతూ– ''ఈ సినిమాలో కానిస్టేబుల్ రవి పాత్రలో నటించాను. ఎస్ఐ రామకృష్ణగా శ్రీకాంత్‌గారు, కానిస్టేబుల్ కుమారిగా శివానీ రాజశేఖర్ నటించారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న కోట బొమ్మాళి అనే ఊర్లోని పోలీస్‌స్టేషన్‌లో ఏం జరిగింది? అన్నది ఈ సినిమా కాన్సెప్ట్. మలయాళ చిత్రం 'నాయట్టు'కు 'కోట బొమ్మాళి పీఎస్' రీమేక్. అయితే నా పాత్రపై ఏ ప్రభావం ఉండకూడదని 'నాయట్టు' పూర్తి చిత్రం నేను చూడలేదు. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా ఈ సినిమా స్క్రీన్‌ప్లే రేసీగా ఉంటుంది. చివరి 20 నిమిషాలు చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. ఇక ఈ సినిమాలోని 'లింగిడి..' పాటకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ పాటతోనే మరింత మందికి మేం చేరువ అయ్యాం. గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో మా నాన్నగారు (ఫైట్ మాస్టర్ విజయ్) అసిస్టెంట్ ఫైట్ మాస్టర్‌గా, ఫైట్ మాస్టర్‌గా చేశారు. అదే బ్యానర్‌లో నేను హీరోగా చేయడం పట్ల ఆయన హ్యాపీగా ఉన్నారు. అలాగే ఈ సినిమా సమయంలో నాకు ప్రమాదం జరిగి, కాలికి దెబ్బ తగిలింది. దీంతో నాలుగు నెలలు విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. ఈ సమయంలో నన్ను రీప్లేస్ చేస్తారేమో? అనుకున్నాను. కానీ 'బన్నీ' వాసు, విద్యాగార్లు నన్ను సపోర్ట్ చేశారు. ఇలాంటి సంస్థలో వర్క్ చేయడం నాకు ఆనందంగా ఉంది. ప్రస్తుతం ఆర్కా మీడియాలో ఓ షో కమిట్ అయ్యాను'' అని చెప్పుకొచ్చారు.

సందేశంతో హెచ్చరిక

అఖిల్ సన్నీ, అజయ్ ఘోష్, సంజయ్ నాయర్, గిడ్డేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'పోలీసు వారి హెచ్చరిక'. బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్ధన్ నిర్మిస్తున్నారు. ''సంఘ విద్రోహ శక్తుల చేతుల్లో చిక్కుకుని అనాథలు నేరస్తులుగా మారే ప్రమాదం ఉందనే సందేశానికి కమర్షియల్ హంగులు మేళవించి ఈ సినిమా తీస్తున్నాం. 50 శాతం చిత్రీకరణ పూర్తయింది. మూడు పాటలు, రెండు ఫైట్స్‌ను చిత్రీకరించాం. డిసెంబరు కల్లా సినిమా షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్లాన్ చేశాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది.



● అజయ్ ఘోష్, అఖిల్ సన్నీ

హెల్త్

విపరీతమైన దగ్గు, ఆయాసాలతో వ్యక్తమయ్యే క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మునరీ డిసీజ్

ఇది పొగచూరడం లాంటి ఏవో అడ్డంకులతో, ఊపిరితిత్తుల్లో వచ్చే సమస్యతో, దీర్ఘకాలం పాటు కొనసాగుతూ బాధితుల్ని వేధించే జబ్బు అని పేరును బట్టి తెలుస్తుంది. దగ్గు, ఆయాసంతో వ్యక్తమయ్యే ఈ సమస్య ప్రధానంగా పెద్దవారినే వేధిస్తుంది. అయితే కొన్ని ప్రత్యేక (జన్యు) కారణాలతో చిన్న వయసువారిలో కూడా కనిపించవచ్చు. పొగతాగే అలవాటుతో పురుషుల్లో, ఇంకా కట్టెల పొయ్యి మీద వంటలు చేస్తూ ఉంటే... ఈ కారణంగా మహిళల్లో ఈ జబ్బు కనిపించే అవకాశాలెక్కువ. అసలే దగ్గుతో ఊపిరి సలపనివ్వని ఈ సమస్య, చలి కాలంలోని చల్లటి వాతావరణానికి మరింత పెచ్చరిల్లే అవకాశం ఉంది. దీని పేరే క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మునరీ డిసీజ్. సంక్షిప్తంగా సీఓపీడీ అని పిలిచే ఈ ఆరోగ్య సమస్యపై అవగాహన కోసమే ఈ కథనం.

దగ్గు ప్రధానంగా లక్షణంగా వ్యక్తమయ్యే సీవోపీడీ సమస్య పెద్దల్లో... అందునా 40 ఏళ్లు దాటిన వారిలో ఎక్కువగా కనిపిస్తుంది. సిగరెట్లూ, బీడీలూ, చుట్టలూ, హుక్కా కాల్చే వారిలో ఇది మరింత ఎక్కువగా కనిపిస్తుంది. వాతావరణ కాలుష్యాల్లో ఉండే దుమ్మూ, ధూళితో పాటు బొగ్గుగనులు, సిమెంట్, టెక్స్‌టైల్స్, రసాయనాల కాలుష్యం వెలువడే పరిశ్రమల దగ్గర ఉండేవారిలోనూ, ఆభరణాలకు పూతపూసే ఎలక్ట్రోప్లేటింగ్ వంటి కార్ఖానాల్లో పనిచేసేవారిలో కూడా ఇది ఎక్కువ.



కారణాలు..

పొగతాగే అలవాటు ఉన్నవారిలో లేదా నిత్యం కాలుష్యాలకు ఎక్స్‌పోజ్ అవుతున్నవారిలో ఊపిరితిత్తుల్లోకి గాలిని తీసుకెళ్లే శ్వాస నాళాలు వాపునకు గురవుతాయి. దాంతో ఊపిరి సరిగా అందదు. లంగ్స్ నిండుగా, కాస్త బరువుగా ఉన్నట్లు అనిపిస్తుంటుంది. ఛాతీ పట్టేసినట్లుగా ఉంటుంది. ఇక ఆస్తమా ఉన్న వ్యక్తులు సరైన చికిత్స తీసుకొని దాన్ని కంట్రోల్‌లో ఉంచుకోని సందర్భాల్లో... దీర్ఘకాలిక దుష్ప్రభావంగా సీవోపీడీ రావచ్చు.

లక్షణాలు..

సీవోపీడీలో దగ్గు, ఆయాసాలు ప్రధాన లక్షణాలు. అయితే తీవ్రతను బట్టి ఇతరత్రా లక్షణాలు కూడా కనిపిస్తాయి. అలా తీవ్రతను బట్టి ఈ వ్యాధిని నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి... గోల్డ్ 1 (మైల్డ్), గోల్డ్ 2 (మోడరేట్), గోల్డ్ 3 (సివియర్), గోల్డ్ 4 (వెరీ సివియర్). ఇక్కడ గోల్డ్ అనేది 'గ్లోబల్ అబ్‌స్ట్రక్టివ్ లంగ్ డిసీజ్' అనే సంస్థకు సంక్షిప్త రూపం. 'గోల్డ్' సంస్థ... సీవోపీడీ మీద పరిశోధనలు చేస్తూ పల్మనాలజిస్టులకు ఎప్పటికప్పుడు సూచనలు అందజేస్తుంది.

సీవోపీడీ అనగానే కేవలం ఊపిరితిత్తుల సమస్య అనే అనుకుంటాం. కానీ బాధితులలో వివిధ అవయవాలకు సంబంధించిన ఇతర సమస్యలూ ఎక్కువే ఉంటాయి. మచ్చుకు... ఆస్టియోపోరోసిస్, హార్ట్ ఫెయిల్యూర్, డయాబెటిస్, కిడ్నీ ఫెయిల్యూర్, కార్పొల్ పల్మొనాలె... మొదలైన సమస్యలతో ఇది కలిసి ఉంటుంది. అందువల్ల ఈ లక్షణాలను గుర్తిస్తూ, చికిత్స అందించాల్సి ఉంటుంది, దీనినే 'సిండమిక్ అప్రోచ్' అంటారు. ఈ నెలలోనే 2024కు సంబంధించిన కొత్త చికిత్స మార్గదర్శకాలను 'గోల్డ్' సంస్థ అందుబాటులోకి తీసుకువచ్చిందని డాక్టర్లు చెబుతున్నారు.


వ్యాధి నిర్ధారణ..

స్పైరోమీటర్ అనే పరికరం సహాయంతో సీవోపీడీని నిర్ధారణ చేస్తారు. దీనితో కొన్ని శ్వాస పరీక్షలు చేసి, సమస్య తీవ్రత ఎంతో తెలుసుకుంటారు. అంటే మైల్డ్, మోడరేట్ లేదా సమస్య తీవ్రం (సివియర్)గా ఉందా అని తెలుసుకుంటారు. ఈ పరీక్షకు ముందరే... బాధితులను వ్యక్తిగతంగా / క్లినికల్‌గా పరీక్షించడంతో డాక్టర్లకు కొంత అవగాహన వస్తుంది. ఇలా చేసే క్లినికల్ పరీక్షల్లో బాధితుల వృత్తి వివరాలూ (ప్రొఫెషనల్ హజార్డ్స్), వారు పనిచేసే చోటు, వారుండే చోట కాలుష్య ప్రభావాలూ, పొగతాగడంలాంటి వారి అలవాట్లు... ఇవన్నీ వ్యాధి నిర్ధారణకు తోడ్పడతాయి.

- ఐఓఎస్ అనే పరికరం ప్రారంభ దశలో ఉన్న సీవోపీడీని గుర్తించడానికి ఉపయోగపడుతుంది.

నివారణ..

పొగతాగే అలవాటు నుంచి దూరంగా ఉండటం / అప్పటికే పొగతాగే అలవాటుంటే వెంటనే మానేయడం మంచి నివారణ. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్తున్నకొద్దీ అది వాయునాళాలను మరింతగా మూసుకుపోయేలా చేస్తుంది. దాంతో శ్లేష్మం /కళ్లె మరింత ఎక్కువగా పెరుగుతూ పోతుంది. ఫలితంగా ఊపిరితిత్తుల్లో ఆక్సిజన్ మోతాదు బాగా తగ్గి, పనిచేసే శక్తి, సామర్థ్యాలు తగ్గుతాయి.



అపోహ-వాస్తవం

ఈ వ్యాధి ఉన్నవారు ఎడతెరిపి లేకుండా దగ్గుతూ ఉంటారు. దాంతో ఇదో అంటువ్యాధిలా అనిపిస్తుంది గానీ నిజానికి ఇది అంటువ్యాధి కానే కాదు.

చికిత్స.. పేరులోనే దీర్ఘకాలిక సమస్య అని చెప్పే ఈ వ్యాధికి చికిత్స కూడా దీర్ఘకాలికంగానే అవసరమవుతుంది. సీవోపీడీ లక్షణాలు కనిపించినప్పుడు దగ్గు కొద్దిగా ఉన్నప్పుడే డాక్టర్‌ను సంప్రదించాలి. లక్షణాలు పెరిగే దాకా ఆగడం లాంటి నిర్లక్ష్యం చేయకూడదు. చికిత్స ఎంత త్వరగా జరిగితే ఫలితాలు అంత బాగుంటాయి, సీవోపీడీని అంత తేలిగ్గా/సమర్థంగా అదుపు చేయవచ్చు. వాయు నాళాలను వెడల్పు చేసేందుకు పీల్చే మందులైన 'బ్రాంకోడయలేటర్స్' (ఇన్‌హేలర్స్ / నెబ్యులైజర్స్)ను ఉపయోగిస్తారు. వాటిని ఉపయోగించగానే అవి శ్వాసనాళాలను వెడల్పు చేసి మరింత హాయిగా, తేలిగ్గా శ్వాస పీల్చుకోడానికి తోడ్పడతాయి. సీవోపీడీకి దీర్ఘకాలం చికిత్స అవసరం కాబట్టి దగ్గు వంటి లక్షణాలు తగ్గుముఖం పట్టగానే వ్యాధి పూర్తిగా తగ్గినట్లుగా అనుకోకూడదు. లక్షణాలు తగ్గినట్లు కనిపిస్తున్నప్పటికీ డాక్టర్లు సూచించినట్లు ఫాలో అప్‌కు వెళ్తూ చికిత్స పూర్తయ్యేవరకు కొనసాగించాలి.



నాన్ ఫార్మలాజికల్ థెరపీ..

సీవోపీడీతో బాధపడేవారిలో ఊపిరితిత్తుల్లో కఫం పేరుకుపోతుంది. దానిని క్లియర్ చేసే ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని డాక్టర్లు సూచించిన విధంగా వాడాల్సి ఉంటుంది.

హోమ్ ఆక్సిజన్ థెరపీ: ఇది చికిత్సలో మరో ప్రక్రియ. తీవ్రతను బట్టి అవసరం ఉన్నవారికి 19 గంటల పాటు ఇంటి దగ్గరే ఆక్సిజన్ వాడాల్సి ఉంటుంది.

పల్మునరీ రీ–హ్యాబిలిటేషన్:

ఇది చికిత్సలో ఇంకో ప్రక్రియ. తేలిక నుంచి ఓ మోస్తరు వరకు అవసరమున్న వ్యాయామాలు (పర్స్ లిప్ బ్రీతింగ్), అబ్డామినల్ బ్రీతింగ్‌తో పాటు చిన్న బరువులతో కండరాలను బలంగా చేసే (మజిల్ స్ట్రెంతెనింగ్) వ్యాయామాలు చేయడం అవసరం.



డా॥ విజయకుమార్ చెన్నంశెట్టి
సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్

“ భావోద్వేగాలపరంగా చూస్తే ఇది చాలా పెద్ద క్షణం అనడంలో సందేహం లేదు. ఫైనల్ మ్యాచ్ ప్రాధాన్యత ఏమిటో నాకు బాగా తెలుసు. కఠోర శ్రమ తర్వాత ఇక్కడి వరకు వచ్చాం. అయితే ఈరోజు ఎంతో ప్రత్యేకమనే ఆలోచనను పక్కన పెట్టి నాతో పాటు మిగతా సహచరులంతా ఆటపై మాత్రమే దృష్టి పెట్టడం అవసరం. మ్యాచ్ గెలిస్తే మంచిదే కానీ అనవసరంగా ఒత్తిడి పెంచుకోను. ఈ ప్రయాణాన్ని బాగా ఆస్వాదించా. కీలక సమయాల్లో ఒత్తిడిని అధిగమించి బాగా ఆడటం ముఖ్యం. డ్రెస్సింగ్ రూమ్‌లో కూడా ప్రశాంతంగా ఉండేందుకే ప్రయత్నిస్తున్నాం. మ్యాచ్ రోజున పిచ్‌ను చూసిన తర్వాతే ఏం చేయాలనేది నిర్ణయిస్తాం. 2011లో నాకు ఏం జరిగిందనేది ఇప్పుడు అనవసరం. కానీ ఈ వయసులో ఫైనల్ మ్యాచ్‌కు సారథిగా వ్యవహరించడం సంతోషంగా ఉంది. ఇది సాధ్యమవుతుందని నేనెప్పుడూ ఊహించలేదు. –రోహిత్ శర్మ, భారత కెప్టెన్

ఆరంభంలో మా ఆట తర్వాత మేం అన్నీ సమీక్షించుకొని విజయాల బాట పట్టాం. అది మాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ప్రత్యర్థికి సవాల్ విసరాలంటే మా అత్యుత్తమ దశలోనే ఉండాల్సిన అవసరం లేదు. మేం విజయానికి దారులు వెతుక్కోగలం. ఇప్పుడు ఆడుతున్నవారెవరూ అప్పుడు లేరు కాబట్టి 2003 గురించి ఆలోచన అనవసరం. అయితే మైదానంలో 1 లక్షా 30 వేల మంది ప్రేక్షకులు ఉంటారని, వారంతా భారత్‌కే మద్దతిస్తారని మాకు తెలుసు. ఓటమి లేకుండా దూసుకుపోతున్న అలాంటి జట్టును నిలువరించి స్టేడియాన్ని నిశ్శబ్దంగా మార్చాలని కోరుకుంటున్నాం. అదే జరిగితే అంతకు మించిన సంతృప్తి ఉండదు. –ప్యాట్ కమిన్స్, ఆస్ట్రేలియా కెప్టెన్

44 వన్డేల్లో భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించిన మ్యాచ్‌లు. ఇందులో భారత్ 34 మ్యాచ్‌ల్లో గెలిచింది. 9 మ్యాచ్‌ల్లో ఓడింది. ఒక మ్యాచ్ రద్దయింది.

14 వన్డేల్లో ఆస్ట్రేలియా జట్టుకు కమిన్స్ కెప్టెన్‌గా వ్యవహరించిన మ్యాచ్‌లు. ఇందులో ఆస్ట్రేలియా 11 మ్యాచ్‌ల్లో గెలిచింది. 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది.

చక్ దే ఇండియా...

నేడు వన్డే ప్రపంచకప్ ఫైనల్
ఆస్ట్రేలియాతో భారత్ ‘ఢీ’

మూడో టైటిల్‌పై టీమిండియా గురి
ఆరో ట్రోఫీ వేటలో ఆసీస్
హోరాహోరీ పోరుకు సర్వం సిద్ధం

మధ్యాహ్నం 2 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లలో ప్రత్యక్ష ప్రసారం

రోహిత్ మెరుపు ప్రదర్శనలు... కోహ్లి అద్భుత బ్యాటింగ్ విన్యాసాలు... శ్రేయస్, రాహుల్ దూకుడు... షమీ వికెట్ల వరద... జడేజా ఆల్‌రౌండ్ ప్రదర్శన... గత పది మ్యాచ్‌లలో ఇవన్నీ అభిమానుల మనసుల్లో ముద్రించుకుపోయాయి... ఇప్పుడు మరొక్కసారి ఇలాంటి ఆట కావాలి... టోర్నీ ఆసాంతం చూపించిన ఎదురులేని ప్రదర్శనను ఇంకోసారి చూపించి మరెప్పటికీ మరచిపోలేని చిరస్మరణీయ జ్ఞాపకంగా మిగల్చాలి.

ఏకంగా పది విజయాలు... ప్రపంచకప్ లీగ్ దశలో తొమ్మిది మంది ప్రత్యర్థులపై తిరుగులేని ఆధిపత్యం... సెమీఫైనల్లోనూ అదే జోరు... ఇంత అసాధారణ ఆటతో టీమిండియా ఫైనల్ చేరుతుందని ఎవరూ ఊహించలేదు. కానీ రోహిత్ శర్మ బృందం దానిని చేసి చూపించింది. ఒక్క ఓటమి లేకపోవడమే కాదు...అసలు లోపమే లేని దుర్భేధ్యమైన ఈ జట్టు విశ్వ విజేతగా నిలవాలి.

ఒకరు, ఇద్దరో కాదు... భారత జట్టులో ఒకరికి తీసిపోని విధంగా మరొకరి ప్రదర్శన కొనసాగింది. ఏ ఒక్క ఆటగాడిపైనో ఆధార పడకుండా సమష్టితత్వంతో జట్టు విజయాలు అందుకుంది... అదే ఇప్పుడు జట్టు బలం... ఎవరూ విఫలమైనా నేనున్నానంటూ జట్టు కోసం తర్వాతి ఆటగాళ్లు సిద్ధమయ్యారు. ఇదే ఆట ఇప్పుడు ప్రపంచకప్ గెలిపించాలి... కోట్లాది అభిమానుల ఆశలను నిజం చేయాలి.

అయితే ఎదురుగా ఉన్నది మామూలు జట్టు కాదు... ఐదుసార్లు విశ్వవిజేతగా నిలవడం మాత్రమే కాదు... అంగుళం అవకాశం లేని చోట నుంచి కూడా అవకాశాలు సృష్టించుకొని ప్రత్యర్థిని పడగొట్టగల నైపుణ్యం ఉన్న ఆస్ట్రేలియా... ఈ టోర్నీలోనూ ఆరంభంలో తడబడిన ఆ జట్టు తర్వాత తనేంటో చూపించింది... ఒత్తిడి అనే పదానికి అర్థం తెలియని కంగారూలను భారత్ అడ్డుకోవాలి.

చివరగా... ప్రతీకారం అనే మాటకు క్రికెట్ భాషలో అర్థం తీసుకుంటే అదే ప్రత్యర్థిని అదే తరహా వేదికపై అదే స్థాయిలో ఓడించాలి... అలా చూస్తే 2003లో ఆస్ట్రేలియా చేతిలో ఫైనల్లో ఓడిన భారత్‌కు 20 ఏళ్ల తర్వాత దక్కిన అవకాశమిది... ఆసీస్‌ను పడగొట్టి మూడోసారి భారత్ విశ్వవిజేతగా నిలవాలని, మైదానంలో లక్ష మంది అభిమానుల సమక్షంలో రోహిత్ శర్మ జట్టు ప్రపంచకప్‌ను సగర్వంగా ఎత్తుకోవాలని యావత్ భారతం ఆశిస్తోంది.



అహ్మదాబాద్: వన్డే వరల్డ్ కప్–2023 ఆఖరి సమరానికి రంగం సిద్ధమైంది. 45 రోజుల్లో 48 మ్యాచ్‌ల తర్వాత ఇప్పుడు జగజ్జేతను తేల్చే తుది పోరుకు సమయం వచ్చేసింది. సొంతగడ్డపై అసంఖ్యాక అభిమానుల ఆశల పల్లకిని మోస్తూ మూడో టైటిల్‌పై దృష్టి పెట్టిన భారత జట్టు ఫైనల్లో భారీ అంచనాలతో బరిలోకి దిగుతోంది. నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లో ఫేవరెట్‌లలో ఒకటిగా భావించిన మరో టాప్ జట్టు ఆస్ట్రేలియాతో భారత్ తలపడనుంది. బలాబలాలు, ఫామ్ దృష్ట్యా సహజంగానే భారత్ వైపే మొగ్గు కనిపిస్తుండగా... నాకౌట్ మ్యాచ్‌లలో తమ ఆటను రెట్టింపు స్థాయికి తీసుకెళ్లే ఆసీస్ కూడా సర్వసన్నద్ధమైంది. ఇరు జట్ల మధ్య జరిగిన లీగ్ మ్యాచ్‌లో భారత్ విజయంతో పైచేయి సాధించినా... ఆరంభ దశలో ఆసీస్ కూడా పదునైన బౌలింగ్‌తో ఆధిపత్యం చూపించగలిగిందనేది వాస్తవం. అన్ని రకాలుగా హోరాహోరీగా సాగే అవకాశం ఉన్న ఈ పోరును గెలిచే వరల్డ్ చాంపియన్ ఎవరనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది.

అదే జట్టుతో...

టోర్నీలో తొలి నాలుగు మ్యాచ్‌ల తర్వాత భారత్ తమ తుది జట్టును మార్చింది. గత ఆరు మ్యాచ్‌లలో అదే టీమ్ ప్రత్యర్థి జట్లను ఓడించింది. ఫలితాలు అద్భుతంగా రావడంతో పాటు ప్రతీ ఆటగాడు తనదైన రీతిలో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. కాబట్టి తుది జట్టును మార్చాల్సిన అవసరమే రాలేదు. బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లి 711 పరుగులతో శిఖరాన ఉండగా, రోహిత్ శర్మ ఏకంగా 125 స్ట్రయిక్‌రేట్‌తో 550 పరుగులు చేశాడు. ఆరంభంలో తడబడిన శ్రేయస్ అయ్యర్ ఆ తర్వాత చెలరేగి 526 పరుగులు సాధించాడు. డెంగీ జ్వరం కారణంగా తొలి రెండు మ్యాచ్‌లకు దూరమైనా... ఆ తర్వాత కూడా నాలుగు అర్ధ సెంచరీలు సాధించి వందకు పైగా స్ట్రయిక్‌రేట్‌తో ఆడుతున్న శుబ్‌మన్ గిల్ కూడా రోహిత్‌కు సరైన ఓపెనింగ్ జోడీగా నిలిచాడు. కేఎల్ రాహుల్ కీలక దశలో తన విలువేమిటో చూపించగా... సూర్యకుమార్ కూడా అవకాశం దక్కితే చెలరేగిపోగలడు. ఇలాంటి టాప్–6 బ్యాటింగ్ దళంతో టీమిండియా విజయంపై అంచనాలు పెంచుతోంది. ఆ ఆర్డర్‌ను నిలువరించడం ఆసీస్‌కు అంత సులువు కాదు. అందరూ వికెట్లు తీయగల సామర్థ్యం ఉన్న ఐదుగురు బౌలర్ల బృందంతో టీమిండియా మరింత బలంగా ఉంది. ఆస్ట్రేలియాతో లీగ్ మ్యాచ్ ఆడని షమీని ఆ జట్టు ఫైనల్లో ఏమాత్రం ఎదుర్కోగలదనేది చూడాలి. బుమ్రా, సిరాజ్ కూడా ఆరంభంలో ప్రత్యర్థిని కట్టిపడేయగలరు. ఇక రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ విసిరే స్పిన్ ప్రశ్నలకు ఆసీస్ వద్ద జవాబు దొరకడం కష్టమే.



ఓపెనర్లే బలం...

వరల్డ్ కప్ తొలి రెండు మ్యాచ్‌లలో ఓడి పేలవంగా కనిపించిన ఆస్ట్రేలియా ఆ తర్వాత ఒక్కసారిగా తమదైన శైలిలో పుంజుకుంది. వరుసగా ఎనిమిది విజయాలు సాధించిన ఆ టీమ్ కూడా ఫైనల్‌కు అన్ని విధాలుగా సన్నద్ధమైంది. టాప్–3లో డేవిడ్ వార్నర్, ట్రవిస్ హెడ్, మిచెల్ మార్ష్‌లు ఒకే తరహాలో విధ్వంసకర బ్యాటింగ్ చేయగల సమర్థులు కావడం జట్టు ప్రధాన బలం. పవర్‌ప్లేలోనే వీరు తమ ఆటతో మ్యాచ్ గమనాన్ని శాసించగలరు. పరిస్థితి మారితే జట్టును ఆదుకునేందుకు తర్వాతి స్థానాల్లో స్పిన్‌ను సమర్థంగా ఎదుర్కోగల స్టీవ్ స్మిత్, లబుషేన్ ఉన్నారు. కనీసం 30 ఓవర్లు దాటాక క్రీజ్‌లోకి వస్తే మ్యాక్స్‌వెల్ మరింత ప్రమాదకరంగా మారిపోగలడు. అయితే గత కొంత కాలంగా కొన్ని మ్యాచ్‌లలో అనూహ్యంగా కుప్పకూలిన రికార్డు కూడా ఆసీస్‌కు ఉంది. దక్షిణాఫ్రికాతో సెమీస్‌లో కూడా ఆ జట్టు బ్యాటింగ్ బలహీనతలు బయట పడ్డాయి. దాంతో అంత ఆసీస్ అభేద్యమైన జట్టేమీ కాదని తేలిపోయింది. ఫైనల్లో దీనిని ఆ జట్టు సవరించుకోవాలి. బౌలింగ్‌లో హాజల్‌వుడ్ మాత్రమే ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచగలుగుతున్నాడు. కమిన్స్ కీలక సమయాల్లో వికెట్లు తీసినా... ఆరంభంలో గతి తప్పి భారీగా పరుగులిచ్చే స్టార్క్ నియంత్రణ పాటించాల్సి ఉంది. ఆడమ్ జంపా స్పిన్ భారత్‌లాంటి జట్టుపై ఏమాత్రం పని చేస్తుందనేది చూడాలి. ఓవరాల్‌గా భారత్‌తో పోలిస్తే ఆసీస్ కాస్త వెనుకబడే ఉంది. కానీ అసలు సమయాల్లో తమలోని పోరాటపటిమను చూపించే తత్వమే ఆ జట్టు బలం.

పిచ్, వాతావరణం

సాధారణ బ్యాటింగ్ పిచ్. పూర్తిగా అటు బ్యాటింగ్‌కు గానీ, ఇటు బౌలింగ్‌కు కానీ ఏకపక్షంగా స్పందించని పిచ్ ఇది. నిలదొక్కుకుంటే చక్కగా పరుగులు రాబట్టవచ్చు. బౌలర్లు ప్రభావం చూపించేందుకు అవకాశం ఉంది. భారత్, పాకిస్తాన్ మ్యాచ్ ఇదే పిచ్‌పై జరిగింది. మ్యాచ్ రోజు వర్ష సూచన లేదు. ఫైనల్‌కు సోమవారం రిజర్వ్ డే ఉంది.

తుది జట్ల వివరాలు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), గిల్, కోహ్లి, అయ్యర్, రాహుల్, సూర్యకుమార్, జడేజా, షమీ, బుమ్రా, కుల్దీప్, సిరాజ్.
ఆస్ట్రేలియా: కమిన్స్ (కెప్టెన్), వార్నర్, హెడ్, మార్ష్, స్మిత్, లబుషేన్, మ్యాక్స్‌వెల్, ఇన్‌గ్లిస్, స్టార్క్, హాజల్‌వుడ్, జంపా.

104 వన్డే ప్రపంచకప్ టోర్నీల చరిత్రలో (1975–2023) ఆస్ట్రేలియా ఆడిన మొత్తం మ్యాచ్‌లు. ఇందులో 77 మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా గెలిచింది. 25 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ ‘టై’ అయింది. ఒక మ్యాచ్ రద్దయింది.

94 వన్డే ప్రపంచకప్ టోర్నీల చరిత్రలో (1975–2023) భారత్ ఆడిన మొత్తం మ్యాచ్‌లు. ఇందులో 63 మ్యాచ్‌ల్లో భారత్ గెలిచింది. 29 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ ‘టై’ అయింది. ఒక మ్యాచ్ రద్దయింది.

13 వన్డే ప్రపంచకప్ టోర్నీల చరిత్రలో భారత్, ఆస్ట్రేలియా జట్లు ముఖాముఖిగా 13 సార్లు తలపడ్డాయి. భారత్ 5 మ్యాచ్‌ల్లో, ఆస్ట్రేలియా 8 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. అహ్మదాబాద్‌లో ఈ రెండు జట్ల మధ్య మూడు మ్యాచ్‌లు జరిగాయి. 2 మ్యాచ్‌ల్లో భారత్, 1 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా గెలిచాయి. అహ్మదాబాద్‌లోనే జరిగిన 2011 ప్రపంచకప్ క్వార్టర్ ఫైనల్లో ఆస్ట్రేలియాపై భారత్ గెలిచి సెమీఫైనల్ చేరింది.

8 ఇప్పటి వరకు జరిగిన 12 వన్డే ప్రపంచకప్ టోర్నీల ఫైనల్స్‌లో ఎనిమిది సార్లు తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు విజేతగా నిలిచింది. నాలుగు సార్లు ఛేజింగ్ చేసిన జట్టు చాంపియన్‌గా నిలిచింది. ఆస్ట్రేలియా జట్టు 3 సార్లు తొలుత బ్యాటింగ్ చేసి.. 2 సార్లు ఛేజింగ్‌లో... భారత జట్టు ఒకసారి తొలుత బ్యాటింగ్ చేసి, మరొకసారి ఛేజింగ్‌లో గెలిచింది.

3 గత మూడు వన్డే ప్రపంచకప్ టోర్నీ టైటిల్స్‌ను ఆతిథ్య జట్లే సొంతం చేసుకున్నాయి. 2011లో భారత్, 2015లో ఆస్ట్రేలియా, 2019లో ఇంగ్లండ్ జట్లు విజేతగా నిలిచాయి.

359 వన్డే ప్రపంచకప్ క్రికెట్ టోర్నీ ఫైనల్స్‌లో నమోదైన అత్యధిక టీమ్ స్కోరు. భారత జట్టుతో జొహానెస్‌బర్గ్‌లోని వాండరర్స్ స్టేడియంలో జరిగిన 2003 ప్రపంచకప్ ఫైనల్లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా 50 ఓవర్లలో 2 వికెట్లకు 359 పరుగులు చేసింది. ఈ మెగా ఈవెంట్ ఫైనల్స్‌లో అత్యల్ప స్కోరు చేసిన జట్టుగా పాకిస్తాన్ నిలిచింది. 1999 ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియాతో లార్డ్స్ మైదానంలో తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ 39 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌటైంది. ఓవరాల్‌గా 12 ప్రపంచకప్ ఫైనల్స్‌లో 300 అంతకంటే ఎక్కువ స్కోరు చేసిన ఏకైక జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది.

ఇటు ఫైనల్... అటు జిగేల్!

ఆట మొదలవ్వాలంటే ముందు టాస్ పడాలి. కానీ ఈ టాస్ కంటే ముందు కనువిందు చేసే విన్యాసాలెన్నో నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఆద్యంతం రంజింపచేసేలా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రత్యేక ఏర్పాట్లు, అరుదైన ఘట్టాలు ఆవిష్కరించనుంది.

అహ్మదాబాద్: భారత్, ఆస్ట్రేలియాల మధ్య నేడు నరేంద్రమోదీ స్టేడియంలో జరిగే ఫైనల్ పోరు వికెట్లు, మెరుపులతోనే కాదు... మిరుమిట్లు, వెలుగుజిలుగులతో నెక్స్ట్ లెవెల్ వినోదాన్ని పంచేందుకు సిద్ధమైంది. ఆటకుముందే ఎయిర్‌షో, ఆట మధ్యలో లేజర్ షో, సంగీత విభావరి ఆఖర్లో కనివినీ ఎరుగని రీతిలో బాణాసంచా మిరుమిట్లు ఆకాశానికి పందిరి పరచనుంది.

వైమానిక ‘షో’కులద్దుకొని

ఆట ప్రారంభానికి ముందు ఎంతో హంగామా మైదానంలో నడువనుంది. నేలని టాస్ నాణెం ముద్దుపెట్టుకుంటే... నింగిని ఎయిర్ షో సెల్యూట్ చేస్తుంది. భారత వైమానిక దళానికి చెందిన ‘ది సూర్యకిరణ్ ఏరోబాటిక్’ టీమ్ ఆకాశంలో విన్యాసాలతో అలరించనుంది. తొమ్మిది ప్రత్యేక ఫ్లైట్లతో పది నిమిషాల పాటు ఈ ఎయిర్ షో ప్రేక్షకుల్ని ఆకట్టిపడేయనుంది. దీనికి సంబంధించి శుక్ర, శని వారాల్లో రిహార్సల్స్ కూడా పూర్తిచేశారు.

చాంపియన్ కెప్టెన్లకు సలామ్



ఇంతకుముందెపుడు జరగని విధంగా... ప్రపంచకప్ చరిత్రలోనే నిలిచిపోయే మధురఘట్టానికి చాంపియన్ కెప్టెన్లు విశిష్ట అతిథులు కానున్నారు. 1975,



1979, 1983, 1987, 1992, 1996, 1999, 2003, 2007, 2011, 2015, 2019... ఈ పన్నెండు ప్రపంచకప్‌ల విజయసారథులకు విశేషరీతిలో బ్లేజర్లు, జ్ఞాపికలతో సత్కరించే కార్యక్రమం జరుగనుంది.

ప్రీతమ్ గానాబజానా

‘ధూమ్’ సిరీస్‌లకే ధూమ్ మచాలేతో సినీప్రియుల్ని వెర్రెక్కించిన ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ప్రీతమ్ ఆధ్వర్యంలో 500 పైచిలుకు కళకారులతో నిర్వహించబోయే ఆటపాట స్టేడియాన్ని హోరెత్తించనుంది. భారతీయ సంప్రదాయ నాట్యం, నృత్యరీతులు, డాన్సులు జేజేలు పలికే విధంగా కళాకారుల బృందం రిహార్సల్స్‌లో చెమటోడ్చింది.

లేజర్ షో...డ్రోన్ వీజువల్ వండర్స్

దేనికదే సాటి అన్నచందంగా ఇన్నింగ్స్ బ్రేక్‌లో లేజర్ షో లైటింగ్ విన్యాసాలు ఆకాశాన్ని రంగులమయం చేయనుంది. అలాగే డ్రోన్ వీజువల్ వండర్స్‌తో నింగిలో ప్రపంచకప్‌ను ఆవిష్కృతం చేసే షోపై అందరి దృష్టి పడింది.

తారలు, తారాజువ్వలు

స్టేడియంలో బాలీవుడ్, మాలీవుడ్, టాలీవుడ్ ఇలా ప్రతీ సినీ పరిశ్రమకు చెందిన తారలు స్టేడియంలో ప్రత్యేక ఆకర్షణ కానుండగా... ఆకాశంలో బాణాసంచా వెలుగులు, తారాజువ్వలతో చేసే హంగామా కృత్రిమ చుక్కల్ని చూపనున్నాయి.



6000 మందితో భద్రత

పెద్ద స్టేడియం కావడం... ఫైనల్ పోరు జరగడం... లక్ష పైచిలుకు ప్రేక్షకులండటం... అతిరథమహారథులంతా విచ్చేయనుండటంతో నరేంద్రమోదీ స్టేడియమే కాదు... అహ్మదాబాద్‌పై కూడా డేగకన్ను వేశారు. గుజరాత్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ‘రాష్ట్ర పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, హోంగార్డ్స్, ఇతర సాయుధ బలగాలు కలుపుకొని 6000 పైచిలుకు సిబ్బందితో మోదీ స్టేడియాన్ని పహారా కాస్తున్నారు. మూడు వేల మంది అయితే స్టేడియం లోపలే అప్రమత్తంగా ఉంటారు.

4 నుంచి జాతీయ అండర్–13 చెస్ టోర్నీ

సాక్షి, హైదరాబాద్: అఖిల భారత చెస్ సమాఖ్య (ఏఐసీఎఫ్), తెలంగాణ రాష్ట్ర చెస్ సంఘం (టీఎస్‌సీఏ) సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 4 నుంచి 10 వరకు హైదరాబాద్‌లో జాతీయ అండర్–13 చాంపియన్‌షిప్ జరగనుంది. బాలబాలికల విభాగాల్లో జరిగే ఈ టోర్నీకి సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా నిలుస్తుంది. 1–1–2010న లేదా ఆ తర్వాత పుట్టిన వారే ఈ టోర్నీలో ఆడేందుకు అర్హులు. మొత్తం 11 రౌండ్ల పాటు టోర్నీ జరుగుతుంది. రూ. 8 లక్షల ప్రైజ్‌మనీతో టోర్నీ నిర్వహిస్తున్నారు. బాలబాలికల విభాగాల విజేతలకు రూ. 50 వేల చొప్పున అందజేస్తారు. బాలబాలికల విభాగాల్లో టాప్–2లో నిలిచిన క్రీడాకారులు ప్రపంచ అండర్–14 చెస్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఇతర వివరాలకు 7337578899, 7337399299 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని టీఎస్‌సీఏ అధ్యక్షుడు కేఎస్ ప్రసాద్ తెలిపారు.

అవును... ఆయన వద్దే శిక్షణ సాగుతోంది



హైదరాబాద్: ఈ సీజన్ ఆసాంతం నిరాశపరిచిన బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కొత్త సీజన్ కోసం కసరత్తు ప్రారంభించింది. భారత దిగ్గజం, ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ మాజీ చాంపియన్ ప్రకాశ్ పదుకోన్ వద్ద గత ఆగస్టు నుంచి ఆమె శిక్షణ తీసుకుంటోంది. ఈ విషయాన్ని ఆమె నిర్ధారించింది. ‘ప్రకాశ్ సర్ మార్గదర్శనంలో నేను ట్రెయినింగ్ మొదలుపెట్టాను. ఆగస్టులోనే నా శిక్షణ ప్రారంభమైంది. నిజం చెప్పాలంటే ఆయన నాకు కోచింగ్ గురువు కంటే ఎక్కువ. మెంటార్‌గా, మంచి గైడ్‌గా... అంతకు మించి నా నిజమైన శ్రేయోభిలాషిగా ఆయన నా ఆటతీరుకు మెరుగులు దిద్దుతున్నారు. నాలోని పూర్తిస్థాయి నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఆయన ఎంతగానో శ్రమిస్తున్నారు. జపాన్‌లో ఉండగా కేవలం ఒక ఫోన్‌కాల్‌కే ఆయన స్పందించడం... ఇంతలా వ్యక్తిగత శ్రద్ధ కనబరచడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. అందుకు ఆయనకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను’ అని సింధు వివరించింది.

ఫైనల్లో సినెర్



టురిన్ (ఇటలీ): పురుషుల టెన్నిస్ సీజన్ ముగింపు టోర్నీ ఏటీపీ ఫైనల్స్‌లో ఇటలీ ప్లేయర్ యానిక్ సినెర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో సినెర్ 6–3, 6–7 (4/7), 6–1తో డానిల్ మెద్వెదెవ్ (రష్యా)పై గెలిచాడు. తద్వారా ఈ టోర్నీ చరిత్రలో ఫైనల్ చేరిన తొలి ఇటలీ ప్లేయర్‌గా సినెర్ గుర్తింపు పొందాడు. జొకోవిచ్ (సెర్బియా), అల్‌కరాజ్ (స్పెయిన్) మధ్య జరిగే రెండో సెమీఫైనల్ విజేతతో ఫైనల్లో సినెర్ తలపడతాడు.

లెక్‌లెర్క్‌కు పోల్ పొజిషన్



లాస్‌వేగస్ (అమెరికా): ఫార్ములావన్ సీజన్‌లోని 21వ రేసు లాస్‌వేగస్ గ్రాండ్‌ప్రి క్వాలిఫయింగ్ సెషన్‌లో ఫెరారీ జట్టు డ్రైవర్లు చార్లెస్ లెక్‌లెర్క్, కార్లోస్ సెయింజ్ జూనియర్ మెరిశారు. క్వాలిఫయింగ్‌లో లెక్‌లెర్క్ అందరికంటే వేగంగా ల్యాప్‌ను 1ని:32.726 సెకన్లలో ముగించి అగ్రస్థానంలో నిలిచి పోల్ పొజిషన్ సంపాదించాడు. తద్వారా ప్రధాన రేసును లెక్‌లెర్క్ తొలి స్థానం నుంచి ప్రారంభిస్తాడు. ఈ సీజన్‌లో లెక్‌లెర్క్‌కిది ఐదో పోల్ పొజిషన్ కావడం విశేషం. కార్లోస్ సెయింజ్‌కు రెండో స్థానం దక్కినా ప్రధాన రేసులో అతను కొత్త కారుతో బరిలోకి దిగనుండటంతో అతనిపై 10 గ్రిడ్‌ల పెనాల్టీని విధించారు. ఫలితంగా అతను 12వ స్థానం నుంచి రేసును మొదలుపెడతాడు. ఈ సీజన్‌లో 17 విజయాలు సాధించి జోరు మీదున్న వెర్‌స్టాపెన్ మూడో స్థానం పొందాడు. అయితే సెయింజ్‌పై 10 గ్రిడ్‌ల పెనాల్టీ పడటంతో వెర్‌స్టాపెన్ రెండో స్థానం నుంచి రేసును ఆరంభిస్తాడు.

సెమీస్‌లో ఓడిన బోపన్న జోడీ



టురిన్ (ఇటలీ): పురుషుల టెన్నిస్ సీజన్ ముగింపు టోర్నీ ఏటీపీ ఫైనల్స్ డబుల్స్ విభాగంలో రోహన్ బోపన్న (భారత్)–మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ పోరాటం ముగిసింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో బోపన్న–ఎబ్డెన్ ద్వయం 5–7, 4–6తో గ్రానోలెర్స్ (స్పెయిన్)–జెబలాస్ (అర్జెంటీనా) జోడీ చేతిలో ఓడిపోయింది. 79 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బోపన్న జంట 11 ఏస్‌లు సంధించి, ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేసి, తమ సర్వీస్‌ను రెండుసార్లు కోల్పోయింది. సెమీస్‌లో ఓడిన బోపన్న–ఎబ్డెన్ జోడీకి 3,22,000 డాలర్ల (రూ. 2 కోట్ల 68 లక్షలు) ప్రైజ్‌మనీ లభించింది. ఓవరాల్‌గా ఈ సీజన్‌లో బోపన్న–ఎబ్డెన్ జోడీ 21 టోర్నీలు ఆడింది. . ఏడు టోర్నీల్లో ఫైనల్‌కు చేరి రెండు టోర్నీల్లో టైటిల్ సాధించి, ఐదు టోర్నీల్లో రన్నరప్‌గా నిలిచింది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రెడ్డీస్ ఉచిత పెళ్లి చూపులు. కోట్ల ఆస్తులు కల్గి, Govt/Pvt.ఉద్యోగాలు చేస్తున్న రెడ్డి వరులకు రెడ్డి వధువులు (ఇతర వధువులు) కావలెను (no age limit). Call: 9392001961 [HA-14048]

క్రిస్టియన్ మాల/M.Tech/Govt.Asst. ఇంజినీర్/జెన్‌కో/14 Lakhs PA/ 6'ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-14134]

క్రిస్టియన్ మాదిగ/కట్నం ప్రసక్తి లేదు/ B.Tech/Govt. సబ్ ఇంజినీర్/ఎలక్ట్రికల్ Dept/ 90,000/-PM/5'11" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963410191 [HA-14134]

మున్నూరు కాపు/M.Tech, (JNTU)/ Govt. AEE/ ఇరిగేషన్ Dept/15 Lakhs. PA/5'9" ఎత్తు/30 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9912280929 [HA-14134]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/ C.Govt. మెకానికల్ ఇంజినీర్/ రైల్వే/ 80,000/-PM/5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-14134]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తి లేదు/28/ 5'10"/ B.Tech / Govt.AE/ఎలక్ట్రికల్ Dept/1 Lakh. PM/అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14134]

SC మాల/1990/5'8"/B.Tech/SWE/ 2 Lakhs PM/ వెల్ సెటిల్డ్ గల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9949919285 [HA-14048]

డైవర్సీ: 2వ పెళ్ళి 39yr Govt ఎంప్లాయ్ 2,50,000/-(pm) వెల్ సెటిల్డ్, కుల ప్రసక్తి లేని వెల్ సెటిల్డ్ వరుడుకి అందమైన వధువు కావలెను. (పిల్లలు ఉన్నా OK) సంప్ర: 9959815362 [H-793615]

మాదిగ 32/5'.9" B. TECH MBA Govt. Job (DRDO) 15-L P/A Well Settled వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్: 6281925716. [HA-12544]

SC మాల & క్రిస్టియన్/ కట్నప్రసక్తి లేదు/ M.Tech, IT/ C.Govt. A.E.E/ ట్రాన్స్‌కో/ 14 Lakhs. PA/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093 [H-14049]

యాదవ: B.Tech (EEE)/ C.Govt. మేనేజర్/ SBI/ 85000/- PM/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 9515755529 [H-14049]

పాటిల్ (మరాఠి): 35/ 5'5"/ B.Tech (మెకానికల్ ఇంజినీర్స్)/ Pvt. ఎంప్లాయి/ 7 Lakhs. P.A వరునికి తగిన వధువు కావలెను. సంప్ర: 9290166706, 9346522841 [H-14049]

గౌడ: B.Tech/ C.Govt. డిప్యూటీ మేనేజర్/ DRDL/ 90,000/- PM/ 6' ఎత్తు / 28 సం॥ల అందమైన వరునికి అందమైన వధువు కావలెను. Ph: 7032058965 [H-14049]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/ B.Tech / BIG Business *1995/ 5'10"/200Cr *1995/5'9"/500Cr *1990/6'/ 1000Cr *1989/5'11"/500Cr. * Cont: K.C. Reddy- Hyd- Ph: 9347807015/9849321309

Reddy/B.Tech(DAIICT)/MBA(IIM) 1996 /5'6" / 40L/yr/20Cr * IIT / 1994/5'9"/1Cr/yr *BITS/IIM(MBA)/1994/5'11" / 50L/yr/20Cr. * Cont: K.C. Reddy-9347807015

Reddy/B.Tech/NIT/MBA ISB HYD, MBA USA (GOIZUETA Business School) Studying Most Brilliant Boy 1993/5'11"/100Cr Only For Reddys. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech (Business) 1995/6'/150Cr *1994/5'10"/100Cr *1997/5'11"/100Cr * 1997/6'/400Cr *1995/5'8"/250Cr. * Cont: K.C. Reddy /Ph: 9849321309/ 9347807015

Reddy/ Business/ B.Tech / 1991/6'/80Cr *1988/5'8"/200Cr * 1994/5'11"/150Cr *1995/ 5'10"/80Cr *1994/5'11"/250Cr. * Cont :K.C. Reddy/Ph:9849321309/9347807015

Reddy/Business/B.Tech/MBA/1995/6'/100 Cr *1991/5'11"/200Cr *1990/6'/1000Cr *1989/ 5'11"/500Cr *2001/5'8"/1000Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9347807015

Reddy/MBBS/MD/DM/MCH *1995/ 5'10"/ 400Cr*1994/5'10"/75Cr *1993/ 5'10"/50Cr *1989/5'9"/30Cr *1990/ 5'11"/100Cr. * Cont: K.C. Reddy / Ph: 9849321309/9347807015

Reddy/USA Doctor *1990 / 6' / 50Cr *1991/5'10"/ *1989/5'9"/* 1992/5'11"/ *1998/5'8" *1995/5'8" *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech (IIT)/MS/USA *1995/5'7"/ 300K * 1991/5'10"/200Cr *1995/6'/200 K/20Cr *1992/5'11"/400K *1992/6'/330K. *Cont : K.C. Reddy -Mar-Bureau-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/MS/H1/USA *1991/5'11"/ 200Cr *1994/5'10"/150Cr *1997/5'9"/60Cr * 1995/5'9"/50Cr *1991/5'7"/60Cr. * Cont : K.C.Reddy-Hyd- Ph:9849321309/ 9347807015 [P-831]

వరుడు కావలెను

Reddy/ Divorcee / Most Beautiful/ MBA/Vice President to a Company/ Rich Family/1979/5'2"/ * Cont: K.C. Reddy- Hyd Ph: 9347807015

Reddy/ MBBS / MD / Most Beautiful/ 1999/5'4"/200Cr *1994/5'6"/100Cr *1995 /5'3"/50Cr (The only Daughter). * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech/(NIT) Most Beautiful /1998/5'3"/70L/yr/Rich Family/ * M.Sc/ 2000/5'5"/100Cr (The only Daughter) * Cont: K.C. Reddy- Ph: 9347807015

Reddy/Divorcee/ MBBS/MD/1991/5'2"/ 40Cr *B.Tech/1993/10Cr *1988/5'6"/30Cr *1985/5'5"/400Cr *MD/1994/5'5"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/1994/5'5"/15 Cr * 1994/ 5'6"/ 100Cr * 1995/5'8"/100Cr *MS/ 1994/ 5'3"/ 200Cr *1999/5'8"/15Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/ 9849321309

Reddy/B.Tech/1996/ 5'7" / 50Cr *1995/ 5'5"/120Cr *1995/5'5"/70Cr *1993/ 5'3"/ 500Cr *1997/5'4"/150Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/1996 / 5'4"/30Cr * 1998/ 5'5"/ 100Cr *1996/5'7"/40Cr *1995/ 5'7"/ 10Cr *1998/5'4"/30Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/1993/5'6"/50Cr *1990/5'4"/ 50Cr *1992/5'4"/25Cr *1996/5'5"/100Cr/ 1993/5'7"/100Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/ 1992 / 5'3 1/2"/40Cr/ *BA/1988/5'3"/200Cr *B.Tech/1990/ 5'3"/ 50Cr *1987/5'5"/100Cr. * Cont: K.C. Reddy. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA *1994/5'4"/10 Cr *1997/5'5"/10Cr *1997/5'8"/12Cr *1998/ 5'4"/30Cr *1996/5'5"/15Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/ 9347807015

SC మాల: కట్నప్రసక్తి లేదు/ M.Tech/ Govt. గ్రేడ్-I ఆఫీసర్/ ఇరిగేషన్ Dept/ 1,50,000/- PM/ 5'10" ఎత్తు/ 30 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 8897389698 [H-14049]

వైశ్య(డైరెక్ట్) 52/5'3 లేట్ మ్యారేజ్ B.A.,B.L. బిజినెస్ చేస్తున్న వెల్‌సెటిల్డ్ వరునికి వధువు కావలెను. (1లేదా 2వ మ్యారేజి) A.P., W.G.Dist., తణుకు. సంప్ర: 93812 12746. [P-1871]

కమ్మ, 56Y, 5'10H, Fair, NRI Doctor ఇక్కడే స్థిరపడిన అతనికి ఏ బాదర బంధి లేని అందమైన చదువుకున్న 45 సం॥లోపు ఇంట్లో ఉండిపోయే యువతి కావలెను. CNB Ph : 80746 87749 [V-1162484]

రెడ్డి 5'.3", 35yrs, PhD, Govt Teacher, Well Settled. Own House, డిగ్రీ చదివిన అందమైన అమ్మాయి కావలెను. Any Cast. ఫోన్: 6300255702. [HA-12545]

రెడ్డి 28/6'/B.Tech, C.Govt Officer & 30 / 5'8"/ B.Tech (Civil) Govt Engineer Seeks Bride Any Degree. Cont: 9391198332 [HA-788152]

రెడ్డి 28/5'10"/B.Tech, Business, 200 Cr & 27/5'8"/ BBM 500Cr, బిజినెస్ 3 Cr Seeks Bride Any Deg. Cont: 9391198332 [HA-788152]

Brahmin 5'7", 49yrs, Govt Employee, Divorcee with out issue, Wanted any Vegetarian Bride Preferably Brahmin. Ph: 8125609415 [HA-12545]

★★

కుల పట్టింపు లేదు, ఆర్య వైశ్య 32, 5'.6", MBA, 70 వేలు, 1.5 Cr ఆస్తి గల వరుడుకి తగిన వధువు కావలెను. ఫోన్: 8639798537. [P-771189]

కులం శెట్టిబలిజ 2nd మ్యారేజ్, వయస్సు-64 H:5.8, గవర్నమెంట్ ఎంప్లాయి రిటైర్డ్, ఏబాధ్యత లేకుండా వరుడికి 50-55 సం॥లోపు వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు.✆ 77949 11019 [R-1151819]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి LLB, 5'7", Dy Manager, 20 L P/A, 25 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 11", 105 K, H1, 30 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 29, 5' 11", Data Engineer, 13 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 11", Sr Analyst, 50 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, 24, 5' 9", Data Analyst, 85 K, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, M Tech (IIIT), 26, 5' 3", SWE, 30 L P/A, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS, 24, 5' 5", Analyst, 75 K, H1, USA, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE (NIT), MBA, 26, 5' 5", SWE, 12 L P/A. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి Business, BE (BITS), 30, 5' 7", 40 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 9", Apple, 125 K, 50 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 11", PG Doctor, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorcee Business, MBBS, MD, 36, 6', 100 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5'4", SWE, 9.4 L P/A, 3 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 8", Data Engineer, 110 K, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 4", PG Doctor, 15 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MBBS, MD, 32, 5' 2", PG Doctor, 40 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. LETTER


O.C వయస్సు 50 బిజినెస్ వెల్‌సెటిల్ వరుడుకు 45 టు 50 అందమైన O.C వెల్‌సెటిల్ వధువు కావలెను. (డైరెక్ట్) సంప్రదించండి: 9490878646 [P-772929]

క్రిస్టియన్ మాల 40, 6ft, ప్రైవేట్ జాబ్ వరుడికి వధువు కావలెను. కులం, కట్నం పట్టింపులేదు. విడోయర్స్, డైవర్సీస్ వారు కూడా, నో బ్రోకర్స్, జెన్యూన్. సెల్ : 95509 13919 [Y-784389]

డైవర్సీ: 2వపెళ్ళి కుల పట్టింపు లేదు 35yrs Govt ఎంప్లాయ్ 2,00,000/- (pm) వెల్ సెటిల్డ్, ఫ్యామిలీ బిజినెస్ + సొంత ఇల్లు + కార్ అందమైన వధువుకు వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 9133715309 [H-793615]

కాపు/ డైవర్సీ /31y / 5'4"/ M.Tech/ 1.6 L PM/Own Plots & 6 Acers ఫాం ల్యాండ్/గల ఏకైక వధువుకు వరుడు కావలెను. Ph: 6309344166 [H-793532]

వరుడు కావలెను



కులపట్టింపు లేదు: 42yr/5'8" ఎంప్లాయ్ Govt 1లక్ష (PM), 8Cr ప్రాపర్టీ డైవర్సీ వెల్ సెటిల్డ్ గల అందమైన వధువుకి వరుడు కావలెను. 1వ, 2వ పిల్లలు ఉన్నా OK అర్జెంటు మ్యాచ్ సంప్ర: 7286031653 [H-793615]

కుల పట్టింపు లేదు/విడో/46y / GST Officer/ 1L PM/ సొంత విల్లా 20 ఎ॥ ల్యాండ్/ కోట్ల ప్రాపర్టీ గల Well Settled గల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7207586729 [H-793532]

రెడ్డి/విడో/50y/Fair/ఒంగోలు/Govt.Job/Own House Rents Well Settled ఏ బాదర బందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను (పిల్లలున్నా OK) Ph: 7997175138 [H-793532]

రెడ్డి/24y / BE / SWE / 90K PM/ Hyd/ Own Plots & Own House గల సాంప్రదాయ కుటుంబపు వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9553652167 [H-793532]

రెడ్డి/27y / 5'5" / డిగ్రీ/B.Tech / 2.5 L PM / Job in USA గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9848226983 [H-793532]

వడ్డెర/M.Sc / Agri / Govt.AE / అగ్రికల్చర్ Dept / 50,000/-PM / 5'5" ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-14134]

SC హిందూ మాల/B.Tech/C.Govt. Asst. మేనేజర్/కెనరా బ్యాంక్/60,000/-PM/ 5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14134]

SC హిందూ మాదిగ/B.Tech/Govt. Asst.Exg. ఇంజినీర్/మిషన్ భగీరథ/1 Lakh PM / 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-14134]

SC మాల/B.Tech/C.Govt. క్లర్క్ & క్యాషియర్ / SBI / 45000/-PM / 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14134]

క్రిస్టియన్ మాల/25 / 5'3" / B.Tech/ C. Govt. ఆఫీసర్/ఇన్‌కమ్‌టాక్స్ Dept/ 60,000/-PM / అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14134]

రెడ్డి/2nd మ్యారేజ్: కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/వయసు: 30, ఎత్తు: 5'4"/బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) Ph: 9515673252 [HA-14048]

ST ఎరుకల/33Y/5'4"/M.Pharm, 80,000/-PM, తండ్రి ఎరుకల తల్లి మాల కులానికి చెందిన వధువుకు ఎరుకల/మాల/CNB మంచి ఉద్యోగం గల వరుడు కావలెను. డైరెక్ట్ Ph: 9121480206, 8374715348 [HA-14048]

రజక/B.Tech /C.Govt.మేనేజర్/SBI Bank / 65,000/-PM / 5'4"ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 7013449343 [HA-14048]

CNB వెలమ 36/ 5'4"/ 10th (ఇల్లరికం) Any ప్రైవేట్ జాబ్ Any Cast - CNB Ph: 9391198332 [H-788152]

రెడ్డి 26/5'5" / M.Tech, V.Fair, 10 Cr ప్రాపర్టీ India or USA SWE, Govt. & Business also. Cont: 9391198332 [H-788152]

కమ్మ: 50yr/ కులపట్టింపు లేదు/ 2nd మ్యాచ్, Govt ఎంప్లాయ్ 80K (PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 9492081545 [H-793615]

రెడ్డి: 45yr/ కులపట్టింపు లేదు/ఫెయిర్/ Govt ఎంప్లాయ్ 50K (PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ, స & 2సొంత ఇళ్ళు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 8374802603 [H-793615]

రెడ్డి/35yr/5'4"/కుల పట్టింపు లేదు/1st మ్యాచ్/ ఫెయిర్/ MA,B.Ed/Govt.ఎంప్లాయ్ 65K (PM)/వెల్ సెటిల్ ఫ్యామిలీ &సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర: 8008474869 [H-788848]

కుల పట్టింపు లేదు/వయసు: 37yrs/ఎత్తు 5'8" గవర్నమెంటు జాబ్, 1 Lakh జీతం కలిగిన అందమైన అమ్మాయికి వరుడు కావలెను. పిల్లలున్నా OK. Ph: 8019954482 [H-788848]

రెడ్డి/విడో/ 54Y/Kurnool లో సొంత ప్లాట్లు/ Hyd లో సొంత బిజినెస్, రెంట్స్/మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్) 7799083500, 7386660643 [H-788848]

రెడ్డి/(కుల పట్టింపు లేదు)30y/5'3"ఎత్తు/ పెద్ద ప్రాపర్టీ కలిగి తండ్రి లేని వధువుకు 1వ లేదా 2వ వరుడు కావలెను (ఆస్తి పట్టింపు లేదు) Photos whatsapp send me. 9885492498 [H-788848]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc *27/5'4"/MBA *30/ 5'3"/ B.Sc *27/5'2"/ఇంటర్ *32/5'2"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్ / పురోహితులకు త్వరగా కుదుర్చబడును. Ph: 7842635086 [H-788848]

వైశ్య/56y/విడో/5.3/ట్రిప్లే బిజినెస్/Rs. 1,00,000/సొంత ఇల్లు/రెంట్స్ Rs. 50,000 /పిల్లలు లేని ఒంటరి వధువుకి వరుడు కావలెను /కుల ప్రసక్తి లేదు. ఫోన్: 6281731720. [H-793386]

కాపు నాయుడు/విడో/60y/ప్రభుత్వ ఉన్నత ఉద్యోగి/రిటైర్డ్/రెంట్ హౌస్ గల ఒంటరి వధువుకు/కులప్రసక్తి లేని స్నేహ స్వభావం గల వరుడు కావలెను. ఫోన్: 8977079749. [H-793386]

బ్రాహ్మణ /విడో/58y/Very Fair/పెద్దర్/సొంత ఇల్లు/ కమర్షియల్ బిల్డింగ్ & రెంట్/పోలాలు/ఏ బాదరబందీలేని సంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్ సెటిల్డ్ వరుడుకి స్నేహస్వభావం గల వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు. ఫోన్: 7095845789. [H-793386]

కాపు 45y/కుల పట్టింపు లేదు Govt ఎంప్లాయ్/ 1.2 లక్ష (PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & 4 సొంత ఇళ్ళు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 7095282404. [H-793386]

రెడ్డి/53y/విడో /డిగ్రీ/ VRS /సొంత బిజినెస్/ 5 ఎకరాలు ల్యాండ్/ సొంత ఇల్లు గల వధువుకి కుల ఆస్తి పట్టింపు లేని వరుడు కావలెను. ఫోన్: 9703982351. [H-793386]

మాదిగ/25/5'.4" Govt. Job B. TECH MBA 10-L P/A Well Settled అమ్మాయికి తగిన వరుడు కావలెను. ఫోన్: 6281925716. [HA-12544]

IInd Match/42/5'.4" సెంట్రల్ Govt. Job 10-L P/A Own House, ND (Issues) అందమైన వధువుకు అర్థము చేసుకునే (భర్త) వరుడు కావలెను. ఫోన్: 7702195227. [HA-12544]

మాల 25/5'.4" B. TECH MBA Well Settled SWE Job. 9L P/M (Own House) అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9390933661. [HA-12544]

సెకండ్ సంబంధాలు *39 ప్రొఫెసర్, *51, డాక్టరేట్, బిజినెస్, *58, గృహిణి, *36, డాక్టర్, రెడ్డి, *53 కమ్మ జాబ్, *48, కాపు, *58, సింగిల్. ఫోన్: 6304826162 (అన్ని వయస్సుల Matches చూస్తాము). [HA-12545]

రజక: B.Sc/Govt. A.E.O/ అగ్రికల్చర్ Dept/ 40,000/- pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను Ph: 7075953400, 7842467951 [H-14049]

SC మాదిగ & క్రిస్టియన్/ M.Tech(EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/ 65000/- PM/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093, 9703978131 [H-14049]

CNB/ కాపు: లేట్ మ్యారేజ్/45/ 5'1"/ MBBS/ 2 Lakhs pm అందమైన వధువుకు తగిన డాక్టర్/ Govt. ఎంప్లాయి వరుడు కావలెను. Ph: 9247217621 [H-14049]

ఆర్యవైశ్య: 21Y & 23Y & 25Y & 27Y & 29Y & 31Y & 33Y & 35Y & 37Y & 38Y & 39Y & 41Y & 42Y & 44Y & 46Y & 48Y & 50Y & 52Y & 54Y & 56Y & 58Y & 60Y & 61Y & 63Y/కే. సువర్ణగుప్త "మాధవి" (Since : 1998) Ph/ WA: 9291503948 [H-14049]

యాదవ: ఏకైక కుమార్తె /B.Tech/ Govt. RWS. ఇంజినీర్/ 60,000/- (pm)/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963757612 [H-14049]

రెడ్డి 26/5'5"/MD. (Gynic) & 24/ 5'5"/ MD (Radiology) Seeks PG Doctor or Business. Cont:9391198332. [H-788152]

వేదికలు



ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189438]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 [HA-14131]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14133]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14133]

Kamma, Kapu, Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14133]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14133]

Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14133]

ఫాస్ట్ సెటిల్‌మెంట్ కుల పట్టింపు లేని అన్ని కులముల వారికి 1st, IInd సంబంధములు చూడబడును Pvt/SWE/Govt/బిజినెస్ AP+TS సంబంధములు కుదుర్చబడును. ఫోన్: 8897091964. [HA-12544]

వెరిఫైడ్ ట్రస్టెడ్ హై/రిచ్/ఎలైట్ సాఫ్ట్‌వేర్, డాక్టర్, బిజినెస్, NRI, ఉన్నత మ్యాచెస్ మాత్రమే ప్రత్యేకముగా చూడబడును. రిజిస్ట్రేషన్ కోసం వాట్సప్. ఫోన్: 9014842542. [HA-12545]

మధుర మ్యారేజెస్ రెడ్డి కాపు మరియు BC ఇతర కులాల 1వ, 2వ, డాక్టర్స్, ఇంజనీర్స్, Govt, NRI సాఫ్ట్‌వేర్ బిజినెస్ మరియు మీరు కోరిన సంబంధాలు చూడబడును. ఫోన్: 8179241956. [HA-12545]

Fast Settlement-పెళ్లి సంబంధాలు-అన్ని కులాలు-అన్ని ప్రాంతాలు. సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్ VIPవారికిPersonal Service చేస్తాము. పూర్ణ మాట్రిమోని,తిరుపతి, Cont: 7093722724. [T-1969]

ఫ్రీ రిజిస్ట్రేషన్ యాప్‌ని డౌన్లోడ్ చేసుకొని మీకు నచ్చిన పెళ్ళి సంబంధం మీరే చూసుకోండి. www.rohinimarriagelines.com ✆ 94418 29644, 98490 58673, 94407 85888 (W) [B-950]

★★

ఇషిత మ్యారేజ్ బ్యూరో నమ్మకానికి నిదర్శనం క్రిస్టియన్ సంబంధములు చూడబడును. విదేశీ, గవర్నమెంట్, ఎం.బి.బి.ఎస్. సంబంధాలు చూడడం మా ప్రత్యేకత. సంప్ర: 8790135437 [P-772928]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు

3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

AP+TS+Metros: (Chennia + Bengaluru + Delhi + Mumbai) 1800/- for 4 Lines 485/- Extra Line

Telangana: (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line

Andhra Pradesh: (Incl. Hyd) 1350/- for 4 Lines 375/- Extra Line

* Color 25% Extra

గమనిక: ప్రకటనలపై 5% GST అదనం

అనంతపూర్-9912220718 | గుంటూరు - 9912220349 | కర్నూలు - 9010825556 | విజయవాడ - 9912225442 | YSR కడప - 9951602932 | తాడేపల్లిగూడెం-9912220558 | తిరుపతి - 9912220586 | రాజమండ్రి - 9912220358 | నెల్లూరు - 9951602861 | విశాఖపట్నం - 9912220550 | ఒంగోలు - 9912225431 | శ్రీకాకుళం - 9912220343

సాక్షి కార్యాలయంలో లేదా ఫోన్ ద్వారా సంప్రదించగలరు

జగన్ ప్రభుత్వంలోనే ఉద్యోగులకు మేలు

- ఏపీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు



మాట్లాడుతున్న ఏపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జేఏసీ చైర్మన్ బొప్పరాజు

తిరుపతి అర్బన్: గత ప్రభుత్వం కన్నా.. ప్రస్తుత వైఎస్ జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు మంచే చేసిందని ఏపీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు చెప్పారు. తిరుపతి నగరంలో శనివారం ఉద్యోగ సంఘం నేతలతో కలసి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఈ ప్రభుత్వం ఎంతో మేలు చేసిందన్నారు. గతంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బాధ్యతను ఏజెన్సీలకు అప్పగించారని చెప్పారు. ఒక్కో ఉద్యోగికి రూ.10 వేలు కేటాయించి పదిమందికి అవకాశం ఇస్తే.. ఏజెన్సీలు 20 మందిని తీసుకుని ఒక్కో ఉద్యోగికి రూ.5 వేలు ఇచ్చేవారని, అవీ సక్రమంగా ఇచ్చేవి కాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నేరుగా ఉద్యోగులకు జీతం ఇవ్వడం హర్షణీయమని, మరోవైపు వారికి 23 శాతం జీతాలు పెంచడం సంతోషకరమన్నారు. అయినా వారిని శాశ్వత ఉద్యోగులను చేయాలని కోరారు. తప్పుదోవ పట్టించే వారి మాటలను ఉద్యోగులు నమ్మొద్దని సూచించారు. డిసెంబర్ 10వ తేదీన విజయవాడలోని జింఖానా గ్రౌండ్‌లో రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఆ మేరకు అధికారులతో కలసి పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అల్లం సురేష్, ఏపీ రెవెన్యూ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి అశోక్‌రెడ్డి, ఏపీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్‌లు ప్రసంగించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘం నేతలు పాల్గొన్నారు.

మళ్లీ జగనే కావాలి..

- విజయవాడలో కదం తొక్కిన తెలుగు ఐటీ ఉద్యోగులు
- ప్లకార్డులు చేతపట్టి జై జగన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు.. హోరెత్తిన నగరం
- మెట్రో నగరాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చి జగనన్న ప్రగతి పథం ర్యాలీలో హాజరు
- జనసంద్రంగా మారిన బెజవాడ బందరు రోడ్డు

సాక్షి, అమరావతి :రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను ఎలుగెత్తి చాటేందుకు.. ప్రభుత్వంపై చంద్రబాబు, పవన్, లోకేశ్, ఎల్లో మీడియాల దుష్ప్రచారాలను ఎండగట్టేందుకు ఐటీ ఉద్యోగులు విజయవాడలో కదం తొక్కారు. రాష్ట్ర ప్రభుత్వంపై పచ్చబ్యాచ్ అనుసరిస్తున్న తీరుపై వారు విరుచుకుపడ్డారు. వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం పిలుపు మేరకు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాల్లో పనిచేస్తున్న ఏపీకి చెందిన ఐటీ ఉద్యోగులు శనివారం పెద్దఎత్తున విజయవాడలో జరిగిన జగనన్న ప్రగతి పథం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వీరి నుంచి అనూహ్య స్పందన లభించింది. పలు ప్రాంతాల నుంచి యువత ఈ కార్యక్రమానికి తరలిరావడంతో బెజవాడ బందరు రోడ్డు జనసంద్రంలా మారింది. జై జగన్ అంటూ నినాదాలతో హోరెత్తింది. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి ప్రారంభమై పోలీసు కంట్రోల్ రూమ్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహం వరకు ఈ ర్యాలీ సాగింది. 'వియ్ వాంట్ జగన్' అంటూ పెద్దఎత్తున ముక్తకంఠంతో నినదించారు. అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాల్లోని 12 అంశాలతో కూడిన ప్లకార్డులను చేబూని ర్యాలీగా వారంతా ముందుకు సాగారు. ఆ వెనకాలే బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వంపై ఎల్లో మీడియా దాడిని తిప్పికొడతామని.. సంక్షేమ సారథి వైఎస్ జగన్‌ను 2024 ఎన్నికల్లోనూ గెలిపించుకుంటామని వారు ప్రతినబూనారు. ర్యాలీ వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకోగానే పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. నాలుగున్నరేళ్లలో సీఎం జగన్ రాష్ట్రంలో చేసిన ప్రగతిని ఈ సందర్భంగా ఐటీ ప్రొఫెషనల్స్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ప్రభుత్వ విజయాలను చాటిచెప్పడమే లక్ష్యం..

ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం అధ్యక్షుడు పి. సునీల్‌కుమారెడ్డి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి-సంక్షేమాన్ని ప్రజలకు వివరించేందుకే రాష్ట్రంలో 'జగనన్న ప్రగతిపథం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడంతో పాటు అధికార వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ విజయాలను చాటిచెప్పడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలో రహదారులు, ఓడరేవులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం జరిగిందని, దీంతోపాటు.. రాష్ట్రానికి రూ.13.5 లక్షల కోట్ల విలువైన ఎంఓయూలు సహా అనేక అభివృద్ధి ప్రాజెక్టులు ఏపీకి వచ్చాయన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే, ఇకపై చంద్రబాబు అండ్ కో ను జగనన్న ఐటీ సైన్యం ఎప్పటికప్పుడు అడ్డుకుంటుందని హెచ్చరించారు.

మంచిని దాచి పచ్చ మీడియా దుష్ప్రచారం..

ఇక పారిశ్రామికరంగంలో ఏపీ దేశంలోనే 3వ స్థానంలో ఉందని వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్లు వేములకొండ తిరుపతిరావు, కుమారస్వామిరెడ్డి, రోశిరెడ్డి, ప్రతాప్ చెప్పారు. జగనన్న ప్రభుత్వం చేస్తున్న మంచిని దాచి, చంద్రబాబు ఎల్లో మీడియా అబద్ధాలను ప్రచారం చేస్తోందని వారు మండిపడ్డారు. జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలోని ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలను పూర్తిగా మార్చారన్నారు. ఐటీ కంపెనీలు కడుతుంటే, వాటిని ఓయో రూములంటూ టీడీపీ అబద్ధపు ప్రచారం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ.. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా జగనన్న ప్రభుత్వం 60,000 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌లు (ఐఎఫ్‌పీ), 10,000 స్మార్ట్ టీవీలను ఏర్పాటుచేసి తరగతి గదులను డిజిటల్ లెర్నింగ్ స్పేస్‌లుగా మార్చిందని.. అలాగే, విద్యార్థులకు 5.8 లక్షల బైజూస్ ట్యాబ్‌లను అందించిందన్నారు.

99.5 శాతం హామీలు అమలుచేసిన ఏకైక సీఎం జగన్..



ఈ నాలుగున్నరేళ్ల పాలనలో మేనిఫెస్టోలోని దాదాపు 99.5 శాతం హామీలను పూర్తిచేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్. కానీ.. దుష్టచతుష్టయం, ఎల్లో మీడియా జగన్ చేసిన అభివృద్ధి-సంక్షేమాన్ని ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నాయి. అందుకే వైఎస్సార్‌సీపీ ఐటీ ఆధ్వర్యంలో జగనన్న ప్రగతిపథం కార్యక్రమం ప్రారంభించాం. ఐటీ ఉద్యోగులందరం మౌత్ ప్రచారం చేయాలని నిర్ణయించాం. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి రాష్ట్ర ప్రగతిని వివరిస్తాం. వైఎస్సార్ ఆనాడు తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారానే ఎంతోమంది పేద విద్యార్థులు ఐటీ కోర్సులు చదువుకుని ఉద్యోగులయ్యారు. ఆయన రుణం తీర్చుకునేందుకు సీఎం జగన్ కోసం ప్రచారం చేస్తాం.

– సింధు, ఐటీ ఉద్యోగి, హైదరాబాద్

దమ్మున్న సీఎం జగన్..



మీకు మంచి జరిగి ఉంటేనే నాకు ఓటు వేయండి అంటున్న ఏకైక సీఎం జగన్ మాత్రమే. ఆ మాట అనటానికి ఎంత దమ్ముండాలి. ఏ సీఎం ఇవ్వని విధంగా జగన్ 4.93 లక్షల ఉద్యోగాలిచ్చారు. ఇందులో పర్మినెంట్ ఉద్యోగాల వివరాల్ని తీసుకుంటే 2 లక్షల 13వేల 662 మందికి అవకాశం దక్కింది. ఇంకా కొన్ని వ్యవస్థల్లో రిక్రూట్‌మెంట్‌లు జరుగుతూనే ఉన్నాయి. సచివాలయ వ్యవస్థ కోసమే దాదాపు 1.30 లక్షల ఉద్యోగాలను భర్తీచేశారు. అంతేకాక.. వైద్యరంగంలో దాదాపు 50వేల మందికి శాశ్వత ఉద్యోగాలిచ్చారు. అదే చంద్రబాబు హయాంలో కేవలం 34వేల పోస్టుల్ని మాత్రమే భర్తీచేసి ఇప్పుడు ఉద్యోగాలెక్కడ అంటూ రోజుకోసారి ఎల్లో మీడియాలో ఊదరగొడుతున్నారు. మంచి చేసిన సీఎంకి ఐటీ ఉద్యోగులందరం మంచి చేయాలనుకున్నాం. అందుకే ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తాం.

– స్వర్ణలత, విశాఖపట్నం, ఐటీ ఉద్యోగి

బీసీల ద్రోహి చంద్రబాబు


- బీసీల తోకలు కత్తిరిస్తానన్నాడు..
- మత్స్యకారులను తోలుతీస్తానన్నాడు..
- అప్పుడు టీడీపీలోని బీసీ నేతలు బాబును ఎందుకు ప్రశ్నించలేదు?
- ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి



కొమ్మాది(భీమిలి): గత ప్రభుత్వ పాలనలో బీసీలను పట్టించుకోని నాయకులు.. నేడు బీసీల సమస్యలపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని, ఎన్ని చేసినా చరిత్రలో చంద్రబాబు బీసీల ద్రోహిగానే మిగిలిపోతారని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. ఎండాడలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీల తోకలు కత్తిరిస్తానంటూ చంద్రబాబు అన్నప్పుడు నోరెత్తని అచ్చెన్నాయుడు, ఆ పార్టీ బీసీ నాయకులు.. ఎన్నికలు వస్తున్నాయని రౌండ్ టేబుల్ సమావేశాలంటూ బీసీలపై లేని ప్రేమను ఒలకబోస్తున్నారని ఎద్దేవా చేశారు. విశాఖలో మత్స్యకారులను తోలు తీస్తాను.. అంతు చూస్తానని చంద్రబాబు అంటే.. టీడీపీలో ఏ ఒక్క బీసీ నాయకుడు ఎందుకు ప్రశ్నించలేదన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నంతకాలం ఏ ఒక్క బీసీనైనా రాజ్యసభకు పంపించారా.. అని ప్రశ్నించారు. బీసీలు జడ్జిలుగా పనికిరారని కేంద్రానికి చంద్రబాబు ఎందుకు లేఖ రాశారో చెప్పాలన్నారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక 67 శాతం బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు పలు రంగాల్లో స్థానం కల్పించారని, 11 మంది బీసీలకు మంత్రి పదవులిచ్చారని, 8 రాజ్యసభ స్థానాల్లో 4 స్థానాలను బీసీలకు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. బీసీల సంక్షేమం కోసం సీఎం జగన్ రూ.లక్షా 12 వేల కోట్లు ఖర్చు పెడితే.. చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో కేవలం రూ.30 వేల కోట్లే ఖర్చు పెట్టినట్టు తెలిపారు. 43 ఎమ్మెల్సీ స్థానాలకు ఖాళీలు ఏర్పడితే.. అందులో 29 స్థానాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇచ్చిన ఘనత తమదేనన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.30 లక్షల ఉద్యోగాలిచ్చామని, అందులో 83 శాతం ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు ఇచ్చామన్నారు. 139 మంది బీసీ కులాలను గుర్తించి 56 బీసీ కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని వరుదు కళ్యాణి స్పష్టం చేశారు.

చంద్రబాబూ.. నీ హయాంలో ఎన్ని ఇళ్లిచ్చావు?

1,147వ రోజు దీక్షలో బహుజన నేతలు



తాడికొండ: తన 14 ఏళ్ల పాలనలో చంద్రబాబు పేదల కోసం ఎక్కడ ఇళ్ల స్థలాలిచ్చి.. ఎన్ని ఇళ్లు నిర్మించాడో చెప్పాలని బహుజన పరిరక్షణ సమితి నాయకులు ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో పేదలకు 35 లక్షల ఇళ్ల స్థలాలిచ్చి.. 27 లక్షల పక్కా ఇళ్ల నిర్మాణం జరుగుతున్నాయని.. ఈ మేరకు దేశంలో ఎక్కడైనా జరిగిన దాఖలాలు ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం 1,147వ రోజుకు చేరాయి. పలువురు నాయకులు మాట్లాడుతూ కుల గజ్జితో ఆర్థిక ఉగ్రవాదిలా మారిన బాబు.. అధికారంలో ఉండగా తాను దోచుకోవడం తన సామాజిక వర్గానికి దోచిపెట్టడమే లక్ష్యంగా పనిచేశాడన్నారు. పేదలకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించాల్సిన హక్కుల కోసం తాము 1,147 రోజులుగా పోరాటం చేస్తుంటే కనీసం తొంగి చూడని, బాబు అండ్ కో కులగజ్జి మీడియా అవినీతి కేసుల్లో లక్షల కోట్లు దోచుకుని జైలు పాలైన బాబు కోసం నిరసనలు చేస్తుండడం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. నాయకులు ఈపూరి ఆదాం, మాదిగాని గురునాథం, పులి దాసు, నుంకర ముత్యం, నల్లమోతు విజయ నిర్మల, మందపాటి రమేష్, నూతక్కి జోషి పాల్గొన్నారు.

క్లుప్తంగా...

ప్రభుత్వ బడులు సూపర్
క్రికెటర్ అంబటి రాయుడు



విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న అంబటి రాయుడు

తెనాలి రూరల్: కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ బడుల్లో సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయని ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు కొనియాడారు. తెనాలి మండలం సంగం జాగర్లమూడిలోని రైతు భరోసా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలను రాయుడు శనివారం పరిశీలించారు. ఏపీ స్కూళ్లలో ఉన్న సదుపాయాలు దేశంలో ఎక్కడా లేవని, విద్యార్థులు కూడా తమ భవిష్యత్తు బాగుంటుందనే గట్టి నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అద్భుతంగా పనిచేస్తున్నాయని, వైద్య ఆరోగ్య రంగంలో ఏ రాష్ట్రం ఏపీతో సరితూగలేదని కొనియాడారు, రైతు భరోసా కేంద్రాలతో రైతులు, జగనన్న సురక్షతో పేదలు ఆనందంగా ఉన్నారని చెప్పారు.

సప్త జ్యోతిర్లింగ యాత్రకు భారత్ గౌరవ్ రైలు



రైలును ప్రారంభిస్తున్న నరేంద్ర

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): ఆంధ్రప్రదేశ్ నుంచి మొదటిసారిగా 159 మంది యాత్రికులతో బయలుదేరిన సప్త జ్యోతిర్లింగ ఆధ్యాత్మిక యాత్రకు భారత్ గౌరవ్ రైలు శనివారం రాత్రి బయలుదేరింది. విజయవాడలో రైల్వే డీఆర్ఎమ్ నరేంద్ర ఏ పాటిల్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన జ్యోతిర్లింగ దర్శనం, స్టాచ్యూ ఆఫ్ యూనిటీ పర్యాటక ప్రదేశాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల యాత్రికులు దర్శించుకునేందుకు ఐఆర్‌సీటీసీ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక రైలును నడుపుతున్నట్టు తెలిపారు. విజయవాడతోపాటు ఖమ్మం, కాజీపేట, సికింద్రాబాద్, నిజామాబాద్, నాందేడ్, పూర్ణ స్టేషన్‌లలో ప్రయాణికులు ఎక్కి, దిగేందుకు ఈ రైలులో అవకాశం కల్పించారన్నారు. స్టాచ్యూ ఆఫ్ యూనిటీతో పాటు ఏడు జ్యోతిర్లింగాలను దర్శించుకునే యాత్రికులకు ఇది సువర్ణ అవకాశం అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తొలిసారిగా ఈ రైలును నడపటం విజయవాడ డివిజన్‌కే గర్వకారణం అన్నారు. యాత్రికుల డిమాండ్ మేరకు మరిన్ని రైళ్లను నడపనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ డీసీఎం వావిలపల్లి రాంబాబు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

టీడీపీలో బీసీలంటే చిన్నచూపు
బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శివయ్య రాజీనామా



హనుమాన్‌జంక్షన్ రూరల్: టీడీపీలో బీసీలకు సరైన గౌరవం దక్కడంలేదని.. ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. నేతల వైఖరితో విసుగు చెంది ఆ పార్టీ పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ఆయన ప్రకటించారు. తన రాజీనామా లేఖను టీడీపీ గన్నవరం ఇన్‌ఛార్జి యార్లగడ్డ వెంకట్రావుతో పాటు.. మండల, రాష్ట్ర కమిటీలకు పంపినట్లు శివయ్య చెప్పారు. బాపులపాడు మండలం కె.సీతారామపురానికి చెందిన ఆయన గతంలో పంచాయతీ వార్డు సభ్యుడిగా, పెరికీడు ఎంపీటీసీ సభ్యుడిగా పని చేశారు. టీడీపీ బాపులపాడు మండల ప్రధాన కార్యదర్శిగా, మండల అధ్యక్షుడిగా దాదాపు 12 ఏళ్ల పాటు చెన్నుబోయిన శివయ్య విశేష సేవలు అందించారు. దాదాపు పాతికేళ్లుగా తెలుగుదేశం పార్టీకి నిజాయితీ, నిబద్ధతతో సేవలు అందించానని వాపోయారు. టీడీపీలో బీసీ నాయకులకు సరైన గౌరవం, ప్రాధాన్యం దక్కడం లేదని శివయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మగౌరవం, విలువలు లేకుండా రాజకీయాల్లో ఉండలేనని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది: పురందేశ్వరి



సాక్షి, అమరావతి/కొవ్వూరు: రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శనివారం విజయవాడలో జరిగిన ఎన్టీఆర్ జిల్లా బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆమె ప్రసంగించారు. రాష్ట్రంలో ఎస్సీలకు మాట్లాడే హక్కు లేకుండా చేస్తున్నారన్నారని, ఎవరైనా ప్రభుత్వంపై గళం విప్పితే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరులో ఫ్లెక్సీ వివాదంలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన బొంత మహేంద్ర మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని పురందేశ్వరి డిమాండ్ చేశారు. శనివారం ఆమె దొమ్మేరులో మహేంద్ర కుటుంబసభ్యులను పరామర్శించి మీడియాతో మాట్లాడారు.

పింఛన్ల పంపిణీకి జాతీయ అవార్డు

ప్లాటినం అవార్డు ఇచ్చిన స్కోచ్ సంస్థ
గోల్డ్ అవార్డు అందుకున్న మహిళా మార్టులు
పొదుపు సంఘాల కార్యక్రమాలకు సిల్వర్ అవార్డు
ఢిల్లీలో అవార్డులను అందుకున్న సెర్ప్ సీఈవో

సాక్షి, అమరావతి: ప్రతినెలా ఠంచనుగా ఒకటో తేదీనే ఇచ్చే సామాజిక పింఛన్ల కార్యక్రమానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో మరెక్కడా లేని విధంగా విప్లవాత్మక రీతిలో మన రాష్ట్రంలో కొనసాగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ప్రముఖ సంస్థ స్కోచ్ ఈ ఏడాది ప్లాటినం అవార్డును ప్రకటించింది. అలాగే రాష్ట్రంలో నిర్వహిస్తున్న మహిళా మార్టులకు గోల్డ్ అవార్డు, పొదుపు సంఘాల బలోపేతానికి జరుగుతున్న కార్యక్రమాలకు సిల్వర్ అవార్డును స్కోచ్ సంస్థ అందించింది. శనివారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అవార్డులను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సీఈవో ఇంతియాజ్ అందుకున్నారు.

దిగులు లేని అవ్వాతాతలు

ఆసరా కోసం ఎదురు చూసే అవ్వాతాతలు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దిగులు లేకుండా జీవిస్తున్నారు. ఇప్పటిదాకా ఒక్కొక్కరికీ రూ. 2,750 నుంచి రూ.10 వేల దాకా ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీరు ఇంటికే వచ్చి డబ్బులు అందజేస్తుండటంతో గతంలో లాగా పింఛన్ అందుకోవడానికి పడే తిప్పలు వారికి తప్పాయి. గత టీడీపీ సర్కార్ హయాంలో పింఛనుకు అర్హత ఉండీ దానిని అందుకోవాలంటేనే ఓ ప్రహసనం. ప్రభుత్వ ఆఫీసులు, జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేది.



అవార్డు అందుకుంటున్న సెర్ప్ సీఈవో ఇంతియాజ్

అప్పుడు కూడా అయిన వారికే పింఛన్లు మంజూరయ్యేవి. పింఛన్ తీసుకునేవాళ్లు నడవలేని స్థితిలో ఉన్నా కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి డబ్బులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉండేది. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక, కొత్తగా పింఛన్ల మంజూరు సహా ప్రభుత్వం అందజేసే అన్ని సంక్షేమ పథకాలు సంతృప్తస్థాయిలో అమలు చేస్తున్నారు. వలంటీరు, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పథకాలు అందజేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతి నెలా 65.54 లక్షల మంది లబ్ధిదారులకు నాలుగున్నర ఏళ్లలో రూ. 81,947 కోట్లు పింఛన్ల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసింది. 23 లక్షల మందికి కొత్త పింఛన్లు మంజూరు చేసింది. దేశంలో ఎక్కడా లేని ఈ విధానానికి జాతీయ స్థాయిలో ప్రశంసలు లభిస్తున్నాయి. అంతేగాక మనరాష్ట్రంలో అమలు చేస్తున్న పింఛన్ పంపిణీ విధానాన్ని పలు రాష్ట్రాలు చూసి అక్కడ కూడా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి.

మహిళా సాధికారతకు పట్టం..

గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు చేపడుతున్న వివిధ కార్యక్రమాలకు కూడా జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకాలతో పొదుపు సంఘాల మహిళలు కార్పొరేట్ వ్యాపార సంస్థలకు దీటుగా సూపర్ మార్కెట్ (వైఎస్సార్ చేయూత మహిళామార్ట్)లు ఏర్పాటు చేసుకొని వాటిని లాభదాయకంగా నిర్వహిస్తున్నారు. 2022 ఆగస్టు 22న మొట్ట మొదటిగా కాకినాడ జిల్లా ఉప్పాడ కొత్తపల్లిలో చేయూత మార్ట్ ఏర్పాటైంది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 45 మార్టులు ఏర్పాటయ్యాయి. శుక్రవారం వరకు ఆయా మార్టుల్లో రూ. 58.18 కోట్ల అమ్మకాలు జరిగాయి. దీంతో మన రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల సంఘటిత శక్తి దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది.

పొదుపు సంఘాల వ్యవస్థ బలోపేతం

పొదుపు సంఘాల వ్యవస్థను అవసరాలకు తగిన విధంగా బలోపేతం చేయడానికి శిక్షణతో పాటు వివిధ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం 8.49 లక్షల స్వయం సహాయక సంఘాల్లో 90 లక్షల మంది సభ్యులుగా కొనసాగుతున్నారు. రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ ద్వారా 3,648 మంది కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు మాస్టర్ ట్రైనర్లగా శిక్షణ ఇచ్చి వారి ద్వారా రాష్ట్రంలో ఉన్న పొదుపు సంఘాల మహిళలందరికీ రాబోయే ఒకటిన్నర సంవత్సరం కాలంలో యూపీఐ పేమెంట్ తదితర డిజిటల్ లావాదేవీలు, ఆర్థిక భద్రత అంశాలపై శిక్షణ ఇచ్చే కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. పొదుపు సంఘాల సభ్యుల లావాదేవీలను ఆన్‌లైన్‌లో పర్యవేక్షించే నూతన విధానానికి శ్రీకారం చుట్టారు.

దేశంలోనే నంబర్ 1 మెరైన్ స్టేట్ 'ఏపీ'
21న అహ్మదాబాద్‌లో అవార్డు ప్రదానం

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో ఘనత సాధించింది. ఏపీని దేశంలోనే నంబర్ 1 మెరైన్ స్టేట్‌గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన జాతీయ మత్స్య దినోత్సవం సందర్భంగా అహ్మదాబాద్‌లో కేంద్ర మంత్రి చేతుల మీదుగా ట్రోఫీ, సర్టిఫికెట్‌తో పాటు అవార్డును ప్రదానం చేయనున్నారు. కాగా గతంలోనూ మన రాష్ట్రం ఇదే అవార్డును దక్కించుకోవడం విశేషం. ఈ నేపథ్యంలో మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది ఆ శాఖ అధికారులు, సిబ్బందికి ట్విట్టర్ ద్వారా శనివారం అభినందనలు తెలిపారు.

పసిడి పతక విజేతలకు సీఎస్ అభినందన



సాక్షి, అమరావతి: ఇటీవల చైనాలోని బీజింగ్‌లో జరిగిన 19వ ఆసియా రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలు సాధించిన పీ.చైత్ర దీపిక, కే.కైవల్య శనివారం సీఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డిని కలిశారు. వారు సాధించిన పసిడి పతకాలు, ప్రశంసాపత్రాలను చూపించారు. వీరిద్దరినీ సీఎస్ అభినందించారు. రానున్న రోజుల్లో స్కేటింగ్ విభాగంలో మరింత రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. స్కేటింగ్ కోచ్ పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ఉద్యోగాలకు అన్య మతస్తులు అనర్హులే

- కీలక తీర్పు వెలువరించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్

సాక్షి, అమరావతి: హిందూ ధార్మిక సంస్థలు, ఆలయాల్లో అన్య మతస్తులు ఉద్యోగానికి ఎంతమాత్రం అర్హులు కాదని ఏపీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. హిందూ మతాన్ని, ధర్మాన్ని అనుసరించే వారే హిందూ ఆలయాల్లో ఉద్యోగాలకు అర్హులని తేల్చి చెప్పింది. శ్రీశైలం దేవస్థానంలో పి.సుదర్శన్ బాబు అనే వ్యక్తి తాను క్రైస్తవుడనే విషయాన్ని దాచి పెట్టి కారుణ్య నియామకం కింద రికార్డ్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరగా.. అతన్ని సర్వీసు నుంచి తొలగిస్తూ శ్రీశైలం దేవస్థానం ఈవో జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు సమర్థించింది. ఈవో ఉత్తర్వులు చట్ట నిబంధనలకు లోబడే ఉన్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ నూనేపల్లి హరినాథ్ ఇటీవల తీర్పు వెలువరించారు.

అన్య మతస్తుడనే విషయం దాచి..

పి.సుదర్శన్‌బాబు తాను హిందూ, ఎస్సీ మాల అని చెప్పి కారుణ్య నియామకం కింద శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానంలో 2002లో రికార్డ్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సంపాదించాడు. 2010లో అతను క్రైస్తవ మతానికి చెందిన యువతిని నంద్యాలలోని హోలీ క్రాస్ కేథడ్రల్ చర్చిలో వివాహం చేసుకున్నాడు. క్రైస్తవుడైనప్పటికీ తను హిందువని చెప్పి మోసపూరితంగా ఉద్యోగం సంపాదించారంటూ కొందరు లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. దీనిపై లోకాయుక్త 2012లో విచారణకు ఆదేశించింది. దీంతో దేవస్థానం ఈవో వివరణ ఇవ్వాలంటూ సుదర్శన్‌బాబుకు నోటీసులిచ్చారు. అనంతరం పూర్తిస్థాయిలో విచారణ జరిపారు. పలు డాక్యుమెంట్లను పరిశీలించారు. అనంతరం సుదర్శన్‌బాబు తన మతాన్ని దాచి పెట్టి ఉద్యోగం పొందారని తేల్చారు. ఈ నివేదిక ఆధారంగా సుదర్శన్ బాబును ఉద్యోగం నుంచి తొలగిస్తూ దేవదాయ కమిషనర్, దేవస్థానం ఈవో 5.8.2012న ఉత్తర్వులిచ్చారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సుదర్శన్ బాబు 2012లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాను హిందువునేనని, క్రైస్తవ అమ్మాయిని వివాహం చేసుకున్నంత మాత్రాన తాను క్రైస్తవ మతంలోకి మారినట్టు కాదని పేర్కొన్నారు.

రెవెన్యూ శాఖకు మూడు స్కోచ్ అవార్డులు

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖలో చేపట్టిన మూడు కీలకమైన అంశాలకు స్కోచ్ అవార్డులు లభించాయి. మ్యుటేషన్ సేవలు, టైటిల్ డీడ్ కం పట్టాదార్ పాస్‌బుక్‌ల అంశానికి మొదటి సిల్వర్ అవార్డు దక్కింది. వైఎస్సార్ జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం పేరుతో రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూముల రీ సర్వే, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ఆన్‌లైన్ రెవెన్యూ సర్వీసులకు రెండు సిల్వర్ అవార్డులు వచ్చాయి. శనివారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో అదనపు భూ పరిపాలన కమిషనర్ ఎండీ ఇంతియాజ్, రెవెన్యూ శాఖ పీఎంఆర్‌ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ పనబాక రచన అవార్డులను అందుకున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం చేయని రైతులు భూములకు సంబంధించి విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో అస్తవ్యస్తంగా మారిన మ్యుటేషన్ల విధానాన్ని గాడిలో పెట్టి పారదర్శక వ్యవస్థను అమలు చేస్తుండటంతో దానికి అవార్డు లభించింది. భూముల రీ సర్వే కార్యక్రమం దేశానికి రోల్‌మోడల్‌గా నిలవడంతోపాటు రాష్ట్రంలో భూ వివాదాలు, సమస్యలన్నింటినీ పరిష్కరించేలా విజయవంతంగా జరుగుతుండటంతో దానికి స్కోచ్ అవార్డు వచ్చింది. ఆన్‌లైన్ రెవెన్యూ సర్వీసులు కోసం గతంలో తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితిని నివారించి గ్రామ, వార్డు స్థాయిలోనే సచివాలయాల్లో వాటిని అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత చేరువ చేసింది. దీనికి సిల్వర్ అవార్డు వచ్చింది.



ఈ-క్రాప్‌కు స్కోచ్ సిల్వర్ అవార్డు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎలక్ట్రానిక్ క్రాపింగ్(ఈ- క్రాప్) కార్యక్రమానికి ప్రతిష్టాత్మక స్కోచ్ సిల్వర్ అవార్డు దక్కింది. 2019లో శ్రీకారం చుట్టిన ఈ క్రాప్ ప్రామాణికంగానే రాష్ట్రంలో వాస్తవ సాగుదారులకు పంట రుణాలు, ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్‌సబ్సిడీ, సున్నా వడ్డీ రాయితీ, పంట నష్టపరిహారం వంటి సంక్షేమ ఫలాలు ప్రభుత్వం అందిస్తోంది. సాంకేతికతను రైతులకు మరింత చేరువ చేయడంలో వివిధ సంస్థలు, ప్రభుత్వ శాఖలు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ క్రాప్‌కు జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు దక్కింది. శనివారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ చేవూరు హరికిరణ్ ఈ అవార్డును అందుకున్నారు. వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ఈ క్రాప్ విధానానికి జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డ్ రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రైతులకు ప్రయోజనకరంగా ఉండే ఈ విధానం మిగిలిన రాష్ట్రాలకు దిక్సూచిగా నిలుస్తుందని పలువురు ప్రశంసించినట్లు హరికిరణ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

సాగును 'ప్రకృతి' పద్ధతిలోకి మార్చుకోవాలి

సాక్షి సాగుబడి, హైదరాబాద్: వాతావరణ మార్పుల నేపథ్యంలో మెట్ట పంటల సాగును ప్రకృతి వ్యవసాయ పద్ధతిలోకి మార్చుకోవటం అత్యవసరమని పులివెందులలోని ఇండో-జర్మన్ ఆగ్రో ఎకాలజీ అకాడమీ సీనియర్ కన్సల్టెంట్, జాతీయ నూనె గింజల పరిశోధనా సంస్థ పూర్వ సంచాలకుడు కేవీఎస్ వరప్రసాద్ అన్నారు. వర్షాధార పొలాలకు సాగు నీటి సదుపాయం కల్పించడం కన్నా సాగు పద్ధతిని ప్రకృతికి అనుగుణంగా సమూలంగా మార్చడం అవశ్యమన్నారు. 'పంటల ఆరోగ్య యాజమాన్యం -నవ్యత, సుస్థిరత' అనే అంశంపై రాజేంద్ర నగర్‌లోని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నాలుగు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. ఈ సదస్సులో వరప్రసాద్ ఆసియా పసిఫిక్ ప్రాంతంలో సుస్థిర చీడపీడల యాజమాన్యంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనే అంశంపై ప్రసంగించారు. చీడపీడల యాజమాన్య పద్ధతులను పంటల వారీగా, పురుగుల వారీగా, తెగుళ్ల వారీగా వేర్వేరుగా చూస్తూ వేర్వేరు పరిష్కారాలను వెతకటం కన్నా.. స్థానిక వంగడాల జీవ వైవిధ్యంతో కూడిన ప్రకృతి వ్యవసాయం ద్వారా పరిష్కారం వెతకాలని చెప్పారు. నవీకరించిన సమీకృత సస్యరక్షణ సూత్రాలను అనుసరించాలని సూచించారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీతో కలసి వాసన్ సంస్థ దేశంలోని వర్షాధార ప్రాంతాల్లో సంప్రదాయ సాగు పద్ధతులపై నిర్వహించిన అధ్యయనంతో పాటు, ఏపీలో ప్రకృతి వ్యవసాయ అనుభవాలు కూడా ఈ విషయాన్ని ధ్రువపరుస్తున్నాయన్నారు. రసాయన వ్యవసాయ దృష్టికి అతీతంగా ఈ ఫలితాలను శాస్త్రవేత్తలు గమనించాలని సూచించారు. అనంతపురం, చిత్తూరు జిల్లాల్లోని వర్షాధార ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయ ఫలితాలు కొత్త పాఠాలు నేర్పుతున్నాయని తెలిపారు.

22న పుట్టపర్తిలో రాష్ట్రపతి పర్యటన

సాక్షి, అమరావతి: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 22న శ్రీసత్య సాయి జిల్లా పుట్టపర్తి సందర్శించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై శనివారం సీఎస్ డా.కెఎస్.జవహర్ రెడ్డి వీడియో సమావేశం ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. సీఎస్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 22న మధ్యాహ్నం 12.30 గంటలకు బెంగుళూరు నుంచి విమానంలో పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయానికి చేరుకుంటారు. అక్కడ జరిగే శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ కేంద్రం 42వ స్నాతకోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. దీనికి సంబంధించి విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రొటోకాల్ విభాగం ద్వారా టూర్ ప్రోగ్రాం సహా ఆహ్వాన కార్డులు సక్రమంగా అందేలా చూడాలని రాష్ట్ర ప్రొటోకాల్ డైరెక్టర్ ఎం. బాలసుబ్రహ్మణ్య రెడ్డికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేని విధంగా రాష్ట్రపతి పర్యటన విజయవంతం చేయాలని సీఎస్ జవహర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవ రెడ్డి పాల్గొన్నారు.

తుది దశకు 'వెలిగొండ'

1996 ఎన్నికలకు ముందు ఓట్ల కోసం నాటి సీఎం చంద్రబాబు వెలిగొండకు శంకుస్థాపన

- 1995 నుంచి 2004 మధ్య ఖర్చు చేసింది కేవలం రూ.పది లక్షలే
- జలయజ్ఞంలో భాగంగా వెలిగొండకు 2004, అక్టోబర్ 27న శంకుస్థాపన చేసిన వైఎస్సార్
- 2004 నుంచి రూ.3,581.57 కోట్ల వ్యయం.. సింహభాగం పనుల పూర్తి
- 2014 నుంచి 2019 మధ్య వెలిగొండను దోపిడీకి ప్రయోగశాలగా మార్చుకున్న బాబు
- ఇప్పటిదాకా రూ.700 కోట్లకు పైగా ఖర్చు చేసిన సీఎం జగన్
- ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీ అమలు దిశగా సీఎం జగన్ చర్యలు

సాక్షి, అమరావతి: వెలిగొండ ప్రాజెక్టు సిద్ధమైంది. ప్రకాశం, పొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో దుర్భిక్ష ప్రాంతాల ప్రజల దశాబ్దాల స్వప్నాన్ని సీఎం వైఎస్ జగన్ సాకారం చేశారు. ప్రాజెక్టు మొదటి సొరంగాన్ని 2021, జనవరి 13న పూర్తి చేయించిన సీఎం జగన్.. రెండో సొరంగంలో శనివారం సాయంత్రానికి 18.465 కి.మీ.ల పొడవున తవ్వకం పనులు పూర్తి చేయించారు. మరో 335 మీటర్ల పనులే మిగిలాయి. రోజుకు 8 మీటర్ల చొప్పున పనులు చేయిస్తున్నామని.. డిసెంబర్‌లోగా పూర్తవుతాయని సీఈ మురళీనాథ్‌రెడ్డి 'సాక్షి'కి తెలిపారు. శ్రీశైలానికి కృష్ణా వరద జలాలు చేరిన వెంటనే.. వెలిగొండ రెండు సొరంగాల ద్వారా ఆ ప్రాజెక్టులో అంతర్భాగమైన నల్లమలసాగర్‌కు తరలించనున్నారు. ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీ అమలు దిశగా సీఎం జగన్ చిత్తశుద్ధితో అడుగులేస్తున్నారు.

వైఎస్సార్ హయాంలో పనుల వరద

శ్రీశైలం నుంచి రోజుకు 11,584 క్యూసెక్కులు తరలించి.. కొత్తగా 53.85 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే నల్లమలసాగర్‌లో నిల్వ చేసి.. ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో వర్షాభావ ప్రాంతాల్లో 4.37,300(తీగలేరు కెనాల్ ద్వారా 62 వేలు, తూర్పు ప్రధాన కాలువ ద్వారా 3,70,800, గొట్టిపడియ కాలువ ద్వారా 9,500 ఎకరాలు) ఎకరాల ఆయకట్టుకు నీళ్లందించడంతో పాటు.. ఆ మూడు జిల్లాల్లో 30 మండలాల్లోని 15.25 లక్షల మంది దాహార్తి తీర్చాలన్న లక్ష్యంతో వైఎస్సార్ 2004, అక్టోబర్ 27న దీనికి శ్రీకారం చుట్టారు. జలయజ్ఞంలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టుకు రూ.3,581.57 కోట్లు ఖర్చు చేసి.. నల్లమలసాగర్‌తో పాటు సొరంగాల్లో సింహభాగం పనులు పూర్తి చేయించారు. సొరంగాలను నల్లమలసాగర్‌ను అనుసంధానం చేసేలా 23 కి.మీ. పొడవున 11,585 క్యూసెక్కులను తరలించేలా ఫీడర్ చానల్ పనులు చేయించారు. తీగలేరు కెనాల్, తూర్పు ప్రధాన కాలువ, గొట్టిపడియ కెనాల్ పనులు చేపట్టారు.

ఖజానాను లూటీ చేసిన చంద్రబాబు

ఎన్టీఆర్‌కు 1995లో వెన్నుపోటు పొడిచి అధికారాన్ని చేజిక్కించుకున్నాక.. 1996 లోక్‌సభ ఎన్నికల రూపంలో ఎదురైన తొలి గండం నుంచి గట్టెక్కేందుకు ఆ ఏడాది మార్చి 5న గొట్టిపడియ వద్ద నాటి సీఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత 1995 నుంచి 2004 వరకూ ఈ ప్రాజెక్టు కోసం కేవలం రూ.పది లక్షలు మాత్రమే.. అదీ శంకుస్థాపన సందర్భంగా నిర్వహించిన సభ ఏర్పాట్ల కోసమే ఖర్చు చేశారు. విభజన నేపథ్యంలో 2014లో మళ్లీ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. వెలిగొండ ప్రాజెక్టును ఏటీఎంగా మార్చుకున్నారు. 2014 నుంచి 2019 వరకూ రూ.1,414.51 కోట్లు ఖర్చు చేసినా పనుల్లో ఎలాంటి ప్రగతి కనిపించకపోవడమే చంద్రబాబు దోపిడీకి నిదర్శనం. జీవో-22(ధరల సర్దుబాటు), జీవో 63(పనుల పరిమాణం ఆధారంగా బిల్లుల చెల్లింపు)ను వర్తింపజేసి.. కాంట్రాక్టర్లకు ఉత్తినే రూ.650 కోట్లకు పైగా దోచిపెట్టారు. 2017 నాటికే వెలిగొండను పూర్తి చేస్తామని ప్రకటించి.. టీబీఎం(టన్నెల్ బోరింగ్ మెషీన్)ల మరమ్మతుల కోసం కాంట్రాక్టర్లకు రూ.66.44 కోట్లు ఇచ్చి.. కమీషన్‌లు వసూలు చేసుకున్నారు. 2018, 2019 నాటికి పూర్తి చేస్తామంటూ ఎప్పటికప్పుడు హామీలిస్తూ వచ్చిన చంద్రబాబు.. రెండో సొరంగం పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌ను తొలగించి, మిగిలిన పనుల అంచనా వ్యయాన్ని పెంచి, వాటిని అధిక ధరలకు సీఎం రమేష్‌కు కట్టబెట్టి.. కమీషన్‌లు వసూలు చేసుకుని ప్రాజెక్టు పనులను గాలికొదిలేశారు.

శరవేగంగా పూర్తి చేయించిన సీఎం జగన్

సీఎంగా జగన్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసే దిశగా చిత్తశుద్ధితో అడుగులేస్తున్నారు. నాలుగున్నరేళ్లలో దాదాపు రెండేళ్లు కరోనాతో పనులు చేయలేని పరిస్థితి. అయినా సరే, మొదటి సొరంగం పనుల్లో మిగిలిన 2.883 కి.మీ. పనులను 2019, నవంబర్‌లో ప్రారంభించి.. 2021, జనవరి 13 నాటికి పూర్తి చేయించారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి మొదటి సొరంగం ద్వారా నల్లమలసాగర్‌కు నీటిని విడుదల చేసే హెడ్ రెగ్యులేటర్ పనులనూ అదే ఏడాది పూర్తి చేయించారు. రెండో సొరంగంలో మిగిలిన పనుల అంచనా వ్యయాన్ని 2019 ఎన్నికలకు ముందు భారీగా పెంచేసిన చంద్రబాబు.. వాటిని అధిక ధరలకు సీఎం రమేష్‌కు కట్టబెట్టి, ప్రజాధనాన్ని దోచిపెట్టారు. వాటిని రద్దు చేసిన సీఎం జగన్.. వాటికి రివర్స్ టెండరింగ్ నిర్వహించి టీడీపీ సర్కార్ అప్పగించిన ధరల కంటే రూ.61.76 కోట్ల తక్కువకు పూర్తి చేసేందుకు ముందుకొచ్చిన 'మేఘా' సంస్థకు 7.698 కి.మీ సొరంగం పనులు అప్పగించారు. తద్వారా చంద్రబాబు అక్రమాలను ప్రజల ముందుంచారు. రెండో సొరంగంలో టీబీఎం(టన్నెల్ బోరింగ్ మెషీన్)కు కాలం చెల్లడంతో.. రోజుకు ఒక మీటర్ పని జరగడమే కష్టంగా మారింది. దీంతో గతేడాది మనుషుల ద్వారా పనులు చేయించాలని అధికారులకు సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు. మొదటి సొరంగం నుంచి రెండో సొరంగంలోకి 17.8 కి.మీ., 16.555 కి.మీ., 14.5 కి.మీ., 13.5 కి.మీ., 12.5 కి.మీ. వద్ద సొరంగాలు తవ్వి.. అక్కడ మనుషులతో పనులు చేయిస్తున్నారు. ఇప్పటికే 7.363 కి.మీ. పనులను కాంట్రాక్టు సంస్థ మేఘా పూర్తి చేయించింది. మిగిలిన 335 మీటర్ల పనులు డిసెంబర్‌లోగా పూర్తికానున్నాయి. ప్రాజెక్టు పనులకు ఇప్పటిదాకా రూ.700 కోట్లకు పైగా వ్యయం చేసి.. ప్రతి పైసా సద్వినియోగమయ్యేలా జాగ్రత్తలు తీసుకుని.. శరవేగంగా పూర్తి చేసేలా అధికారులకు సీఎం జగన్ ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు.



వెలిగొండ రెండో సొరంగంలో వేగంగా జరుగుతున్న పనులు

వెలిగొండ ప్రాజెక్టు సొరంగాల తవ్వకం పనులు ఇలా(పొడవు.. కి.మీ.లలో, వ్యయం రూ.కోట్లలో)

టన్నెల్	పొడవు	2004-2014 మధ్య (వైఎస్సార్ హయాంలో)		2014-19 మధ్య (టీడీపీ సర్కార్ హయాంలో)		2019 నుంచి ఇప్పటివరకూ		మిగిలిన పని	
		పొడవు	వ్యయం	పొడవు	వ్యయం	పొడవు	వ్యయం	పొడవు	వ్యయం
టన్నెల్-1	18.800	11.586	469.37	4.331	284.36	2.883	181.47	-	10.00
రోజుకు సగటున తవ్వకం మీటర్లలో		5.53		2.41		4.12			
టన్నెల్-2	18.800	8.747	410.30	2.355	136.37	7.363	183.09	0.335	335.00
రోజుకు సగటున తవ్వకం మీటర్లలో		4.79		1.31		4.35			

వెలిగొండ ప్రాజెక్టు మొదటి సొరంగం తవ్వకం పనులు 2021, జనవరి 13న పూర్తయ్యాయి.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.